www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

నాపై ఈడీ దాడులకు ప్రణాళిక!

ఈడీలో పని చేసే వారే చెప్పారు
'చక్రవ్యూహం' ప్రసంగం
'ఆ ఇద్దరి'లో ఒకరికి నచ్చలేదట
దాడుల కోసం ఎదురుచూస్తున్నా
లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్
ప్రజల దృష్టి మళ్లింపునకే: బీజేపీ
2


వయనాడ్‌లో వరద ప్రభావిత ప్రాంతంలో పర్యటిస్తున్న రాహుల్, ప్రియాంక

శనివారం | 3-8-2024 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 126 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, గ్రీష్మరుతువు, ఆషాఢమాసం, బహుళపక్షం; తిథి: చతుర్దశి మ 3.51 తదుపరి అమావాస్య; నక్షత్రం: పునర్వసు ఉ. 11.59 తదుపరి పుష్యమి; వర్జ్యం: రా. 8.28-10.09; దుర్ముహూర్తం: ఉ.5.58-7.40; అమృతఘడియలు: ఉ.9.29-11.09; రాహుకాలం: ఉ.9.00-10.30; సూర్యోదయం: 5.58; సూర్యాస్తమయం: 6.43 | వరంగల్

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



రాజధానిలో..
వరద బావులు

- రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు
- వర్షాలు కురిసినప్పుడు ఫిజికల్ పోలీసింగ్
- హైదరాబాద్‌కు గొప్ప బ్రాండ్‌ఇమేజ్ తెస్తాం
- అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు హైడ్రా
- ప్రభుత్వంపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం
- 10 నెలలు కూడా కాకముందే ఆక్రోశం
- అభివృద్ధికి బీజేపీ ఎమ్మెల్యేలు కలిసిరావాలి
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): నిజమైన హైదరాబాద్.. నిజమైన అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాజధాని నగరానికి అద్భుతమైన బ్రాండ్ ఇమేజ్ తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అత్యధిక వర్షాలు కురిసినపుడు రోడ్లపై నీళ్లు నిలవకుండా హార్వెస్టింగ్ వెల్స్ (వరద బావులు) డిజైన్ చేయాల్సిందిగా అధికారులకు సూచించామని తెలిపారు. 141 ప్రాంతాలను గుర్తించి.. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బందిని అప్రమత్తం చేసేలా, వర్షాలు కురిసినప్పుడు ఫిజికల్ పోలీసింగ్ ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. రాబోయే వందేళ్ల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని హైడ్రాను ఏర్పాటు చేశామని, దీంతో అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. హైడ్రా పరిధిని 2వేల కిలోమీటర్లకు విస్తరిస్తామన్నారు. శుక్రవారం శాసనసభలో హైడ్రాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. చారిత్రక కట్టడాలతో అద్భుత నగరంగా విలసిల్లిన

మిగతా 14వ పేజీలో...

14

నేటి నుంచి సీఎం అమెరికా, దక్షిణ కొరియా పర్యటన
10 రోజులు.. 52 సమావేశాలు!.. ఐటీ, పారిశ్రామిక దిగ్గజాలతో భేటీ
50 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యం.. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితోనూ చర్చలు


ఎల్బీ స్టేడియంలో ఉపాధ్యాయులతో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

14
తెలంగాణ భవిష్యత్తు
టీచర్ల చేతుల్లోనే!

ప్రభుత్వానికి టీచర్లే బ్రాండ్ అంబాసిడర్లు
సర్కారు బడుల్లో చేరడం గౌరవంగా భావించేలా పాఠశాలలను తీర్చిదిద్దాలి
తెలంగాణ బలపడేందుకు కృషి చేయాలి
15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్ల అంశాన్ని పరిష్కరించాం: సీఎం రేవంత్
ఉపాధ్యాయులతో ఆత్మీయ సమ్మేళనం

త్వరలో క్రీడా పాలసీ

హరియాణా, పంజాబ్‌లో అధ్యయనం
చేసి వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు
బేగరి కంచలో క్రికెట్ స్టేడియం
బాక్సర్ నిఖత్ జరీన్, క్రికెటర్ సిరాజ్‌కు..
చట్టాన్ని సవరించి డీఎస్పీ ఉద్యోగాలు
పార్టీలన్నీ అంగీకరిస్తే
తెలుగు వర్సిటీకి సురవరం పేరు
ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మళ్లీ
క్రీడా పోటీలు, కళా ప్రదర్శనలు: సీఎం
13

రుణాలపై గోప్యత!

జీఎస్‌డీపీలో పూచీకత్తు రుణాలు 35.64 శాతం
15వ ఆర్థిక సంఘం సిఫారసులకు మించి అప్పులు
తీసుకున్న అప్పుల్లో 80-84% పాత రుణాల చెల్లింపులకే..
90 శాతం పూచీకత్తులు ఐదు కార్పొరేషన్లకే
బడ్జెట్ కేటాయింపుల్లేకుండా రూ.8,985 కోట్ల వ్యయం
2022-23 రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల నివేదికలో
బీఆర్ఎస్ సర్కారు నిర్వాకాలను ఎండగట్టిన కాగ్



హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రుణాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తూర్పారబట్టింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వరంగ కార్పొరేషన్ల కోసం తీసుకున్న పూచీకత్తు రుణాల వివరాలను గోప్యంగా ఉంచిందని ఆరోపించింది. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కోసం తీసుకున్న రుణాల వివరాలనూ బహిర్గతపర్చలేదని దుయ్యబట్టింది. ఆయా సంస్థలకు తీసుకున్న బడ్జెటేతర రుణాల వివరాలను ఆడిట్‌కు కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తింది. అంతేకాదు 15వ ఆర్థిక సంఘం సిఫారసులకు మించి రుణాలు తీసుకుందని పేర్కొంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో 29.7 శాతం మేరకు రుణాలు తీసుకునేందుకు అవకాశం ఉండగా.. బీఆర్ఎస్ సర్కారు 35.64 శాతం అప్పులు చేసిందని

మిగతా 12వ పేజీలో...

సరిపడా ఆస్పత్రులు, వైద్యులేరి?

రోగులకు పడకలకూ కొరతే.. ఆస్పత్రుల్లో 45%, డీఎంఈ పరిధిలో 56% ఖాళీలు
ఎక్స్‌పైరీ మందులతో రూ.390 కోట్ల నష్టం
12

ఐటీసీ పేరిట ఖజానాకు కన్నం!

2017-18లో సర్కారు ఖజానాకు రూ.49.24 కోట్ల నష్టం
తక్కువ వ్యాట్ వసూలుతో రూ.5.10 కోట్లు కూడా.. కాగ్ నివేదికలో వెల్లడి

కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో నిధులకు ఎసరు

650 కోట్ల వ్యయంపైన అభ్యంతరాలు
పంచాయతీల్లో
ఎస్సీ, ఎస్టీ నిధుల ఖర్చే లేదు
మార్కెట్ కమిటీల్లో
వినియోగం అస్తవ్యస్తం!
2019-20 ఆడిట్ నివేదిక
12

జాబ్ క్యాలెండర్ వచ్చింది

2025 ఆగస్టు వరకు నియామక పరీక్షల వివరాలు

అసెంబ్లీలో విడుదల చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. అక్టోబరులో గ్రూప్-1 మెయిన్స్, మరో నోటిఫికేషన్ జారీ
నవంబరు, ఏప్రిల్‌లో టెట్, ఫిబ్రవరిలో డీఎస్సీ.. ఏప్రిల్‌లో ఎస్సై, కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు



హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. ఎప్పుడెప్పుడా అని నిరుద్యోగులు ఎదురుచూసిన జాబ్ క్యాలెండర్‌ను ఎట్టకేలకు అసెంబ్లీ వేదికగా శుక్రవారం విడుదల చేసింది. వచ్చే ఏడాది ఆగస్టు లోపు ఏయే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్లు వెలువడతాయి, ఆయా ఉద్యోగాల భర్తీకి పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తురు అనే సమాచారంతో క్యాలెండర్‌ను ఇచ్చింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విడుదల చేసిన ఈ జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వం గ్రూప్-1 అభ్యర్థులకు తీపికబురు చెప్పింది. జాబ్ క్యాలెండర్‌లో పేర్కొన్న ప్రకారం.. ఈ ఏడాది ఫిబ్రవరిలో జారీ అయిన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు సంబంధించిన మెయిన్స్ పరీక్షలను అక్టోబరులో నిర్వహిస్తారు. అలాగే, అక్టోబరు నెలలో మరికొన్ని గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసి 2025 ఫిబ్రవరిలో ప్రిలిమ్స్, జూలైలో మెయిన్స్ నిర్వహిస్తారు. అలాగే, డిసెంబరులో

కొత్తగా 13,505 ఉద్యోగాల భర్తీకి అనుమతులు

మిగతా 12వ పేజీలో...

భూ రికార్డులపై కొత్త ఆర్వోఆర్

సభ ముందుకు 2024 రికార్డ్ ఆఫ్ రైట్స్ ముసాయిదా బిల్లు
ధరణిలో పరిష్కారం దొరకని సమస్యలను పరిష్కరించేందుకే
క్షేత్రస్థాయిలోనే భూ సమస్యల నివారణ దిశగా రూపకల్పన
20 సెక్షన్ల కింద సమస్యల్ని పరిష్కరించుకొనే వెసులుబాటు
మ్యుటేషన్ సమస్యలన్నీ తహసీల్దార్, ఆర్డీవో పరిధిలోనే క్లోజ్
రికార్డుల్లో తప్పులు దొర్లితే అప్పీలుకూ వెసులుబాటు
ప్రతి కమతానికి భూధార్ నంబరు కేటాయింపు
సెక్షన్-6 కింద సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం
ముసాయిదా బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణ
ఇందుకు ఈ నెల 23 వరకు గడువు

హైదరాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): భూ క్రయవిక్రయాలు, తప్పుల సవరణలకు సంబంధించి రైతులకు అత్యంత సమస్యాత్మకంగా మారిన 2020 ఆర్వోఆర్ (రికార్డ్ ఆఫ్ రైట్స్) చట్టాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసేందుకు కాంగ్రెస్ సర్కారు సమాయత్తమైంది. ఈ మేరకు భూ రికార్డుల నిర్వహణ కోసం '2024-ఆర్వోఆర్'ను తెచ్చేందుకు సంకల్పించింది. తద్వారా ధరణి పోర్టల్ స్థానంలో కొత్తగా భూమాత పోర్టల్‌ను తెచ్చే చర్యలను వేగవంతం చేసింది. ఈ 2024-ఆర్వోఆర్ ముసాయిదా

మిగతా 13వ పేజీలో...

'ధరణి' పేర ఓ పెద్దమనిషి
దగా చేశారు!


అదో మాయదారి పోర్టల్..
ఇద్దరు రూపొందించారు
రైతుల పాలిట అదో శాపం..
ఆత్మహత్యలూ జరిగాయి
ఇళ్లలో చిచ్చుపెట్టిన దొరలు..
గడీలు నింపుకొన్నారు
'ధరణి' స్థానంలో రైతు
నేస్తంగా ఉండేలా వ్యవస్థ
ఇది దేశంలోనే ఓ గొప్ప
రెవెన్యూ చట్టం: పొంగులేటి
అసెంబ్లీలో చర్చ
13

సర్కారు జాబ్ క్యాలెండర్ బోగస్!

రాహుల్‌కు, రేవంత్‌కు అశోక్‌నగర్ వచ్చే దమ్ముందా?
అక్కడికొస్తే నిరుద్యోగులు వారిద్దరినీ తన్ని తరిమేస్తరు
శాడిస్ట్ సీఎం.. బజారుభాష మాట్లాడిస్తున్నరు: కేటీఆర్
శాసనసభ దుశ్శాసన సభగా మారింది: హరీశ్
గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నిరసన
అరెస్ట్ చేసి తెలంగాణభవన్‌కు తరలించిన పోలీసులు
12

తోలు తీస్తా..

బయటికిరా.. చూసుకుందాం
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో దానం
ఇక్కడే చూసుకుందాం: కౌశిక్
అక్బరుద్దీన్ సూచనతో
క్షమాపణ కోరిన దానం
13



పశ్చిమ కనుమల్లో మైనింగ్ బంద్!


6 రాష్ట్రాల్లోని 56,800 కి.మీ.ల ప్రాంతం పర్యావరణపరంగా సున్నితమైనది
మైనింగ్, క్వారీయింగ్ నిషేధం.. ఇప్పటికే ఉన్న వాటిని దశలవారీగా నిలిపివేయాలి
కొత్తగా భారీ నిర్మాణాలు, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులూ చేపట్టవద్దు
5వ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల.. సూచనలు, అభ్యంతరాలకు 60 రోజులు
2

వర్గీకరణపై బీజేపీ, కాంగ్రెస్‌ల
వ్యూహాత్మక మౌనం!

జాతీయ స్థాయిలో నోరెత్తని
రెండు పార్టీల నేతలు
రాష్ట్రాల స్థాయిలోనే
స్పందించాలని నిర్ణయం
ఆచితూచి మాట్లాడాలని
బీజేపీ నేతలకు
అధినాయకత్వం సూచన
14


సాగర్‌కు భారీ వరద!

నాగార్జున క్రస్ట్‌గేట్లను
తాకిన నీటి మట్టం
శ్రీశైలం నుంచి
5.56 లక్షల ప్రవాహం
ఏ క్షణమైనా గేట్లు ఎత్తే
అవకాశం



'హ్యాట్రిక్' దిశగా మను భాకర్

మూడో పతకానికి
చేరువైన స్టార్ షూటర్
25 మీటర్ల పిస్టల్
ఈవెంట్‌లో ఫైనల్‌కు
నేడే తుది సమరం
11





ఉత్తరాదిలో వాన బీభత్సం



కేదార్‌నాథ్ మార్గంలో చిక్కుకుపోయిన యాత్రికులను కాపాడుతున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

» ఉత్తరాఖండ్‌లో 14 మంది మృతి.. కేదార్‌నాథ్ మార్గం ధ్వంసం

న్యూఢిల్లీ, డెహ్రాడూన్, ఆగస్టు 2: భారీ వర్షాలు ఉత్తరాది రాష్ట్రాల్లో బీభత్సం సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు కేదార్‌నాథ్ యాత్రా మార్గంపై తీవ్రంగా ధ్వంసమైంది. పలుచోట్ల కొండచరియలు విరిగిపడడంతో ఘోరాపరావ్, లింకోలి, బడీ లింకోలి, భీంబలి ప్రాంతాల్లో బండరాళ్లు పడి ట్రెక్కింగ్ మార్గం మూసుకుపోయింది. దీంతో కేదార్‌నాథ్ యాత్రను నిలిపివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలకు 14 మంది చనిపోయారని, పది మంది గాయపడ్డారని, ఓ ఇల్లు కూలిపోయిందని అధికారులు తెలిపారు. సుమారు 700 మందికిపైగా వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకుపోయారని వెల్లడించారు. ఇప్పటివరకూ 737 మందిని హెలికాప్టర్ల ద్వారా రక్షించామని, సహాయక బృందాలు 2,670 మందిని సోన్‌ప్రయాగ్ ప్రాంతానికి తరలించాయని పేర్కొన్నారు. టెహ్రి, రుద్రప్రయాగ్ జిల్లాల్లో భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణం నేపథ్యంలో కేదార్‌నాథ్ యాత్రను రెండు రోజులపాటు నిలిపివేసినట్టు ఉత్తరాఖండ్ డీజీపీ అభినవ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం రుద్రప్రయాగ్ జిల్లాలోని మందాకిని, అలకనంద నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. మరోవైపు ఉత్తరాఖండ్‌లోని పలు జిల్లాలకు కూడా వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కాగా, శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ఢిల్లీలోని పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. ఢిల్లీలో ఈ నెల 5వ తేదీ వరకు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ప్రకటించింది.

కోచింగ్ సెంటర్‌లో మరణాల కేసు సీబీఐకి

న్యూఢిల్లీ, ఆగస్టు 2: ఢిల్లీలో సివిల్స్ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లో ముగ్గురు అభ్యర్థులు మరణించిన ఘటనపై దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దర్యాప్తును పర్యవేక్షించడానికి ఓ అధికారిని నియమించాలని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌కు సూచించింది. కేసు దర్యాప్తును సక్రమంగా నిర్వహించని ఢిల్లీ పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల తీరును కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. బేస్‌మెంట్‌లో వరదలకు కారణమయ్యాడంటూ ఎస్‌యూవీ డ్రైవర్ మనుజ్‌ను అరెస్టు చేయడాన్ని కూడా విమర్శించింది. 'ఇంకా నయం! బేస్‌మెంట్‌లోకి వెళ్లావంటూ వరద నీటిపై చలానా రాయలేదు' అని కోర్టు వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది.



నాపై ఈడీ దాడులకు ప్రణాళిక!

ఈడీలో పనిచేసే వారే చెప్పారు: రాహుల్



న్యూఢిల్లీ, ఆగస్టు 2: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తనపై దాడులు చేసేందుకు సిద్ధమవుతోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. లోక్‌సభలో 'చక్రవ్యూహం' అంటూ తాను చేసిన ప్రసంగం కేంద్ర ప్రభుత్వ పెద్దలకు నచ్చలేదన్నారు. ఆ ప్రసంగం నేపథ్యంలో త్వరలోనే తనపై ఈడీ దాడులకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. 'ఆ ఇద్దరిలో ఒకరికి తన చక్రవ్యూహం ప్రసంగం నచ్చలేదని తెలుస్తోందని, అందువల్లే తనపై దాడులకు సిద్ధమవుతున్నట్లు ఈడీలో పనిచేస్తున్న కొంతమంది తెలిపారని రాహుల్ పేర్కొన్నారు. 'ఈ దాడుల కోసం ఎదురుచూస్తున్నా. చాయ్, బిస్కట్లు సిద్ధంగా ఉంచండి' అని ఈడీ డైరెక్టరేట్ ఖాతాను ట్యాగ్ చేస్తూ రాహుల్ గాంధీ శుక్రవారం తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చలో భాగంగా సోమవారం లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ఆరుగురు వ్యక్తులు దేశం మొత్తాన్ని 'పద్మవ్యూహం'లోకి నెట్టివేస్తున్నారని ధ్వజమెత్తారు. మహాభారతంలోని కీలక ఘట్టమైన పద్మవ్యూహాన్ని, వీరమరణం పొందిన అభిమన్యుడిని ప్రస్తావిస్తూ.. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా తదితరులపై విమర్శలు గుప్పించారు. అయితే, తనపై ఈడీ దాడులు జరగొచ్చన్న రాహుల్ గాంధీ ఆరోపణలను బీజేపీ తిప్పికొట్టింది. వయనాడ్ ఎంపీగా అక్కడ జరిగిన విషాద ఘటనకు బాధ్యత వహించాల్సి వస్తుందనే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తింది.

తల్లీబిడ్డల కోసం బేబీ బెర్తులు



న్యూఢిల్లీ, ఆగస్టు 2: రైళ్లలో ప్రయాణించే చంటి బిడ్డల తల్లుల కోసం బేబీ బెర్తులను ప్రయోగాత్మకంగా తీసుకువచ్చామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. శుక్రవారం రాజ్యసభలో బీజేపీ ఎంపీ సుమర్ సింగ్ సోలంకీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా బేబీ బెర్తుల గురించి వెల్లడించారు. "లఖ్‌నవూ మెయిల్ రైలులో ఒక కోచ్‌లోని రెండు దిగువ బెర్తులకు బేబీ బెర్తులను ప్రయోగాత్మకంగా తీసుకువచ్చాం. అయితే సామాన్లు పెట్టుకునే స్థలం తగ్గిపోవడం, సీట్ల మధ్య దూరం తక్కువగా ఉండడం వంటి సమస్యలు మా దృష్టికి వచ్చాయి. ప్యాసింజర్ కోచ్‌లలో ఎప్పటికప్పుడు మార్పులు జరుగుతుంటాయి" అని మంత్రి తెలిపారు. ఈ ప్రయోగం విజయవంతమైతే దేశవ్యాప్తంగా అన్ని రైళ్లలో బేబీబెర్తులను ప్రవేశపెడతాం అని పేర్కొన్నారు. బేబీ బెర్తులను అవసరం లేనప్పుడు లోయర్ బెర్తు కిందకు మడతపెట్టొచ్చు.

ప్రపంచంలోని 108 దేశాల్లో భారత విద్యార్థులు

న్యూఢిల్లీ, ఆగస్టు 2: ఉన్నత విద్య కోసం ప్రపంచంలోని పలు దేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య ప్రతి ఏడాదీ పెరుగుతోంది. 2024 సంవత్సరంలో 13,35,878 మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి వివిధ దేశాలకు వెళ్లారని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. రాజ్యసభలో గురువారం ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈ వివరాలను తెలిపారు. 'యూఎస్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ, ఫ్రాన్స్, సింగపూర్, రష్యా, ఇజ్రాయెల్, ఉక్రెయిన్ వంటి 108 దేశాల్లో మన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో అత్యధికంగా కెనడాలో 4,27,000 మంది చదువుతున్నారు. యూఎస్‌లో 3,37,630 మంది, చైనాలో 8,500 మంది, ఇజ్రాయెల్‌లో 900 మంది, ఉక్రెయిన్‌లో 2,510 మంది పాకిస్థాన్‌లో 14 మంది చదువుతున్నారు' అని కేంద్ర మంత్రి వివరించారు.

భారత్‌లో డిజిటలైజేషన్‌తో పేదరికం నుంచి 80 కోట్ల మంది బయటకు!

న్యూయార్క్, ఆగస్టు 2: భారత్‌లో 80 కోట్ల మంది ప్రజలు కేవలం ఐదారేళ్లలోనే పేదరికం నుంచి బయటపడ్డారని ఐక్యరాజ్యసమితి(ఐరాస) జనరల్ అసెంబ్లీ(యూఎన్‌జీఏ) అధ్యక్షుడు డెన్నిస్ ఫ్రాన్సిస్ తెలిపారు. దీనికి కారణం స్మార్ట్ ఫోన్ల వినియోగమేనని పేర్కొన్నారు. "భారత్‌లోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఒకప్పుడు బ్యాంకు లావాదేవీలు తెలియవు. చెల్లింపులు ఎలా చేయాలో తెలీదు. కానీ, ఈ రోజు వారంతా తమ బిల్లులను స్మార్ట్ ఫోన్ల ద్వారా చెల్లిస్తున్నారు. నగదును అందుకుంటున్నారు. ఆర్డర్లు పెడుతున్నారు" అని వ్యాఖ్యానించారు. వేగవంతమైన అభివృద్ధికి డిజిటలైజేషన్ ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలకు కూడా ఫోన్ సిగ్నల్స్ అందించడం, ఇంటర్నెట్‌ను విస్తరించడం దీనికి దోహదపడ్డాయని తెలిపారు. దక్షిణాసియాలోని ఇతర దేశాలు కూడా భారత్ మాదిరిగా డిజిటలైజేషన్‌లో దూసుకుపోవాల్సిన అవసరం ఉందని, భారత్‌ను అనుసరించాలని ఫ్రాన్సిస్ పేర్కొన్నారు.

'యూఎస్ తలసరి'లో 4వ వంతుకు చేరేందుకు భారత్‌కు 75 ఏళ్లు: వరల్డ్ బ్యాంకు

న్యూఢిల్లీ, ఆగస్టు 2: వచ్చే కొన్ని దశాబ్దాల కాలంలో భారత్ సహా 100కు పైగా దేశాలు అధిక ఆదాయం కలిగిన దేశాలుగా ఎదిగేందుకు తీవ్రమైన అవరోధాలను ఎదుర్కొనే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొంది. అలాగే అగ్రరాజ్యం అమెరికా తలసరి ఆదాయంలో నాలుగో వంతు(25 శాతం)ను చేరుకోవడానికి భారత్‌కు దాదాపు 75 ఏళ్లు పడుతుందని అంచనా వేసింది. అదే చైనాకు పదేళ్లకు పైగా పట్టే అవకాశం ఉందని 'వరల్డ్ డెవలప్‌మెంట్ రిపోర్టు 2024: ది మిడిల్ ఇన్‌కమ్ ట్రాప్' పేర్కొంది. గడిచిన 50 ఏళ్ల చరిత్రను గమనిస్తే, సంపద వృద్ధి చెందుతున్న దేశాల తలసరి ఆదాయం.. అమెరికా వార్షిక తలసరి జీడీపీలో 10 శాతానికి (8,000 డాలర్లు) మించలేకపోతున్నాయని రిపోర్టు పేర్కొంది. 2023 చివరి నాటికి 108 దేశాలను మధ్య ఆదాయ దేశాలుగా వర్గీకరించారు. వీటి వార్షిక తలసరి జీడీపీ 1,136 డాలర్ల నుంచి 13,845 డాలర్ల శ్రేణిలో ఉంది.

దుబాయ్‌కు పూజా ఖేద్కర్ పరార్?

న్యూఢిల్లీ, ఆగస్టు 2: మహారాష్ట్రకు చెందిన వివాదాస్పద మాజీ ట్రైనీ ఐఏఎస్ పూజా ఖేద్కర్ ఆచూకీ తెలియడం లేదు. తప్పుడు ధ్రువీకరణ పత్రాల చీటింగ్ కేసులో తనను అరెస్ట్ చేస్తారనే భయంతో ఆమె దుబాయ్‌కు పారిపోయినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆమె కోసం పోలీసులు గాలిస్తున్నారు. పూజ తన ఫోన్‌ను కూడా స్విచాఫ్ చేసుకున్నారు. యూపీఎస్సీకి తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించిన కేసులో ఢిల్లీ కోర్టు పూజకు ముందస్తు బెయిల్ నిరాకరించిన సంగతి తెలిసిందే. పూజా ఖేద్కర్ వివాదం నేపథ్యంలో మరో ఆరుగురు సివిల్ సర్వెంట్ల వైకల్య పత్రాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర సిబ్బంది, శిక్షణ శాఖ (డీవోపీటీ) వారి పత్రాలను పరిశీలించనున్నట్టు అధికారవర్గాలు తెలిపాయి.

డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా కమల ఖరారు

వాషింగ్టన్, ఆగస్టు 2: నవంబరులో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ బరిలో నిలిచారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో ఆమె అమీతుమీ తేల్చుకోనున్నారు. ఈ మేరకు కమల అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ డెమొక్రటిక్ పార్టీ స్టాండింగ్ కమిటీ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. దీనిపై స్పందించిన కమలా హ్యారిస్ "అధ్యక్ష అభ్యర్థిగా నామినేట్ అయినందుకు గర్వంగా ఉంది" అని పేర్కొన్నారు.

పశ్చిమ కనుమల్లో మైనింగ్ బంద్!



శుక్రవారం వయనాడ్‌లో పర్యటిస్తున్న రాహుల్, ప్రియాంక

6 రాష్ట్రాల్లోని 56,800 కి.మీ.ల ప్రాంతం పర్యావరణపరంగా సున్నితమైనది

» మైనింగ్, క్వారీయింగ్, ఇసుక తవ్వకాలపై నిషేధం

» 5వ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 2: పశ్చిమ కనుమల్లోని 56,800 కి.మీ.ల ప్రాంతాన్ని 'పర్యావరణపరంగా సున్నితమైన ప్రాంతం'గా (ఈఎస్ఏ)గా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం 5వ ముసాయిదా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. జూలై 31న విడుదలైన ఈ నోటిఫికేషన్‌పై ఏమైనా సూచనలు, అభ్యంతరాలు ఉంటే 60 రోజుల్లోగా తెలియజేయాలని పేర్కొంది. కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడి, వరద బీభత్సంలో 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో కేంద్రం ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. తాజా నోటిఫికేషన్ ప్రకారం పశ్చిమ కనుమలు విస్తరించిన ఆరు రాష్ట్రాల్లోని భూభాగాన్ని ఈఎస్ఏగా ప్రకటించారు. దీని కింద కర్ణాటకలో 20,668 చదరపు కి.మీ.లు, మహారాష్ట్రలో 17,340 చదరపు కి.మీ.లు, కేరళలో వయనాడ్ జిల్లాలోని 13 గ్రామాలతోపాటు మొత్తం 9,933 చదరపు కి.మీ.లు, తమిళనాడులో 6,914 చదరపు కి.మీ.లు, గోవాలో 1,461 చదరపు కి.మీ.లు, గుజరాత్‌లో 449 కి.మీ.ల ప్రాంతం ఉంది. ముసాయిదా నోటిఫికేషన్ ప్రకారం, ఈఎస్ఏగా పరిగణించే ప్రాంతంలో మైనింగ్, క్వారీయింగ్, ఇసుక తవ్వకాలపై పూర్తి నిషేధం ఉంటుంది. ఇప్పటికే మైనింగ్ జరుగుతుంటే లీజు గడువు పూర్తయిన తర్వాత లేదా తుది నోటిఫికేషన్ విడుదలైన ఐదేళ్లలోపు (ఏది ముందైతే అది) దానిని నిలిపివేయాలి. కొత్తగా బొగ్గు ఆధారిత (థర్మల్) విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయవద్దు. ఇప్పటికే ఉన్న వాటిని నడపవచ్చుగానీ, విస్తరించరాదు. భారీస్థాయి టౌన్‌షిప్‌లు, భవనాల నిర్మాణాలపై నిషేధం ఉంటుంది. కాగా, పెరుగుతున్న జనాభా, వాతావరణ మార్పులు, అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం పశ్చిమ కనుమలపై ఏ విధంగా ఉందన్నది అధ్యయనం చేయటానికి 2010లో ప్రముఖ పర్యావరణవేత్త మాధవ్ గాడ్గిల్ నేతృత్వంలో కేంద్రం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. పశ్చిమ కనుమల్లోని మొత్తం పర్వత ప్రాంతాన్ని ఈఎస్ఏగా ప్రకటించాలని ఈ కమిటీ 2011లో సిఫార్సు చేసింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమలు, స్థానికుల నుంచి ఈ సిఫార్సులపై వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో 2013లో కేంద్రప్రభుత్వం ఇస్రో మాజీ చైర్మన్ కే కస్తూరిరంగన్ సారథ్యంలో మరో ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. ఈ కమిటీ పశ్చిమ కనుమల్లో 37 శాతం భూభాగం (59,940 కి.మీ.లు) పర్యావరణపరంగా సున్నితమైనదని గుర్తించింది. ఇప్పటి వరకూ ఈ కమిటీ నాలుగు ముసాయిదా నోటిఫికేషన్లు విడుదల చేయగా, తాజాగా ఐదవది విడుదలైంది.



కాంగ్రెస్ తరపున 100 ఇళ్లు

వయనాడ్, ఆగస్టు 2: వయనాడ్‌లో సంభవించింది మహా విపత్తని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని ప్రత్యేకంగా పరిగణించాలని విపక్ష నేత రాహుల్‌గాంధీ సూచించారు. సోదరి ప్రియాంకతో కలిసి శుక్రవారం కూడా వయనాడ్‌లో పర్యటించిన ఆయన.. స్థానిక అధికారులతో చర్చించారు. కాంగ్రెస్ పార్టీ తరపున వయనాడ్‌లో 100కు పైగా ఇళ్లను నిర్మిస్తామని వాగ్దానం చేశారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం పొంచి ఉన్న ప్రాంతాల్లో నివసించబోమని ప్రజలు చెబుతున్నారని, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఇప్పటికే ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.

ఆ 45 మంది ఏమయ్యారు?

» హిమాచల్ మెరుపు వరదల్లో గల్లంతైనవారి ఆచూకీ కరువు..!

రుద్రప్రయాగ్, శిమ్లా, ఆగస్టు 2: కుంభవృష్టి కారణంగా సంభవించిన మెరుపు వరదల్లో గల్లంతైన హిమాచల్ ప్రదేశ్‌లోని మూడు జిల్లాలకు చెందిన 45 మంది ఆచూకీ ఇంకా దొరకలేదు. శ్రీఖండ్ మహాదేవ్ మార్గంలో మేఘ విస్ఫోటనంతో సర్పరా, గాన్వి, కుర్బన్ ప్రాంతాలోనే 30 మంది నీటిలో కొట్టుకుపోయారు. వీరికోసం తీవ్ర స్థాయిలో గాలింపు కొనసాగుతోంది. శుక్రవారం మరో మూడు మృతదేహాలు లభ్యం కావడంతో వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 8కి చేరింది. కులులోని నిర్మండ్, సాయింజ్, మలానా, మండిలోని పధార్, శిమ్లాలోని రాంపూర్ బుధవారం అర్ధరాత్రి ఆకస్మిక వర్షాలతో ప్రభావితమయ్యాయి. తొలుత ఐదుగురు చనిపోగా, ఇద్దరు పిల్లలు సహా ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. గల్లంతైనవారిలో 17 నుంచి 18 మంది మహిళలు, 8 నుంచి 9 మంది పిల్లలు ఉన్నట్లు హిమాచల్ సీఎం సుఖు తెలిపారు.

శాస్త్రవేత్తలపై ఆంక్షల ఉపసంహరణ

తిరువనంతపురం, ఆగస్టు 2: వయనాడ్‌పై విపత్తు విరుచుకుపడిన వేళ... శాస్త్రవేత్తలు, సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థలపై రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం ఆంక్షలు విధించడంపై కేరళ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఇటీవల కొండచరియలు విరిగిపడిన ఘటనలో తీవ్రంగా నష్టపోయిన మెప్పటి పంచాయతీ పరిధిలో శాస్త్రవేత్తలు పర్యటించరాదని, ప్రమాదంపై ఎటువంటి అభిప్రాయాలు మీడియాతో వెల్లడించకూడదని రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం గురువారం ఆదేశించింది. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో, ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని సీఎం విజయన్ శుక్రవారం ఆదేశించారు.

20 రోజుల్లో 14 మంది చిన్నారుల మృతి

» ఢిల్లీలోని ఓ మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఘటన

న్యూఢిల్లీ, ఆగస్టు 2: ఢిల్లీలోని ఓ మానసిక వికలాంగుల ఆశ్రమంలో 20 రోజుల వ్యవధిలో 14 మంది చిన్నారులు మృతి చెందడం కలకలం రేకెత్తిస్తోంది. వారి మరణాలకు కారణాలేంటన్నది ఇంకా తెలియక పోవడం గమనార్హం. రోహిణి ప్రాంతంలో ఢిల్లీ ప్రభుత్వం మానసిక వికలాంగుల కోసం ఆశాకిరణ్ షెల్టర్ హోం నడుపుతోంది. అయితే గత 20 రోజుల్లోనే ఈ షెల్టర్‌లో ఉంటున్న వారిలో 14 మంది మృత్యువాత పడడంతో ఆందోళన చెలరేగింది. ఈ మరణాలపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్‌జీ) వీకే సక్సేనా విచారణకు ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే అన్ని షెల్టర్ హోంలపై వారం రోజుల్లో సమగ్ర నివేదిక అందజేయాలని ఉన్నతాధికారులను ఎల్‌జీ ఆదేశించినట్లు రాజ్‌నివాస్ వెల్లడించింది. షెల్టర్‌లో మరణాల వ్యవహారంలో అధికారుల నిర్లక్ష్యం ఉందని తెలిస్తే సహించబోమని ఢిల్లీ మంత్రి అతిశీ తెలిపారు. ఘటనపై మెజిస్ట్రియల్ దర్యాప్తుకు ఆదేశించామని, 24 గంటల్లో ప్రాథమిక నివేదిక వస్తుందని చెప్పారు. మరణాల నేపథ్యంలో ఆప్ ప్రభుత్వం మీద జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖా శర్మ మండిపడ్డారు. కాగా, బీజేపీ నేతలు ఆశాకిరణ్ షెల్టర్ హోం వద్ద ఆందోళన చేపట్టారు. షెల్టర్‌లో పిల్లలకు శుభ్రమైన నీరు, సరిపడా భోజనం, వైద్యం అందించడం లేదని తమకు తెలిసిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

ప్రజ్వల్ కేసులో శృంగార వీడియోలు వాస్తవమే


బెంగళూరు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జేడీఎస్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై ఆరోపణలు వచ్చిన శృంగార వీడియోలు వాస్తవమైనవేనని ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదిక ఇచ్చింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలు ఒరిజినల్ అని ఎఫ్ఎస్ఎల్ అందులో పేర్కొంది. సోషల్ మీడియాలో ప్రచారమైన ఫొటోలు, వీడియోలు ఎడిట్ లేదా మార్ఫింగ్ జరగలేదని నిర్ధారించింది. ఎలాంటి యానిమేషన్, గ్రాఫిక్స్ ఉపయోగించలేదని ఎఫ్ఎస్ఎల్ నివేదికలో స్పష్టం చేసింది. దీంతో విచారణ మరింత లోతుగా జరిపేందుకు సిట్‌కు అవకాశం లభించింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోల్లో మహిళలు మాత్రమే కనిపించారు. అందులో ఎక్కడా పురుషుడి ముఖం కనిపించలేదు. ప్రస్తుతానికి అశ్లీల వీడియోల్లో ఉన్నది ప్రజ్వల్ అవునా కాదా అనేది తేలాల్సి ఉంది.

నీట్ లీకేజీ పెద్ద ఎత్తున జరగలేదు

అందుకే ఆ పరీక్షను రద్దుకు ఆదేశించలేదు: సుప్రీం

» పరీక్షల నిర్వహణలో లోపాలను దిద్దుకోవాలని ఎన్‌టీఏకి సూచన

» సెప్టెంబరు 30కల్లా నివేదిక ఇవ్వాలని రాధాకృష్ణన్ కమిటీకి ఆదేశం



న్యూఢిల్లీ, ఆగస్టు 2: నీట్ లీకేజీ పెద్ద ఎత్తున జరగనందునే ఆ పరీక్షను రద్దు చేయాలంటూ ఆదేశాలు జారీచేయలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈమేరకు జూలై 23న తాము ఇచ్చిన తీర్పునకు సంబంధించి కారణాలను సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం వివరించింది. "హజారీబాఘ్, పట్నాలో మినహా నీట్ పరీక్ష పవిత్రతను దెబ్బతీసేలా విస్తృతస్థాయిలో లీకేజీ జరగలేదు" అని తేల్చిచెప్పింది. పరీక్షల నిర్వహణలో లోపాలను సరిదిద్దుకోవాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి (ఎన్‌టీఏ) సూచించింది. అలాగే.. ఎన్‌టీఏ పనితీరును సమీక్షించేందుకు, పరీక్షల సంస్కరణలకు సంబంధించిన సిఫారసుల నిమిత్తం ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలో ఏర్పాటైన ప్యానెల్ పరిశీలించాల్సిన అంశాల పరిధిని పెంచుతూ కొన్ని సూచనలు చేసింది. పరీక్షాకేంద్రాల కేటాయింపు ప్రక్రియపై సమీక్ష, అభ్యర్థుల గుర్తింపుపత్రాల తనిఖీ, పరీక్షాకేంద్రాల్లో సీసీటీవీల పర్యవేక్షణ తదితర 8 అంశాలకు సంబంధించి సమగ్ర సమీక్ష జరిపి.. పరీక్షల వ్యవస్థలో లోపాలను సరిదిద్దే చర్యలను సూచిస్తూ సెప్టెంబరు 30నాటికి నివేదికను సమర్పించాలని కమిటీని ఆదేశించింది. ఆ నివేదిక అమలుపై కేంద్ర విద్యాశాఖ అక్టోబరు 15 నాటికి నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. నీట్-యూజీ లీకేజీ విస్తృత స్థాయిలో జరగలేదు కాబట్టే ఆ పరీక్ష రద్దుకు ఆదేశించలేదన్న సుప్రీం వ్యాఖ్య.. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరి సరైనదేనని నిరూపించే విధంగా ఉందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ట్వీట్ చేశారు. నీట్ లీకేజీ పెద్ద ఎత్తున జరిగిందంటూ కొన్నాళ్లుగా విస్తృతస్థాయిలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని సుప్రీం తీర్పు నిర్ద్వంద్వంగా కొట్టిపారేసిందని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి అవకతవకలకూ ఆస్కారం లేని విధంగా.. పారదర్శకంగా.. ఒక్క తప్పు కూడా జరగకుండా పరీక్షలు నిర్వహించే విధానానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు.. నీట్ వ్యవస్థ రద్దు కోరుతూ డీఎంకే ఎంపీ ఎం.మొహమ్మద్ అబ్దుల్లా.. శుక్రవారం మధ్యాహ్నం రాజ్యసభలో ప్రైవేటు మెంబర్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. విద్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితా నుంచి తొలగించి.. రాష్ట్రాల జాబితాలో చేర్చేలా చట్టం తేవాలని అందులో కోరారు. వైద్యవిద్యలో ప్రవేశాలను రాష్ట్రప్రభుత్వాల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించుకునేలా పాతపద్ధతికి మళ్లే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. అయితే.. పార్లమెంటరీ విధానాలకు, సుప్రీంకోర్టు తీర్పు స్ఫూర్తికి వ్యతిరేకంగా ఉన్న ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర మంత్రి జయంత్ చౌదరి విజ్ఞప్తి చేశారు. ఈ తీర్మానంపై చర్చ సందర్భంగా మాట్లాడిన కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా.. నీట్ ప్రవేశపెట్టడానికి ముందు వైద్య విద్య బహిరంగ వ్యాపారంలా ఉండేదని, పీజీ సీట్లను రూ.8 కోట్ల నుంచి రూ.13 కోట్లకు అమ్ముకునేవారని పేర్కొన్నారు.

ఎన్నికల బాండ్లపై సిట్ విచారణకు నో

ఎన్నికల బాండ్ల పథకంపై కోర్టు పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి విచారణ జరపాలంటూ దాఖలైన పలు పిటిషన్లను శుక్రవారం సుప్రీంకోర్టు కొట్టేసింది. ఎన్నికల బాండ్ల పథకం వెనక కార్పొరేట్ కంపెనీలకు-రాజకీయ పార్టీలకు మధ్య క్విడ్ ప్రోకో నడుస్తోందని.. దీనిపై విస్తృత దర్యాప్తునకు ఆదేశించాలంటూ పలు ఎన్జీవో సంస్థలు వేసిన పిల్‌పై కోర్టు శుక్రవారం విచారించింది. సాధారణ చట్టం మేరకు చర్యలు తీసుకునే మార్గాలున్నప్పటికీ.. దీనిపై మాజీ న్యాయమూర్తితో విచారణకు ఆదేశించడం అనుచితమే అవుతుందని వ్యాఖ్యానించింది. ఎన్నికల బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు ఫిబ్రవరిలోనే రద్దు చేసిన సంగతి తెలిసిందే.

కేంద్ర-రాష్ట్రాల మధ్య వారధిగా గవర్నర్లు



» గిరిజనుల సంక్షేమానికి కృషి చేయాలి

» ఢిల్లీలో గవర్నర్ల సదస్సులో మోదీ పిలుపు

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమర్థవంతమైన వారధి నిర్మించేందుకు గవర్నర్లు కీలక పాత్ర పోషించాలని ప్రధాని మోదీ అన్నారు. శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో గవర్నర్ల సదస్సునుద్దేశించి ఆయన ప్రసంగించారు. అణగారిన వర్గాలకు న్యాయం లభించే విధంగా ప్రజలు, సామాజిక సంస్థలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. గవర్నర్ పదవి రాజ్యాంగ పరిధిలోనే ప్రజలకు సేవ చేసేందుకు ఏర్పర్చిన ముఖ్యమైన వ్యవస్థ అని ఆయన అన్నారు. ముఖ్యంగా ఆదివాసీ ప్రజల ప్రయోజనాలకు గవర్నర్లు తోడ్పడాలని చెప్పారు. గవర్నర్ల సదస్సును ప్రారంభించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము....జాతీయ లక్ష్యాలు సాధించేందుకు తోడ్పడాలని గవర్నర్లకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర సంబంధాలను బలోపేతం చేసేందుకే కాక, సామాన్యులకు సంక్షేమ కార్యక్రమాలు చేరేందుకూ కృషి చేయాలన్నారు. క్రిమినల్ న్యాయవ్యవస్థకు సంబంధించిన కొత్త చట్టాలతో న్యాయ వ్యవస్థలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని ఆమె చెప్పారు. ప్రజాస్వామ్యం సాఫీగా పనిచేయాలంటే కేంద్ర ఏజెన్సీలు అన్ని రాష్ట్రాల్లో సమన్వయంతో పనిచేయాలని, ఇందుకు ఏ విధంగా కృషి చేయాలో రాజ్యాంగాధినేతలుగా గవర్నర్లు సూచించాలని ఆమె కోరారు. రాష్ట్రాల్లో చాన్సలర్లుగా కూడా గవర్నర్లు బాధ్యతలు నిర్వర్తిస్తున్నందువల్ల నూతన విద్యావిధానం సూచించిన సంస్కరణలు అమలు అయ్యేలా చూడాలని సూచించారు. సహజ వ్యవసాయ విధానాలను పెంపొందించేందుకు రాజ్‌భవన్లు మార్గదర్శకం కావాలని చెప్పారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖడ్, హోంమంత్రి అమిత్‌షా కూడా రెండు రోజుల సదస్సులో తొలిరోజు ప్రసంగించారు. అభివృద్ధి పనులకు ఊతం ఇచ్చేందుకు ఆశావహ జిల్లాలు, చైతన్యవంతమైన గ్రామాలను సందర్శించాలని అమిత్ షా....గవర్నర్లను కోరారు.

'యాక్సియోమ్ స్పేస్'తో ఇస్రో ఒప్పందం

యాక్సియోమ్-4 మిషన్‌కు గగన్ యాత్రికులు

ప్రధాన పైలట్‌గా గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా



శుభాన్షు



ప్రశాంత్

బెంగళూరు, ఆగస్టు 2: ఇస్రో, అమెరికాకు చెందిన యాక్సియోమ్ స్పేస్ ఇంక్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి మానవసహిత యాత్ర లక్ష్యంతో యాక్సియోమ్-4 మిషన్‌ను చేపట్టిన ఈ సంస్థతో తమ హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్ ఒప్పందం చేసుకున్నట్టు ఇస్రో వెల్లడించింది. ఈ ఒప్పందంలో భాగంగా మిషన్‌కు అవసరమైన ఇద్దరు గగన్‌యాత్రికులను ప్రధాన, బ్యాకప్ పైలట్లుగా సిఫారసు చేసినట్టు తెలిపింది. గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా ఈ మిషన్‌కు ప్రధాన పైలట్‌గా, గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ బ్యాకప్ పైలట్‌గా వ్యవహరిస్తారని పేర్కొంది. 'ఈ మిషన్ కోసం కేటాయించిన క్రూ సిబ్బందిని ఐఎస్ఎస్‌కు పంపేందుకు మల్టీలేటరల్ క్రూ ఆపరేషన్స్ ప్యానెల్ (ఎంసీవోపీ) అనుమతిస్తుంది. ఈ నెల మొదటి వారంలో ఈ ఇద్దరు గగన్ యాత్రికులు మిషన్ కోసం అవసరమైన శిక్షణను ప్రారంభిస్తారు' అని ఇస్రో వెల్లడించింది. ఈ మిషన్‌లో భాగంగా గగన్‌యాత్రికులు ఐఎస్ఎస్‌లో పరిశోధనలు చేపట్టడంతోపాటు అంతరిక్ష కార్యకలాపాల్లో పాల్గొంటారని తెలిపింది. మిషన్‌కు ప్రధాన పైలట్‌గా ఎంపికైన గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాకు 2 వేల గంటలు విమానం నడిపిన అనుభవం ఉంది.

కేంద్రం చేతిలో గవర్నర్ కీలుబొమ్మ

కర్ణాటక సీఎం సిద్దరామయ్య

బెంగళూరు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): 'నోటీసులకు భయపడను.. తప్పు చేసి ఉంటే కదా వెనుకాడాల్సింది..? వీటన్నింటినీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నా' అని కర్ణాటక సీఎం సిద్దరామయ్య అన్నారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) అవినీతి ఆరోపణలపై గవర్నర్ షోకాజ్ నోటీసులు జారీ చేసిన తర్వాత తొలిసారిగా సీఎం శుక్రవారం స్పందించారు. గవర్నర్ కేంద్రప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలా మారారని విమర్శించారు. జేడీఎస్, బీజేపీ నాయకుల చేతిలోనూ ఆయన కీలుబొమ్మేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. 136 మంది ఎమ్మెల్యేల మద్దతుతో ముఖ్యమంత్రిని అయ్యానని, ముడా వ్యవహారంలో తన భాగస్వామ్యం లేకున్నా ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

హెచ్ 1 బీ వీసాల లాటరీ రిగ్గింగ్

ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కంది శ్రీనివాస్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు

ఒకే అభ్యర్థి పేరిట పెద్దఎత్తున దరఖాస్తులు

చర్చనీయాంశంగా బ్లూమ్ బెర్గ్ వార్తా కథనం

నా వ్యాపారాలను దెబ్బతీసే కుట్ర

చట్టపరంగా చర్యలు తీసుకుంటా: కంది



హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): అమెరికాలో ఉద్యోగం చేసే అవకాశాన్ని కల్పించే హెచ్1బీ వీసా లాటరీ వ్యవస్థలో రిగ్గింగ్ జరుగుతోందని.. ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కంది శ్రీనివాస్‌రెడ్డికి అందులో ప్రమేయం ఉందని పేర్కొంటూ అమెరికాకు చెందిన బ్లూమ్‌బెర్గ్ వార్తాసంస్థ ఒక సంచలన కథనాన్ని ప్రచురించింది. అమెరికాలోని కంపెనీలు.. విదేశాలకు చెందిన ప్రతిభావంతులను తమ సంస్థలో నియమించుకోవడానికి వీలు కల్పించే మార్గమే 'హెచ్-1బీ' వీసా. ఉదాహరణకు.. అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి కంపెనీలు నేరుగా కొంతమందిని నియమించుకుని వారికి హెచ్-1బీ వీసా కోసం దరఖాస్తు చేస్తాయి. అయితే, ఈ వీసాలు చాలా పరిమితంగా ఉండడం.. దరఖాస్తు చేసుకునేవారి సంఖ్య అందుకు కొన్ని రెట్ల సంఖ్యలో ఉండడంతో ప్రభుత్వమే లాటరీ ద్వారా ఎంపిక చేస్తుంది. ఆ లాటరీలో ఆయా కంపెనీలు దరఖాస్తు చేసుకున్నవారికి వీసా రావచ్చు. రాకపోవచ్చు. ఒక అభ్యర్థికి వీసా వచ్చే అవకాశం పెరగాలంటే.. ఆ అభ్యర్థి పేరుతో ఎక్కువ కంపెనీల ద్వారా దరఖాస్తు చేయడం (మల్టిపుల్ రిజిస్ట్రేషన్లు) ఒక మార్గం. కానీ, అది మోసం కిందికి వస్తుంది. ఆయా సంస్థల తరఫున హెచ్-1బీ వీసా పొందిన అభ్యర్థులను వారు వేరే కంపెనీలకు అద్దెకిస్తారు. అలాంటి మోసానికి పాల్పడ్డారన్నదే కంది శ్రీనివాస్‌రెడ్డిపై వచ్చిన ఆరోపణ. అమెరికాలో ఎమ్మెస్ చేసిన కంది శ్రీనివాస్‌రెడ్డి అక్కడే ఒక కంపెనీలో టెక్ కన్సల్టెంట్‌గా చేరారు. డాల్లో స్థిరపడ్డారు. 2013లో ఆయన 'క్లౌడ్‌బిగ్ డేటా టెక్నాలజీస్ ఎల్ఎల్‌సీ' పేరుతో ఒక కంపెనీని స్థాపించారు. 2020లో ఆ సంస్థ 280 వీసాల కోసం దరఖాస్తు చేసిందని.. శ్రీనివాస్‌రెడ్డి ఇదే తరహా పేరున్న మరో డజను కంపెనీలను నియంత్రిస్తున్నారని.. 2020 నుంచి ఇప్పటిదాకా ఆ కంపెనీలన్నీ కలిపి 300కుపైగా హెచ్-బీ దరఖాస్తులను పొందాయని.. బ్లూమ్‌బెర్గ్ తన కథనంలో పేర్కొంది. వీసాలు వచ్చాక.. ఆ కంపెనీలు ఆయా ఉద్యోగులను మెటా ప్లాట్‌ఫామ్స్, హెచ్ఎస్‌బీసీ, వంటి కంపెనీలకు ఇచ్చాయని వెల్లడించింది. క్లౌడ్ బిగ్ డేటా కంపెనీ సదరు ఉద్యోగుల జీతంలో 20-30% తీసుకున్నట్టు వివరించింది. అయితే.. కంది శ్రీనివాస్ రెడ్డి తనపై వచ్చిన ఆరోపణలను కొట్టిపారేశారు. రాజకీయ కక్షతో కొందరు తన వ్యాపారాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. "రాజకీయంగా ఎదుర్కొలేకనే నా మీద, నా కంపెనీల మీద బురద జల్లుతున్నారు. ఇలా తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా. లీగల్ నోటీసులు ఇచ్చి పరువు నష్టం కేసులు వేస్తా. మీడియాలో దుష్ప్రచారం చేసే వారిపై సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తా" అని హెచ్చరించారు.



నిరుడు భారీగా దరఖాస్తులు

అమెరికాలో 2020 నుంచి హెచ్1బీ వీసాల దరఖాస్తుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. 2023లో 4,46,000 దరఖాస్తులు రాగా.. ఆ ఏడాది జారీ చేసినవి కేవలం 85వేలు మాత్రమే. అందులో 11,600 వీసాలు బహుళజాతి ఔట్‌సోర్సింగ్ కంపెనీలకు వెళ్లాయి. మరో 22,600 వీసాలను 'ఐటీ స్టాఫింగ్ సంస్థలు' దక్కించుకున్నాయి. ఈ ఔట్‌సోర్సింగ్, ఐటీ స్టాఫింగ్ సంస్థలే మల్టిపుల్ రిజిస్ట్రేషన్లతో లాటరీ వ్యవస్థను రిగ్ చేశాయని బ్లూమ్‌బెర్గ్ వార్తాకథనం సారాంశం. అలా మల్టిపుల్ రిజిస్ట్రేషన్ల ద్వారా నిరుడు ఆయా కంపెనీలు 15,500 వీసాలు పొందినట్లు అందులో పేర్కొంది. అంటే గత ఏడాది కేటాయించిన మొత్తం వీసాల్లో.. దాదాపుగా ప్రతి ఆరు వీసాల్లో ఒకటి ఈ దందా ద్వారా వచ్చిందేనని వెల్లడించింది. ఇలా ఒకే అభ్యర్థి పేరిట ఒక స్టాఫింగ్ సంస్థ డజను కంపెనీల ద్వారా పదిసార్లు దరఖాస్తు చేయడంతో అర్హులైన వారికి అన్యాయం జరిగిందని వెల్లడించింది.

ఏసీబీకి చిక్కిన పర్వతగిరి ఎస్సై

» కేసు నుంచి తప్పించేందుకు రూ.70 వేలు డిమాండ్


ఏసీబీకి పట్టుబడిన డ్రైవర్, ఎస్సై

పర్వతగిరి, ఆగస్టు 2: నిందితులను కేసు నుంచి తప్పించడానికి లంచం తీసుకుంటూ వరంగల్ జిల్లా పర్వతగిరి ఎస్సై గుగులోత్ వెంకన్న అవినీతి నిరోధక శాఖ అధికారులకు శుక్రవారం చిక్కాడు. వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య వివరాల ప్రకారం గత నెల 27న బెల్లం లోడుతో వెళ్తున్న ట్రాలీ వాహనాన్ని అన్నారంషరీఫ్ వద్ద పర్వతగిరి పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అయితే పట్టుబడిన ముగ్గురు నిందితులను తప్పించేందుకు ఎస్సై వెంకన్న రూ.70వేలు డిమాండ్ చేశారు. అదే రోజు రూ.20వేలు ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేయడంతో వారిని వదిలేశాడు. స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు మరో రూ.50వేలు ఇవ్వాలని, లేకపోతే జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపిస్తానంటూ ఒత్తిడి చేయడంతో నిందితుడు బెల్లం వ్యాపారి బాదావత్ భాస్కర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అధికారుల పథకం ప్రకారం రూ.40వేలు ఇస్తామని శుక్రవారం భాస్కర్ ఎస్సైకి ఫోన్ చేయగా ఆయన తన డ్రైవర్ సదానందంకు ఇవ్వాలన్నాడు. ఆమేరకు డ్రైవర్‌కు డబ్బులివ్వడంతో అతను ఆ మొత్తం తీసుకుని ఎస్సై ఆఫీసుకు వెళ్లగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం ఎస్సై, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

గోరటి వెంకన్నకు హైకోర్టులో ఊరట

» అమరజ్యోతి వద్ద కేటీఆర్‌తో ఇంటర్వ్యూ కేసుపై స్టే

హైదరాబాద్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే గోరటి వెంకన్నకు హైకోర్టులో ఊరట లభించింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాజీ మంత్రి కేటీఆర్‌తో ప్రభుత్వ ఆస్తి అయిన 'అమరజ్యోతి' వద్ద ఎలాంటి అనుమతి లేకుండా ఇంటర్వ్యూ నిర్వహించారని, డ్రోన్ కెమేరాలు వినియోగించారని పేర్కొం టూ జీహెచ్ఎంసీ సిబ్బంది, కాంగ్రెస్ నేత జి.నిరంజన్ తదితరులు ఫిర్యాదు చేయడంతో సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారంటూ కేటీఆర్, గోరటి వెంకన్నను నిందితులుగా చేర్చారు. ఈ కేసును కొట్టేయాలని కోరుతూ గోరటి వెంకన్న హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం.. కేసులో తదుపరి అన్ని ప్రొసీడింగ్స్‌పై స్టే విధించడంతోపాటు దిగువ కోర్టులో పిటిషనర్ హాజరు నుంచి మినహాయింపు ఇస్తూ ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణ ఈనెల 22కు వాయిదా పడింది.

వీధి కుక్కలను పునరావాస కేంద్రాలకు తరలించండి

» ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): చిన్నపిల్లలు, వృద్ధులపై కుక్కల దాడులు పెరిగిపోయిన నేపథ్యంలో వాటిని పునరావాస కేంద్రాలకు తరలించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ, సంబంధిత స్థానిక సంస్థలకు ఆదేశాలు జారీచేసింది. యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) రూల్స్ ప్రకారం కుక్కల జననాలను తగ్గించాల్సి ఉందని తెలిపింది. నగరం బయట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. కుక్కల బెడదపై వచ్చే ఫిర్యాదులను స్వీకరించడానికి స్థానిక అథారిటీలు హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఏబీసీ రూల్స్‌లోని 10, 11, 15, 16 నిబంధనలు అమలు చేసి అమలు నివేదికను సమర్పించాలని పేర్కొంది. కుక్కల దాడులపై పత్రికల్లో వచ్చిన కథనాలను సుమోటోగా స్వీకరించిన పిటిషన్‌తోపాటు ఇదే అంశంపై దాఖలైన పలు పిటిషన్లపై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం శుక్రవారం మరోసారి విచారణ చేపట్టింది.

రేవంత్.. నీ పౌరుషం చచ్చిపోయిందా?

» బీఆర్ఎస్ అవినీతిని వెలికితీస్తానన్నావు

» మీరొచ్చి 9 నెలలైంది.. ఏం చేస్తున్నావ్?

» కేటీఆర్‌ను మార్షల్స్150 స్పీడ్‌తో విసిరారు

» మీడియా చిట్ చాట్‌లో ఎంపీ అరవింద్



న్యూఢిల్లీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): "రేవంత్.. నీ పౌరుషం చచ్చిపోయిందా?" అంటూ సీఎంను ఉద్దేశించి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో శుక్రవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. "ఇదే ముఖ్యమంత్రిని కొడంగల్‌లో రాత్రి 2 గంటలకు నిద్రలేపి మరీ ఎత్తకపోయి జైలులో పెట్టిండు కేసీఆర్. ఓటుకు నోటు కేసులో ఆరు నెలలు జైలుకు పంపిండు. ఫాంహౌస్ మీదకు ఏదో డ్రోన్ పంపిండని మళ్లీ అరెస్టు చేసిండు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే.. పదేళ్ల బీఆర్ఎస్ అవినీతిని వెలికితీస్తామని, తప్పు చేసినోళ్లను వదిలేదని లేదని రేవంత్ చెప్పారు. మరి.. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అవుతోంది. నీ పౌరుషం ఏమైంది. చచ్చిపోయిందా?" అని ప్రశ్నించారు. కవితను అరెస్టు చేయనంత కాలం ఎందుకు అరెస్టు చేయలేదని రేవంత్ సహా కాంగ్రెస్ వాళ్లు గగ్గోలు పెట్టారని, అరెస్టు చేసిన తర్వాతేమో మాట మార్చేశారని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత పదేళ్లుగా అసెంబ్లీ సమావేశాలను ఏదో మొక్కుబడిగా పెట్టారే తప్ప ప్రజా సమస్యలపై చర్చించే అవకాశమే ఇవ్వలేదన్నారు. కానీ ఇప్పుడు పదేళ్ల తర్వాత అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, అది సంతోషమని వ్యాఖ్యానించారు. ఇప్పుడు సభలో ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయన్నారు. కేటీఆర్‌ను మార్షల్స్ అసెంబ్లీ నుంచి బయటకు ఎత్తుకు రావడంపై అరవింద్ తనదైన శైలిలో స్పందించారు. "అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు వారి కళ్లకు కనపడలేదు. కానీ.. రోజులెప్పుడూ ఒకేలా ఉండవు కదా? నేను క్రికెటర్‌ని. ఒక బౌలర్ 150 స్పీడ్‌తో బాల్ విసిరితే ఎలా ఉంటదో తెలుసు కదా? అసెంబ్లీ మార్షల్స్ కూడా అదే స్పీడ్‌తో కేటీఆర్‌ను బయటకు విసిరేశారు." అని అన్నారు. బీజేపీలో అధ్యక్ష పదవికి రేసులు ఉండవని.. రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే సత్తా ఉన్న నేతకే ఆ పదవి దక్కుతుందని అరవింద్ తెలిపారు.



స్కిల్ వర్సిటీ ఆటోమోటివ్ విభాగాన్ని దత్తత తీసుకుంటా

» సీఎం రేవంత్‌తో భేటీలో ఆనంద్ మహీంద్రా అంగీకారం

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో ఆటోమోటివ్ విభాగాన్ని దత్తత తీసుకునేందుకు మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా అంగీకరించారు. త్వరలోనే తన సంస్థకు చెందిన బృందాన్ని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిశీలనకు పంపుతానన్నారు. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డితో ఆయన నివాసంలో భేటీ అయిన ఆనంద్ మహీంద్రా ఈ మేరకు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు, ఇతర అంశాలపైనా సీఎంతో ఆయన చర్చించారు. హైదరాబాద్‌లోని క్లబ్ మహీంద్రా హాలిడే రిసార్ట్ విస్తరణకూ ఆయన ముందుకొచ్చారు. ఇదిలా ఉండగా.. అమెరికా కాన్సులేట్ జనరల్ శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రైవేటులోనూ రిజర్వేషన్లు ఉండాలి: మల్లు రవి

న్యూఢిల్లీ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ అంశం ఇక ముగిసిన అధ్యాయమని, ఇప్పుడు ఎస్సీ వర్గానికి చెందిన కులాలన్నీ ఐక్యంగా ఏర్పడి ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లను సాధించేందుకు కొట్లాడాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అభిప్రాయపడ్డారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలన్నీ అంబానీ, అదానీ పరమవుతున్నాయని, ఫలితంగా ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోతున్నాయని ఆరోపించారు. ఎస్సీల లోని ఉపకులాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సర్వే చేసి ఒక చట్టాన్ని రూపొందించి రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు.

'జియో థర్మల్' కేంద్రంగా మణుగూరు

ఓఎన్‌జీసీ, రెడ్కోతో సింగరేణి ఒప్పందం

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు వద్ద భూగర్భ క్షేత్రంలో జియో థర్మల్ విద్యుత్తు కోసం వేడి నీటి ఊటల అన్వేషణ, పరిశీలన, అభివృద్ధిపై సింగరేణి కాలరీస్, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జీసీ), తెలంగాణ సంప్రదాయేతర ఇంధన వనరుల సంఘం (తెలంగాణ రెడ్కో) మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. మణుగూరు సమీపంలోని పగిడేరు వద్ద భూగర్భం నుంచి ఉబికి వచ్చే వేడి నీటితో విద్యుత్తు ఉత్పాదన కోసం కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారంతో సింగరేణి గతంలో పైలట్ ప్రాజెక్టు కింద 20 కిలోవాట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. ఇది విజయవంతం కావడంతో ప్లాంట్‌ను విస్తరించేందుకున్న అవకాశాలపై అధ్యయనం చేయాలని నిర్ణయించారు.

వరంగల్ జిల్లా రాజ పత్రము
నెం.17/వరంగల్/ 2024 దివి: 21.07.2024
శ్రీయుత జిల్లా కలెక్టర్, వరంగల్ వారి ఉత్తర్వులు
నెం.జి./390/2022 దివి:21.07.2024

తెలంగాణ ప్రభుత్వం
కలెక్టర్ వరంగల్ జిల్లా గారి ప్రాథమిక ప్రకటన
ఫారం–VI
(భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం–30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్–1 రూల్ –19 రీడ్ విత్ తెలంగాణా సవరణ చట్టం, 2016 (నెం.21/2017))

ఫైల్ నెం.బి/1453/2022, దివి:10.06.2024

జిల్లా కలెక్టర్, వరంగల్ వారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్టపరచిన వరంగల్ జిల్లా లోని వర్ధన్నపేట గ్రామము మరియు మండలంలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ. 13.02¼ గుంటలు ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా నష్కల్ చెరువు నుండి పాలకుర్తి చెరువు వరకు నష్కల్ ప్రధాన కాలువకు 4L డిస్ట్రిబ్యూటర్ కొరకు కి.మి. 11.235 నుండి కి.మీ. 13.050 కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం –30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ –1 రూల్ 19 రీడ్ విత్ తెలంగాణా సవరణ చట్టం, 2016 (నెం.21/2017) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 63 ఇరిగేషన్ & కాడ్ (ఎల్ ఎ ఆర్ & ఆర్ /A2) శాఖ దివి.29.07.2017 ద్వారా ఈ యొక్క నష్కల్ చెరువు నుండి పాలకుర్తి చెరువు వరకు నష్కల్ ప్రధాన కాలువకు 4L డిస్ట్రిబ్యూటర్ కొరకు ప్రజా ప్రయోజనార్థం భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం –30/2013 రీడ్ విత్ తెలంగాణా సవరణ చట్టం, 2016 (నెం.21/2017) లోని సెక్షన్ 10 ఎ లోని నిభందనలు అనుసరించి చాప్టర్ 2 లోని సామజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు చాప్టర్ 3 లోని ఆహార భద్రత పరిరక్షణ వంటి అంశములు మినహాయింప బడినది.కావున, ఈ ప్రాజెక్ట్ వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామములో ఉన్న విస్తీర్ణం ఎ.13.02¼ గుంటలు గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణలో ఉన్నదని ప్రాథమిక ప్రకటన జారిచేయనైనది.

షెడ్యులు

గ్రామము: వర్ధన్నపేట మండలం: వర్ధన్నపేట జిల్లా: వరంగల్

క్ర.సం	సర్వే నెంబరు	యాజమాన్య హక్కు	భూమి రకం	సేకరణ చేయు విస్తీర్ణం (ఎ.గుం)	భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు	చెట్లు/ కట్టడములు
1	1917	పట్టా	ఖుష్కి	2.08	పట్టాదారు రాజిడి రవీందర్ రెడ్డి తండ్రి ఉమా రెడ్డి రాజ నరసింహా రెడ్డి తండ్రి యాకుబ్ రెడ్డి రాజిడి వర్ధరెడ్డి తండ్రి ఉమా రెడ్డి మలోత్ రవి తండ్రి బోజ్యా మెరుగు వెంకట్రాజం తండ్రి బక్కులు మొల్కాల రాధమ్మ మేర్గు ఆనందం తండ్రి వెంకటయ్య అనుభవదారు యాకయ్య(0.10) సుధాకర్ (1.28)	మామిడి-10 మామిడి-60 టేకు-38
2	1919	పట్టా	ఖుష్కి	0.39	పట్టాదారు రాజిడి కిషోర్ తండ్రి మాధవ రెడ్డి అనుభవదారు ఎల్ మల్లారెడ్డి తండ్రి రామచంద్రా రెడ్డి (0-23) పిన్నింటి నరసింహారెడ్డి (0.16)	బావి-1 జామాయిల్-604 తాటిచెట్లు-1
3	1855	పట్టా	ఖుష్కి	1.09	పట్టాదారు కుందూరు శోభ భర్త యాకుబ్ రెడ్డి రాజిడి కిషోర్ తండ్రి మాధవ రెడ్డి మొల్కాల రాధమ్మ శివరాత్రి వెంకన్న తండ్రి రాములు రాయిడి రవీందర్ రెడ్డి శివరాత్రి రాములు తండ్రి సోమయ్య ఆలకుంట కిష్టయ్య తండ్రి ఐక్యయ్య ఆలకుంట మమత భర్త కిష్టయ్య అనుభవదారు పిన్నింటి నరసింహా రెడ్డి తండ్రి పుల్యా (0.08) పిన్నింటి వెంకట్ రెడ్డి తండ్రి నరసింహా రెడ్డి (0.26) జ్వాల ముత్తెరెడ్డి తండ్రి సోమయ్య (0.15)	తాటిచెట్లు-1 వేప-2
4	1877	పట్టా	ఖుష్కి	0.15	పట్టాదారు జాల ఉపేందర్ రెడ్డి తండ్రి ముత్తారెడ్డి జాల వెంకట్ రెడ్డి తండ్రి ముత్తారెడ్డి జాల గాలి రెడ్డి తండ్రి ముత్తారెడ్డి పిన్నింటి రాజారెడ్డి తండ్రి నరసింహారెడ్డి పిన్నింటి మంగతాయి భర్త వెంకట్ రెడ్డి ఆలకుంట కోమలత భర్త దయాకర్ ఆలకుంట లచ్చమ్మ భర్త యాకయ్య రాజిడి లక్ష్మారెడ్డి తండ్రి యాకుబ్‌రెడ్డి శివరాత్రి వెంకటమ్మ భర్త రాములు అనుభవదారు జ్వాల ముత్తెరెడ్డి తండ్రి సోమయ్య (0.08) శివరాత్రి రాము తండ్రి పావయ్య (0.07)	
5	1876	పట్టా	ఖుష్కి	1.00	పట్టాదారు నిమ్మని విజయకుమారి భర్త శేఖర్ రావు జాల వెంకట్ రెడ్డి తండ్రి ముత్తా రెడ్డి ఆలకుంట యాకయ్య తండ్రి వెంటయ్య అనుభవదారు శివరాత్రి రాము తండ్రి పావయ్య (0.05) ఆలకుంట యాకయ్య తండ్రి పెద్ద వెంకటయ్య (0.18) శివరాత్రి రాము తండ్రి పావయ్య (0.05) ఆలకుంట యాకయ్య తండ్రి పెద్ద వెంకటయ్య (0.18) శివరాత్రి లలిత సుగుణ (0.17)	వేప-1 టేకుచెట్లు-2
6	1873	పట్టా	ఖుష్కి	1.11	పట్టాదారు శివరాత్రి లలిత భర్త తిరుపతి శివరాత్రి సుగుణ భర్త వెంకన్న ఆలకుంట ఉప్పలమ్మ భర్త యాకయ్య ఆలకుంట సామేలు తండ్రి ఎల్లయ్య ఆలకుంట రమేష్ తండ్రి ఎల్లయ్య బొంత సుధాకర్ తండ్రి వెంకటయ్య ఆలకుంట చిన్న ఐద్దయ్య ఆలకుంట కొమురయ్య తండ్రి ఎల్లయ్య ఆలకుంట వీరపతి తండ్రి కొమురయ్య ఆలకుంట కుమార్ తండ్రి కొమురయ్య అనుభవదారు ఆలకుంట యాకయ్య తండ్రి పెద్ద వెంకటయ్య (0.08) ఆలకుంట వీరపతి తండ్రి కొమురయ్య (0.10) ఆలకుంట కుమార్ తండ్రి కొమురయ్య (0.18) ఆలకుంట కొమురయ్య తండ్రి ఇద్దయ్య (0.09) రోడ (0.05)	
7	1872	పట్టా	ఖుష్కి	0.28	పట్టాదారు ఆలకుంట రమేష్ తండ్రి ఎల్లయ్య పెద్దబోయిన శివశంకర్ తండ్రి వీరపతి బొంత వెంకటయ్య తండ్రి సోమయ్య అనుభవదారు ఆలకుంట రమేష్ తండ్రిఎల్లయ్య (0.17) నాలా (0.11)	బోర్-1 ట్యాంక్-1
8	1871	పట్టా	ఖుష్కి	0.03	పట్టాదారు పరవస్తు వెంకట నర్సయ్య అనుభవదారు బొంత పోచయ్య తండ్రి చంద్రయ్య (0.03)	
9	1858	పట్టా	ఖుష్కి	1.15	పట్టాదారు బొంత ఎల్లయ్య తండ్రి చంద్రయ్య బొంత వెంకన్న తండ్రి సోమయ్య బొంత కాంతం భర్త సోమయ్య బొంత రమ్మ భర్త కాంతయ్య బొంత రాజు తండ్రి కొమురయ్య బొంత సోమయ్య తండ్రి చంద్రయ్య బొంత లక్ష్మణ్ తండ్రి ఐలయ్య అనుభవదారు బొంత పోచయ్య తండ్రి చంద్రయ్య (0.10) బొంత వెంకన్న తండ్రి పోచయ్య (0.10) బొంత కిష్టయ్య తండ్రి సోమయ్య & బొంత మల్లయ్య తండ్రి సోమయ్య (0.15) బొంత కిష్టయ్య తండ్రి సోమయ్య (0.11) బొంత వెంకటస్వామి తండ్రి సోమయ్య & బొంత సదానందం తండ్రి కొమురయ్య (0.09)	
10	1859	పట్టా	ఖుష్కి	0.00¼	పట్టాదారు బొంత సదానందం తండ్రి సోమయ్య అనుభవదారు గుర్తింపబడని విస్తీర్ణం	
11	1869	పట్టా	ఖుష్కి	0.14	పట్టాదారు బొంత రాజు తండ్రి కొమురయ్య బొంత లక్ష్మణ్ తండ్రి ఐలయ్య బొంత కొమురయ్య తండ్రి వెంకటయ్య బొంత వెంకన్న తండ్రి సోమయ్య బొంత పరుషరాములు తండ్రి కొమురయ్య బొంతకొమ్మూర్తి తండ్రి కొమురయ్య బొంత విజయ భర్త లక్ష్మణ్ బొంత కాంతయ్య తండ్రి ఎల్లయ్య ఆలకుంట రాము భర్త శ్రీను బొంత లచ్చమ్మ భర్త వెంకటయ్య అనుభవదారు బొంత రామన్నయ్య తండ్రి కొమురయ్య ఆలకుంట శ్రీను తండ్రి మల్లయ్య వరికోల్ల జ్యోత్స్న భర్త ప్రకాంత్ కుమార్ బొంత లక్ష్మీ భర్త వెంకటయ్య (0.14 జాయింట్)	
12	1860	పట్టా	ఖుష్కి	0.03	పట్టాదారు బొంత బాలయ్య తండ్రి మల్లయ్య అనుభవదారు బొంత రామన్నయ్య తండ్రి కొమురయ్య ఆలకుంట శ్రీను తండ్రి మల్లయ్య వరికోల్ల జ్యోత్స్న భర్త ప్రకాంత్ కుమార్ బొంత లక్ష్మీ భర్త వెంకటయ్య (0-03 జాయింట్)	
13	1861	పట్టా	ఖుష్కి	0.03	పట్టాదారు బొంత లక్ష్మణ్ తండ్రి ఐలయ్య బొంత రవి తండ్రి వెంకటయ్య అనుభవదారు బొంత రామన్నయ్య తండ్రి కొమురయ్య ఆలకుంట శ్రీను తండ్రి మల్లయ్య వరికోల్ల జ్యోత్స్న భర్త ప్రకాంత్ కుమార్ బొంత లక్ష్మీ భర్త వెంకటయ్య (0.03 జాయింట్)	
14	1862	పట్టా	ఖుష్కి	0.24	పట్టాదారు ఆలకుంట రేణుక భర్త శ్రీనివాస్ శివరాత్రి రత్నమ్మ భర్త ముత్యాలు అనుభవదారు బొంత రామన్నయ్య తండ్రి కొమురయ్య & ఆలకుంట శ్రీను తండ్రి మల్లయ్య & వరికోల్ల జ్యోత్స్న భర్త ప్రకాంత్ కుమార్ & బొంత లక్ష్మీ భర్త వెంకటయ్య (0.09) బొంత రాజు తండ్రి కొమురయ్య & బొంత రాము తండ్రి కొమురయ్య (0.15)	
15	1863	పట్టా	ఖుష్కి	0.12¼	పట్టాదారు బొంత లక్ష్మణ్ తండ్రి ఐలయ్య ఆలకుంట యాకయ్య తండ్రి మల్లయ్య ఆలకుంట మహేందర్ భర్త యాకయ్య ఆలకుంట శ్రీను తండ్రి మల్లయ్య ఆలకుంట రమ భర్త శ్రీను అనుభవదారు బొంత రాజు తండ్రి కొమురయ్య & బొంత రాము తండ్రి కొమురయ్య (0.07) బొంత ఐక్య కొమురయ్య తండ్రి వెంకటయ్య & బొంత లక్ష్మీ భర్త కొమురయ్య బొంత రాజు తండ్రి కొమురయ్య (0.05)	
16	1864	పట్టా	ఖుష్కి	0.19	పట్టాదారు ఆలకుంట శ్రీను తండ్రి మల్లయ్య అనుభవదారు బొంత ఐక్య కొమురయ్య తండ్రి వెంకటయ్య & బొంత లక్ష్మీ భర్త కొమురయ్య & బొంత రాజు తండ్రి కొమురయ్య (0.14) ఆలకుంట శ్రీను తండ్రి మల్లయ్య (0.05)	
17	1865	పట్టా	ఖుష్కి	0.07	పట్టాదారు గుజ్జ లక్ష్మీ భర్త ఉపేందర్ రావు అనుభవదారు ఒర్సు చేరాలు తండ్రి కొమురయ్య ఒర్సు వెంకన్న తండ్రి కొమురయ్య & ఆలకుంట శ్రీను తండ్రి మల్లయ్య (0.07 జాయింట్)	
18	1844	పట్టా	ఖుష్కి	0.02	పట్టాదారు గుజ్జ మనోహర్ రావు తండ్రి మాధవ రావు గుజ్జ మన్మధ రావు తండ్రి మాధవ రావు అనుభవదారు ఒర్సు చేరాలు తండ్రి కొమురయ్య (0.02)	
19	1843	పట్టా	ఖుష్కి	0.20	పట్టాదారు గుజ్జ ప్రభాకర్ రావు తండ్రి మాధవ రావు గుజ్జ వెంకటేశ్వర్ రావు తండ్రి మాధవ రావు అనుభవదారు గుజ్జ వెంకటేశ్వర్ రావు తండ్రి మాధవ రావు & బోయినపల్లి కమలాకర్ రావు తండ్రి కోదండ రావు (0.10) గుజ్జ వెంకటేశ్వర్ రావు తండ్రి చిన్న వెంకట్ (0.06) గుజ్జ ఉపేందర్ రావు తండ్రి సోమయ్య (0.04)	
20	1845	పట్టా	ఖుష్కి	0.14	పట్టాదారు గుజ్జ అశోక్ రావు తండ్రి సంపత్ రావు అనుభవదారు బోయినపల్లి కమలాకర్ రావు తండ్రి కోదండ రావు గుజ్జ వెంకటేశ్వర్ రావు తండ్రి మాధవ (0.10 జాయింట్) గుజ్జ ఉపేందర్ రావు తండ్రి సోమయ్య (0.04)	పైప్ లైన్-2
21	1846	పట్టా	ఖుష్కి	0.09	పట్టాదారు గుజ్జ ఉపేందర్ రావు తండ్రి సోమయ్య అనుభవదారు గుజ్జ ఉపేందర్ రావు తండ్రి సోమయ్య (0.09)	
22	1847	పట్టా	ఖుష్కి	0.10	పట్టాదారు గుజ్జ స్వప్న భర్త దయాకర్ రావు అనుభవదారు ఒర్సు చేరాలు తండ్రి కొమురయ్య (0.10)	బావి-1
23	1848	పట్టా	ఖుష్కి	0.10	పట్టాదారు గుజ్జ వెంకటేశ్వర్ రావు తండ్రి స్వామి రావు గుజ్జ స్వప్న భర్త దయాకర్ రావు అనుభవదారు ఆలకుంట శ్రీను తండ్రి మల్లయ్య & గుజ్జ లక్ష్మీ భర్త ఉపేందర్ రావు (0.10 జాయింట్)	
24	1849	పట్టా	ఖుష్కి	0.06	పట్టాదారు ఆలకుంట ఉప్పలమ్మ భర్త మల్లయ్య అనుభవదారు ఆలకుంట శ్రీను తండ్రి మల్లయ్య & గుజ్జ లక్ష్మీ భర్త ఉపేందర్ రావు (0.06)	
	పూర్తి విస్తీర్ణం			13.02¼		

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం, 2013 (నెం.30/2013) నియమంలోని సెక్షన్ 11(1) ప్రకారం రీడ్ విత్ తెలంగాణా సవరణ చట్టం, 2016 (నెం.21/2017) సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారిచేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టరు, వరంగల్ మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. జిల్లా కలెక్టర్ వరంగల్ గారు భూసేకరణ అధికారి / రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమ తించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణ ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, వరంగల్ గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూ యజమానులకు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్, వరంగల్ లేదా భూసేకరణ అధికారి / రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారికి లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది. ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల, ముందు వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.

సం/- భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి వరంగల్ | సం/- అదనపు కలెక్టర్ వరంగల్ | సం/- జిల్లా కలెక్టర్ వరంగల్

DIPR RO. NO.164/LA-PP/ADVT/PUBLICATION/2024-25

తెలంగాణ గిరిజన సహకార సంస్థ లిమిటెడ్ (గిరిజన సంక్షేమ శాఖ)
4వ అంతస్తు, DSS భవన్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్-500028
ఇమెయిల్: mktgtgcc@gmail.com

ఇ-టెండరు ప్రకటన తేది: 02.08.2024

ప్రాజెక్ట్ ఆఫీసర్, ITDA ప్లెయిన్ ఏరియా, హైదరాబాద్ అధికారిక పరిధి క్రింద గిరిజన సంక్షేమ వసతి గృహాలు మరియు గిరిజన సంక్షేమ గురుకులాలకు అవసరమైనట్టి ఆహార సరుకుల సరఫరా కొరకు హోల్ సేల్ మర్చంట్లు, పంపిణీదారులు మరియు వర్తకుల నుండి ఇ-టెండర్లు కోరబడుతున్నవి. టెండరు వివరాలను https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఏదేని స్పష్టీకరణకు శ్రీ కె.సతీష్ కుమార్, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్), TSGCC వారిని ఫోన్ నం. 98497 66654పై సంప్రదించగలరు. సం/- ప్రాజెక్ట్ ఆఫీసర్, ITDA, ప్లెయిన్ ఏరియాస్, హైదరాబాద్
DIPR R.O.No.2404-PP/CL/ADVT/1/2024-25, తేది: 02.08.2024

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయం, నీటిపారుదల సర్కిల్, ఖమ్మం

టెండర్ నోటీసు సంఖ్య:06/2024-25, తేదీ:26.07.2024, పనిపేరు: తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలోని వైరా గ్రామం & మండలం పరిధిలోని వైరా మధ్య తరగతి నీటి పారుదల పథకం యొక్క కాలువలను 2వ దశలో ఆధునీకరణ గురించి. కాంట్రాక్ట్ విలువను అంచనా: రూ.33,48,12,564/-. బిడ్ డాక్యుమెంట్ లభించు తేదీ మరియు సమయం: 02.08.2024, 10.30 A.M, బిడ్ సమర్పణ ముగింపు తేదీ మరియు సమయం: 16.08.2024, 5.00 P.M, గమనిక మరిన్ని వివరాల కోసం దయచేసి ఈ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్‌ను సందర్శించండి. https://tender.telangana.gov.in సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, నీటిపారుదల సర్కిల్, ఖమ్మం
DIPR RO.No.2380-PP/CL/ADVT/1/2024-25, తేది:02.08.2024

తెలంగాణ ప్రభుత్వం
సాగు నీటి పారుదల వలయము, నిర్మల్, నిర్మల్ జిల్లా
టెండరు ప్రకటన

టెండర్ నోటీసు నంబరు నం.08/2024-25 మరియు 09/2024-25 తేది.- 31-07-2024, లభ్యమగు తేది.-01.08-2024 నుండి 16-07-2024, పనికి గాను రూ. 183.49 లక్షలకు టెండర్లు ఆహ్వానించనైనది. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in లో చూడగలరు. పర్యవేక్షక అభియంత, సాగు నీటి పారుదల వలయము, నిర్మల్
సం/- పర్యవేక్షక అభియంత సాగు నీటి పారుదల వలయము, నిర్మల్
DIPR RO.No: 2358-PP/CL/ADVT/1/2024-25 తేది: 02-08-2024

పురపాలక సంఘ కార్యాలయము, మంథని, జిల్లా పెద్దపల్లి
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నోటిఫికేషన్ నం. MCM/CTN/AM/2024-25/e-Proc/5, Date: 01.08.2024 మంథని మున్సిపాలిటీ పరిధిలో వర్షాకాల దృష్ట్యా లేబర్ ఏజెన్సీ చేయుటకు టెండర్ (2nd Call) పిలువబడుతున్నది. Sl.No:1-Name of the Work: Engaging of labours for sanitation activities in view of monsoon season for the month of July and August-2024 in all 13 wards of Manthani Municipality. (under Municipal General Funds) (2nd Call)-Nature of Funds: Municipal General Funds-Estimate Amount in Rs.: 4,47,000/- ఈవెంట్స్: 1) టెండర్ దాఖలు ప్రారంభ తేది: 02.08.2024 నుండి. 2) టెండర్ దాఖలు చివరి తేది: 09.08.2024 వరకు. నోట్: తదుపరి పూర్తి వివరములకు http://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు. Sd/- Commissioner, Municipal Council, Manthani
DIPR RO.No.2366-PP/CL/ADVT/1/2024-25, Dt:02.08.2024

పురపాలక సంఘం కార్యాలయము: దేవరకొండ నల్గొండ జిల్లా
"ఇ-ప్రొక్యూర్‌మెంట్" టెండర్ నోటీసు

రోక్.నం:యం.సి.డి.వి.కె/ఇ1/04/2024-25 తేది: 02.08.2024, దేవరకొండ పురపాలక సంఘం నందు 15th FCG tied grant 1st installment, నిధుల నుండి చేయవలసిన (05) పనికి గాను (రూ.28.14 లక్షలు) "ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా దిగువ తెలిపిన తేదిల ప్రకారం టెండర్లు స్వీకరించుటకు టెండర్లు పిలవబడుచున్నవి. N.I.T.No: 1)MCDVK/E1/01/15th FCG tied grant 1st installment, 2)MCDVK/E1/02/15th FCG tied grant 1st installment 3) MCDVK/E1/03/15th FCG tied grant 1st installment 4) MCDVK/E1/04/15th FCG tied grant 1st installment 5) MCDVK/E1/05/15 FCG tied grant 1st installment 1.బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ మొదలు తేది: తేది: 03.08.2024 ఉదయం గం.11.00 నుండి, 2.బిడ్ డాక్యుమెంట్ సబ్మిట్ చివరి తేది: తేది: 03.08.2024 మధ్యాహ్నం గం.4.30 వరకు. టెండరు నోటీసు వివరములకై https://tender.telangana.gov.in ద్వారా తెలుసుకోగలరు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళలో ఇంజనీరింగ్ విభాగము నందు సంప్రదించగలరు. మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ ఇంజనీర్ పురపాలక సంఘం దేవరకొండ గారి సెల్ నెం: 9618455155, 9618455244.
సం/- మున్సిపల్ కమీషనర్, పురపాలక సంఘం, దేవరకొండ
DIPR RO.No.2386-PP/CL/ADVT/1/2024-25 తేది: 02.08.2024

JAWAHAR NAVODAYA VIDYALAYA, CHALAKURTHY CAMP, NALGONDA DIST. TS.

WALK IN INTERVIEW

A walk-in-interview to empanel qualified teachers for contractual engagement against the following vacant posts at Jawahar Navodaya Vidyalaya, Chalakurthy Camp, Dist Nalgonda for the year 2024-25 will be conducted on 05.08.2024 in the Office of the Principal Jawahar Navodaya Vidyalaya, Chalakurthy Camp, Dist Nalgonda at 11.00 AM. Interested and eligible candidates may appear for the same with all original certificates and one set of Xerox copies and photograph.

S.No.	Name of the Post	Nature of Engagement	No. of Vacant Post	Consolidated Pay
1.	PGT English	Contract	01	35750/-
2.	TGT-Social Science	Contract	01	34125/-
3.	TGT-Maths	Contract	01	34125/-
4.	TGT-Computer Science	Contract	01	34125/-

- No TA/DA will be provided for attending the Walk-in-Interview.
- Maximum Age limit: 50 and 65 years for Retired teachers
- They are provided with free boarding and lodging during the contract period
- The period of engagement is up to 31.03.2025 or till appointment of regular incumbent which ever is earlier
- For Educational qualification and eligible criteria visit the vidyalaya website. http://navodaya.gov.in/nvs/nvs-school/NALGONDA/en/home/

Sd/-
(R. NAGABHUSHANAM)
PRINCIPAL, JNV,
CHALAKURTHY CAMP

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

దక్షిణ అమెరికా దేశం వెనెజువెలాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో నికోలస్ మదురో మూడోసారి అధ్యక్షుడిగా గెలిచారు. ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగాయని, మదురో గుప్పిట్లో ఉన్న ఎన్నికల సంఘం యాభైఒక్కశాతం ఓట్లు వచ్చాయంటూ తప్పుడు లెక్కలు రాసి విజేతగా ప్రకటించిందని ఆయన ప్రత్యర్థులు ఆగ్రహాన్ని ప్రకటించారు. బరిలో ఎనిమిదిమంది అభ్యర్థులున్నా, పోటీ ప్రధానంగా మదురో –విపక్ష అభ్యర్థి ఎడ్మండ్ గొంజాలెస్ మధ్య సాగింది. గొంజాలెస్‌ను విజేతగా ప్రకటించనంతవరకూ దేశవ్యాప్త నిరసన ప్రదర్శనలు, విధ్వంసాలు ఆగవని విపక్షాలు హెచ్చరిస్తున్నాయి. ఈ ఉద్రిక్త పరిస్థితుల మధ్యన అమెరికా గురువారం గొంజాలెస్‌ను విజేతగా గుర్తిస్తున్నట్టు ప్రకటించింది. అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఈ ప్రకటన ద్వారా మదురోమీదా, అక్కడి ఎన్నికల సంఘం మీదా నైతికమైన ఒత్తిడి తెచ్చారనీ, విపక్షానికి బలం చేకూర్చారని కొందరు వాదిస్తుంటే, వెనెజువెలా ఎన్నికల్లో వేలుపెట్టడం కంటే, అల్లకల్లోలంగా ఉన్న అమెరికా ముందు తన ఇల్లుచక్కబెట్టుకోవడం మంచిదని మదురో గట్టిగా ఓ హెచ్చరిక చేశారు.

మదురోకు 51శాతం, గొంజాలెస్‌కు 44శాతం ఓట్లు పోలైనట్టు ఎన్నికల సంఘం చేసిన ప్రకటనలో కుట్ర ఉన్నదని అందరూ నమ్ముతున్నారు. బూత్‌స్థాయి ఓటింగ్ డేటాతో ప్రతీ వివరమూ బహిర్గతం చేయాలని విపక్షనేతలు డిమాండ్ చేస్తుంటే, దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని రంగంలోకి దించి తన ఎన్నికకు ఆమోదముద్రవేయించుకోవాలని మదురో చూస్తున్నారు. విపక్ష అభ్యర్థిని విజేతగా అమెరికా ప్రకటించడానికి కొద్దిగంటల ముందు మదురో ట్విటర్ వేదికగా ఓ ఆసక్తికరమైన ప్రకటన చేశారు. ఈ అనవసరపు బెదిరింపులు ఆపి, వెనెజువెలా సార్వభౌమత్వాన్ని అమెరికా గౌరవించినపక్షంలో దానితో చర్చలకు తాను సిద్ధమన్నారు. దేశంలో ఎన్నికలు జరిగితే ఆంక్షలు ఎత్తివేస్తానని గత

వివాదంలో మదురో హ్యాట్రిక్

ఏడాది అమెరికా హామీ ఇచ్చిన మేరకు దాని ప్రాతిపదికగా ఈ చర్చలు జరగాలన్నారు. ఖతార్ వేదికగా జరిగిన ఈ చర్చల అనంతరం, గణనీయమైన చమురు నిల్వలున్న వెనెజువెలా తిరిగి ప్రపంచ చమురు వాణిజ్యంలోకి అడుగుపెడుతుందని అధికులు విశ్వసించారు. 2017, 2019లలో అమెరికా ఆంక్షలు విధించడానికి ముందువరకూ భారత్ దిగుమతి చేసుకొనే మొత్తం చమురులో వెనెజువెలా వాటాయే గణనీయంగా ఉండేది. కానీ, ఆ తరువాత ఆంక్షల కారణంగా చమురు దిగుమతులు నిలిచిపోయాయి. అధ్యక్ష ఎన్నికలు సక్రమంగా, సవ్యంగా జరుగుతాయన్న మదురో హామీ మేరకు, విపక్షాలతో కుదిరిన సయోధ్య నేపథ్యంలో గత ఏడాది అమెరికా కొన్ని నియమనిబంధనలను సడలించింది. ఉక్రెయిన్ యుద్ధం కూడా ఈ నిర్ణయానికి దోహదం చేసింది. దీనితో భారీ ముడిచమురు దిగుమతులతో, యూరప్‌కు శుద్ధి చేసిన చమురు ఎగుమతులతో భారత్ గణనీయంగా లబ్ధిపొందింది. గత ఏడాది వెనెజువెలానుంచి భారత్ దిగుమతి చేసుకున్న ముడిచమురులో 90శాతం వాటా రిలయెన్స్‌దేనని అంటారు. చవుకగా కొని, గుజరాత్‌లో శుద్ధిచేసి, లాభం ఉన్నచోటకు ఎగుమతిచేయడమనే ప్రక్రియ సవ్యంగా జరుగుతున్న తరుణంలో మళ్ళీ మొన్న ఏప్రిల్‌లో ఆంక్షలు వచ్చిపడ్డాయి. నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తానన్న ఒప్పందానికి అనుగుణంగా మదురో చర్యలు లేవంటూ అమెరికా ఈ నిర్ణయం తీసుకోవడంతో, వెనెజువెలానుంచి మళ్ళీ భారత్‌కు చమురు దిగుమతులు నిలిచిపోయాయి. అమెరికా ట్రెజరీ విభాగానికి రిలయెన్స్ దరఖాస్తు చేసుకుందనీ, ఇటీవలే దిగుమతులకు అనుమతులు సైతం లభించాయని వార్తలు వచ్చాయి. అధ్యక్ష ఎన్నికల ఫలితాల చుట్టూ ప్రస్తుతం సాగుతున్న వివాదం మన ముడిచమురు దిగుమతులకు ఆటంకం కలిగించకపోవచ్చును కానీ, ఈ సంక్షోభం సాధ్యమైనంత వేగంగా పరిష్కారం కావాల్సిన అవసరం ఉంది. రష్యా, చైనా మదురో పక్షాన నిలుస్తూ, పలు లాటిన్ అమెరికన్ దేశాలు చెరోవైపూ చీలిపోయిన ఈ సందిగ్ధస్థితి సడలాలంటే మదురో ప్రజాస్వామ్యయుతంగా నడుచుకోవాలి. తన మిత్ర దేశాలైన మెక్సికో, బ్రెజిల్, కొలంబియా సైతం ఎన్నికల సంఘం పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని కోరుతున్న విషయాన్ని ఆయన విస్మరించకూడదు.

కోరలు చాచిన ఈ నిరుద్యోగం కనిపించలేదా?

జూలై 23, 2024న గౌరవనీయ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024–25 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్ సమర్పించారు. మరుసటి రోజు పార్లమెంటు ఉభయ సభలలో బడ్జెట్‌పై చర్చ జరిగింది. ఆ చర్చకు జూలై 30న లోక్‌సభలోను, జూలై 31న రాజ్యసభలోను ఆర్థిక మంత్రి సమాధానమిచ్చారు.



■ పి. చిదంబరం

'పళని' పలుకు

ఆర్థిక మంత్రి వాదన స్థూలంగా మూడు అంశాలపై ఆధారపడి ఉంది: (1) ప్రతి మంత్రిత్వ శాఖ వ్యయాల కింద ప్రభుత్వం నిధులను మరింత మిక్కుటంగా ఖర్చు పెడుతోంది. వ్యయ పరిమాణం సుపరిపాలనకు కొలమానం అని సీతారామన్ ఉద్ఘాటించారు. పర్యవసానంగా అన్ని వర్గాల ప్రజలు 'అభివృద్ధి', 'సంక్షేమం'తో విశేషంగా లబ్ధి పొందుతున్నారు. తన వాదనను బలపరచుకోవడానికి ఆర్థిక మంత్రి కొన్ని అంకెలను వెల్లడించారు : 2013–14 (యూపీఏ ప్రభుత్వ చివరి సంవత్సరం)లో ఎంత ఖర్చు పెట్టింది; 2019–20, 2023–24 (ఎన్డీఏ రెండో ప్రభుత్వ మొదటి, చివరి సంవత్సరాలు)లో ఎంత ఖర్చు పెట్టిందీ, 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఎంత ఖర్చు పెట్టనున్నదీ ఆమె తెలిపారు. ఆ అంకెలు, సంవత్సరం సంవత్సరానికీ ప్రభుత్వం చేస్తున్న వ్యయం ఎంతగా పెరిగిపోతున్నదో వివరించాయి. ఉదాహరణకు వ్యవసాయ రంగంలో చేసిన వ్యయాన్ని చూద్దాం. యూపీఏ ప్రభుత్వ చివరి సంవత్సరంలో వ్యవసాయరంగానికి రూ.0.30 లక్షల కోట్లు కేటాయించగా, ఆ కేటాయింపులు రూ.1.52 లక్షల కోట్లు అని ఆమె పేర్కొన్నారు. ఈ మొత్తం, గత ఆర్థిక సంవత్సరం (2023–24) కేటాయింపుల కంటే రూ.8000 కోట్లు ఎక్కువ అని ఆర్థిక మంత్రి అన్నారు. 'వ్యవసాయ రంగానికి కేటాయింపులు మేము ఏటికేడాది పెంచుతూ పోయామే కాని ఎన్నడూ తగ్గించలేదని' నిర్మలా సీతారామన్ అన్నారు. అయితే గమనార్హమైన విషయమేమిటంటే ఆ అంకెలు ప్రస్తుత ధరలలో ఉన్నాయి కాని స్థిరమైన ధరలలో లేవు. మొత్తం వ్యయంలో లేదా స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో ఆ వ్యయ పెరుగుదల ఎన్నోవంతుగా ఉన్నదనేదే చాలా ముఖ్యం. ఈ ఉపయుక్త విషయాలను ఆర్థిక మంత్రి వెల్లడించనే లేదు. మరో ముఖ్యమైన విషయమేమిటంటే 2023–24 ఆర్థిక సంవత్సరంలో వివిధ మంత్రిత్వ శాఖలు కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు పెట్టలేదు. ఎందుకు ఖర్చు పెట్టలేదో ఆర్థిక మంత్రి వివరించలేదు.

(2) నిరుద్యోగిత సమస్య లేనే లేదు. 'సక్షమ్, స్వతంత్ర, సమర్థ్' (అర్హత, స్వతంత్రత, సామర్థ్యం) అనేది తమ ప్రభుత్వ విధానమని ఆర్థిక మంత్రి చెప్పారు. దేశంలో నిరుద్యోగిత 3.2 శాతానికి తగ్గిపోయినట్టు పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే వెల్లడించిందని ఆమె పేర్కొన్నారు. 2014–2023 సంవత్సరాల మధ్య దేశంలో 125 మిలియన్ ఉద్యోగాలను సృష్టించినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిశోధక విభాగం నివేదిక వెల్లడించిందని ఆర్థిక మంత్రి తెలిపారు. అవి రెండూ ప్రభుత్వ నివేదికలే. సిఎమ్ఐఇ డేటా ఆ నివేదికల వివరాలకు విరుద్ధంగా ఉన్నది. దేశంలో నిరుద్యోగిత ప్రస్తుతం 9.2 శాతంగా ఉన్నదని ఆ ప్రతిష్ఠాత్మక పరిశోధనా సంస్థ పేర్కొంది. భారత్‌లో నిరుద్యోగులుగా ఉన్న వారిలో 83 శాతం మంది యువజనులేనని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) వెల్లడించింది. మరి కేవలం కొన్ని వందల లేదా కొన్ని వేల ఉద్యోగాలకు లక్షలాది అభ్యర్థులు ఎందుకు పోటీపడుతున్నారు? ఈ ప్రశ్నకు ఆర్థిక మంత్రి సమాధానమివ్వలేదు. ఈ ఉదంతాలను చూడండి. బీజేపీ పాలనలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌కు పరీక్ష నిర్వహించారు. 60,244 కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన ఆ పరీక్షకు (16 లక్షల మంది మహిళలతో సహా) 48 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఉత్తరప్రదేశ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ భర్తీ చేయనున్న 7500 ప్రభుత్వోద్యోగాలకు 24,74,030 మంది దరఖాస్తు చేసుకున్నారు. నిరుద్యోగిత నిజంగా తగ్గిపోతే భర్తీ చేయాల్సిన ఉద్యోగాల సంఖ్యకు, దరఖాస్తుదారుల/అభ్యర్థుల సంఖ్యకు మధ్య అంత పెద్ద తేడా ఎలా ఉన్నది? ఆ తేడా పోలీసు ఉద్యోగాల విషయంలో 1:80గా, క్లర్కుల విషయంలో 1:329గా ఎందుకు ఉన్నది! పోలీసు శాఖలో అతి తక్కువ స్థాయి ఉద్యోగానికి ఇంజనీర్లు, మేనేజ్ మెంట్ గ్రాడ్యుయేట్లు, లాయర్లు, పోస్ట్–గ్రాడ్యుయేట్లు సైతం ఎందుకు దరఖాస్తు చేశారు? నిరుద్యోగిత ఎంత తీవ్రంగా ఉన్నదో తెలుసుకోవాలంటే ప్రధానమంత్రి, ఇతర కేంద్ర మంత్రులు పట్టణాలు, నగరాల వీధులలో తిరగాలి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన సంచారాన్ని మదురై (ఆమె జన్మ స్థలం)లో ప్రారంభించి విల్లుపురం (ఆమె పాఠశాల విద్యాభ్యాసం జరిగిన పట్టణం)కు వెళ్లి, ఆ తరువాత తిరుచిరాపల్లి (కళాశాల చదువుకు ఆమె వెళ్లిన నగరం)లో ముగించాలి.

(3) యూపీఏ ప్రభుత్వాల హయాంలో కంటే మా ప్రభుత్వ హయాంలో ద్రవ్యోల్బణం రేటు మెరుగ్గా ఉన్నదని ఆర్థిక మంత్రి అన్నారు. నిర్మలా సీతారామన్ ఇంకా ఇలా అన్నారు: 'హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాలలో చదువుకున్న నాయకులు యూపీఏ ప్రభుత్వాల హయాంలో ఆర్థిక మంత్రిత్వ శాఖను నిర్వహించారు. 2009–13 సంవత్సరాల మధ్య ద్రవ్యోల్బణం రెండంకెల స్థాయికి పెరగడానికి దారితీసిన ఉద్దీపన పథకాలను ఎప్పుడు, ఎలా ఉపసంహరించాలో వారికి తెలియలేదు'.



బడ్జెట్‌పై చర్చకు తన సమాధానంలో దేశంలో నిరుద్యోగిత సమస్య లేదు అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉద్ఘాటించారు. మరి కేవలం కొన్ని వందల లేదా కొన్ని వేల ఉద్యోగాలకు లక్షలాది అభ్యర్థులు ఎందుకు పోటీపడుతున్నారు? ఉత్తరప్రదేశ్ లో 60,244 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన పరీక్షకు (16 లక్షల మంది మహిళలతో సహా) 48 లక్షల మంది అభ్యర్థులు హాజరవ్వగా 7500 క్లరికల్ ఉద్యోగాలకు 24,74,030 మంది దరఖాస్తు చేసుకున్నారు. నిరుద్యోగిత నిజంగా తగ్గిపోతే భర్తీ చేయాల్సిన ఉద్యోగాల సంఖ్యకు, దరఖాస్తుదారులు/ అభ్యర్థుల సంఖ్య కు మధ్య అంత పెద్ద తేడా ఎలా ఉన్నది?

ఆర్థిక మంత్రి అభియోగం సాంకేతికంగా సరైనదే. అయితే అది ఔచిత్యం లోపించిన ఆరోపణ. ఎందుకని? ఇప్పుడు దేశ ప్రజలు యూపీఏ ప్రభుత్వ పాలనలో నివశించడం లేదు. నరేంద్ర మోదీ రెండో ప్రభుత్వ పాలనలో నివశిస్తున్నారు. టొమాటో, ఉల్లిపాయలు, పొటాటో ధరలు ఏటేటా వరుసగా 30 శాతం, 46 శాతం, 59 శాతం చొప్పున పెరుగుతున్న కాలంలో నివశిస్తున్నారు. వేతన ప్రేరిత ద్రవ్యోల్బణం (వేజ్ పుష్ ఇన్‌ఫ్లేషన్) 3.4 శాతం, వినియోగ దారు ధరల ద్రవ్యోల్బణం (కన్స్యూమర్ ప్రైస్ ఇన్‌ఫ్లేషన్) 5.1 శాతం, ఆహార ద్రవ్యోల్బణం 9.4 శాతంగా ఉన్న కాలంలో నివశిస్తున్నారు. గత ఆరు సంవత్సరాలుగా సకల కార్మికుల వేతనాల పెరుగుదల స్తంభించిన కాలంలో వారు నివశిస్తున్నారు. గత వేసవిలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు యూపీఏ ప్రభుత్వ కాలంలోని ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా కాకుండా, నరేంద్ర మోదీ ప్రభుత్వ పాలనలో ద్రవ్యోల్బణ పెరుగుదలకు వ్యతిరేకంగా ఓటు వేశారు. ద్రవ్యోల్బణ భారాన్ని తగ్గించేందుకు, పూర్వ నిర్ధారిత ధరల (అడ్మినిస్టర్డ్ ప్రైసెస్) తగ్గింపునకు, పన్నులు, సెస్‌ల తగ్గింపునకు, కనీస వేతనాల పెరుగుదలకు ఆర్థిక మంత్రి ఎటువంటి ప్రతిపాదనలు చేయలేదు. ద్రవ్యోల్బణంపై ప్రధాన ఆర్థిక సలహాదారు అభిప్రాయాన్ని ఆమె ఉటంకించారు. అది: 'భారతదేశ ద్రవ్యోల్బణం తక్కువస్థాయిలో స్థిరంగా కొనసాగుతూ నాలుగు శాతం నిర్దేశిత లక్ష్యం దిశగా సాగుతోంది'. ఈ ఉటంకింపుతో ద్రవ్యోల్బణంపై చర్చకు ఆమె తన సమాధానాన్ని ముగించారు. ఇంతకూ ఒక ప్రాసంగిక ప్రశ్నకు ఆర్థిక మంత్రి సమాధానమివ్వనే లేదు. ఇదీ ఆ ప్రశ్న: ద్రవ్యోల్బణం నియంత్రణ అంత మెరుగ్గా ఉంటే, రిజర్వ్ బ్యాంక్ గత 13 నెలలుగా బ్యాంక్ రేటును 6.5 శాతంగా మాత్రమే ఎందుకు ఉంచుతోంది? 2024లో సైతం దానిని తగ్గించే అవకాశాలు ఎందుకు కన్పించడం లేదు?

2024–25 కేంద్ర బడ్జెట్‌పై ప్రజలు పెదవి విరిచారు. సగటు పౌరులు దానిపట్ల ఉదాసీనంగా ఉన్నారు. మోదీ ప్రభుత్వాన్ని సమర్థించే వారు సైతం సమాజంలోని వివిధ వర్గాలకు అది సమకూర్చే శ్రేయస్సుపై సంశయాలు వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అది చేసే దోహదమేమిటో వారికి అర్థం కావడం లేదు. ఎవరూ ఉత్సాహంగా లేరు. ఒక్క ఆర్థిక మంత్రి మాత్రమే తన బడ్జెట్ విషయంలో అమితోత్సాహంగా ఉన్నారు. సామాన్యుల ఉదాసీనతను ఆమె గ్రహించడం లేదు. సరే, నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు చాలా మందితో పాటు నాకూ కలిగిన సంశయాలు, సంకోచాలు బడ్జెట్‌పై చర్చకు ఆమె సమాధానం ముగించిన తరువాత కూడా అదే విధంగా ఉండిపోయాయి.

(వ్యాసకర్త కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు)

సమగ్ర ప్రగతికి సోపానం రాష్ట్ర బడ్జెట్

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత దశాబ్ద కాలంలో పదిరెట్లు అప్పు పెరిగింది. సంక్షేమం, పురోగతీ లేక పాలకులు తీసుకున్న విధాన నిర్ణయాలు తెలంగాణలో తీవ్ర అవినీతిని పెంచి పోషించాయి. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల దుర్వినియోగం జరిగింది. దీంతో రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి కొరవడింది. దీన్ని సరిచేసి రాష్ట్ర అభివృద్ధికి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన బడ్జెట్ దోహదం చేస్తుంది. గత ప్రభుత్వం చేసిన అప్పులను తీరుస్తూ, దుబారా తగ్గించి, ఆర్థిక క్రమశిక్షణతో సంక్షేమ పాలనకు దోహదం చేసే బడ్జెట్ ఇది. కాంగ్రెస్ సర్కార్ బడ్జెట్‌లో నాలుగో వంతు (సుమారు రూ.72,659 కోట్లు) వ్యవసాయ రంగానికి కేటాయించింది. సాగునీరు, రైతు భరోసా, రుణ మాఫీ తదితరాలకు భారీ కేటాయింపులు జరగడమే కాక, గత పదేళ్ళలో నిర్లక్ష్యం కాబడిన అన్ని రంగాల్లోనూ కేటాయింపులు పెరిగాయి.



తెలంగాణ రాష్ట్రంలో నైపుణ్యాల పెంపు, మానవ వనరుల అభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం అమిత ప్రాధాన్యం ఇస్తోంది. రాష్ట్రంలో 65 ఐటిఐలను టాటా టెక్నాలజీస్ సహకారంలో డెవలప్‌మెంట్ సెంటర్లుగా మార్చటం ద్వారా నూతన రంగాలలో ఉపాధి అవకాశాల పెంపు జరుగుతుంది. దీనికి రూ.2324కోట్ల వ్యయం చేస్తారు. ఏఐ, డాటా సెంటర్ల ఏర్పాటు నిరుద్యోగ నిర్మూలనకు దోహదం చేస్తుంది. రాష్ట్రంలో నైపుణ్యాల స్థాయి పెంపు కోసం పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యంతో 'తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ' ఏర్పాటు అవుతోంది. బడ్జెట్‌లో ప్రథమంగా రూ.100 కోట్లు కేటాయింపు జరిపి, భూమిపూజ నిర్వహించి, నిర్మాణం దిశగా ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తున్నది. రాష్ట్రంలో ఆధునిక రంగాల్లో నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయడం దీనిద్వారా సాధ్యం అవుతుంది. ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజి రంగానికి రూ.773కోట్లు, వాటి అవస్థాపన సౌకర్యాలకు రూ.100 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో జాతీయ స్థాయి కన్నా నిరుద్యోగిత అధికంగా ఉంది. 2022–23 ప్రకారం దేశంలో 3.4శాతం, ఉండగా రాష్ట్రంలో 4.6శాతం నిరుద్యోగిత రేటు ఉంది. అంతే కాకుండా గ్రామాల్లో మూడు శాతం, పట్టణాల్లో ఎనిమిది శాతం నిరుద్యోగిత ఉంది. దీనికి గత కేసీఆర్ ప్రభుత్వం అనుసరించి అస్తవ్యస్త విధాన నిర్ణయాలు ప్రధాన కారణం.

హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా మార్చటానికి సుమారు రూ.10వేల కోట్లు కేటాయించింది. హైదరాబాద్‌లో ప్రభుత్వ భూములు, చెరువులు, ఆస్తుల రక్షణ కోసం ప్రభుత్వం హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ ప్రొటెక్షన్ (హైడ్రా) అనే విభాగాన్ని ఏర్పాటు చేయటం ద్వారా ప్రభుత్వ ఆస్తుల రక్షణకు కొత్త చొరవ తీసుకుంది. దీనికి సుమారు రూ.200కోట్లు కేటాయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకుంది. నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి ఈ ఏడాది అధిక కేటాయింపులు వ్యవసాయ వృద్ధికి దోహదం చేస్తాయి. కాంగ్రెస్ తన తొలి పూర్తి బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తూనే, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి పెద్దపీట వేసింది. రాష్ట్రంలోని ఆర్థిక అంతరాలను రూపుమాపి సమగ్ర, సమ్మిళిత, సుస్థిర అభివృద్ధికి ఈ బడ్జెట్ దోహదం చేస్తుందన్నది నిస్సందేహం.

– డా. రియాజ్
తెలంగాణ గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్

రైతన్నకు కాంగ్రెస్ చేయూత

వ్యవసాయానికి, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నది. దేశ చరిత్రలోనే 31 వేల కోట్లు రుణమాఫీకి కేటాయించడం రికార్డు. ఏ రాష్ట్రం కూడా ఇంతవరకు ఇన్ని వేల కోట్లు కేటాయించలేదు. 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఓట్లు వేసి కాంగ్రెస్‌ను గెలిపించినందుకు కృతజ్ఞతగా రైతు రుణాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుస్తున్నారు. రాష్ట్ర పరిస్థితి ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తున్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమానికి జూన్ 30వ తేదీ ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. 12 రోజుల్లో 12 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. లక్షన్నర లోపు ఉన్న ఆరు లక్షల 40 వేల మందిని సర్కార్ రుణ విముక్తులను చేసింది. ఇందుకోసం రూ.6190కోట్లను ఆరు లక్షల 40 వేల మంది రైతుల ఖాతాల్లో జమ చేసింది. మొదటి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష వరకు పంట రుణాలు ఉన్న 11,34,412 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో 6,034.96 కోట్లను జమ చేసి రుణమాఫీ చేపట్టింది. ఇలా ఇప్పటివరకు రెండు విడతల్లో కలిపి 17,75,235 మంది రైతుల క్రాప్ లోను ఖాతాల్లో రూ.12,224.98 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం జమ చేసింది. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రం కూడా ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ చేసిన దాఖలాలు లేవు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నారు. పాత రుణాలను మాఫీ చేస్తూ, మళ్లీ పంటల సాగు కోసం రైతులకు రుణాలు అందించేందుకు కృషి చేస్తున్నారు. రెండు విధాల రైతులకు ప్రయోజనం కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. దీంతోపాటు రైతులు కష్టపడి పండిస్తున్న పంటలకు బీమా కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించనున్నది. పంటలకు నష్టం జరిగితే బీమా కంపెనీ పరిహారం చెల్లిస్తుంది. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పంటల బీమాను కూడా అమలు చేయలేకపోయింది. ఇది వారి అసమర్థతకు నిలువుటద్దంగా నిలుస్తుంది.

బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. అప్పుల కుప్పగా మార్చారు. పదేళ్ల కాలంలో ఏడు లక్షల కోట్ల అప్పులు చేశారు. దీనికి పర్యవసానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలల్లోనే రూ.43వేల కోట్లు వడ్డీలకు చెల్లించింది. రాష్ట్రంలో వస్తున్న ఆదాయంలో అధికంగా వడ్డీలు చెల్లించడానికి సరిపోతున్నది. రెండవసారి రుణమాఫీ హామీతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ రూ.19వేల కోట్లు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి రూ.12వేల కోట్లు మాత్రమే విడుదల చేసింది. రైతులను మోసగించింది. దీంతో ప్రజలు బీఆర్ఎస్‌కు కర్రు కాల్చి వాత పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే 31వేల కోట్లతో రుణమాఫీ చేయడం రైతుల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనం.

– వెలిచాల రాజేందర్ రావు
కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి

దేవుడు మెచ్చే కార్యం అవయవదానం

అనారోగ్యంతో ఉన్నపుడుగానీ ఆరోగ్యం విలువ అర్థం కాదు. ఆధునిక ఆహారపు అలవాట్లూ, జీవన విధానమూ మానవశరీరంలో కలిగిస్తున్న విధ్వంసం భయపెట్టే స్థాయిలో ఉంది. కొవిడ్ తర్వాత చిన్న వయసువారు సైతం గుండెపోటుకు గురవడం, ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు వంటి ప్రధాన అవయవాలు దెబ్బతినడం వైద్య శాస్త్ర వర్గాలను సైతం కలవర పెడుతున్నాయి. అవయవాల మార్పిడి అవసరం రానురానూ పెరుగుతోంది. ఆధునిక వైద్యశాస్త్ర పరిజ్ఞానం వల్ల అవయవ మార్పిడి సులభతరం అవుతూ వస్తోంది. దేశంలో అవయవ మార్పిడి చేసే వైద్య నిపుణులు పెరిగారు. ఆసుపత్రులు పెరిగాయి. మార్పిడికి అవసరమైన అవయవాల లభ్యత మాత్రం పెరగలేదు. అవయవాల అమరికకై ఎదురు చూస్తున్నవారి సంఖ్య లక్షల్లో ఉండగా, దాతలు వేలల్లోనే ఉన్నారు. రకరకాల కారణాలతో చనిపోతున్నవారి నుంచి అవయవాలు సేకరించగలిగితే వేలాదిమందికి తిరిగి ప్రాణం పోయవచ్చు.



అవయవదానం పట్ల తగిన అవగాహన లేకపోవడమే ఇందుకు కారణం. వివిధ ప్రమాదాల్లో చనిపోతున్నవారి నుంచి, బ్రెయిన్‌డెడ్ అయిన వారి నుంచి సేకరించే అవయవాలు అనేక ప్రాణాలను నిలుపగలవు. కానీ, కుల, మత పరమైన నమ్మకాలు, విశ్వాసాలు అవయవదానానికి అడ్డుగా మారుతున్నాయి. అవయవదానం ద్వారా చనిపోయినా జీవించవచ్చనే అభిప్రాయాన్ని ప్రజల్లో నాటుకునేలా చేయాల్సిన అవసరం చాలా ఉంది.

అవయవదానంపై విశేష పరిశోధనలకు కృషి చేసినందుకు రొనాల్డ్ లీ హెర్రిక్‌కి 1990లో నోబెల్ బహుమతి ప్రకటించారు. ఆ స్ఫూర్తిని గుర్తు చేయడానికే ప్రపంచ అవయవదాన దినోత్సవంగా ఆగస్టు 3న జరుపుకుంటున్నారు. మనదేశంలో తొలి గుండె మార్పిడి జరిగిన 1994 ఆగస్టు 3ను జాతీయ అవయవదాన దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీ అయ్యింది.

ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ అవయవదాన ఒప్పంద పత్రాలు ఇవ్వవచ్చు. భవిష్యత్తులో ఏ కారణం చేత అయినా మరణం సంభవిస్తే, తమ శరీరంలో కళ్లు సహా ఉపయోగపడే అవయవాలను సేకరించి అవసరమైనవారికి వినియోగించవచ్చు అనే ప్రమాణ పత్రం అది. 1997లోనే నేను ఈ పవిత్ర కార్యక్రమం కుటుంబ సహకారంతో పూర్తి చేసాను. 27 ఏళ్ల తర్వాత కూడా ఇప్పటికీ అవయవదానంపై సమాజంలో పెద్దగా చైతన్యం పెరగకపోవడం ఆందోళనపరుస్తోంది. వయసురీత్యానో, ఆరోగ్య సమస్యలతోనో, ఎదురు చూడని ప్రమాదాలలోనో చనిపోయిన వారు మొత్తం శరీరాన్నీ, లేదా మొత్తం అవయవాలనూ దానం చేయవచ్చు. చనిపోయిన తర్వాత కూడా, మరికొంతమందిలో, కొన్నేళ్లపాటు బ్రతికుంటారు. అవయవ దానానికి వయసుతో నిమిత్తం లేదు. గుండె, మూత్రపిండాలు, కాలేయం, ఊపిరితిత్తులు, క్లోమగ్రంధి (పేంక్రియాస్) వంటి అవయవాలు దెబ్బతిన్నవారు మరణానికి చేరువ అవుతూ, శారీరకంగా, ఆర్థికంగా చితికిపోతూ ఉంటారు. ఇటువంటి స్థితిలో ఉన్న వారికి అవయవ మార్పిడి పునర్జన్మను ఇస్తుంది. మరీ పసి వయసు పిల్లలు అవయవాల సమస్యతో కళ్ల ముందే కృశించిపోతూ ఉంటే తల్లిదండ్రులు అనుభవించే నరకం చెప్పనలవిగానిది. ఈ నరకబాధ నుంచి విముక్తి కలిగించగలగడం కన్నా పుణ్యం ఏముంటుంది? ఏ దేవుడైనా మెచ్చే కార్యమే ఇది.

అవయవదాన చైతన్య కార్యక్రమం పెద్ద ఎత్తున జరగాలి. నేషనల్ ఆర్గాన్, టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ (ఎన్.ఒ.టి.టి.ఒ.), మోహన్ ఫౌండేషన్, నర్మద కిడ్నీ ఫౌండేషన్ వంటి సంస్థలకు అవయవదాన ఒప్పంద విల్లు పత్రాలను ఇవ్వవచ్చు. సమీపంలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించినా ఇందుకు సంబంధించిన వివరాలు తెలుస్తాయి. కేన్సర్, ఎయిడ్స్, కుటుంబ నియంత్రణ వంటి కార్యక్రమాలకు ఇచ్చినంత ప్రాధాన్యాన్ని ప్రభుత్వం అవయవదాన కార్యక్రమానికి కూడా ఇవ్వాలి. ప్రచారం ఉధృతంగా సాగాలి. ప్రాథమిక స్థాయిలోనే అవయవదానం ప్రాధాన్యాన్ని, అవసరాన్ని పిల్లలకు కలిగేలా పాఠ్యాంశాల్లో భాగం చేయాలి. ఇదో మానవీయ కార్యమనే నమ్మకం కలిగించాలి. వ్యాపార ప్రకటనల్లో దర్శనమిచ్చే క్రికెటర్లు, నటులు, ప్రముఖులు, స్వచ్ఛందంగా అవయవదానపు ప్రకటనల్లో కనిపించాలి. ప్రభుత్వ ఉద్యోగులు, జీతభత్యాలను అందుకుంటున్న రాజకీయ నాయకులు అవయదానాలకు ముందుకు రావాలి. తాము అవయవదానానికి సిద్ధపడి ఒప్పంద పత్రాలు ఇచ్చామని ప్రకటించాలి. ఇందువల్ల సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తారు.

– డాక్టర్ కెజె రావు
సామాజిక కార్యకర్త
(నేడు జాతీయ అవయవదాన దినోత్సవం)

కన్వర్‌యాత్ర: 'సుప్రీం' జోక్యం సమ్మతం కాదు

హిందువులు అత్యంత పవిత్రంగా నిర్వహించే కావడి (కన్వర్) యాత్రపై జరుగుతున్న వివాదం రాజకీయ దుమారాన్ని దాటి సుప్రీంకోర్టు తలుపు తట్టింది. భక్తుల విశ్వాసాలు, సంప్రదాయాలతో పనిలేదన్నట్టు, కేవలం రాజకీయాలను దృష్టిలో ఉంచుకొని తీర్పు చెబితే చాలు అనే ధోరణిలో సుప్రీం కోర్టు కూడా వ్యవహరించడం సమ్మతం కాదు. ఓ న్యాయమూర్తి మాట్లాడుతూ 'నేను కేరళలో ఓ ముస్లిం నిర్వహించే రెస్టారెంట్‌కు వెళ్లాను. అక్కడి భోజనం నాకు నచ్చింది' అని తీర్పు చెప్పారు. అయితే, ఇక్కడ ముస్లిం రెస్టారెంట్‌లో సాధారణ ప్రజలు భోజనాలు చేయడం వేరు, పరమ పవిత్రంగా దీక్షలో ఉంటూ, పూజలు చేస్తూ, ప్రసాదాలు పూజ ఫలం చెడుతుందని భక్తులు మొత్తుకుంటుంటే ఏమాత్రం పట్టించుకోకపోవడం హిందువుల మనోభావాలకు గొడ్డలిపెట్టు. హోటల్ పేరు ఏదైనా, వంట చేసేవాడు, వడ్డించేవాడు ఎవరైనా సరే వారు పెట్టింది తినాలి అంటూ ఓ వైపు కోర్టులు గద్దిస్తుంటే, మరో వైపు రాజకీయ నాయకులు కావడి యాత్ర భక్తులపై గాండ్రింపులకు దిగుతున్నారు. ఇది చాలదు అన్నట్టు.. సోనుసూద్ అనే నటుడి మాటలు మరీ వెటకారంగా ఉన్నాయి. 'శబరి ఎంగిలి రాముడు తిన లేదా..? ముస్లింల ఎంగిలి మీరు తింటే తప్పేంటీ..?' అని పుండుపై కారం చల్లుతున్నాడు. పరోక్షంగా ముస్లింల ఎంగిలి తినాలి అని హెచ్చరిస్తున్నాడు. హిందువులు ఏం తినాలి, ఎలా పూజించాలి,

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 250 కిలోమీటర్ల మేర సాగే కన్వర్ యాత్రలో కోట్లాది భక్తులు పాల్గొంటారు. గత ఏడాది మాంసాహారం విక్రయించే కొందరు వ్యాపారులు కావడి యాత్ర నిర్వహించే మార్గాల్లో గందరగోళం సృష్టించారు. అందుకే ముందు జాగ్రత్తగా ప్రభుత్వం వ్యాపారుల నేమ్ బోర్డు తప్పనిసరి చేసింది. భక్తులకు స్వచ్ఛమైన శాకాహారం ఎక్కడ లభిస్తుందో సూచించేలా ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు ఉత్తర్వులు తీసుకురావడం ప్రతి హిందువు స్వాగతిస్తున్నాడు. కన్వర్ యాత్ర దారిలో నేమ్ బోర్డు తగిలించాలన్న ఉత్తర్వులు మతపరమైనవి కావు, ఈ విషయంలో ఎవరూ భుజాలు తడుముకోవాల్సిన పనిలేదు.



స్వీకరించడం వేరు అనే విషయం సుప్రీంకోర్టు గ్రహించకపోవడం గమనార్హం.

నియమనిష్ఠలతో ఉంటూ, పద్ధతుల ఆధారంగా భోజనాలు చేయడం, ప్రసాదం స్వీకరించడం కావడి భక్తుల ఆచారం. రుచికరమైన భోజనాలు చేయాలి, కడుపు నిండా తిని బ్రేవ్ అని, బయటకు రావడం కాదు. కాబట్టి, అసలు విషయం వదిలి ఏవేవో మాట్లాడటం సమంజసం కాదు.

నీ పేరు చెప్పేందుకు నీకున్న అభ్యంతరం ఏంటని ప్రశ్నిస్తే, మైనార్టీలపై దాడులకు దిగుతున్నారన్న అసంబద్ధ వాదనతో ఎదురుదాడి చేయడం దుర్మార్గం. హిందువులకు శ్రావణమాసం పరమ పవిత్రమైనది. నీసు (మాంసాహారం) ముట్టుకోకుండా నిష్ఠతో పూజలు చేయడం, ఉపవాస దీక్షతో భగవంతుడిని కొలవడం అనాదిగా వస్తున్న ఆచారం. ప్రపంచంలోని హిందువులందరూ ఒక్కో తీరుగా భగవంతుడిని కొలుస్తారు. అయితే నేడు ఆ ఆచార వ్యవహారాలపైనే దాడులు చేసేందుకు రాజకీయ నాయకులు, మానవ హక్కుల రూపంలో ఉన్న హిందూ వ్యతిరేకులు కట్టకట్టుకుని హిందూ ధర్మంపై దౌర్జన్యం చేస్తున్నారు. ఏడాదికోసారి ప్రతి శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, నిష్ఠతో శివుడిని కొలిచేందుకు కావడి యాత్ర తీస్తుంటే, వారి దీక్షకు భంగం కలిగేలా వ్యవహరిస్తున్నారు. పవిత్రమైన భోజనం, పరిశుద్ధ ఆహారం పూజలో భాగమని.. మాంసాహార ప్రియులు వండే ఆహారంతో ఎవరి వద్ద వస్తువులు కొనాలి వంటివి కూడా రాజకీయ నాయకులు, కోర్టులు నిర్ణయించడం అసంబద్ధం. హిందువుల హక్కులు, స్వేచ్ఛను హరించే ఈ తీర్పు ఏమాత్రం సమ్మతం కాదు.


"అసలు విషయం ఇక్కడ హిందూ ముస్లిం కాదు, మా పవిత్రత. శుభ్రమైన శాకాహార భోజనం కావాలి. భోజనం అనే కన్నా ప్రసాదం అంటే ఇంకా బాగుంటుంది. దీక్షలో ఉన్నప్పుడు నిష్ఠతో తయారు చేసిన ఆహారాన్ని ప్రసాదంగా భుజించడం హిందువుల సంప్రదాయం" అని కావడి యాత్రికుల వాదన. కానీ అవన్నీ ఏమీ లేవు, మీరు ఇక్కడే భోజనం చేయండి.. అదంతా బాగుంది అంటూ హిందువులను భయభ్రాంతులకు గురి చేయడం ఆశ్చర్యకరం.

ఏడాదిక్రితం ఉగాది సమయంలో శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ఘర్షణ చోటుచేసుకున్న విషయం తెలిసిందే. అసలు ఘర్షణ ఎందుకంటే, హిందువులు కానివారు శ్రీశైలంలో వ్యాపారం చేస్తున్నారు. రూ.20 వాటర్ బాటిల్‌ను రూ.25కు అమ్ముతున్నారు. అదేంటీ..? 20 రూపాయలే కదా..అని భక్తులు అడిగితే.. ఇది ఇంతే, అంటూ గద్దించారు. విసుగు చెందిన భక్తులు వేరే దుకాణానికి వెళ్లారు. దీంతో వ్యాపారులు గొడవకు దిగారు. "కొంటె మా దగ్గరే కొనాలి. చెప్పినంత చెల్లించాలి" అంటూ హుకుం జారీ చేశారు. భక్తులు వినలేదు. ఈ కారణంగా హైందవేతర వ్యాపారులంతా కలిసి భక్తులపై దాడి చేశారు, భయాందోళనలు సృష్టించి భక్తుల వాహనాలను ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రజలు ఇంకా మరువనే లేదు. పైగా దాడి ఘటన సమర్థించుకుంటూ, దాడికి గురైనవారు కర్ణాటక భక్తులు అంటూ ప్రాంతాలవారీగా విభజన తీసుకువచ్చారు. కర్ణాటక అయినా, ఆంధ్ర అయినా, తెలంగాణ అయినా, ఉత్తరప్రదేశ్ అయినా భక్తులు భక్తులే. ఈరోజు సుప్రీంకోర్టును ఆశ్రయించిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా, విద్యావేత్త అపూర్వానంద్, కాలమిస్ట్ ఆకార్ పటేల్, పౌరహక్కుల రక్షణ సంఘాలు, సంస్థలు ఆ రోజు ఎందుకు స్పందించలేదో తెలియజేయాలని హిందూ సమాజం డిమాండ్ చేస్తోంది. హిందువులు కలియుగ దైవంగా భావించి ఆరాధించే తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రంలో అన్యమతస్తుల ప్రచారం, ఆలయ పవిత్రతను దెబ్బతీసే కుట్రలపై స్పందించేందుకు పెద్దలకు సమయం ఉండదు. ఏడుకొండలను మూడు కొండలుగా విభజన చేస్తాననే ప్రకటనపై నోరు మెదపరు. అసలు శ్రీశైలంతో పాటు అనేక హిందూ పుణ్యక్షేత్రాలలో ఇతరుల దుకాణాలకు అనుమతులు ఎవరు ఇచ్చారో జవాబు దొరకదు.

కన్వర్ యాత్రలో భాగంగా శివనామ స్మరణ చేస్తూ, సాత్విక ఆహారం భుజించి యాత్రలో పాల్గొనడం ఆనవాయితీ. ఏడాదంతా తమ కుటుంబానికి శుభాలు కలగాలని నిష్ఠతో కావడి మోస్తూ.. గంగాజలాన్ని తీసుకువచ్చి శివలింగాలకు అభిషేకం చేయడం సంప్రదాయం. శ్రీరాముడు, రావణాసురుడు, పరశురాముడు కూడా కావడి యాత్ర నిర్వహించారు. ఈ పవిత్రమైన మాసంలో గంగాజలంతో అభిషేకం చేస్తే శివుడు ప్రసన్నుడై, కోరికలు ఫలించి, శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. కానీ వారి విశ్వాసాలకు భంగం కలిగించేలా కోర్టులు, రాజకీయనేతలు తలో రీతిలో హిందూ విశ్వాసులపై దాడికి దిగడం క్షమార్హం కాదు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 250 కిలోమీటర్ల మేర సాగే యాత్రలో దాదాపు 5 కోట్ల మంది భక్తులు పాల్గొంటారు. గతేడాది మాంసాహారం విక్రయించే కొందరు వ్యాపారులు కావడి యాత్ర నిర్వహించే మార్గాల్లో కావాలని గందరగోళం సృష్టించారు. భక్తుల విశ్వాసాలకు విఘాతం కలిగించి యాత్రను అపవిత్రం చేసే విధంగా వ్యవహరించారు. పూజను, యాత్ర పవిత్రతను దెబ్బతీసే కుట్రలు చేశారు. అందుకే ముందు జాగ్రత్తగా ప్రభుత్వం వ్యాపారుల నేమ్ బోర్డు తప్పనిసరి చేసింది. భక్తులకు స్వచ్ఛమైన శాకాహారం ఎక్కడ లభిస్తుందో సూచించేలా ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు ఉత్తర్వులు తీసుకురావడం ప్రతి హిందువు స్వాగతిస్తున్నాడు. కన్వర్ యాత్ర దారిలో నేమ్ బోర్డు తగిలించాలన్న ఉత్తర్వులు మతపరమైనవి కావు, ఈ విషయంలో ఎవరు భుజాలు తడుముకోవాల్సిన పనిలేదు. తన పేరు తాను చెప్పుకోవడానికి గర్వపడాలి కాని, దాచి దాచిపెట్టాల్సిన అవసరం లేదు.

■ పగుడాకుల బాలస్వామి
ప్రచార ప్రసార ప్రముఖ్, విశ్వహిందూ పరిషత్

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన చిరునామా
ఎడిటోపేజీ, ఆంధ్రజ్యోతి, ప్లాట్–76, అశ్వినీ లే ఔట్, హుడా హైట్స్ రోడ్ నంబరు–70, జూబ్లీహిల్స్, హైదరాబాద్–500033.
మెయిల్: editpage@andhrajyothy.com



'అంగట్లో అన్నీ ఉన్నా.. అల్లుడి నోట్లో శని ఉంది' అన్నట్టుగా ఉంది గ్రేటర్ వరంగల్ నగరం పరిస్థితి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన నగరాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్మార్ట్‌సిటీ మిషన్ అభివృద్ధి పనులు నత్త నడకన సాగుతున్నాయి. ఆరంభశూరత్వంగా ప్రారంభించిన బల్దియా, కుడా అధికారులు.. ఆపై చేతులెత్తేయడంతో కొద్దిరోజులకే పనులు నిలిచిపోయాయి. చాలాచోట్ల స్మార్ట్ సిటీ మిషన్ అభివృద్ధి పనులు యేళ్ల తరబడి కొనసా..గుతూనే ఉన్నాయి. వరంగల్ నగరంలో 101 పనులకు 35 పనులు పూర్తి కాగా, ఇంకా 66 పనులు కొనసాగింపు దశలో ఉన్నాయి. ప్రధానంగా సెప్టెంబరు 9 వరకు ప్రారంభం కానున్న కాళోజీ కళాక్షేత్రం పనులు వర్షాల కారణంగా నిలిచిపోయాయి. ఇంకా కొన్ని ప్రారంభానికి కూడా నోచుకోలేదు.

ఆంధ్రజ్యోతి ఫోకస్

అదే నిర్లక్ష్యం

- వరంగల్ నగరంలో 101 పనులకు శ్రీకారం
- ఇంకా పూర్తికాని 66 అభివృద్ధి పనులు
- రూ.1000కోట్ల వర్కులకు బల్దియా ప్రతిపాదనలు
- బల్దియా, 'కుడా' శాఖల సమన్వయ లోపంతో వెనుకంజ
- కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో కొన్ని చోట్ల నిలిచిన వైనం
- వర్షం కారణంగా నిలిచిన మరికొన్ని పనులు


Smart City
MISSION TRANSFORM-NATION

నత్తనడకన సాగుతున్న స్మార్ట్ సిటీ పనులు

వరంగల్ కార్పొరేషన్, ఆగస్టు 2: వరంగల్ నగరంతో పాటు విలీన గ్రామాలలో స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టవలసిన పనులకు ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ, కాకతీయ అర్బన్ డెవలప్‌మెట్ అథారిటీ (కుడా) సంస్థల మధ్య సమన్వయలోపంతో పాటు పనులకు డబ్బుల కక్కుర్తి పడే అధికారుల వల్లే అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. ఇంకా కొన్నిచోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతుండగా, మరికొన్నిచోట్ల నాసిరకం పనులతో తూతూమంత్రంగా పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లు బిల్లుల కోసం పోటీపడుతున్నారు. పూర్తయిన పనులలో అటు కాంట్రాక్టర్లు, ఇటు బల్దియా, కుడా అధికారులు కుమ్మక్కై నామ మాత్రపు పనులు చేసి అందిన కాడికి దండుకున్నారే ప్రచారం జోరుగా సాగుతోంది. అంతేకాకుండా రెండు విభాగాల్లో చాలా కాలంగా పాతుకు పోయిన కొందరు అధికారులు.. బడా కాంట్రాక్టర్ల చెప్పుచేతల్లో పని చేస్తూ పర్సంటేజీలు ఇచ్చిన వారికే టెండరు లేకుండా పనులు అప్పగిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం.

రూ.1000 కోట్ల పనులకు ప్రతిపాదనలు

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్‌లలో స్మార్ట్ సిటీ మిషన్ కింద అభివృద్ధి పనులు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1000 కోట్లు మంజూరు చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అందుకు ప్రభుత్వాలు ఒప్పుకుని పనులకు సంబంధించిన కొటేషన్ ఇవ్వాలని కోరింది. దీంతో బల్దియా పరిధిలో 89 రకాల పనులు చేసేందుకు కొటేషన్‌లను సిద్ధం చేసి పంపించారు. అందులో ఇప్పటివరకు 29పనులు పూర్తి కాగా, 53 పనులు పురోగతిలో ఉన్నాయని, ఇంకా మరో 7 రకాల పనులకు అగ్రిమెంట్లు చేసి టెండర్లు పిలిచేందుకు రంగం సిద్ధం చేసినట్టు తెలి పారు. అయితే ప్రధానంగా రూ.99కోట్లతో నగరంలో నిఘా కెమెరాల ఏర్పాటు (ఐసీసీసీ)కు, రూ.250 కోట్లతో ఉర్సుగుట్ట, ప్రగతినగర్, రెడ్డిపురంలో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణం, రూ.12కోట్లతో నయీంనగర్ బ్రిడ్జి నిర్మాణం, రూ.76కోట్లలో భద్రకాళి బండ్ నిర్మాణంలో అభివృద్ధి పనులు, రూ.34కోట్లతో వడ్డెపల్లి బండ్, రూ.30కోట్లతో రాంపూర్‌లో బయో మైనింగ్ ప్లాంట్ ఏర్పాటు పనులు, రూ.9కోట్లతో పబ్లిక్‌గా డ్రైన్ డెవలప్‌మెంట్, రూ.2కోట్లతో పోతన నగర్‌లో దోబీ ఘాట్ నిర్మాణాల పనులు ఇంకా కొనసాగు తూనే ఉన్నాయి. ప్రస్తుతం ఈ పనులు 60 నుంచి 70 శాతం పూర్తయ్యాయని, ఇంకా మరో మూడు మాసాల్లో పూర్తిస్థాయిలో పనులు పూర్తిచేస్తామని అధికారులు వెల్లడించారు. అయితే ఇప్పటి వరకు బల్దియా స్మార్ట్‌సిటి నిధులతో రూ.529కోట్ల పనులు పూర్తి చేశారని, మరో రూ.300కోట్ల పనులు కొనసాగుతున్నాయని, మిగతా రూ.171 కోట్లతో రోడ్లు, లైటింగ్, గ్రీనరీకి ఉపయోస్తామంటున్నారు.


నయీంనగర్ నాలా పనులు


వరంగల్ బస్‌స్టేషన్ పనులు

కుంటుపడుతున్న కుడా పనులు

వరంగల్ నగరాన్ని సుందరీకరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీడబ్ల్యుఎంసీతో పాటు కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థకు కూడా ప్రత్యేక నిధులను విడుదల చేస్తోంది. ఈ క్రమంలో యేటా వంద నుంచి 200కోట్ల రూపాయల వ్యయంతో కూడిన పనులు చేస్తున్నట్టు అధికారులు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం కుడా పరిధిలో 12 రకాల పనులకుగాను ఆరు పూర్తి కాగా, మరో ఆరు పురోగతిలో ఉన్నాయి. అయితే కుడా చేస్తున్న పనులలో జాప్యం జరుగుతోందని, ఇటీవల కురిసిన వర్షాలతో అభివృద్ధి పనులకు గ్రహణం పట్టిందనే విమర్శలున్నాయి. కుడా అధికారులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. కొన్ని పనులు పూర్తి చేసినా.. చేయాల్సిన మేజర్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. రూ.50కోట్లతో

మిగతా 8వ పేజీలో..


బ్యాంకు అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

పదిలోపు రుణమాఫీ నిధులు
రైతులకు అందజేయాలి

బ్యాంకు అధికారులతో కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ కలెక్టరేట్, ఆగస్టు2: మొదటి దశలో మంజూరైన రుణ మాఫీ నిధులను ఈనెల 10వ తేదీలోపు రైతులకు అందజేయాలని బ్యాంకు అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో బ్యాంక్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో శుక్రవారం కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. మొదటి దశలో రుణమాఫీ పొందిన రైతులలో రెన్యువల్ కాని వారిని గుర్తించి వ్యవసాయశాఖ అధికారులతో సమన్వయం చేసుకుని త్వరగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. బ్యాంకుల వారిగా సమీక్ష చేస్తూ ఎస్‌బీఐ, యూబీఐ, ఏపీజీవీబీ లాంటి బ్యాంకులు అధిక సంఖ్యలో రుణ మాఫీ ఖాతాలు కలిగి ఉన్నందువల్ల అదనపు సిబ్బందిని కేటాయించి 15వ తేదీలోపు మొదటి, రెండో విడతలలో మంజూరైన రైతుల ఖాతాలను రెన్యువల్ చేయాలన్నారు. రెండు విడతలలో కలిపి 37,000 మంది రైతులు లబ్ధిపొందగా.. బ్యాంకర్లు 8,500 మంది రైతులకు మాత్రమే రెన్యువల్ చేశారన్నారు. ఇకపై రోజువారి సమీక్షలో ప్రతీరోజు నివేదిక సమర్పించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను కలెక్టర్ ఆదేశించారు. మహిళా శక్తి పథకం గురించి బ్యాంకర్లకు వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందువల్ల బ్యాంకర్లు సహకరించాలన్నారు. పొదుపు సంఘాల్లో ఉన్న మహిళలను లక్షాధికారులు చేసే ఉద్దేశంతో వారికి మండల సమాఖ్య, స్త్రీనిధి, బ్యాంకర్ల ద్వారా వివిధరకాల వ్యాపారాలు చేసుకోవడానికి రుణాలు అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో బ్యాంక్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అవసరం మేరకే
విద్యుత్ వినియోగించాలి : కలెక్టర్

హనుమకొండ టౌన్, ఆగస్టు2: విద్యుత్ అవసరం ఉన్నంతమేరకు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. హిటాచి ఎనర్జీ కంపెనీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మర్కజీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సోలార్ పవర్ సిస్టమ్‌ను శుక్రవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బొగ్గు, ఇతర మార్గాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు కానీ.. కొన్నిరోజులకు అవి తరిగిపోతాయన్నారు. సూర్యరశ్మి, గాలి ఎప్పటికీ తగ్గిపోవని, వీటి ద్వారా నిరంతరం విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చన్నారు. పాఠశాలలో సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసినందుకు హిటాచి కంపెనీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకొక ఐదు యూనిట్లు మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలల్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. హిటాచి కంపెనీ ఎం.డి. వేణు మాట్లా డుతూ.. కంపెనీ ఏర్పాటై 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సామాజిక బాధ్యతలో భాగంగా మర్కజీలో సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఎన్ఐటీ ప్రొఫెసర్లు సుబ్రమణ్యం, సైదులు, డీఈవో అబ్దుల్ హై పాల్గొన్నారు.

JAYAMUKHI
INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES
(AUTONOMOUS)
Affiliated to JNTUH & Accredited with NAAC "A" Grade
NARSAMPET, WARANGAL - 506332. Cell : 9398077432, 8897971169

ADMISSION NOTIFICATION
For B.Tech. Under 'B' - Category Seats : 2024-25
Applications are invited for admission into 1st Year B.Tech. under "B" Category Seats, for the academic year 2024-25
EAPCET CODE JAYA

Courses B-Category (30%)	MECH	ECE	EEE	CSE	CSE (AI&ML)	CIVIL	CSE (DS)	CSIT
	9	36	18	54	54	9	36	18

The applications can be downloaded from the college website (www.jayamukhi.ac.in) or obtained from office application fee is Rs.500/-. The last date to submit filled in application is 29-08-2024. Please see our website www.jayamukhi.ac.in for the details. Admissions will be made as per the rules and regulations of the TGCHE.
Sd/- Principal

VAAGDEVI DEGREE & PG COLLEGE
AUTONOMOUS, Accredited by NAAC with A Grade,
(Approved by AICTE & Affiliated to Kakatiya University)
Kishanpura, Hanamkonda - 506001 Ph : 0870-2455188

Recruitment of Faculty for the following Departments
Applications are invited from the eligible candidates for the posts of Assistant Professors & Lecturers at UG & PG level for the following subjects. The interested candidates are required to send their biodata and copies of the certificates etc., so as to reach the college office on or before 10/08/2024.

AT UG & PG LEVEL	1. Mathematics	7. Food Science & Technology
	2. Physics	8. Commerce & Business Managment
	3. Chemistry	
	4. Computer Science	9. MBA
	5. Microbiology	10. MCA
	6. Zoology	11. Nutrition
AT UG LEVEL	1. Electronics	7. Sanskrit
	2. Statistics	8. Telugu
	3. Biotechnology	9. Dairy Science
	4. Botany	10. Crop Production
	5. Nutrition & Dietetics	11. Agriculture
	6. English	12. Biochemistry

Applications are also invited for the posts of Computer Operators, Programmers, Clerks, Lab Assistants. Eligibility & Qualifications are as per the AICTE, State Govt., of Telangana & Kakatiya University norms.
Date: 02/08/2024
Sd/- Ch. Devender Reddy Secretary & Correspondent



సీకేఎం ఆస్పత్రి ఆర్ఎంవో బదిలీ

- బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల్లోనే స్థానచలనం

గిర్మాజిపేట, ఆగస్టు 2: వరంగల్ సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ యాకుబ్ పాషా జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి బదిలీ అయ్యారు. గత 17న జరిగిన సాధారణ బదిలీలో హసన్‌పర్తి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డిప్యూటీ సివిల్ సర్జన్‌గా పనిచేస్తు హనుమకొండ డిప్యూటీ డీఎంహెచ్‌వోగా పనిచేస్తున్న యాకూబ్‌పాషాను సీకేఎం ప్రభుత్వ ఆస్పత్రి ఆర్ఎంవోగా నియమించారు. ఈయన బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల్లోనే బదిలీ చేస్తూ ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.రవిందర్ నాయక్ ఈనెల 29న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు యాకూబ్‌పాషా గత నెల 30న సీకేఎం ఆస్పత్రి నుంచి రిలీవ్ అయ్యారు. అయితే ఫోకల్ స్థానం (హసన్‌పర్తి)లో పనిచేస్తున్న యాకూబ్‌పాషాను తిరిగి ఫోకల్ స్థానం(సీకేఎం ఆస్పత్రి)కు బదిలీ చేయడం సాధారణ బదిలీల జీవో 80లోని 6వ పేరాలోని డి (ఫోకల్ నుంచి నాన్ ఫోకల్ ట్రాన్స్‌ఫర్ చేయాలి) ప్రకారం లేనందున గతంలో ఇచ్చిన సీకేఎం ఆస్పత్రి పోస్టుకు బదులుగా జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి బదిలీ చేస్తున్నట్లు తాజా బదిలీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. యాకూబ్‌పాషా స్థానంలో సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఆర్ఎంవోగా ఇంకా ఎవరినీ నియమించ లేదు.

ఏసీబీ వలలో ఎస్ఐ

- 'స్టేషన్ బెయిల్' ఇచ్చేందుకు రూ.70వేలు డబ్బులు డిమాండ్
- రూ.40వేలు తీసుకుంటూ దొరికిన వైనం
- ఎస్సైతో పాటు డ్రైవర్ అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డీఎస్పీ సాంబయ్య


ఏసీబీకి పట్టుబడిన ఎస్సై వెంకన్న (సర్కిల్), డ్రైవర్

పర్వతగిరి, ఆగస్టు 2: ఓ కేసులోని నిందితులకు స్టేషన్‌బెయిల్ మంజూరు చేసేందుకు లంచం తీసుకుంటూ వరంగల్ జిల్లా పర్వతగిరి ఎస్సై గుగులోతు వెంకన్న ఏసీబీ అధికారులకు శుక్రవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య కథనం ప్రకారం.. పర్వతగిరి మండలంలోని అన్నారంషరీఫ్ మీదుగా గత నెల 27 రాత్రి ఓ ట్రాలీ ఆటోలో నల్లబెల్లం, పటిక తరలిస్తుండగా ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో పెట్రోలింగ్ పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. వాటిని తరలిస్తున్న సంగెం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన బెల్లం వ్యాపారి బాదావత్ భాస్కర్, డ్రైవర్ రాజేష్, వర్కర్ రవిపై కేసు నమోదు చేశారు. అయితే వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపకుండా, 35 క్లాజ్ (బీ) బీఎన్ఎస్ యాక్ట్ కింద నోటీసులు ఇవ్వకుండా వారిని పోలీస్‌స్టేషన్ చుట్టూ తిప్పించుకున్నాడు. ఈ క్రమంలో అజ్మీరా వెంకట్ అనే వ్యక్తి ద్వారా విషయం గురించి బాధితులు ఆరా తీయగా రూ.70వేలు ఇస్తే స్టేషన్ బెయిల్ ఇస్తానని, లేదంటే వారిని జైలుకు పంపుతానని ఎస్సై స్పష్టం చేశారు. అయితే తమ వద్ద ప్రస్తుతం అంత డబ్బు లేదని చెప్పడంతో రూ.20 వేలను ఓ ప్రైవేటు వ్యక్తి ద్వారా ఎస్ఐ ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. మిగతా రూ.50 వేలు కూడా ఇస్తేనే నోటీసులు ఇస్తానని, లేకపోతే జైలుకు పంపిస్తానని హెచ్చరిండంతో బాధితుడు బాదావత్ భాస్కర్ ఏసీబీ కార్యాలయంలో అధికారులను సంప్రదించాడు. దీంతో శుక్రవారం అధికారులు పథకం ప్రకారం రూ.40వేలు ఇస్తామని నిందితుడు భాస్కర్ ద్వారా ఎస్సైకి ఫోన్ చేయగా, ఆయన తన డ్రైవర్ సదానందంకు ఇవ్వాలని సూచించాడు. ఎస్సై చెప్పినట్టు డ్రైవర్‌కు డబ్బులు ఇవ్వగా అతడు వాటిని తీసుకుని ఎస్ఐ ఆఫీసుకు వెళ్లాడు. ఏసీబీ అధికారులు పథకం ప్రకారం దాడిచేసి డ్రైవర్ సదానంతోపాటు, ఎస్సై వెంకన్నను అదుపులోకి తీసుకున్నారు. వీరిని శనివారం వరంగల్‌లోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నట్టు డీఎస్పీ వెల్లడించారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్లు ఎల్.రాజు, ఎస్.రాజు, శ్యాంసుందర్, సిబ్బంది పాల్గొన్నారు.

వేయి స్తంభాల ఆలయంలో వైభవంగా మాస కల్యాణం

హనుమకొండ కల్చరల్, ఆగస్టు 2: చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో ఆషాఢ బహుళ త్రయోదశి శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా వైభవంగా రుద్రేశ్వర కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు, కల్యాణ క్రతువు, నూత యజ్ఞోపవీతదారణ లాంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వెంకటయ్య మాట్లాడుతూ.. ఈనెల 5వ తేదీ నుంచి శ్రావణమాస వేడుకలు శివప్రీతికర సోమువారం నుంచి ప్రారంభం కానున్నట్లు చెప్పారు. 9వ తేదీన నాగుల పంచమి, 16వ తేదీ వరలక్ష్మీ పూజలు, 19వ తేదీన సోమవారం రాఖీ పౌర్ణమి, 26వ తేదీన సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి లాంటి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.


మాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
A Government of India Undertaking
Andhra Corporation

స్వాధీనతా ప్రకటన (రూల్ - 8(1) స్థిరాస్తి కొరకు)
ఎల్.బి.నగర్ శాఖ (07601), వరంగల్.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్.బి. నగర్ శాఖ, వరంగల్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు ప్రకటన స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా సదరు ప్రకటనలో తెలిపిన మొత్తం **రూ.35,49,325/-** (రూపాయలు ముప్పై ఐదు లక్షల నలభై తొమ్మిది వేల మూడు వందల ఇరవై ఐదు మాత్రమే)+ చార్జ్ చేయబడని వడ్డీ+ ఇతర చార్జీలు + ప్యాకెట్ ఖర్చులు కాకుండా మిగిలిన బకాయిలను తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు

బాధ్యతదారులు	సహ-బాధ్యతదారులు
శ్రీ అంకం సుదర్శన్ తండ్రి రాములు, ప్లాట్ నం.12 భాగం, సర్వే నం.188/ఏ1, వార్డ్ నం.46, బ్లాక్ నం.8, మణికంఠ కాలనీ, రోడ్ నం. 5, వరంగల్-506002, మొబైల్ నం: 9666429299	**శ్రీమతి అంకం స్వప్న భర్త సుదర్శన్,** ప్లాట్ నం. 12 భాగం, సర్వే నం. 188/ఏ1, వార్డ్ నం. 46, బ్లాక్ నం. 8, మణికంఠ కాలనీ, రోడ్ నం. 5, వరంగల్-506002

వారిని కోరుతూ **20.04.2024** తేదీ కలిగిన డిమాండ్ ప్రకటనను జారీ చేశారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ ఇందులో వివరించిన ఆస్తులను దిగువ సంతకందారు **02.08.2024** న స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలంగా రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

సదరు ఆస్తులతో ఎటువంటి వ్యవహారాలు జరుపరాదని ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ వ్యవహారాలైనా మొత్తం **రూ.35,49,325/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల నలభై తొమ్మిది వేల మూడు వందల ఇరవై ఐదు మాత్రమే) + చార్జ్ చేయబడని వడ్డీ+ ఇతర చార్జీలు + ప్యాకెట్ ఖర్చులు** కాకుండా మిగిలిన బకాయిలను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్బీ నగర్ శాఖ వారికి చెల్లించుటకు లోబడియుంటాయి.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సమయం ఉన్నందున, సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీత/హామీదారులను కోరడమైనది.


సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

క్ర.సం.	ఆస్తుల వివరణ	ఆస్తి సరిహద్దులు
1.	వరంగల్ జిల్లా, జిడబ్ల్యూఎంసీ పరిధులలోని వరంగల్, రోడ్ నం.5, మణికంఠ కాలనీ, బ్లాక్ నం. 8, వార్డ్ నం. 46, సర్వే నం. 188/ఏ1, ప్లాట్ నం. 12 భాగం వద్ద గల 215.59 చ.గజాలు లేదా 180.25 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన ప్లాట్ నం. 12 భాగంపై నిర్మించబడినట్టి నివాసిత ఇంటి న్యాయోచిత తనఖా. **ఆస్తి యజమాని: శ్రీ అంకం సుదర్శన్ తండ్రి రాములు.**	**తూర్పు:** కె.రవీందర్ ప్లాట్ నం.21, **పశ్చిమం:** 30 అ.ల వెడల్పు రోడ్, **ఉత్తరం:** ప్లాట్ నం. 13లోని ఇం.నం.46-8-429 ఎ. కుమార స్వామి ఖాళీ స్థలం మరియు ఇల్లు. **దక్షిణం:** ప్లాట్ నం. 11లోని ఇం.నం. 46-8-428, ఎం.నారాయణ ఖాళీ స్థలం మరియు ఇల్లు.

తేది: 02.08.2024, ఎల్బీ నగర్, వరంగల్.
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

'స్వచ్ఛదనం.. పచ్చదనం'ను విజయవంతం చేయండి

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే


సమావేశంలో మాట్లాడుతున్న బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ కార్పొరేషన్, ఆగస్టు 2: 'స్వచ్ఛదనం.. పచ్చదనం..' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. శుక్రవారం బల్దియా కౌన్సిల్ హాల్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం.. పచ్చదనం.. కార్యక్రమం ఏర్పాటు చేస్తుందన్నారు. ఇందుకుగాను గ్రేటర్ పరిధిలోని 66 డివిజన్‌లకుగాను 66 మంది అధికారులకు కేటాయిస్తామన్నారు. స్థానిక కార్పొరేటర్ల సహకారంతో వార్డు ఆఫీసర్లు, ఆర్‌పీలను సమన్వయం చేసుకుని ప్రభుత్వం సూచించిన కార్యక్రమాలను దిగ్విజయం చేయాలన్నారు. ప్రతీ రోజు ఒక ప్రాంతం చొప్పున ఎంచుకుని పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని, ఐదు రోజుల పాటు సిబ్బందికి ఎలాంటి సెలవులు ఉండవన్నారు. 5వ తేదీన ప్రారంభ కార్యక్రమాలు నిర్వహించి యూత్, మెప్మా, ఆర్‌పీలు ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పారిశుద్యం, పరిశుభ్రత, సీజన్‌వ్యాధులు, ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. 6న ఇంకుడు గుంతలు, భూగర్భజలాల వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. 7న రోడ్లపై ఏర్పడిన గుంతలు, శిథిల భవనాలపై అవగాహన కల్పించాలన్నారు. 8న కుక్కకాటుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. చివరి రోజైన 9న ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాలు శుభ్రం చేయడంపై డ్రైడేను పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, రాజయ్య, సీఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేశ్, సిటీ ప్లానర్ శైలజ, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేష్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్‌తోపాటు డివిజన్‌ల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా పటిష్ఠ చర్యలు తీసుకోండి

వర్షాకాలం సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆరోగ్యశాఖ సెక్రెటరీ క్రిస్టినా జడ్‌చోంగ్తూ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ కార్యాలయం నుంచి సీడీఎంఏ గౌతమ్‌లో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో బల్దియా కార్యాలయం నుంచి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో మదన్‌మోహన్ పాల్గొన్నారు. ఆరోగ్య శాఖ సెక్రెటరీ సూచనలకు బల్దియా కమిషనర్ వివరణ ఇచ్చారు. దోమలు ప్రబలకుండా ముందస్తుగా 66 డివిజన్‌లలో పటిష్ఠ చర్యలు చేపట్టామన్నారు. పారిశుధ్య, మలేరియా సిబ్బందికి పెస్టిసైడ్ ఉపయోగంపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. దీర్ఘకాలం నిలువ ఉండే నీటిలో గంబూషియా చేపలను వదులుతున్నామన్నారు. డెంగీ తరహా కేసులు నమోదైతే చుట్టుపక్కల 50 ఇళ్లవరకు దోమల నివారణ కోసం చర్యలు చేపడుతామన్నారు. ఇందుకోసం 200 మంది మలేరియా సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఇప్పటివరకే 150 పాఠశాలలో దోమల నివారణ అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటివరకు 36 డెంగీ కేసులు నమోదయ్యాయని, ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేశ్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, పరకాల మున్సిపల్ కమిషనర్ నర్సింహ పాల్గొన్నారు.



స్కూటీతో ఢీకొట్టిన వ్యక్తిపై చర్య తీసుకోవాలి

వరంగల్ క్రైం, ఆగస్టు 2: తన తండ్రి సిలువేరు వీరస్వామిని స్కూటీ అతి వేగంగా నడుపుకుంటూ వచ్చి ఢీకొట్టిన ఎం.భరత్‌పై చర్య తీసుకుని న్యాయం చేయాలని సిలువేరు పున్నం శుక్రవారం హసన్‌పర్తి పోలీసులకు పిర్యాదు చేశారు. కూలీపని చేసే తన తండ్రి గత నెల 24న గ్రామంలో ఒకరి ఇంటివద్ద పని చేస్తుండగా వేగంగా వచ్చిన భరత్ ఢీకొట్టడంతో కాలుకు తీవ్ర గాయమైందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నామని, తీవ్ర గాయం కావడంతో కాలు తొలగించే పరిస్థితి వచ్చిందని తెలిపారు. తన తండ్రిని ఢీకొట్టిన భరత్‌పై చర్య తీసుకుని న్యాయం చేయాలని పున్నం కోరారు.

గంజాయి కేసులో ముగ్గురి అరెస్టు

వరంగల్ క్రైం, ఆగస్టు 2: గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకులను కాకతీయ యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి 80 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం ఓఆర్ఆర్‌పై పెట్రోలింగ్ చేస్తుండగా టోల్ ప్లాజా వద్ద ముగ్గురు యువకులు కారులో గంజాయి సేవిస్తూ అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులను గమనించిన యువకులు పారిపోయే ప్రయత్నం చేయగా పట్టుకుని ప్రశ్నించగా గంజాయి కలిగి ఉన్నట్లు గుర్తించారు. పి.కృష్ణారెడ్డి, సాయిపవన్, పి.అరవింద్ అనే ముగ్గురు యువకులను అరెస్టు చేసి కారు, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని ఎస్ఐ రవిందర్ ధృవీకరించారు.

● ఐనవోలు : ఎండు గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై పస్తం శ్రీనివాస్ కథనం ప్రకారం.. మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా కొండపర్తి గ్రామానికి చెందిన బుంగ కల్యాణ్ ఆటోలో వచ్చి పోలీసులను చూసి పరిగెత్తే ప్రయత్నం చేశాడు. ఆటోను తనిఖీ చేయగా ఒక ప్లాస్టిక్ కవర్‌లో 100 గ్రాముల ఎండు గంజాయి లభించింది. దీని విలువ సుమారు రూ.2,500 వరకు ఉంటుంది. ఆటోతోపాటు సెల్‌ఫోన్, గంజాయిని స్వాధీనం చేసుకొని అతడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుచగా నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.



హనుమకొండలోని ఓఆర్ఆర్‌పై పట్టుబడిన ముగ్గురు యువకులు






















అమెరికా రోడ్డు ప్రమాదంలో గుండ్రాతిమడుగువాసి మృతి

స్వగ్రామంలో రోహిత్‌రెడ్డి అంత్యక్రియలు పూర్తి


రోహిత్‌రెడ్డి (ఫైల్)

కురవి, ఆగస్టు 2: మహబూబాబాద్ జిల్లా కురవి మండలం గుండ్రాతిమడుగు గ్రామానికి చెందిన బండి రోహిత్‌రెడ్డి(27) అమెరికాలోని టెక్సాస్‌లో జూలై 24న మృతి చెందాడు. ఏప్రిల్ 27న టెక్సాస్‌లో తన స్నేహితులతో కలిసి కారులో వెళ్తుండగా మరో వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో రోహిత్‌రెడ్డి తలకు తీవ్రగాయాలై కోమాలోకి వెళ్లాడు. చికిత్స పొందుతూ చనిపోయాడు. మృతదేహాన్ని శుక్రవారం ఉదయం విమానంలో హైదరాబాద్‌కు తీసుకురాగా, స్వగ్రామమైన గుండ్రాతిమడుగుకు మధ్యాహ్నం తీసుకువచ్చారు. రెండు గంటలకు రోహిత్‌రెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. కాగా, బండి అనిల్‌రెడ్డి-అనితారెడ్డి దంపతులకు రోహిత్‌రెడ్డి, రోహన్‌రెడ్డి కుమారులు. పెద్ద కుమారుడు రోహిత్‌రెడ్డి కాగా, అవివాహితుడు. ఇద్దరు అన్నదమ్ములు ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. కుమారుడి మృతదేహం చూసి తల్లిదండ్రులు బోరున విలపించారు. అంత్యక్రియల్లో జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్‌రెడ్డి, భరద్వాజ్‌రెడ్డి, బండి అజయ్‌రెడ్డి, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

భర్త కనిపించడం లేదని ఫిర్యాదు


వరంగల్ క్రైం, ఆగస్టు 2: తన భర్త, అత్త కనిపించడం లేదని హసన్‌పర్తికి చెందిన పి.సాయిశివాని శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత నెల 17న తనతో భర్త మణిదీప్, అత్త గొడవపడి పుట్టింటికి వెళ్లగొట్టినట్లు తెలిపారు. తిరిగి తల్లిదండ్రులతో 22వ తేదీన రాగా, భర్త, అత్త ఇంట్లో లేరని, ఇంటికి తాళం వేసి ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. సెల్‌ఫోన్లు స్విచ్‌ఆఫ్‌లో ఉన్నాయని, బంధువులు, తెలిసిన వారి ఇళ్లకు తిరిగినా ఆచూకీ లభించలేదని పేర్కొన్నారు.

FAMILY ENTERTAINMENT విజయవంతమైన 44వ రోజు


శ్రీనివాస 70ఎంఎం - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
సీతారామ 70- ఇల్లందు | శ్రీనివాస 70ఎంఎం - కల్వకుర్తి | బృందావన్ 70 - ఆర్మూర్
PARAM JYOTHI FILMS 9848028739

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 6వ వారం
తగ్గించబడిన ధరలతో కల్కి చిత్రాన్ని చూసి ఆనందించండి
సింగిల్ స్క్రీన్: 90/-,70/-, 50/-, టికెట్ రేట్స్: మల్టీప్లెక్స్: 110/-, 150/-,
ఎ.ఎం.బి. 150/-, ఏషియన్ సత్యం - 150/-.


సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30 | భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,10.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,6.00 | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15pm | జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
తాఖ్రూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 2.15,9.15 | కృష్ణ 70 - కాటేదాన్ 6.00pm | వర్తిక 70ఎంఎం - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 | సాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00
ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.00,8.15 | PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15pm(3D)
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.10,4.05,10.25 | PVR గలేరియా - పంజాగుట్ట 10.40pm(3D)
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.00,4.30,7.15 | PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.00pm(3D)
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 12.50,7.05 | PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 7.20pm(3D)
ఓడియన్ - ఆర్.సి.పురం 1.15,7.30,10.15 | PVR పీవీఆర్ - ముసారాంబాగ్ 4.15pm(3D)
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.25,7.25 | PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.10pm(3D)
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15,7.10,10.25 | PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.00pm(3D)
ఏషియన్ రాధిక - కాప్రా 4.25,10.25 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.15,7.30 | పి.ఎస్.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.25pm(3D)
ఎంటెల్ సినీప్లెక్స్ - నారపల్లి 1.30,7.30 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.50pm(3D)
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 6.15pm | ఓంకార్ సినిమాస్ - బాలానగర్ 1.40pm
షో ఫిల్మ్ షో - చింతల్ 6.30pm | ఓంకార్ సినిమాస్ - చందానగర్ 4.20pm
లక్ష్మీకళ - మూసాపేట్ 2.15,6.30,9.30 | సినీటౌన్ - మియాపూర్ 1.00pm(3D)
జేపీ సినిమాస్ - చందానగర్ 4.15,7.15,10.30 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.45pm | జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.15pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.20pm | మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,7.00
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.15,6.45,10.30 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.45pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 6.55pm | స్కైమాల్ - సనత్‌నగర్ 1.00pm
INOX అహోరా హిల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.00,10.30 | టివోలి - సికింద్రాబాద్ 10.00,1.20,7.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.00pm | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.30,4.15,7.00,10.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.10,7.20 | మూవీమ్యాక్స్ - మౌలాలి 12.45,6.45(3D)
GLOBAL CINEMAS RELEASE



BOOK YOUR TICKETS NOW
AMB CINEMAS GACHHIBOWLI, 1:30, 7:15, 10:30 p.m.
PRASADS NTR GARDENS, 11:30 a.m., 4:30, 10:45 p.m.
PVR INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR, 11:00, 4:40, 10:50 p.m. | SUJANA FORUM PRISTAGE MALL - KPHB, 10:10, 4:20, 11:00 p.m. | ICON HI-TECH - MADHAPUR, 11:05, 2:00, 11:00 p.m. | NEXT GALLERIA MALL - PANJAGUTTA, 11:00, 8:00, 11:00 p.m. | IRRAM MANZIL, 11:20, 4:50, 7:50 p.m. | MUSARAMBAGH, 10:50, 4:55, 11:00 p.m. | CENTRAL MALL - PANJAGUTTA, 11:05, 4:25, 11:00 p.m. | RK MALL - BANJARA HILLS, 1:50, 8:00 p.m. | ATRIUM MALL - GACHIBOWLI, 11:00, 1:40, 7:50 p.m. | PRESTON PRIME - GACHIBOWLI, 11:00, 7:55 p.m. | PRISM MALL-GACHIBOWLI, 10:30, 7:30 p.m. | GVK ONE - BANJARA HILLS, 11:30, 7:20, 10:20 p.m. | MP MALL - KACHIGUDA, 10:30, 7:30, 10:30 p.m. | GSM MALL - MIYAPUR, 10:30, 4:30, 10:30 p.m. | SATTVA NECKLACE MALL - KAVADIGUDA, 10:20, 7:50, 10:50 p.m.
Cinépolis: LULU MALL - KUKATPALLY, 11:00 a.m., 4:40, 7:55 p.m. | MANTRA MALL - ATTAPUR, 11:00 a.m., 1:50, 7:40, 10:30 p.m. | CCPL - MALKAJGIRI, 11:00 a.m., 4:40, 11:00 p.m. | SUDHA - SHALIBANDA, 12:00, 2:50, 8:30, 11:20 p.m. | DSL VIRTUE MALL - UPPAL, 11:00 a.m., 4:40, 7:55p.m.
GACHHIBOWLI, 3:00, 8:00 p.m.
AAA CINEMAS AMEERPET 1:30, 7:15, 10:30 p.m.
TIVOLI SECUNDERABAD, 2:00, 5:15, 7:50 p.m.
movieMAX AMR MALL MOULALI, 9:30 a.m., 4:15, 11:15 p.m.
APARNA MALL NALLAGANDLA, 1:50, 8:10, 10:55 p.m.

తాండేమా బోరాయి తీజ్

- ప్రకృతి పరవశించే సంప్రదాయ ఉత్సవం
- నేటి నుంచి 11 వరకు వేడుకలు
- తొమ్మిది రోజులు తండాల్లో సందడే సందడి
- ఆటపాటలతో గిరిజనుల్లో జోష్
- ఒకేసారి నిర్వహించుకోవాలని గిరిజనుల యోచన
- తీజ్ పండుగకు గుర్తింపు ఇవ్వాలని బంజారాల డిమాండ్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఆగస్టు 2: గోర్ బంజారాలు సంస్కృతి, సంప్రదాయబద్ధంగా.. ప్రకృతి పరవశించే విధంగా ఏడుగురు కుల దేవతల్లో ఒకరైన మేరామాయాడిని స్మరిస్తూ మేరమా మాత అనుగ్రహంతో జన్మించిన సేవాలాల్ మహారాజ్‌ను మనసారా కొలిచి వేడుకలు నిర్వహిస్తారు. పాడిపంటలు, పిల్లపాప, పశువులు చల్లగా ఉండేలా దీవించాలని లంబాడ గిరిజనులు భక్తిశ్రద్ధల నడుమ గోధుమ నారుపోసి, గడ్డి బతుకమ్మతో తీజ్ పండుగను జరుపుకుంటారు. ఏటా శ్రావణ మాసంలో తొమ్మిది రోజుల పాటు వారి వెసులుబాటును బట్టి ఉత్సవాలు నిర్వహిస్తారు. పూర్వకాలంలో నిరక్షరాస్యులైన గిరిజనులు వ్యవసాయ సీజన్‌ను అంచనా వేయడానికి వర్షాకాల ఆరంభం అనంతరం వరినాట్లు పూర్తిచేసుకొని తీరిక సమయాల్లో తీజ్ పండుగకు సన్నద్ధమవుతారు. ఈ ఆచార సంప్రదాయ పండుగలు నేటికి కొనసాగుతూ వస్తున్నాయి. ఇక ఈ ఏడాది శనివారం నుంచి ప్రారంభం కానున్న వేడుకలు 11 వరకు తొమ్మిది రోజులపాటు కొనసాగనున్నాయి. ఒకేసారి ఈపండుగను నిర్వహించుకోవాలని గిరిజనులు యోచిస్తున్నారు. తీజ్ పండుగను ప్రభుత్వం అధికారికంగా గుర్తించి సెలవుదినంగా ప్రకటించాలని గిరిజనులు కోరుతున్నారు.

తీజ్ నేపథ్యం ఇదీ..

గోర్ బంజారాలు శ్రీసేవాలాల్ మహారాజ్, దండి మేరామ మాతను దైవ దూతలుగా కొలుస్తారు. తండాల్లోని పెళ్లి కాని అమ్మాయిలు తమ తల్లిదండ్రులకు పంటలు బాగా పండాలని, అభివృద్ధి చెందాలని భావిజీవితం సవ్యంగ కొనసాగాలని భార్యాభర్తల మధ్య ఉండే ప్రేమానురాగాలు మరింతగా బలపడాలని పార్వతీదేవి శివునిప్రేమ పొందడానికి 107 జన్మలెత్తి 108వ జన్మలో శివున్ని భర్తగా పొందిన రోజు గుర్తుగా ఈ తీజ్ పండుగను నిర్వహిస్తారని ఇతిహాసాలు పేర్కొంటున్నాయి. ఈ దేవతను కొలుస్తూ కన్నెలు ఎన్నోవిధాలుగా అభ్యర్థిస్తూ శ్రావణమాసంలో తొమ్మిది రోజుల పాటు ఈ పండుగను నిర్వహిస్తారు. ఉత్తర భారతదేశంలో తీజ్ పండుగను పెళ్లయిన మహిళలు నిర్వహిస్తారు. తమ భర్తల నుంచి ప్రేమానురాగాలు పొందడానికి ఈ పండుగను జరుపుకోవడం విశేషం.


గుండ్లబోడు తండాలో తీజ్ బుట్టపై నీరు పోస్తున్న బాలిక (ఫైల్)

తొమ్మిదో రోజు ఇలా..

తొమ్మిదో రోజును బంజారాలు అత్యంత భక్తిశ్రద్ధల నడుమ తీజ్ ఘనంగా నిర్వహించుకుంటారు. తీజ్ నిమజ్జనానికి బంధు, మిత్రులందరినీ ఆహ్వానిస్తారు. అత్యంత పవిత్రంగా మేరామ మాతను, సేవాలాల్ మహారాజ్‌కు పూజలు చేస్తారు. డప్పు చప్పుళ్లతో గిరిజన సంస్కృతి సంప్రదాయం ప్రకారం పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ తొమ్మిదో రోజు ఘనంగా నిర్వహిస్తారు. ఆడపిల్లలు పెంచిన తీజ్‌ను తండానాయక్ పరిశీలించి ఒక్కొక్క బుట్టను ఆడ పిల్లలకు అందజేస్తారు. తమను ఆపదల నుంచి రక్షించాలని అన్నాదమ్ములకు నారు ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకుంటారు. ఈ గోధుమ నారు అత్యంత పవిత్రమైందని. దీనివల్ల శుభం జరుగుతుందని నమ్మకం. తీజ్ బుట్టలను పట్టుకుని వరసగా నిమజ్జనానికి డప్పుచప్పుల్లతో బయలుదేరుతారు. ఆటా-పాటలు కేరింతలతో ఆనంద భరితంగా ఈ నిమజ్జన వేడుక కొనసాగుతుంది. చెరువు దగ్గర ఈ తీజ్ నిమజ్జనం ఓ అద్భుతమైన సన్నివేశం జరుగుతుంది. తీజ్ తమను వదలివెళ్లి పోతుందనే దుఃఖంతో ఆడపిల్లలు ఏడుస్తుంటే పెద్దలు, సోదరులు వారిని ఊరడిస్తుంటారు. జీవితాంతం నీకు తోడుగా ఉంటూ రక్షిస్తానని చెల్లెల్ని పీటపై నిల్చోపెట్టి కాళ్లను కడిగి సోదరుడు పాదాభివందనం చేస్తాడు. ఆ తర్వాత చెరువులో తీజ్‌ను నిమజ్జనం చేస్తారు.


తీజ్ బుట్టలను నిమజ్జనానికి తీసుకువెళ్తున్న గిరిజన మహిళలు (ఫైల్)

ఈ ఏడాది తీజ్ పండుగ వివరాలు..

లంబాడ గిరిజనులు ఎంతో భక్తిశ్రద్ధల నడుమ జరుపుకునే తీజ్ పండుగను ఒకేసారి జరుపుకోవాలని గిరిజన పెద్దలు తేదీలు ఖరారు చేశారు. ఈ ఏడాది తొమ్మిది రోజుల పాటు తీజ్ వేడుకలు నిర్వహించుకొని గిరిజనులు ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. తొలి రోజు శనివారం గోధుమలు నానబెట్టడం, ఆదివారం తీజ్ బుట్టలో వేయుట, 5న సోమవారం బోరడి తీజ్, 9న డమోలీ తీజ్, 10న ఘనగోర్ తీజ్, చివరి రోజు 11న నిమజ్జనం చేసేందుకు తేదీలను ప్రకటించారు. వివిధ తండాలకు చెందిన గిరిజనులు ఆయా తేదీల్లో తీజ్ పండుగను జరుపుకోవాలని సూచించారు.


మహబూబాబాద్ శివారు తండాలో తీజ్ బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం (ఫైల్)

తీజ్ పండుగకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలి

డాక్టర్ బానోత్ నెహ్రూరాథోడ్, మహబూబాబాద్



గోర్ బంజార సంస్కృతి కూడా భారతదేశ సంస్కృతిలో అంతర్భాగమే. భారతీయ సంస్కృతులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. తెలుగురాష్ట్రాల్లో లంబాడీ గిరిజనులు మాత్రమే నిర్వహించుకునే తీజ్ పండుగను శనివారం నుంచి 11 వరకు ఒకే కాలంలో నిర్వహించుకొని జాతీ ఐక్యతను చాటుకోవాలి. ప్రభుత్వాలు కూడా 9 రోజులు నిర్వహించే తీజ్ పండుగలో పవిత్రరోజైన ఢమోలీ తీజ్ (7వ రోజు శుక్రవారం) సెలవు ప్రకటిస్తే చివరి మూడురోజులు (ఢమోలీ తీజ్, గణగోర్ తీజ్, కడావ్ తీజ్) ఘనంగా నిర్వహించి తీజ్ పండుగ ప్రాముఖ్యతను భావి తరాలకు అందించడానికి వీలుంటుంది.

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక

గుగులోతు కిషన్‌నాయక్, గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకుడు మానుకోట



లంబాడ గిరిజనులు ఏటా నిర్వహించుకునే తీజ్ పండుగ గిరిజన సంప్రదాయం, భక్తిభావం, క్రమశిక్షణతో పాటు అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతిరూపంగా నిలుస్తోంది. నిజజీవితంలో ఆడపిల్లలకు కష్టాలు ఎదురైనప్పుడు నీ కష్టాల్లో తోడుగా నేనున్నాని(అన్న) భరోసా, మనోధైర్యం కల్పించే పండుగ తీజ్. ప్రతి ఏటా తీజ్ నిమజ్జనం రోజు చెరువు దగ్గర చెల్లెలిని పీటపై నిల్చోబెట్టి సోదరులు కాళ్లు కడిగి పాదాభివందనం చేస్తారు. ఈ బంధం కలకాలం ఇలాగే ఉండాలని సోదరులను చెల్లెళ్లు ఆశీర్వదించడం ఆనవాయితీగావస్తోంది.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య



కాజీపేట, ఆగస్టు 2: రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాజీపేట రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాజీపేట - పెండ్యాల రైల్వేస్టేషన్‌ల మధ్య గురువారం రాత్రి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి వయస్సు 30 - 35 సంవత్సరాలలోపు ఉంటుంది. ఎత్తు 5.7 ఛామన ఛాయ రంగు, నలుపు రంగు ప్యాంటు, గులాబీ రంగు చొక్కా ధరించి ఉన్నాడు. మృతుడిని గుర్తించడానికి ఎలాంటి ఆనవాళ్లు లేవు. రైల్వే ఉద్యోగుల సమాచారం మేరకు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఎంజీఎంలో భద్రపర్చామని, ఆచూకీ తెలిసిన వారు కాజీపేట రైల్వే పోలీస్ స్టేషన్ నంబర్ 87126 58609 సమాచారం ఇవ్వాలని రైల్వే పోలీసులు తెలిపారు.

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య


రాజు మృతదేహం

భీమదేవరపల్లి, ఆగస్టు 2: భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ముల్కనూర్ ఎస్‌ఐ సాయిబాబు కథనం ప్రకారం.. మల్లారం గ్రామానికి చెందిన దండెం రాజు(27) సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మంచినీళ్లబండ గ్రామానికి చెందిన రవళితో 8 ఏళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుళ్లున్నారు. భార్యభర్తల మధ్య తరుచూగా గొడవలు జరుగుతున్నాయి. గత నెల 25న భర్తతో గొడవ పడి రవళి తన పుట్టింటికి వెళ్లింది. రాజు అప్పటి నుంచి తన భార్యను తన ఇంటికి రావాల్సిందిగా పలుమార్లు ఫోన్లు చేశాడు. కానీ రవళి తన పుట్టింటి వద్దనే ఉంటుంది. పిల్లలని చూడాలని ఉందని, కోరినా రవళి స్పందించలేదు. దీంతో నిరాశకు గురైన భర్త రాజు గురువారం రాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి లింగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్‌ఐ సాయిబాబు తెలిపారు.

కెమిస్ట్రీలో బానోతు రెడ్డికి డాక్టరేట్



కేయూ క్యాంపస్, ఆగస్టు 2: మహబూబాబాద్ జిల్లా తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ బానోతు రెడ్డి డాక్టరేట్ సాధించారు. ఈ మేరకు ఏపీలోని మచిలీపట్నంలోని కృష్ణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారులు డాక్టరేట్ ప్రకటించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. క్యాన్సర్ కణాల నిర్మూలకు చేసిన విలువైన పరిశోధనకుగాను డాక్టరేట్ ప్రదానం చేశారు. 'సింథసిస్ ఆఫ్ టెట్రాజోన్ ఫ్యూజ్డ్ ఇమీడాజో పిరడిన్స్ అనే అంశంపై కృష్ణ వర్సిటీ కెమిస్ట్రీ విభాగాధిపతి, రెక్టార్ ఎంవీ భసవేశ్వరరావు పర్యవేక్షణలో బానోతు రెడ్డి పరిశోధన గ్రంథాన్ని పూర్తి చేశారు. డాక్టరేట్ సాధించిన బానోతు రెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బొలగాని రాములు, ఇతర అధ్యాపకులు అభినందించారు.

ముగ్గురు గురుకుల విద్యార్థులకు అస్వస్థత

- ఒకరికి విషపురుగు కుట్టినట్లు నిర్ధారణ
- మరో విద్యార్థి పరిస్థితి విషమం
- బండారుపల్లి తెలంగాణ గురుకులంలో ఘటన


బండారుపల్లిలోని తెలంగాణ బాలుర గురుకులం

ములుగు, ఆగస్టు 2: 12గంటల వ్యవధిలో ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురికాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ములుగు జిల్లాలోని ములుగు మండలం బండారుపల్లి తెలంగాణ బాలుర గురుకులంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలీవిధంగా ఉన్నాయి. గురువారంరాత్రి నిద్రకు ఉపక్రమించే సమయంలో 8వ తరగతి విద్యార్థి శ్రీకర్ కాళ్ల తిమ్మిరెక్కడంతో ఇబ్బంది పడ్డాడు. ఉపాధ్యాయులు వెంటనే బాలున్ని ములుగు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స తర్వాత ఎంజీఎంకు తీసుకువెళ్లారు. విషపురుగు కుట్టినట్లు గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం శ్రీకర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిసింది. ఇదేక్రమంలో శుక్రవారం తెల్లవారుజామున 5గంటలకు వెంకటాపూర్(రామప్ప) మండలం కేశవాపూర్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థి ప్రణయ్ కడుపునొప్పితో బాధపడుతుండగా ములుగు ఆస్పత్రిలో ప్రథమ చికిత్స తర్వాత ఉపాధ్యాయులు హనుమకొండ జిల్లా ఆరెపల్లి వద్దగల ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం ప్రణయ్ కోలుకున్నాడు. ఉదయం8గంటల సమయంలో పాఠశాల మైదానంలో ప్రార్థన జరుగుతుండగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లికి చెందిన పదో తరగతి విద్యార్థి కార్తీక్ స్పృహతప్పి పడిపోయాడు. హుటాహుటిన అతన్ని ఏరియా వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమించడంతో వెంటనే హనుమకొండకు ఉపాధ్యాయులు తరలించారు. ప్రస్తుతం కార్తీక్ ఆరోగ్యం ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. గంటల వ్యవధిలోనే ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురికావడం, ఒకరి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో తోటి విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. కాగా, గురుకులంలో చదువుతున్న తమ పిల్లలు ఎలా ఉన్నారోనని తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు ఫోన్‌లు చేసి వాకబు చేశారు.

పీడీఎస్ బియ్యం పట్టుకున్న పోలీసులు

125 క్వింటాళ్లు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న బియ్యం

వరంగల్ క్రైం, ఆగస్టు 2: జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం సౌరారం గ్రామంలోని రైస్‌మిల్‌లో నిల్వ ఉంచిన రూ.3లక్షల 12వేల విలువ కలిగిన పీడీఎస్ రైస్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండల పరిసర గ్రామాల్లో సేకరించిన పీడీఎస్ రైస్‌ను డి.రమేశ్ అనే వ్యక్తి రైస్‌మిల్‌లో నిల్వ చేసినట్లు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐ శరత్ ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు చేశారు. రైస్‌ను స్వాధీనం చేసుకుని రమేశ్‌ను అదుపులోకితీసుకుని విచారణనిమిత్తం జఫర్‌గడ్ పోలీసులకు అప్పగించారు.

కోత యంత్రం తగిలి వ్యక్తి మృతి

చెట్టు కొమ్మల/ కోస్తుండగా ప్రమాదం

చిట్యాల, ఆగస్టు 2: కోత యంత్రం సహాయంతో చెట్టు కొమ్మలు తొలగిస్తుండగా ప్రమాదవశత్తు వ్యక్తికి తగలడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని గోపాలపరం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సాదువెల్లి పైడయ్య(55) సొంతంగా కోత యంత్రం కొనుగోలు చేసి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో చెట్లు కోసేందుకు కూలీకి వెళ్తుంటాడు. కాగా గ్రామంలోని ఓవ్యక్తి ఇంటి వద్ద చెట్టు కొమ్మను తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు యంత్రం పైడయ్య ఛాతికి తగలడంతో తీవ్ర రక్తస్రావమైంది. ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడని తెలిపారు. సమాచారం అందుకున్న ఎస్సై శ్రావణ్‌కుమార్ ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడికి భార్య లక్ష్మి, కుమారుడు ఉన్నాడు.

5న గిరిజన గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

హనుమకొండ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): వరంగల్‌లోని యాకుబ్‌పుర గిరిజన బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 5వ తేదీన తక్షణ(స్పాట్) ప్రవేశాలు నిర్వహిస్తున్నట్టు ప్రాంతీయ సమన్వయ అధికారి వెంకటేశ్వరరాజు, ప్రిన్సిపాల్ జి.రామ్మోహన్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ-15, బీపీసీ 21, 5 తరగతిలో 6, అలాగే 9వ తరగతిలో 8 చొప్పున సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల గిరిజన బాలురు ఉదయం 10గంటలకు వరంగల్‌లోని యాకుబ్‌పుర గిరిజనబాలుర గురుకుల పాఠశాలలో హాజరు కావాలన్నారు. వివరాలకు 9490957296 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని తెలిపారు.

బాలికల పాఠశాలలో..

హనుమకొండ దేవన్నపేటలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో 2024-25 సంవత్సరానికిగాను 5వ తరగతి, ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరంలో సీట్ల ఖాళీల భర్తీకి ఈనెల 5వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ కోరే జ్యోత్స్న తెలిపారు. 5వ తరగతిలో 3 (ఎస్టీ కేటగిరి), ఎంపీసీ మొదటి సంవత్సరంలో 4 సీట్లు (ఎస్టీ కేటగిరి) ఖాళీగా ఉన్నాయని తెలిపారు. స్పాట్ అడ్మిషన్లు, ఈనెల 5వ తేదీన ఉదయం 10 గంటల నుంచి హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం దేవన్నపేటలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహిస్తారు. వచ్చే విద్యార్థినులు అన్ని ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీని తీసుకొని రావాలని అన్నారు. వివరాలకు 8919948321 నెంబర్‌లో సంప్రదించవచ్చు.

8వ తేదీన ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 2: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్(టామ్ కామ్), రాష్ట్ర ప్రభుత్వ కార్మిక ఉపాధి శిక్షణ కింద తెలంగాణ నుంచి అర్హత, నైపుణ్యం కలిగిన వారు, సెమీస్కిల్డ్ కార్మికులకు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా ఉపాధి అధికారి సిహెచ్. ఉమారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8వ తేదీన ములుగురోడ్‌లోని ప్రభుత్వ బాలుర ఐటీఐ కళాశాలలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆబ్రాడ్, జర్మనీ, జపాన్ దేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 8125251408, 9100798204లలో సంప్రదించవచ్చని ఆమె సూచించారు.

అగ్నిమాపక శాఖలో జిల్లాలకు ఫైర్‌మన్‌ల కేటాయింపు

మట్టెవాడ, ఆగస్టు 2: అగ్నిమాపక శాఖలో కొత్తగా చేరి హైదరాబాద్‌లోని అగ్నిమాపక శాఖ శిక్షణ కేంద్రంలో నాలుగు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న ఫైర్‌మెన్‌లకు వివిధ జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు 51 మంది ఫైర్‌మెన్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. వారికి వివిధ జిల్లాల్లో రాష్ట్ర అగ్నిమాపక శాఖ డీసీ పోస్టింగ్ ఇచ్చారు. వరంగల్ జిల్లాకు 18 మంది, హనుమకొండ జిల్లాకు 10 మంది, జనగామ జిల్లాకు 10, మహబూబాబాద్ జిల్లాకు ఇద్దరు, ములుగు జిల్లాకు ఆరుగురు, భూపాలపల్లి జిల్లాకు 5 మంది ఫైర్‌మెన్‌లను కేటాయించారు.

ఉపాధ్యాయుడికి వెంకయ్యనాయుడి ప్రశంస

హనుమకొండ కల్చరల్, ఆగస్టు 2: హనుమకొండ బ్రాహ్మణవాడలో నివాసముంటున్న హనుమాండ్ల జనార్దన్‌ను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రశంసించారు. రెండు రోజుల క్రితం దుగ్గొండి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల నుంచి హిందీ ఉపాధ్యాయుడిగా ఆయన ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఉపాధ్యాయ దంపతులను పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు కలిసి ఎడ్లబండిపై గ్రామంలో ఊరేగించడం, అడుగడుగునా వారిపై పూలవర్షం కురిపించడం ఆ గురువు పట్ల అద్భుతభక్తి ప్రదర్శించిన తీరు సోషల్ మీడియాలో వైరల్ అయింది. అది ఏకంగా వెంకయ్య నాయుడు దృష్టికి కూడా పోయింది. ఈ క్రమంలో ఆయన తన ట్విట్టర్‌లో ఆ ఉపాధ్యాయుడిని ప్రత్యేకంగా ప్రశంసించడం చర్చనీయాంశంగా మారింది.

స్కూల్ బస్సు దిగబోతూ..

- టైరు కింద పడి ఏడేళ్ల బాలుడి మృతి
- డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమంటూ బంధువుల ఆందోళన

జనగామ కల్చరల్, ఆగస్టు 2: స్కూలు బస్సు దిగబోతూ వెనక టైరు కింద పడి ఏడేళ్ల బాలుడు మృతి చెందాడు. ఇందుకు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమంటూ బంధువులు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. పోలీసులు జోక్యం చేసుకొని వారిని శాంతింపజేశారు. వివరాల్లోకి వెళితే.. జనగామ మండలం అడవి కేశ్వాపురం గ్రామానికి చెందిన బానోతు గణేష్-మంజుల దంపతుల కుమారుడు వరుణ్(7) జిల్లా కేంద్రంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో ఒకటో తరగతి చదువుతున్నాడు. శుక్రవారం యథావిధిగా స్కూలుకు వెళ్లి ఇంటికి వస్తూ బస్సు దిగుతుండగా పుస్తకాల బ్యాగు డోర్‌కు తట్టుకొని వెనుక టైరు కింద పడిపోయాడు. డ్రైవర్ మహేందర్ చూసుకోకుండా బస్సును ముందుకు తీసుకెళ్లడంతో వెనక టైరు కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మరి కొద్ది నిమిషాల్లో ఇంటికి వస్తాడనుకున్న కొడుకు కళ్లెదుటే విగత జీవిగా పడి ఉండడం చూసి తల్లిదండ్రులు గుండెలు బాదుకున్నారు. పోలీసులు బస్సును సీజ్ చేసి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

బస్సు అద్దాలు ధ్వంసం..

ఈ ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బంధువులు, కుటుంబసభ్యులు అక్కడకు చేరుకొని బస్సు అద్దాలను ధ్వంసం చేశారు. విద్యార్థి బస్సు దిగకుండానే డ్రైవర్ బస్సు నడపడంతో బాలుడు మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని, కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన నిర్వహించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సీఐ రఘుపతిరెడ్డి కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి మృతదేహాన్ని జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు.


సంఘటనా స్థలం వద్ద రోదిస్తున్న తల్లిదండ్రులు, పరిశీలిస్తున్న సీఐ

మానవరహిత సబ్‌స్టేషన్లుగా రూపాంతరం

టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

హనుమకొండ టౌన్, ఆగస్టు 2: మొదటి దశగా కార్పొరేషన్ పరిధిలోని సబ్‌స్టేషన్‌లను మానవరహిత సబ్‌స్టేషన్లుగా రూపాంతం చేస్తున్నామని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ నక్కలగుట్టలోని విద్యుత్ భవన్‌లో ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఎస్‌ఈ, డీఈ, నోడల్ ఆఫీసర్లతో సీఎండీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. ట్రాన్స్‌ఫార్మర్ల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. విద్యుత్ అంతరాయాలను కనిష్ట స్థాయికి తీసుకరావాలన్నారు. షెడ్యూల్ మెయింటెనెన్స్ అంత యాప్‌లో పొందపర్చాలన్నారు. కార్పొరేషన్ సబ్‌స్టేషన్ల తర్వాత మున్సిపాలిటీల్లో మానవరహిత సబ్‌స్టేషన్లను సిద్ధం చేస్తామన్నారు. ఫీడర్లకు ప్రత్యామ్నాయసరఫరా, రింగ్‌మైన్‌ల ఏర్పాటు ఉండేటట్లు చూసుకోవాలన్నారు. కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకొని వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించడానికి కంకణబద్ధులై పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సీజీఎంలు, జీఎంలు పాల్గొన్నారు.



ట్రెజరీ డీడీని సన్మానిస్తున్న టీఎన్జీవోలు

ట్రెజరీ డీడీని కలిసిన టీఎన్జీవోలు

హనుమకొండ కలెక్టరేట్, ఆగస్టు 2: జిల్లా నూతన ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆకవరం శ్రీనివాస్ కుమార్‌ను టీఎన్జీవోస్ నాయకులు శుక్రవారం కలెక్టరేట్‌లోని ఖజానా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. శ్రీనివాస్‌కుమార్‌ను కలిసిన వారిలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్‌తోపాటు తదిరులు ఉన్నారు.

కమిషనర్‌ను కలిసిన పన్నుల విభాగం అధికారి



కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న శ్రీనివాస్

వరంగల్ కార్పొరేషన్, ఆగస్టు 2: రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో కార్పొరేషన్‌కు పన్నుల విభాగం అధికారిగా బీర్రు శ్రీనివాస్‌ను బదిలీ చేశారు. శుక్రవారం బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను కలిశారు. బాలసముద్రంలోని కమిషనర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణతో పని చేసి బల్దియాకు మంచి గుర్తింపు తీసుకురావాలని కమిషనర్ సూచించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



ఎన్నికైన విద్యార్థి లీడర్లతో స్కూల్ కరస్పాండెంట్, ఉపాధ్యాయులు

మడికొండ, ఆగస్టు 2: విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో రాణించాలని మాస్టర్‌జీ విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజ్‌యాదవ్ సూచించారు. మడికొండలోని మాస్టర్‌జీ స్కూల్‌లో శుక్రవారం జరిగిన విద్యార్థి నేతల ప్రమాణ స్వీకారోత్సవానికి సుందర్‌రాజ్‌యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు చదువు ఒక్కటే పరమావధి కాదని, తమచుట్టూ జరుగుతున్న పరిణామాలు. సామాజిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే క్రీడలు, సంగీతం, సాహిత్యాల్లో ఉన్నతంగా రాణించి తల్లిదండ్రులకు, విద్యాసంస్థలకు పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షీలో కిరణ్, వైస్ ప్రిన్సిపాల్ శిరీష, ఏవో రమేష్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

కాజీపేట, ఆగస్టు 2: కాజీపేటలో పోలీసుల తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి గంజాయితో పట్టుబడ్డాడు. కాజీపేట డీజిల్ కాలనీ వద్ద శుక్రవారం పోలీసులు తనిఖీలు చేస్తుండగా డీజిల్‌కాలనీకి చెందిన అబ్దుల్ సత్తార్ 60 గ్రాముల గంజాయితో పట్టుబడ్డారు. అతడిని అదుపులోకి తీసుకుని కేసును మోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వై.సుధాకర్‌రెడ్డి తెలిపారు. పట్టబడిన గంజాయి విలువ రూ.1500 ఉంటుందని పోలీసులు తెలిపారు.

30 ఏళ్ల కల నేరవేరింది

కేయూ క్యాంపస్/వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 2: 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ కల నేరవేరడంతో మాదిగ, మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం అందుతుందని సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేశ్ అన్నారు. శుక్రవారం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంపై ఆర్ట్స్ కళాశాలలో సంబరాలు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కేయూపాలక మండలి సభ్యుడు డాక్టర్ చిర్ర రాజు, కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ బాధ్యుడు డాక్టర్ మాదాసి కనుకయ్య, డాక్టర్ జూల సత్యం, ఆర్ట్స్ కళాశాల బోధనేతర ఉద్యోగుల సంఘం నేత పుల్లా సుశీల్, అధ్యాపకులు డాక్టర్ దామెర భిక్షపతి, డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ దేవరకొండ ఐలేశ్వర్, డాక్టర్ ఎడెల్లి రవీందర్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ఓరుగంటి మోహన్, డాక్టర్ తాళ్ళపల్లి సంజీవ్, డాక్టర్ ఎన్.చందర్, కళాశాల సూపరింటెండెంట్ పద్మావతి, మహర్షి, రాజేశ్, శ్వేత, ఉపేందర్, సమ్మయ్య, ఏసుదాసుతో పాటు సెక్యూరిటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో మొదటగా అమలు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డికి యువజన కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు యువజన కాంగ్రెస్ నేత ఈసంపల్లి క్రాంతికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బీజేపీ శ్రేణుల సంబరాలు

మడికొండ: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు వెలువరించడంతో మడికొండ చౌరస్తాలో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో టపాసులు పేల్చారు. ప్రధాని మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్, 46వ డివిజన్ అధ్యక్షులు గడ్డం కిరణ్, బీజేపీ జిల్లా నాయకులు పొనగోటి వెంకట్రావు, 64వ డివిజన్ అధ్యక్షుడు దువ్వ నవీన్, 45వ డివిజన్ అధ్యక్షుడు చెన్నబోయిన శివకుమార్, నాయకులు చట్ల అజయ్, మాచర్ల రంజిత్, పండుగ రాజ్‌కుమార్, బుర్ర నరేష్, దుప్పెల్లి అరవింద్, దార ధనుంజయ్, బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు ఎలగొండ శివ, బైరపాక వెంకటేష్, గడ్డం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై పలు ప్రాంతాల్లో సంబరాలు

● వడ్డేపల్లి: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ధర్మసమ్మతమేనని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడాన్ని పురస్కరించుకొని హనుమకొండ పబ్లిక్ గార్డెన్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలను నిర్వహించుకున్నారు. తొలుత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర, జిల్లా నేతలు సాంబయ్య, భాస్కర్, గొర్రె మహేందర్, డాక్టర్ రమేష్, తాళ్లపెల్లి సుధాకర్, కందుకూరి పూర్ణచందర్, బీమా వినయ్‌కుమార్, కుంజాకర్, రాకేష్, మేరి, సుకన్య, పూర్ణ, స్వప్న, రాజేష్, సంగీత్ తదితరులు పాల్గొన్నారు.



పబ్లిక్ గార్డెన్ అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ ఎస్సీ సెల్ నేతలు

● మోస్టు బ్యాక్ వర్డ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ (ఎంబీఎస్‌ఈ)లకు తగిన న్యాయం చేయాలని 57 ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీఎస్ స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పునివ్వడం ధర్మసమ్మతమేనని అన్నారు. ఎస్సీ కుల గణన చేసిన తర్వాత జనాభా ప్రాతిపదికన శాస్త్రీయ పద్ధతిలో ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ఎంబీఎస్సీలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అన్ని రంగాల్లో ముందు వరుసలో వీరికి సముచిత స్థానం కల్పించినప్పుడు మాత్రమే ఎంబీఎస్సీలకు తగిన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా ఎంబీఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను ఎస్సీ 57 ఉపకులాలకు చెందే విధంగా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కోరారు. సమావేశంలో 57 ఎస్సీ ఉప కులాల రాష్ట్ర, జిల్లా నాయకులు త్రికోవెల భిక్షపతి, గడ్డం వెంకట్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట ఐటీఐని సందర్శించిన కలెక్టర్



స్థల వివరాలు తెలుపుతున్న తహశీల్దార్ బావుసింగ్

కాజీపేట: కాజీపేట ప్రభుత్వ ఐటీఐని శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. ఐటీఐలో నిర్మాణానికి తలపెట్టిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాల (ఐటీసీ) నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఐటీఐ కాంపౌండ్‌లోని ఖాళీస్థలంలో నూతన భవనం నిర్మాణానికి ప్లాను తయారుచేయాలని అధికారులకు సూచించారు. ఐటీఐలలో పాత కోర్సులతోపాటు నూతన కోర్సులు ప్రవేశపెట్టాలని ఫ్యాకల్టీకి సూచించారు. ఐటీఐలో కోర్సులు పూర్తిచేసిన అనంతరం ప్లేస్‌మెంట్‌లు ఎలా వస్తున్నాయనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉపసంచాలకు సీతారాములు, తహసీల్దార్ ఇస్లావత్ బావుసింగ్, ఆర్ఐ ఎం.శివ, ఏఆర్ఐ జె.కృష్ణ, ఐటీఐ సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ సతీష్

హనుమకొండ టౌన్, ఆగస్టు2: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని హనుమకొండ ఇన్‌స్పెక్టర్ వై.సతీష్ అన్నారు. డీవైఎఫ్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్ఎంఎస్ వసతిగృహాల్లో డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు అనే అంశంపై గురువారం రాత్రి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ సతీష్ హాజరై విద్యార్థులకు భవిష్యత్ పట్ల దిశానిర్దేశం చేశారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, అలాంటి యువత చెడువ్యసనాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాలకు అలవాటుపడితే ఆరోగ్యం దెబ్బతింటుందని, కుటుంబాలు రోడ్డున పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రఘునాథ్‌రెడ్డి, హాస్టల్ వార్డెన్స్ శ్రీదేవి, మోతీలాల్, డీవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు నోముల కిషోర్, జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి, ఉపాధ్యక్షుడు మంద సుచందర్, జిల్లా కమిటీ సభ్యులు సముద్రాల అనిల్ పాల్గొన్నారు.

● ఐనవోలు: ఐనవోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. చెడు వ్యసనాలు కలిగిన వారితో విద్యార్థులు దూరంగా మెదలాలన్నారు. చదువు బంగారు భవిష్యత్‌ను కల్పిస్తుందని, కష్టపడి చదివి ప్రయోజకులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మామునూరు ఏసీపీ తిరుపతి, పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో మాసశివరాత్రి పూజలు

ఐనవోలు, ఆగస్టు 2: ఐనవోలు మల్లికార్జునస్వామి దేవస్థానంలో మాస శివరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రహోమం జరిపి కల్యాణం నిర్వహించారు. ఒగ్గు పూజారులు ముఖమండపంలో పట్నం వేసి స్వామి వారి కల్యాణ తంతును వివరించారు. ఆలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్‌శర్మ, వేద పండితులు గట్టు పురుషోత్తంశర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, అర్చక సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్‌పై సంబురాలు

కేయూ క్యాంపస్, ఆగస్టు 2: సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కల నేతృత్వంలో అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడం పట్ల తెలంగాణ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్ నేతృత్వంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కేయూ మొదటి గేటు వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి నరేశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. నరేశ్, అభిరామ్ రమేశ్, రమేశ్ చంద్ర, సురేశ్, రాజశేఖర్, అశోక్, పుష్పలీల, మొగిలి, రమ,నాగరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తకుప్పలను వెంటనే తరలించాలి

వరంగల్ కార్పొరేషన్, ఆగస్టు 2: గ్రేటర్ వరంగల్ 57వ డివిజన్‌లో చాలా ప్రాంతాల్లో చెత్త కుప్పలు తెప్పలుగా పడి ఉండడం వల్ల అంటువ్యాధులు ప్రబలుతున్నాయని, వెంటనే విడిజన్‌లో ఉన్న చెత్తకుప్పలను ఉన్నచోట నుంచి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని డివిజన్‌లోని గాంధీనగర్ అభివృద్ధి కమిటీ నాయకులు శుక్రవారం బల్దియా సీఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేశ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సీఎంహెచ్‌వోను కలిసిన వారిలో కమిటీ అధ్యక్షుడు చెరుకు వెంకటరాజిరెడ్డితో పాటు కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

హామీలన్నింటినీ అమలు చేయాలి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ ఎంఎల్ నాయకులు

హనుమకొండ టౌన్, ఆగస్టు 2: ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి డిమాండ్ చేశారు. ఈ మేరకు హనుమకొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సూరి మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, కొత్త ఫించన్ల కోసం ప్రజలు 10 యేళ్ల నుంచి ఎదురుచూస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. 8 నెలలైన వాటి ఊసేత్తండం లేదన్నారు. వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన రూ.12000 వెంటనే అందజేయాలన్నారు. గృహ నిర్మాణం కోసం రూ.10 లక్షల ఇవ్వాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లపై డిప్యూటీ తహసిల్దార్ రంజిత్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి అశోక్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహరావు, పాణి, మోహన్, రమేశ్, కిషోర్ పాల్గొన్నారు.

వైబ్రాంట్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి



మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుగ్గెల తిరుపతి

కేయూ క్యాంపస్, ఆగస్టు 2: హనుమకొండలో అనుమతి లేకుండా అకాడమీ పేరుతో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థి మృతికి కారణమైన వైబ్రాంట్ అకాడమీ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి దుగ్గెల తిరుపతి డిమాండ్ చేశారు. హనుమకొండ సుందరయ్య భవన్‌లో జరిగిన డీవైఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమతి లేకుండా నడుస్తున్న అకాడమీలు, విద్యాసంస్థలపై అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో యాజమాన్యాలు ఇష్టానుసారంగా రెచ్చిపోతున్నాయని మండిపడ్డారు. ఫీజుల వసూళ్ళ మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల ప్రాణాల మీద లేదన్నారు. యాజమాన్యాలకు ర్యాంకులు, డబ్బులు తప్ప విద్యార్థుల ప్రాణాలంటే లెక్కలేదన్నారు. రోజులు గడుస్తున్నా గుర్తింపు లేకుండా నడుస్తున్న కళాశాల ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అధికారులు స్పందించి వైబ్రాంట్ అకాడమీపై చర్యలు తీసుకుని, విద్యార్థి మృతిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ అధ్యక్షుడు నోముల కిశోర్, జిల్లా ఉపాధ్యక్షుడు మంద సుచందర్, జిల్లా కమిటీ సభ్యులు సముద్రాల అనిల్, శివరాత్రి కరుణాకర్, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

హైదరాబాద్ తరలిన ఉపాధ్యాయులు

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 2: రాష్ట్ర వ్యాప్తంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు జిల్లాలోని ఉపాధ్యాయులు తరలివెళ్లారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి జెండా ఊపి ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో పదోన్నతి పొందిన 457 మంది ఉపాధ్యాయులు పది బస్సులలో బయలుదేరి వెళ్లారన్నారు. సీఎం సభకు వెళ్లి, తిరిగి సురక్షితంగా చేరుకునేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్‌హై, డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ శ్రీనివాసరావు, జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారులు బి.రాధ, సునీత, శారద, శైలజ, కుమారస్వామి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ టౌన్, ఆగస్టు 2: విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కాపువాడ ఫీడర్ పరిధిలోని కాపువాడ, అలంకార్ సర్కిల్, కాకతీయ కాలనీ, గుండం, విజయ డైరీ, ఉజిలిబెస్, గాడీమజీద్, జామ మజీద్ ఏరియాలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, సిటిజన్ ఫీడర్ పరిధిలోని సిటిజన్ క్లబ్ ఏరియా, మెడీకవర్ ఆసుపత్రి, వాసవి కాలనీ, దుర్గాదేవి కాలనీ, భద్రకాళీ బండ్, విశాల్‌మార్ట్ హంటర్‌రోడ్డు ఏరియాలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా జరగదని డీఈ తెలిపారు.

వరంగల్‌లో..

చెట్ల కొమ్మలు నరికివేతలో భాగంగా ఎల్‌బీ నగర్, ఫోర్ట్ వరంగల్ ఫీడర్ పరిధిలోని ఎల్‌బీ నగర్, టెలికం కాలనీ, భారత్ గ్యాస్ ఏరియా, నర్సంపేట రోడ్డు, మొయినిపుర, ఈస్ట్ పోర్ట్ రోడ్డు, మిడిల్ ఫోర్ట్ ఏరియాలో ఉదయం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, హంటర్‌రోడ్డు ఫీడర్ పరిధిలో హంటర్‌రోడ్డు, బీట్‌బజార్, రామన్నపేట ఏరియాలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వరంగల్ డీఈ శంకేసి మల్లిఖార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు.

పత్తిలో గులాబీ పురుగు నివారణపై అవగాహన

ఐనవోలు, ఆగస్టు 2: పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణకు నాట్ మెట్ పీబీడబ్ల్యూ పేస్ట్ వినియోగ ఫలితాలను రైతులు పరిశీలించాలని మండల వ్యవసాయ అధికారిణి ఆడెపు కవిత సూచించారు. ఐనవోలులో శుక్రవారం నాట్కో వారి రైతు అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏవో మాట్లాడుతూ.. గులాబీ రంగు నివారణకోసం నాట్కో కంపెనీ వారు నూతనంగా నాట్ మెట్ పీబీడబ్ల్యూ పేస్ట్ మార్కెట్‌లోకి తీసుకువచ్చారన్నారు. పేస్ట్‌ను పత్తి చెట్లకు వినియోగించే పదకథతిని రైతులు వివరించారు. గులాబీ రంగు పురుగును నివారిస్తే దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ పేస్ట్ పనితీరును నిశితంగా గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాట్కో కంపెనీ ప్రతినిధులు జీఎం రామ్మోహన్‌రావు, ఆర్బిఎం శ్రీధర్, ఎఎంఎం సుధీర్, టీబీఎం రంజిత్, పీడీ రామకోటి, డిస్ట్రిబ్యూటర్ ఎలేందర్‌రెడ్డి, పెండ్లి తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన

రాంనగర్, ఆగస్టు 2: పిల్లలకు తల్లిపాలు శ్రేష్టమైనవని, తల్లి పాలు తీసుకోవడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లులకు అవగాహన కలిగించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం హసన్‌పర్తి మండలం చింతగట్టు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పుట్టిన బిడ్డకు ముర్రిపాలు పట్టించడం, తల్లి పాలు నిలువచేసే విధానం, పాలుపట్టే విధానం గురించి తల్లులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కల్పన, ఏఎన్ఎం కల్పన, అంగన్‌వాడీ టీచర్లు మోడెం స్వప్న, పద్మ, శైలజ, స్వరూప, ఆశా వర్కర్లు మాధవి, స్రవంతితో పాటు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

అదే నిర్లక్ష్యం!

(5వ పేజీ తరువాయి)

ఇన్నర్, ఔటర్ రింగ్‌రోడ్లు, రూ.30కోట్లతో భద్రకాళి మాఢవీధులు, రూ.75 కోట్లతో వరంగల్ బస్‌స్టేషన్ నిర్మాణం, రూ.85కోట్లతో కాళోజీ కళాక్షేత్రం, ఖిలా వరంగల్, మ్యూజికల్ గార్డెన్, వడ్డెపల్లి బండ్‌లలో కొన్ని పనులను చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ముఖ్యమంత్రితో జరిగిన సమీక్ష సమావేశంలో కుడాకు పెద్దపీట వేసినా పనులు ముందుకు కదలని పరిస్థితి ఉంది. ఈ మేరకు విజుబుల్ ప్యాకేజీతో భాగంగా నగరంతో పాటు విలీన గ్రామాలలో రూ.500కోట్లతో తారు, మెటల్ రోడ్లు వేసే పనుల్లో కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇంకా వరంగల్‌లో ఓ సిటీ, మడిపెల్లిలో మా సిటీ, ఉనికిచెర్లలో టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేశారు. ఇందులో చాలా పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్లు ఎక్కడి పనులు అక్కడే నిలిపివేసినట్టు తెలిసింది. అంతేకాకుండా వచ్చే నిధుల నుంచి కాంట్రాక్టర్ల ద్వారా కుడాలో పనిచేసే ఓ అధికారి 10 శాతం పర్సంటేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తుండడంతో కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు వెనకడుగు వేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. అంతేకాకుండా చేసిన పనులకు అధికారులు బిల్లులు చేయకుండా లంచాలకు ఇబ్బందులు పెట్టడంతో పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పడకేస్తున్నట్టు తెలిసింది.

అధికారుల్లో చలనం వచ్చేనా?

గ్రేటర్ వరంగల్ పరిధిలో నడుస్తున్న స్మార్ట్ సిటీ మిషన్ పనులు నిర్వర్తించే బల్దియా, కుడా అధికారులు గత ప్రభుత్వంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం వల్లనే పనుల్లో జాప్యం జరిగినట్టు ప్రచారం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నా శాఖల మధ్య సమన్వయం లేకపోయినట్టు నిఘా విభాగాల ప్రభుత్వానికి నివేదిక సమర్పించాయి. జూన్ 30 వరకే స్మార్ట్ సిటీ మిషన్ పథకం ముగియనుంది. ఇంకా చాలా పనులు పెండింగ్‌లో ఉండడం, చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదు. ఇదీ గమనించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ఢిల్లీకి వెళ్లి కేంద్ర గృహనిర్మాణాల పట్టణ, వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిసి విషయం తెలిపారు. సానుకూలంగా స్పందించి వచ్చే యేడాది 2025 మార్చి 31 వరకు స్మార్ట్ సిటీ విషన్ పనులు పూర్తి చేయవచ్చనే అవకాశాన్ని కల్పించారు. కాగా మరో 8 మాసాల్లో వరంగల్ నగరంలో ఉన్న పెండింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. వరంగల్ అభివృద్ధి కోసం సీఎంను మరో రూ.850కోట్లు కావాలని కోరగా, ఇప్పటికే రూ.300కోట్లు విడుదలైనట్టు కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి వెల్లడించారు. అయితే ఇప్పటికైనా పనులు పూర్తి చేసేందుకు వరంగల్ బల్దియా, కుడా అధికారుల్లో చలనం వచ్చేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రూ.518కోట్లతో వరంగల్‌లో పెండింగ్ పనులు జరుగుతున్నాయని, పనులు పూర్తి చేయకపోవడంతో కొత్త, పాత నిధులు వెనక్కి వెళ్లిపోవచ్చని సీనియర్లు అభిప్రాయపడుతున్నారు.

ఆంధ్రజ్యోతి Classifieds

WANTED

★ Wanted MBBS Doctors, GNM and B.Sc Nursing Staff, Receptions, X-Ray Technicians, OT Technicians, Ward Boys for a Hospital at Hanumakonda. Cont : 9000282025, 9390672891, 8247478016

AJW-199006

WANTED

★ షీ సెంటర్ HNKలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్-1 మహిళ అభ్యర్థి కావలెను. 10th PASS అయి జీవం పొందిన అనుభవం. సెక్యూరిటీ గార్డ్‌గా గవర్నమెంట్ లేదా ప్రైవేట్ సంస్థలో అర్హత పొందినవారు కావలెను. Email : syongo@gmail.com. Cont : 9948412093

AJW-199051

WANTED

★ Wanted Sales Executives for RUDRA SCIENTIFIC LAB INSTRUMENTS, Hanamkonda. Qlf : Degree/Diploma/ 10+2, Freshers or 1-2 Years Exp. Attractive Salary + Incentives. Contact : 6303671845, 9902945663. Email : rudrascientificlab@gmail.com

AJW-188383

WANTED

★ Wanted Teacher & Telecallers Math's to teach up to 8th Class. Part Time/Full Time/Residential. Near KUC, HNK. Cont : 9849157076

AJW-188384

WANTED

★ హనుమకొండలో ప్రముఖ లోన్స్ ఆఫీస్ నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సం.ప్ర॥ 9703913251

AJW-188382

WANTED

★ ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 20k. Phone : 8977639662 / 8977639663

AJH-4211

అంజనీ వాటర్ ప్రూఫింగ్

★ రూఫ్, స్లాబ్, బెరిస్, సైడ్ గోడ, బాత్రూమ్, వాటర్ ట్యాంక్ లీకేజీలను అత్యాధునిక కెమికల్స్ టెక్నాలజీ ద్వారా అనుభవం గల టెక్నీషియన్స్‌తో 10 సం॥ గ్యారంటీతో అరికట్టబడును. ఫోన్.9391324850

AJH-434

సిద్ధి వినాయక వాటర్ ప్రూఫింగ్

★ మీ ఇల్లు కారుతుందా! స్లాబ్ లీకేజ్, గోడ చెమ్మలు, గోడ బ్రాకులు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్న బాత్‌రూమ్ లీకేజీలు బ్రాండెడ్ కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం॥ గ్యారంటీతో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. సం.ప్ర.9032541833

AJH-002551

PLOTS FOR SALE

★ 484 sq yard location Pensionpura, Thimmapur (H) near Navodaya school, Warangal Ph No.9912983198

AJM-12111

COMMERCIAL PLOTS FOR SALE

★ 230&416 Sq.Yds Commercial Plots at Arepally Main Road, 200(2)&400 Sq.Yds at Mettugutta in Madikonda, 500 Mt's from Hyd High Way for immediate Sale. Ph : 8374004227, 9700480658. W.App : 00971504441953

AJW-5719

FOR SALE

★ Shope In Autonagar 45 Lakhs (Rs.9000/- Getting Rent). House in Kashibugga 45 Lakhs (Rs.6200/- Getting Rent) Cont : 9492199961

AJW-3112

TO-LET

★ Div Centre ఫుపఫూర్(స్టే)లో Stn.Road లో MedPlus పక్కన 3+3 గదులు G+1 ఇల్లు రెంటుకు ఇవ్వబడును. Bank, Finance, Govt., Pvt. ఆఫీసులు, Any ShowRoom, Medical Shope, టైలర్స్ Etc., సం.ప్ర॥ 7702103341, 9553938599

AJW-5721

చిట్‌ఫండ్ మార్చబడినది

★ విజయభేరి చిట్‌ఫండ్స్ ప్రై.లి. మా యొక్క చిట్స్ సభ్యులకు ఏజెంట్ మిత్రులకు తెలియజేయునది ఏమనగా మా యొక్క చిట్‌ఫండ్ పాత అడ్రస్ : 3-14-672/1, హనుమాన్ నగర్ నుండి కొత్త అడ్రస్ : 3-14-466/1, దుర్గా కాలనీ, హన్మకొండకు ఆగష్టు నెలలో మార్చబడుచున్నది. సభ్యులు సహకరించగలరు. సం.ప్ర॥ 9949437060

AJW-188388

CHANGE OF NAME

★ I, POORNACHARY BEJJANKI (Old Name) H.No. 3-1134/10/1, Srinivasa Colony, Parkal, Hanumakonda. T.G. have changed my name from POORNACHARY BEJJANKI TO PURNA CHARY BEJENKI (New name), S/o. DHANUNJAYA BEJJENKI in all my Records.

AJW-188387

CHANGE OF NAME

★ I, AMARENDAR REDDY PENDYALA (Old Name) H.No.2-107, Gudeppad, Atmakur, Hanumakonda. T.G. have changed my name from AMARENDAR REDDY PENDYALA TO AMARENDER REDDY PENDYALA (New name), S/o. AMRUTHA REDDY PENDYALA in all my Records.

AJW-188387

CHANGE OF NAME

★ I, SREELATHA KOLA (Old Name) H.No. 2-7-485, Excise Colony, Hanumakonda. T.G. have changed my name from SREELATHA KOLA TO SRILATHA KOLA (New name), W/o. RAVI KOLA in all my Records.

AJW-188387

CHANGE OF NAME

★ I, TEJU SWAROOP APPE (Old Name) H.No. 6-4-133/134-1, Brahmanawada, Hanumakonda. T.G. have changed my name from TEJU SWAROOP APPE TO TEJ SWAROOP APPE (New name), S/o. SRINIVAS APPE in all my Records.

AJW-188387

CHANGE OF NAME

★ I, VENGALA SREENIVASARAO (Old Name) H.No.5-4-33, Kothur Street, Hanumakonda, Hanumakonda Dist. Pin : 506001. T.S. here by declare that. I have changed my name VENGALA SRINIVASA RAO (New name) for passport purpose.

AJW-199053

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273

వరంగల్
9985406150
9985408173

జనగామ
9866431354

మహబూబాబాద్
9985418040

తొర్రూర్
9985418040

నర్సంపేట
9985418040

భూపాలపల్లి
9985401232

పరకాల
9985401232

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

కరంభకం అనే పెరుగు జావ

సుశీతం క్రియతే భక్తం దధ్యాఢ్యం దుగ్ధకావధి!
నాతిద్రవం నాతి సాంద్రం మిశ్రితం తత్కరంభకమ్!

ఋగ్వేదంలో దానా, కరంభ, అపూపాలనే వంటకాల గురించి ఉంది. యవధాన్యాన్ని (బార్లీ) నేతితో వేగించి, పలుచని జావ కాస్తే 'యవాగూ' అని, అన్నంలాగా వండితే దాన్ని 'దానా' అనీ, విసిరిన పిండి(సక్తు)ని వెన్నతో తడిపి రొట్టె కాలిస్తే 'అపూప' అనీ, ఆ పిండిని ఉడికించి పెరుగు కలిపితే దాన్ని 'కరంభకం' అనీ అన్నారు. శుభకార్యాలకూ, అశుభకార్యాలకు కూడా కరంభకాన్ని తప్పనిసరిగా వండుతారు. ఏదైనా ధాన్యాన్ని నేతితో వేగించి విసిరిన పిండిని 'సక్తు' (సత్తు-పేలాల పిండి) అంటారు. దీన్నే తెలుగులో 'సొజ్జ చేయటం' అంటారు. సొజ్జప్పాలు అంటే నేతితో వేగించిన ధాన్యపు పిండితో చేసిన రొట్టెలు. కానీ, వాటిని మైదాపిండి, బొంబాయిరవ్వలతో వండటం చేత సొజ్జ (ధాన్యాన్ని వేగించటం) అనేది అప్రధానం అయ్యింది. ఋగ్వేద కాలంలో యవ పిండి (బార్లీ), గోధుమపిండితో ఎక్కువగా కరంభకాన్ని వండేవాళ్లు. 'అన్నసూక్తం'లో 'కరంభ ఓషధీ భవ' అని దీన్ని ఔషధ గుణాలు కలిగినదిగా పేర్కొన్నారు.

విసిరిన పిండిని ఉడికించి పెరుగు కలిపినది 'కరంభకం'. కరంబనం, కరంబితం అనే పదాలు దీన్నిబట్టే సంస్కృతంలో ఏర్పడ్డాయి. పాలకోవాను 'కరంభ' అనటం కూడా ఉంది. కుండను సంస్కృతంలో కరంభ అంటారు. భారతంలో కరంభ అనే వ్యక్తి నామాలు, గోత్రనామాలు కూడా కనిపిస్తాయి. ఇలా ఋగ్వేద కరంభ పదం... మహాభారత రచనా కాలానికి అనేక మార్పులు పొందింది.

ధాన్యపు పిండిని ఉడికించి పెరుగు కలిపి తయారు చేస్తారని సంస్కృత నిఘంటువులు పేర్కొన్నాయి. బ్రౌను నిఘంటువు కూడా 'పెరుగుతో తడిపిన పేలపిండి' అనే అర్థాన్ని ఇచ్చింది. వేగించిన ధాన్యపు పిండితోనే కరంభకం తయారు చేయాలని స్పష్టం అవుతోంది. 15వ శతాబ్దం నాటి క్షేమశర్మ తన 'క్షేమకుతూహలం' గ్రంథంలో 'కరభంకం' అనే కర్డ్ రైస్ ఎలా తయారు చేయాలో వివరంగా చెప్పాడు.

మొదటగా మీరు ఎంచుకున్న ధాన్యాన్ని కొద్దిసేపు నానబెట్టి, కడిగి ఆరబెట్టాలి. బాండీలో కొద్దిగా నెయ్యి వేసి ఈ ధాన్యాన్ని చక్కని పరిమళం వచ్చేదాకా సన్న సెగన వేగించాలి. ఆ ధాన్యాన్ని విసిరి లేదా మిక్సీ పట్టుకుని ఒక కప్పు పిండికి ఒక కప్పు నీరు కలిపి ముద్దగా ఉడికించాలి. ఉడకటం పూర్తికాబోయే ముందు కొద్దిగా నెయ్యి గానీ వెన్న గానీ కలిపి పొయ్యి మీంచి దించేయాలి.

ఇలా వండిన పిండిని చిన్న బేసిన్లోకి తోడి పూర్తిగా చల్లారనివ్వాలి. 'సుశీతం' అనే పదం ద్వారా ఈ విషయాన్ని క్షేమశర్మ నొక్కి చెప్పాడు. ఇది కరంభకానికే కాదు, కర్డ్ రైస్‌కూ వర్తిస్తుంది. చల్లారిన అన్నంలో పెరుగు కలుపుతారు కాబట్టే అది చద్దన్నం. అమ్మవారికి బోనాలు లేదా చలిది నివేదన పెట్టటం తెలుగువారి ఆచారం. చద్ది అన్నం అంటే పెరుగన్నమే గానీ నిన్నటి అన్నం అని కాదు.

కరంభకం కోసం ఉడికించిన పిండి పూర్తిగా చల్లారాక అందులో పెరుగు (లేదా చిక్కని చల్ల) కలిపి బాగా చిలికితే చిక్కటి పాల మాదిరిగా అవుతుంది. ఒక కప్పు ఉడికించిన పిండికి రెండు కప్పుల దాకా పెరుగు పట్టవచ్చు. అందుకని 'దధ్యాఢ్యం' అన్నాడు. అది 'నాతి ద్రవం, నాతి సాంద్రం'గా ఉండాలన్నాడు. అంటే, మరీ పలుచగానో లేక ముద్దలానో కాకుండా చిక్కని పాల మాదిరిగా ఉండాలి.

క్షేమశర్మ 'భక్ష్యా' అనటంవల్ల దీన్ని పానీయంలా కాకుండా, పాయసంలా తినే విధంగా తయారు చేసుకోవాలని సూచించినట్టు అర్థం చేసుకోవాలి. బియ్యం, రాగులు లేదా సజ్జల పిండిని ఉడికించి అందులో పెరుగు, కొద్దిగా వెన్న కలిపి, జీడిపప్పులూ వగైరా చేర్చి కర్డ్ రైస్ లేదా దధ్ధోజనం పద్ధతిలో తయారు చేస్తున్నారు. యవ (బార్లీ) జావలో సగ్గుబియ్యం ఉడికించి కలుపుకోవచ్చు కూడా. జీడిపప్పులు, యాలకులు వగైరా కలిపితే పాయసం కన్నా కమ్మగా ఉంటుంది. పాలు కలిపి చేసినదాన్ని పాయసం అంటున్నాం. పెరుగు కలిపి తయారు చేసిన జావలాంటిది కాబట్టి దీన్ని పెరుగుజావ అందాం. కొత్తిమీర, క్యారెట్టు, లాంటివాటితో అలంకరించు కుని చెంచాతో తీసుకుని తినవచ్చు.



'కరంభ సంజ్ఞా యే భక్ష్యా హృద్యాః శీతాతిపుష్టిదాః! అత్యర్థ మనుజైః సేవ్యాః శరత్కాలనిదాఘయోః'..ఇలా తయారు చేసిన కరంభకం గుండెను బలసంపన్నం చేస్తుంది. చలవనిస్తుంది. బలకరం. పుష్టిని, తక్షణ శక్తిని ఇస్తుంది. వసంత కాలంలోనూ, వేసవి కాలంలోనూ ఇది మేలు చేస్తుందన్నాడు క్షేమశర్మ. కరంభకాన్ని మనం బార్లీ గింజల్ని ఉడికించి, దండిగా పెరుగు కలిపి, ఆ గింజలతో సహా మిక్సీ పడితే చిక్కటి మజ్జిగ తయారవుతాయి. ఇలాగూ కరంభకం తయారు చేసుకోవచ్చు. ధనియాలు, జీలకర్ర, శొంఠి, మిరియాలు కలిపి దంచిన పొడి గానీ, ఏలకులు, పచ్చకర్పూరం గానీ కలిపి దీన్ని తీసుకోవచ్చు. ఇది అమితమైన చలవనిస్తుంది.

• గంగరాజు అరుణాదేవి

నాన్‌వెజ్‌తో చేసే వంటకాలకు చాలా సమయమే పడుతుంది. ముఖ్యంగా మటన్ అయితే మరికాస్త సమయం తీసుకుంటుంది. అయితే ఈ మటన్‌తోనే సులువుగా, వేగంగా వండుకోవచ్చు. ఆ వంటలే మటన్ ఖీమా కర్రీ, మటన్ ఖీమా ఉండలు. వీటిని వండుకోండిలా..

ఖీమా.. రుచిలో వారెవ్వా!



మటన్ ఖీమా కర్రీ

కావల్సిన పదార్థాలు

మటన్ ఖీమా- 500 గ్రాములు, నూనె- రెండు టేబుల్ స్పూన్లు, నల్లయాలక- 1, పెద్ద ఉల్లిపాయ-1 (సన్నగా తరగాలి), పసుపు- చిటికెడు, ఉప్పు- తగినంత, పచ్చిమిర్చి- 4, అల్లం వెల్లుల్లి పేస్ట్- టేబుల్ స్పూన్, కారం పొడి- ఒకటిన్నర టేబుల్ స్పూన్, టమోటాలు-2 (సన్నగా తరగాలి), ధనియాల పొడి- టీస్పూన్, కొత్తిమీర- టేబుల్ స్పూన్

తయారీ విధానం

కుక్కర్‌లో నూనె వేసి.. కాస్త వేడయ్యాక ఉల్లిపాయ ముక్కలు వేయాలి. ఇందులో తగినంత ఉప్పు, కొద్దిగా పసుపు వేసి కలపాలి. ఉల్లిపాయ ముక్కలు రంగు మారేంత వరకూ కదుపుతూ వేయించాలి. నిలువుగా చీరి పచ్చిమిర్చి వేయాలి. ఆ తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేశాక మూడు నిముషాల పాటు కలపాలి. కాస్త మీడియం ఫ్లేమ్ పెట్టుకోవాలి. అల్లం వెల్లుల్లి పేస్ట్ వాసన పోతుంది. తర్వాత మటన్ ఖీమా వేసి కలపాలి. నాలుగు నిముషాల పాటు కుక్ చేయాలి. ఆ తర్వాత కారం పొడి, ఉప్పుతో పాటు ధనియాల పొడి వేసి కలపాలి. వెంటనే సన్నగా తరిగిన టమోటా ముక్కలు వేయాలి. మూడు నిముషాలు గరిటెతో కలిపాక.. ఒక కప్పు నీళ్లు పోయాలి. కుక్కర్ మూత పెట్టి ఆరు విజిల్స్ వచ్చేంత వరకూ కుక్ చేయాలి. మటన్ ఖీమాను గరిటెతో కలిపి రెండు నిముషాల పాటు ఉడికించి.. ఇందులోకి కొత్తిమీరతో గార్నిష్ చేసుకోవాలి. ఈ మటన్ ఖీమా కర్రీ చపాతీ లేదా అన్నంలోకి రుచికరంగా ఉంటుంది.



మటన్ ఖీమా ఉండలు

కావాల్సిన పదార్థాలు

లేత మటన్ ఖీమా- 300 గ్రాములు, చిన్న ఉల్లిపాయలు-2 (సన్నగా తరగాలి), పచ్చిమిర్చి- 4, వెల్లుల్లి- 7, అల్లం ముక్క- 1 (సన్నగా తరగాలి), కారం పొడి- ఒకటిన్నర టీస్పూన్, ధనియాల పొడి- ఒకటిన్నర టీస్పూన్, పసుపు- కొద్దిగా, ఉప్పు- తగినంత, గరం మసాలా- ముప్పావు టీస్పూన్, నూనె- డీప్ ఫ్రైకి తగినంత

తయారీ విధానం

జార్‌లో మటన్ ఖీమా, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, వెల్లుల్లి, తరిగిన అల్లం ముక్కల మిశ్రమం, కారం పొడి, ధనియాల పొడి, పసుపు, గరం మసాలా, ఉప్పు వేసి మిక్సీ పట్టాలి. మరీ మెత్తగా పట్టుకోకూడదు. గరుకుగా మిక్సీ పట్టాలి. వీటిని చిన్న బాల్స్‌లో ఒత్తుకోవాలి. చివరగా గుంత ప్యాన్‌లో నూనె వేసి వేడయ్యాక.. మీడియం ఫ్లేమ్‌లో ఉంచి ఈ బాల్స్‌ను వేసి ఫ్రై చేసుకోవాలి. ఈ మటన్ ఖీమా ఉండలు స్నాక్స్‌లా తినొచ్చు. రుచిగా ఉంటాయివి.

మేకప్

చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే మేకప్ మరింత ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఉత్పత్తులను తగు మాత్రంగా వాడుకోవడంతో పాటు, చర్మానికి నప్పే సౌందర్యసాధనాలను ఎంచుకోవడం కూడా ముఖ్యమే!

కంటికి ఇంపుగా

లిప్‌స్టిక్ ఇలా...

డార్క్ స్కిన్ కలిగిన వాళ్లు లేత రంగు లిప్‌స్టిక్స్ ఎంచుకోవాలి. బీజ్, పేల్ పింక్, న్యాచురల్ కలర్, పేల్ బ్రౌన్ రంగులు వీళ్లకు బాగుంటాయి. అయితే లిప్‌లైనర్ కచ్చితంగా వాడుకోవాలి. పెదవుల ఔట్‌లైన్ గీసుకునేటప్పుడు, అవసరానికి మించి పెదవులను దాటనీయకూడదు. లిప్‌లైనర్‌తో లిప్‌స్టిక్ రంగు మ్యాచ్ అయ్యేలా చూసుకుంటే పెదవుల రంగు సహజసిద్ధంగా కనిపిస్తుంది.

ఐలైనర్ ఇలా...

చిక్కని కనురెప్పల వెంట్రుకలు కలిగినవాళ్లు కనురెప్పల మీద సన్నని లైన్ గీసుకోవాలి. కంటి చివర్లో వంపు తిప్పాలా వద్దా అనేది కంటి ఆకారం మీద ఆధారపడి ఉంటుంది. సోగ కళ్లయితే, కంటి చివర్లో వంపు బాగుంటుంది. చిన్న కళ్లు ఉన్నవాళ్లు ఐలైనర్‌ను మందంగా అప్లై చేసుకోవాలి. కింది కనురెప్పకు కూడా మస్కారా అప్లై చేయాలి.

బ్లష్ ఇలా...

బుగ్గలు గులాబీ మొగ్గల్లా ఉండాలని అవసరానికి మించి బ్లష్ అప్లై చేసుకుంటే ఎబ్బెట్టుగా ఉంటుంది. కాబట్టి డ్రస్‌తో మ్యాచ్ అయ్యే బ్లష్‌ను బ్రష్‌తో అద్దుకున్న తర్వాత, అరచేతి మీద రుద్దుకోవాలి. అలా చేయడం వల్ల అదనపు బ్లష్ వదిలిపోతుంది. ఆ తర్వాత చీక్ బోన్స్ నుంచి చెవుల వైపుకు బ్రష్‌ను కదిలిస్తూ బ్రష్ అద్దుకోవాలి.



ఐ షాడో ఇలా...

ఐ షాడో కూడా డ్రస్‌కు మ్యాచ్ అయ్యేలా చూసుకోవాలి. స్మోకీ ఐస్ కోసం డార్క్ బ్రౌన్ షాడో బాగుంటుంది. ఐషాడో, ఐలైనర్ కలిసిపోయేలా అప్లై చేసుకుంటే స్మోకీ ఐస్ సొంతమవుతాయి. కనురెప్పలు పెద్దవిగా కనిపించాలనుకుంటే, కనురెప్ప మధ్యలో లైన్ గీసి, కనుబొమల వరకూ తేలికపాటి షాడో, ఐల్యాషెస్ వరకూ ముదురురంగు షాడో వేసుకోవాలి.

రూ.4.5 లక్షల కోట్లు ఉఫ్

భారీగా పతనమైన స్టాక్ సూచీలు .. 885 పాయింట్లు క్షీణించిన సెన్సెక్స్

- 81,000 దిగువకు జారిన ఇండెక్స్
- 25,000 స్థాయిని కోల్పోయిన నిఫ్టీ
- రూ.457 లక్షల కోట్లకు పడిపోయిన బీఎస్ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్
- ప్రపంచ మార్కెట్లను కుదిపేసిన అమెరికా మాంద్యం భయాలు



ముంబై: వరుసగా ఐదు రోజులపాటు లాభపడిన ప్రామాణిక ఈక్విటీ సూచీలు వారాంతం ట్రేడింగ్‌లో భారీ పతనాన్ని చవిచూశాయి. అమెరికా ఆర్థిక మాంద్యంలోకి జారుకోవచ్చన్న భయాలు ప్రపంచ మార్కెట్లతో పాటు దలాల్ స్ట్రీట్‌నూ కుదిపేశాయి. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు మెటల్, ఆటో, ఐటీ రంగ షేర్లలో భారీగా లాభాల స్వీకరణకు పాల్పడ్డారు. దాంతో సెన్సెక్స్ 81,000, నిఫ్టీ 25,000 కీలక స్థాయిలను కోల్పోయాయి. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సరికి, సెన్సెక్స్ 885.60 పాయింట్లు (1.08 శాతం) నష్టంతో 80,981.95 వద్ద స్థిరపడింది. ఒక దశలో సూచీ 998.64 పాయింట్ల వరకు క్షీణించినప్పటికీ చివర్లో కాస్త కోలుకుంది. నిఫ్టీ విషయానికొస్తే, ఒక దశలో సూచీ 324.05 పాయింట్లు కోల్పోయి 24,686.85 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి 293.20 పాయింట్ల నష్టంతో 24,717.70 వద్ద క్లోజైంది. ఈక్విటీ ఇన్వెస్టర్ల సంపదగా పరిగణించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4.46 లక్షల కోట్లకు పైగా తగ్గి రూ.457.16 లక్షల కోట్ల (5.46 లక్షల కోట్ల డాలర్లు)కి పడిపోయింది.

ఐఎస్ఎం మాన్యుఫాక్చరింగ్ ఇండెక్స్ ఏకంగా 46.6 పాయింట్లకు పడిపోవడం అమెరికా ఆర్థిక మాంద్యం భయాలను మళ్లీ తెరపైకి తెచ్చింది. అలాగే, యూఎస్ ఐటీ రంగ త్రైమాసిక ఫలితాలు బలహీనంగా ఉండటం, నిరుద్యోగిత రేటు 4.3 శాతానికి పెరగడం, బ్యాంక్ ఆఫ్ జపాన్ (బీఓజే) వడ్డీ రేట్లను మరింత పెంచే అవకాశాలు, చైనా వృద్ధి మందగమనం అంశాలు ప్రపంచ మార్కెట్ల సెంటిమెంట్‌పై తీవ్ర ప్రభావం చూపాయని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ అన్నారు.

మరిన్ని ముఖ్యాంశాలు..

- సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 25 నష్టపోయాయి. మారుతి సుజుకీ షేరు అత్యధికంగా 4.63 శాతం క్షీణించగా.. టాటా మోటార్స్ 4.17 శాతం పతనమైంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేరు మాత్రం 1.17 శాతం లాభపడింది.
- బ్లూచిప్‌లతో పాటు చిన్న, మధ్య స్థాయి షేర్లూ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బీఎస్ఈలోని స్మాల్ క్యాప్ సూచీ 0.58 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.19 శాతం తగ్గాయి. రంగాలవారీ సూచీల్లో హెల్త్‌కేర్ మినహా అన్నీ నేలచూపులు చూశాయి. రియల్టీ 3.56 శాతం క్షీణించగా.. మెటల్ 3 శాతం, ఆటో 2.97 శాతం, ఐటీ 2.05 శాతం నష్టపోయాయి. కమోడిటీస్, టెక్నాలజీ, క్యాపిటల్ గూడ్స్ ఒక శాతానికి పైగా పతనమయ్యాయి.
- గత నెల 26తో ముగిసిన వారంలో విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు 347 కోట్ల డాలర్లకు పైగా తగ్గి 66,738.6 కోట్ల డాలర్లకు పరిమితమయ్యాయని ఆర్‌బీఐ వెల్లడించింది. అంతక్రితం వారంలో నిల్వలు 400 కోట్ల డాలర్ల పెరుగుదలతో సరికొత్త ఆల్‌టైం గరిష్ఠ స్థాయి 67,085 కోట్ల డాలర్లకు ఎగబాకాయి.

ఐపీఓకు పారస్ హెల్త్‌కేర్

పారస్ హెల్త్ బ్రాండ్‌నేమ్‌తో గొలుసుకట్టు ఆసుపత్రుల నిర్వహణ సంస్థ పారస్ హెల్త్‌కేర్ లిమిటెడ్ ఐపీఓ కోసం క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీఓలో భాగంగా కంపెనీ రూ.400 కోట్ల తాజా ఈక్విటీ జారీతో పాటు ప్రస్తుత ప్రమోటర్, ఇన్వెస్టర్లకు చెందిన 1.5 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టనుంది.

ఓలా ఎలక్ట్రిక్ ఇష్యూకు 35 శాతం సబ్‌స్క్రిప్షన్

విద్యుత్ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ ఐపీఓ తొలి రోజు ముగిసేసరికి ఇష్యూ సైజులో 35 శాతానికి సమానమైన బిడ్లు వచ్చాయి. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కేటాయించిన షేర్లకు మాత్రం 1.57 రెట్ల సబ్‌స్క్రిప్షన్ లభించింది. కాగా, మౌలిక రంగ కంపెనీ సీగల్ ఇండియా ఐపీఓ రెండో రోజున పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయింది.

ఐటీ రిటర్న్‌లు 7.28 కోట్లు

న్యూఢిల్లీ: ఐటీ రిటర్న్‌లు దాఖలు చేయడానికి ఆఖరు గడువు జూలై 31 ముగిసే నాటికి మొత్తం 7.28 కోట్ల రిటర్న్‌లు దాఖలయ్యాయి. గత ఏడాదితో పోల్చితే దాఖలైన రిటర్న్‌ల సంఖ్య 7.5 శాతం అధికం. 2023-24 అసెస్‌మెంట్ సంవత్సరానికి 6.77 కోట్ల రిటర్న్‌లు దాఖలయ్యాయి. 2024-25 అసెస్‌మెంట్ సంవత్సరానికి దాఖలైన మొత్తం 7.28 కోట్ల రిటర్న్‌ల్లో 5.27 కోట్ల రిటర్న్‌లు అంటే 72 శాతం కొత్త పన్ను విధానం కింద దాఖలైనట్టు ఆదాయపు పన్ను శాఖ ప్రకటించింది. చివరి రోజు కావడం వల్ల జూలై 31వ తేదీన ఒక్క రోజులోనే 69.92 లక్షల రిటర్న్‌లు దాఖలైనట్టు తెలిపింది. 58.57 లక్షల మంది తొలిసారిగా ఐటీఆర్ దాఖలు చేశారు. 43.82 శాతం ఐటీఆర్‌లను ఆన్‌లైన్ విధానంలో దాఖలు చేసినట్టు తెలిపింది. ఐటీఆర్‌ల దాఖలు పతాక స్థాయిలో ఉన్న సమయంలో కూడా ట్రాఫిక్ రద్దీని తట్టుకుంటూ ఈ-ఫైలింగ్ పోర్టల్ అద్భుతంగా పని చేసిందని పేర్కొంది.

మరింత త్వరగా ఐపీఓలకు ఆమోదం

ముంబై: పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)ల ఆమోద ప్రక్రియను మరింత త్వరితం చేయాలని మార్కెట్ నియంత్రణ మండలి సెబీ భావిస్తోంది. ఇందుకోసం ఒక నిర్ణీత ఫారాన్ని రూపొందిస్తున్నట్టు సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బుచ్ ప్రకటించారు. ఐపీఓకు వచ్చే కంపెనీలు ఈ ఫారంలోని ఖాళీలను పూర్తి చేస్తే సరిపోతుందన్నారు. ఒకవేళ ఏమైనా క్లిష్టమైన అంశాలు ఉంటే, అదే ఫారంలోని ప్రత్యేక కాలంలో పూర్తి చేయవచ్చన్నారు. అయితే ఎప్పటి నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమయ్యేది వెల్లడించలేదు. దీనికి తోడు ఐపీఓల కోసం కంపెనీలు ఫైల్ చేసే పత్రాల చెకింగ్ కోసం ఈ ఏడాది డిసెంబరులోగా కృత్రిమ మేధ (ఏఐ)తో పనిచేసే ప్రత్యేక టూల్ తీసుకువస్తామని ఆమె వెల్లడించారు.

బిజినెస్

ఔషధాల పరీక్ష కోసం ప్రత్యేక లేబొరేటరీ



- వచ్చే నెల రోజుల్లో అందుబాటులోకి
- నాణ్యమైన, అందుబాటు ధరల్లో ఔషధాలను అందించటమే లక్ష్యం
- మెడ్‌ప్లస్ ఎండీ,సీఈఓ మధుకర్ రెడ్డి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): రిటైల్ ఫార్మసీ చెయిన్ మెడ్‌ప్లస్.. ఔషధాలను పరీక్షించేందుకు ప్రత్యేకంగా ఒక లేబొరేటరీని ఏర్పాటు చేస్తోంది. ఈ లేబొరేటరీలో ఔషధాలకు సంబంధించిన ప్రతి బ్యాచ్‌ను నిశితంగా పరీక్షించనున్నట్లు మెడ్‌ప్లస్ హెల్త్ సర్వీసెస్ ఎండీ, సీఈఓ జీ. మధుకర్ రెడ్డి తెలిపారు. నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబరేషన్ లేబొరేటరీస్ (ఎన్ఏబీఎల్) అనుమతి పొందిన ఈ లేబొరేటరీ వచ్చే నెలన్నర రోజుల్లో అందుబాటులోకి రానుందన్నారు. వినియోగదారులకు నాణ్యమైన ఔషధాలు అందుబాటులో ఉంచాలన్న లక్ష్యానికి అనుగుణంగా తాము ఈ లేబొరేటరీని ఏర్పాటు చేస్తున్నట్లు మధుకర్ తెలిపారు. మెడ్‌ప్లస్ బ్రాండ్ పేరుతో ఇప్పటికే పలు ఔషధాలను తమ రిటైల్ ఫార్మసీల ద్వారా విక్రయిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ జెనరిక్ ఔషధాల్లో రక్తపోటు, మధుమేహం, హృద్రోగ వ్యాధులు, కిడ్నీ సంబంధిత వ్యాధుల్లో ఉపయోగించే ప్రిస్కిప్షన్ ఔషధాలతో పాటు ఓవర్ ది కౌంటర్ (ఓటీసీ) ఔషధాలు ఉన్నాయని మధుకర్ వివరించారు. దేశంలోని అన్ని ప్రధాన ఫార్మా కంపెనీలకు అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో జెనరిక్ ఔషధాలను సరఫరా చేసే కాంట్రాక్ట్ డ్రగ్ మాన్యుఫ్యాక్చరింగ్ సంస్థ (సీడీఎంఓ)ల నుంచి తాము ఈ ఔషధాలను పొందుతున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే అకుమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్, విండ్‌లాస్ బయోటెక్ సహా మరికొన్ని కంపెనీలతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. దీంతో తమ ఫార్మసీ రిటైల్ నెట్‌వర్క్ ద్వారా విక్రయిస్తున్న ఈ ఔషధాలపై 50 నుంచి 80 శాతం వరకు డిస్కౌంట్‌ను ఇవ్వగలుగుతున్నట్లు తెలిపారు.

క్యూ1 లాభం నాలుగింతలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో మెడ్‌ప్లస్ అద్భుతమైన ఫలితాలను ప్రకటించింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి గాను కంపెనీ కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.1,497.53 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.14.34 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలం (రూ.3.76 కోట్లు)తో పోల్చితే లాభం ఏకంగా నాలుగింతలు వృద్ధి చెందగా ఆదాయం (రూ.1,293.68 కోట్లు) 15 శాతం పెరిగింది.

రూ.361 కోట్లు ఆదా..

మెడ్‌ప్లస్ బ్రాండ్ ఔషధాలతో వినియోగదారులు పెద్దఎత్తున లబ్ధి పొందుతున్నారని మధుకర్ వివరించారు. గడచిన ఏడాది కాలంలో మెడ్‌ప్లస్ బ్రాండ్ కింద విక్రయించిన ఔషధాల విలువ రూ.614 కోట్లుగా ఉండగా అందులో వినియోగదారులు చెల్లించిన మొత్తం రూ.253 కోట్లుగా ఉందని ఆయన పేర్కొన్నారు. మెడ్‌ప్లస్ అందించిన డిస్కౌంట్స్‌తో వినియోగదారులు తాము కొనుగోలు చేసిన ఔషధాలపై ఏకంగా రూ.361 కోట్ల మేర లబ్ధి పొందారని తెలిపారు. ప్రస్తుతం తమ జెనరిక్ ఔషధాల పోర్టుఫోలియోలో 433 ఔషధాలు ఉన్నాయన్నారు. త్వరలో ఈ ఔషధ పోర్టుఫోలియోను 900కు చేర్చాలని చూస్తున్నట్లు ఆయన చెప్పారు. మెడ్‌ప్లస్‌లో ప్రస్తుతం 25 లక్షల మంది సభ్యులున్నారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో మొత్తం రూ.170 కోట్ల విలువైన ఔషధాలను విక్రయించగా రూ.100 కోట్ల మేర వినియోగదారులు లబ్ధి పొందారని మధుకర్ పేర్కొన్నారు. ప్రస్తుతం మెడ్‌ప్లస్ దేశవ్యాప్తంగా 4,500 స్టోర్లను నిర్వహిస్తోందన్నారు. కార్యకలాపాల విస్తరణలో భాగంగా ఈ ఏడాది కొత్తగా 600 స్టోర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే జూన్ త్రైమాసికంలో కొత్తగా 37 స్టోర్లను ప్రారంభించినట్లు మధుకర్ వివరించారు. కాగా డయాగ్నోస్టిక్స్ సేవలను బిజినెస్ 2 బిజినెస్ (బీ2బీ)కు విస్తరిస్తున్నట్లు మధుకర్ తెలిపారు. ఇందులో భాగంగానే ఇప్పటికే కొన్ని కార్పొరేట్ కంపెనీలతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు.

కెనరా బ్యాంక్‌లో అధికార, కన్నడ భాషలకు ప్రాధాన్యత



ప్రయాస్ సంచిక ఆవిష్కరిస్తున్న కెనరా బ్యాంక్ ఎండీ, సీఈఓ సత్యనారాయణ రాజు, తదితరులు

బెంగళూరు (ఆంధ్రజ్యోతి): కెనరా బ్యాంక్‌లో అధికారిక భాష హిందీతో పాటు కన్నడ భాషకు ప్రాధాన్యత ఇచ్చామని బ్యాంక్ ఎండీ, సీఈఓ కే సత్యనారాయణ రాజు తెలిపారు. శుక్రవారం నాడిక్కడ కెనరా బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో అధికారిక భాష అమలు కమిటీ (బ్యాంకులు, బీమా సంస్థలు), బెంగళూరు ఆధ్వర్యంలో జరిగిన 77వ అర్థ వార్షిక కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంక్ అధికారిక కార్యకలాపాల్లో అధికార భాష హిందీ, కన్నడ భాషలను గరిష్ఠంగా వినియోగించేలా ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. భాషా అమలు కమిటీ ద్వారా చైతన్యం కలిగిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఈడీ అశోక్ చంద్ర, రిజర్వ్ బ్యాంక్ ప్రాంతీయ డైరెక్టర్ సోనాలిసేన్ గుప్తా సహా వివిధ బ్యాంకులు, బీమా సంస్థల ప్రాంతీయ అధికారులు, కమిటీ దక్షిణ భారత విభాగం డిప్యూటీ డైరెక్టర్ అనిర్బన్ కుమార్ పాల్గొన్నారు. అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అధికారిక భాష అమలుకు సంబంధించి రాజభాష పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రయాస్ 49వ సంచికను విడుదల చేశారు.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	70,690 ▲	64,800 ▲	91,000 ▲
ముంబై	70,392 ▲	64,479 ▲	83,501 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

3వ తేదీ			
హైదరాబాద్	440	విజయవాడ	450
వరంగల్	442	గోదావరి	440
చిత్తూరు	513	విశాఖపట్నం	450
		దజను గుడ్లు రూ. 72	

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	87	విజయవాడ	92
వరంగల్	87	గుంటూరు	92
కరీంనగర్	87	ఒంగోలు	92
మహబూబ్‌నగర్	87	చిత్తూరు	106
కర్నూలు	87	నెల్లూరు	106
విశాఖపట్నం	86	అనంతపురం	92
గోదావరి	92		

యూఓహెచ్‌లో ఇంటిగ్రేటెడ్ పీజీ



యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్(యూఓహెచ్-సెంట్రల్ యూనివర్సిటీ)- ఇంటిగ్రేటెడ్ పీజీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి అయిదేళ్లు. ఆరేళ్ల మాస్టర్ ఆఫ్ ఆప్టోమెట్రీ, నాలుగేళ్ల బీఎస్ ఆనర్స్/రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు కూడా ఉన్నాయి. సీయూఈటీ(యూజీ) 2024 స్కోర్, కౌన్సెలింగ్ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. మొత్తం 440 సీట్లు ఉన్నాయి.

స్పెషలైజేషన్‌లు-సీట్లు

- **ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ:** మేథమెటికల్ సైన్స్ 40, ఫిజిక్స్ 40, కెమిస్ట్రీ 20, బయాలజీ 60, అప్లయిడ్ జియాలజీ 18, సైకాలజీ 20 సీట్లు ఉన్నాయి.
- **ఇంటిగ్రేటెడ్ ఎంఏ:** తెలుగు 19, హిందీ 20, లాంగ్వేజ్ సైన్సెస్ 19, ఉర్దూ 14, ఎకనామిక్స్ 17, హిస్టరీ 35, పొలిటికల్ సైన్స్ 25, సోషియాలజీ 25, ఆంత్రోపాలజీ 20 సీట్లు ఉన్నాయి.
- మాస్టర్ ఆఫ్ ఆప్టోమెట్రీలో 28 సీట్లు ఉన్నాయి.
- బీఎస్ ఆనర్స్/రీసెర్చ్: కెమిస్ట్రీ స్పెషలైజేషన్‌లో 20 సీట్లు ఉన్నాయి.

అర్హత: ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ కోర్సులో ప్రవేశానికి స్పెషలైజేషన్‌ను అనుసరించి ఇంటర్(ఎంపీసీ/బైపీసీ) ఉత్తీర్ణులై ఉండాలి. ఇంటిగ్రేటెడ్ ఎంఏలో ప్రవేశానికి ఏదేని గ్రూప్‌తో ఇంటర్ పూర్తిచేసి ఉండాలి. లాంగ్వేజ్ స్పెషలైజేషన్‌లకు మాత్రం ఆ లాంగ్వేజ్‌లు ఒక సబ్జెక్ట్‌గా చదివుండాలి. లేదంటే ఓరియంటల్ ఎగ్జామినేషన్(తెలుగు/హిందీ/ఉర్దూ) ఉత్తీర్ణులై ఉండాలి. తెలుగు స్పెషలైజేషన్‌ను ఎంచుకున్న అభ్యర్థులు పదోతరగతిలో ఫస్ట్ లాంగ్వేజ్‌గా తెలుగు చదివుండాలి. బీఎస్ ఆనర్స్/రీసెర్చ్ ప్రోగ్రామ్‌నకు కెమిస్ట్రీ ఒక సబ్జెక్ట్‌గా చదివి ఉండాలి. మాస్టర్ ఆఫ్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి ఇంటర్(సైన్స్) ఉత్తీర్ణులు అర్హులు. అభ్యర్థులందరికీ ఇంటర్ స్థాయిలో ప్రథమ శ్రేణి మార్కులు ఉండాలి. సీయూఈటీ(యూజీ) 2024 అర్హత తప్పనిసరి.

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 15
- **కౌన్సెలింగ్‌కు ఎంపికైన అభ్యర్థుల లిస్ట్ విడుదల:** ఆగస్టు 22
- **ఫిజికల్ రిపోర్టింగ్, అడ్మిషన్ కౌన్సెలింగ్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్:** ఆగస్టు 30, 31
- **తరగతులు ప్రారంభం:** సెప్టెంబరు 2 నుంచి
- **వెబ్‌సైట్:** http://acad.uohyd.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/VW4nRovలో చదవండి.

దిక్సూచి DIKSUCHI

బిట్స్ పిలానీలో పీజీ ప్రోగ్రామ్‌లు

పిలానీలోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(బిట్స్)- వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను అందిస్తోంది. ఇవి వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌లు. సంబంధిత విభాగాల్లో కనీసం ఏడాది అనుభవం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. కెరీర్ బ్రేక్ లేకుండా కోర్సులు కొనసాగించే వీలుంటుంది. వారాంతాల్లో లైవ్ ఆన్‌లైన్ సెషన్స్, మిగిలిన రోజుల్లో ఆఫీసు వేళల తరవాత ఆన్‌లైన్ లెక్చర్స్ ఉంటాయి. డౌట్ క్లియరింగ్ సెషన్స్, ఆన్‌లైన్ ట్యుటోరియల్స్, ఇండస్ట్రీ టాక్స్, ఆన్‌లైన్ ఎగ్జామ్స్ నిర్వహిస్తారు. ఫైనల్ సెమిస్టర్‌లో డిజర్టేషన్(ప్రాజెక్ట్ వర్క్) ఉంటుంది.

ఎంటెక్ డేటా సైన్స్ అండ్ ఇంజనీరింగ్: ఈ ప్రోగ్రామ్ వ్యవధి నాలుగు సెమిస్టర్లు. డేటా సైంటిస్టులు, డేటా అనలిస్ట్‌లు, డేటా ఆర్కిటెక్ట్‌లు, డేటా ఇంజనీర్లుగా రాణించేందుకు అవసరమైన మేథమెటికల్, ఇంజనీరింగ్ స్కిల్స్ పెంపొందించేలా కోర్సుని రూపొందించారు. మేథమెటికల్ ఫౌండేషన్ ఫర్ డేటా సైన్స్, స్టాటిస్టికల్ మెథడ్స్, డేటా స్ట్రక్చర్స్ అండ్ అల్గారిథమ్స్ డిజైన్, సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్, డేటా మైనింగ్, మెషిన్ లెర్నింగ్, డేటా విజువలైజేషన్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్, ఎథిక్స్ ఫర్ డేటా సైన్స్, డీప్ లెర్నింగ్, ఆర్టిఫీషియల్ అండ్ కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్, డేటా వేర్‌హౌసింగ్, ప్రాసెసింగ్ ఆఫ్ అనలిటిక్స్ తదితర అంశాలు వివరిస్తారు.

ఎంటెక్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్: ఈ ప్రోగ్రామ్ వ్యవధి నాలుగు సెమిస్టర్లు. మెషిన్ లెర్నింగ్ ఇంజనీర్లు, ఏఐ సైంటిస్ట్‌లుగా రాణించేందుకు ఈ ప్రోగ్రామ్ ఉపకరిస్తుంది. ఇందులో మెషిన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, నెట్‌వర్క్స్, కంప్యూటర్ విజన్, రోబోటిక్స్, డీప్ లెర్నింగ్, డేటా అనాలిసిస్ తదితర అంశాలు వివరిస్తారు.

పీజీ ప్రోగ్రామ్ ఇన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్: ఈ ప్రోగ్రామ్ వ్యవధి 11 నెలలు. ఇందులో రిగ్రెషన్, ఫీచర్ ఇంజనీరింగ్, క్లాసిఫికేషన్, అన్ సూపర్‌వైజ్డ్ లెర్నింగ్ అండ్ అసోసియేషన్ రూల్ మైనింగ్, టెక్స్ట్ మైనింగ్, డీప్ లెర్నింగ్ అండ్ ఏఎన్ఎన్ తదితర అంశాలు బోధిస్తారు.

అర్హత: ప్రథమ శ్రేణి మార్కులతో బీఈ/బీటెక్/ఎంసీఏ ఉత్తీర్ణులు; మేథమెటిక్స్/స్టాటిస్టిక్స్ ఒక సబ్జెక్ట్‌గా ఎమ్మెస్సీ/తత్సమాన కోర్సు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. మేథమెటిక్స్‌లో ప్రావీణ్యం, ప్రోగ్రామింగ్ నాలెడ్జ్ తప్పనిసరి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: bits-pilani-wilp.ac.in/

స్కిల్స్ డెవలప్‌మెంట్‌లో ఉచిత శిక్షణ

సికింద్రాబాద్‌లోని శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్...30 రోజుల ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణను ప్రారంభించింది. ఇందు కోసం 50 మంది విద్యార్థులను ఇప్పటికే ఎంపిక చేసింది. ఈ శిబిరంలో ఏఐ-ఆధారిత నైపుణ్యాలైన కంటెంట్ క్రియేషన్, వెబ్ డిజైన్, డిజిటల్ మార్కెటింగ్ వ్యూహాలు, వీడియో, ఫొటో ఎడిటింగ్, ఏఐ సాధనాలను ఉపయోగించి వాయిస్ ఓవర్ జనరేషన్ వంటి వాటిపై ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ఇందులో చేరేందుకు ఆసక్తి ఉన్న వారు 9281079569 మొబైల్ నెంబరులో సంప్రదించవచ్చు.

ప్రభుత్వ బ్యాంకుల్లో స్పెషలిస్ట్ ఆఫీసర్లు

896 ఖాళీలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్(ఐబీపీఎస్)... వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో స్పెషలిస్ట్ ఆఫీసర్స్(సీఆర్‌పీ ఎస్‌పీఎల్-గిఐ) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మూడు దశల ఎంపిక విధానం ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

1. ఐటీ ఆఫీసర్(స్కేల్-1): 170 పోస్టులు
2. అగ్రికల్చరల్ ఫీల్డ్ ఆఫీసర్(స్కేల్-1): 346
3. రాజ్‌భాష అధికారి(స్కేల్-1): 25
4. లా ఆఫీసర్ స్కేల్-1): 125
5. హెచ్ఆర్/పర్సనల్ ఆఫీసర్(స్కేల్-1): 25
6. మార్కెటింగ్ ఆఫీసర్(స్కేల్-1): 205

అర్హతలు: పోస్టును అనుసరించి బీఈ, బీటెక్(కంప్యూటర్ సైన్స్/కంప్యూటర్ అప్లికేషన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్). డిగ్రీ(అగ్రికల్చర్/హార్టికల్చర్/యానిమల్ హస్బెండరీ/వెటర్నరీ సైన్స్/డెయిరీ సైన్స్/ఫిషరీ సైన్స్/పిసికల్చర్/అగ్రి.మార్కెటింగ్ అండ్ కో ఆపరేషన్/కో- ఆపరేషన్ అండ్ బ్యాంకింగ్/ఆగ్రో ఫారెస్ట్రీ/అగ్రికల్చరల్ బయోటెక్నాలజీ/ఫుడ్ సైన్స్/అగ్రికల్చర్ టెక్నాలజీ బిజినెస్ మేనేజ్‌మెంట్/డెయిరీ టెక్నాలజీ/అగ్రికల్చరల్ ఇంజనీరింగ్/సెరికల్చర్/ఫిషరీస్ ఇంజనీరింగ్). పీజీ(ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/కంప్యూటర్ అప్లికేషన్స్). పీజీ(హిందీ/సంస్కృతం). డిగ్రీ(ఎల్ఎల్‌బీ), పీజీ డిప్లొమా(పర్సనల్ మేనేజ్‌మెంట్/ఇండస్ట్రియల్ రిలేషన్స్/హెచ్ఆర్/హెచ్ఆర్‌డీ/సోషల్ వర్క్/లేబర్ లా). ఎంఎంఎస్(మార్కెటింగ్)/ఎంబీఏ(మార్కెటింగ్)/పీజీడీబీఏ/పీజీడీబీఎం/పీజీపీఎం/పీజీడీఎం.


- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 21
- **వెబ్‌సైట్:** https://www.ibps.in/

నవ్య | చిత్రజ్యోతి

చిరంజీవి కన్నా విజయ్ మంచి డాన్సర్!



హీరోయిన్ కీర్తిసురేశ్ వివాదంలో చిక్కుకున్నారు. తను నటించిన 'రఘు తాత' చిత్రం ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. దక్షిణాదిన బెస్ట్ డాన్సర్స్ గురించి ప్రస్తావన తెచ్చిన యాంకర్ 'మీ దృష్టిలో బెస్ట్ డాన్సర్ ఎవరు?' అని కీర్తిని అడిగారు. చిరంజీవి, తమిళ హీరో విజయ్ పేర్లు సూచించి, ఆ ఇద్దరిలో ఎవరి డాన్స్ అంటే మీకిష్టం అని అడిగారు. కీర్తిసురేశ్ విజయ్ పేరును ఎంచుకున్నారు. దీనిపై కీర్తిని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఏ విధంగా చిరంజీవి కన్నా విజయ్ మంచి డాన్సరో చెప్పాలని ఆమెను ప్రశ్నిస్తున్నారు. నానీ కన్నా ధనుష్, ధనుష్ కన్నా అల్లు అర్జున్ బాగా డాన్స్ చేస్తారని ఆమె చెప్పారు. అలాగే అల్లు అర్జున్ కన్నా చిరంజీవి డాన్స్‌ను ఎక్కువ ఇష్టపడతాను అని కీర్తి తెలిపారు.



దేవరతో స్టెప్పులేసిన జాన్వీ

జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న 'దేవర' చిత్రం కోసం ఇటీవల చిత్రీకరించిన మెలోడీ సాంగ్‌ను ఈ నెల 5న విడుదల చేయనున్నారు. జాన్వీతో ఎన్టీఆర్ రొమాంటిక్ మోడ్‌లో ఉన్న పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో జాన్వీ అందాలు కనువిందు చేస్తున్నాయి. 'పఠాన్', వార్, 'ఫైటర్' చిత్రాలలో వైరల్ స్టెప్స్‌కు పేరు పొందిన బాలీవుడ్ కొరియోగ్రాఫర్ బోస్కో మార్టిన్ ఈ పాటకు కొరియోగ్రఫీ అందించడం విశేషం. ఎన్టీఆర్ అసాధారణమైన స్టెప్స్‌తో ఈ సాంగ్ అందరినీ అలరిస్తుందని దర్శకుడు కొరటాల శివ చెప్పారు. సెప్టెంబర్ 27న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో 'దేవర పార్ట్ 1' ను విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాతలు మిక్కిలినేని సుధాకర్, కొసరాజు హరికృష్ణ చెప్పారు. కల్యాణ్‌రామ్ చిత్ర సమర్పకుడు.

విభిన్నమైన లుక్‌లో విజయ్



'రౌడీ' అంటూ అభిమానులు ఆప్యాయంగా పిలుచుకునే హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న 12వ చిత్రం శరవేగంతో తయారవుతోంది. 'మళ్లీ రావా','జెర్సీ' చిత్రాల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ సినిమాలో విభిన్న గెటప్‌లో కనిపిస్తున్న విజయ్ దేవరకొండ లుక్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కోసం ఇటీవల శ్రీలంకలోని అందమైన ప్రదేశాల్లో జరిగిన షూటింగ్‌తో అరవై శాతం చిత్రం పూర్తయింది. ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఈ నెల్లోనే ఆవిష్కరిస్తామనీ, వచ్చే ఏడాది మార్చి 28న సినిమాను విడుదల చేస్తామని నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య చెప్పారు.

కొత్తగా..

వేణు ఊడుగుల నిర్మాణంలో... తరుణ్ భాస్కర్ హీరోగా



నటుడు, దర్శకుడు తరుణ్ భాస్కర్ హీరోగా కొత్త చిత్రం ఖరారైంది. వంశీరెడ్డి దొండపాటి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. దర్శకుడు వేణు ఊడుగుల, బూసం జగన్‌మోహన్‌రెడ్డితో కలసి నిర్మిస్తున్నారు. కొత్త తరహా కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కిస్తున్నాం, అక్టోబర్ 2 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామని మేకర్స్ తెలిపారు.

నిర్మాణరంగంలోకి ముత్యాల సుబ్బయ్య



కుటుంబ ఇతివృత్తాలతో అద్భుత చిత్రాలను అందించి, అగ్ర హీరోలందరితోనూ పని చేసిన సీనియర్ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య ఇప్పుడు నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టారు. తన సమర్పణలో తనయుడు ముత్యాల అనంతకిశోర్ నిర్మాతగా ఓ సినిమా నిర్మించనున్నారు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై రూపుదిద్దుకొనే ఈ చిత్రంలో రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు ప్రధాన పాత్రధారులు. ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్న వి. శ్రీనివాస్ (సిప్పీ) ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ఓ వైవిధ్య భరితమైన కథాంశంతో, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ఉంటుంది' అని చెప్పారు. ఈ నెల 9న అన్నపూర్ణ స్టూడియోలో చిత్రం షూటింగ్ ప్రారంభమవుతుందని నిర్మాత ముత్యాల అనంతకిశోర్ చెప్పారు.

డేట్ మారింది



విజయ్ ఆంటోనీ హీరోగా నటించిన 'తుఫాన్' చిత్రం ఈ శుక్రవారం విడుదల కావాలి. అయితే కొన్ని కారణాల వల్ల విడుదల వాయిదా పడిందనీ, ఈ నెల తొమ్మిదిన రిలీజ్ చేస్తున్నామనీ నిర్మాతలు కమల్ బోరా, డి.లలిత, బి. ప్రదీప్, పంకజ్ బోరా చెప్పారు. విజయ్ మిల్టన్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను సిరి సాయిసినిమాస్ సంస్థ విడుదల చేస్తోంది.

బ్రిట్నీ స్పియర్స్ బయోపిక్



హాలీవుడ్ నటి, పాప్‌స్టార్ బ్రిట్నీ స్పియర్స్ జీవిత గాథ త్వరలోనే వెండితెరపైకి రానుంది. నిర్మాణసంస్థ యూనివర్శల్ పిక్చర్స్, బ్రిట్నీ స్పియర్స్ సోషల్ మీడియా ద్వారా శుక్రవారం ఈ విషయాన్ని ప్రకటించారు. 'నాకు ఇష్టమైన చిత్రాలను నిర్మించిన మార్క్ ప్లాట్‌తో ఒక సీక్రెట్ ప్రాజెక్ట్‌లో వర్క్ చేస్తున్నాను. ఈ విషయాన్ని మీతో పంచుకుంటున్నందుకు ఆనందంగా ఉంది' అని బ్రిట్నీ పేర్కొన్నారు. బ్రిట్నీ స్వీయ రచన 'ది ఉమెన్ ఇన్ మీ' ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కనుంది. జోన్ ఎం. చూ దర్శకత్వంలో మార్క్ ప్లాట్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బ్రిట్నీ బాల్యం నుంచి స్టార్‌గా ఎదిగేవరకూ ఆమె ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని అధిగమించిన తీరును ఆవిష్కరించనున్నారు.

ఇదేం షూటింగ్ కాదు

● హీరో విశాల్‌కు హైకోర్టు మందలింపు



హీరో విశాల్‌ను మద్రాస్ హైకోర్టు మందలించింది. అడిగిన దానికి సరిగ్గా సమాధానం ఇవ్వాలని, ఏదో ఒకటి చెప్పడానికి ఇదేమీ షూటింగ్ కాదంటూ కటువుగా వ్యాఖ్యానించింది. లైకా ప్రొడక్షన్స్ నుంచి హీరో విశాల్ తీసుకున్న రూ.21.29 కోట్ల రుణం కేసు విచారణ మద్రాస్ హైకోర్టులో కొంతకాలంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ కేసు విచారణ గురువారం న్యాయమూర్తి పీటీ ఆషా సమక్షంలో జరిగింది. ఈ విచారణకు విశాల్ నేరుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లైకా ప్రొడక్షన్స్ తరఫు న్యాయవాది కొన్ని పత్రాలు చూపించి, అవి విశాల్ సంతకం చేసినవేనని పేర్కొన్నారు. ఇందుకు విశాల్ సమాధానమిస్తూ.. ఆ ఒప్పందం గురించి తనకేమీ తెలియదని, తన వద్ద కేవలం తెల్లకాగితంపై సంతకం తీసుకున్నారని చెప్పారు. దీంతో ఆగ్రహించిన న్యాయమూర్తి... 'మీరు చేసిన సంతకాన్ని ఎలా కాదని చెబుతారు? చాలా తెలివిగా సమాధానం చెబుతున్నట్టు అనుకోవద్దు. ఇది షూటింగ్ కాదు. జాగ్రత్తగా సమాధానాలు చెప్పండి' అని మందలించారు.

చెన్నై, (ఆంధ్రజ్యోతి)







పారిస్ ఒలింపిక్స్
(జూలై 26 - ఆగస్టు 11)

ఒక్క రోజులోనే ఎంత తేడా.. పతక రేసులో ఉన్న పలువురు అథ్లెట్లు గురువారం తీవ్రంగా నిరాశపర్చగా, 24 గంటలు గడవక ముందే ఇతర విభాగాల్లో భారత్ మెరుగైన ప్రదర్శన కొనసాగించింది. రెండు కాంస్యాలతో జోరు మీదున్న యువ షూటర్ మను భాకర్ తాజాగా 25మీ. పిస్టల్ ఈవెంట్‌లోనూ శనివారం పతకం కోసం బరిలోకి దిగనుంది. అంతేకాదు.. ఒకే ఒలింపిక్స్‌లో మూడు ఈవెంట్లలోనూ ఫైనల్‌కు చేరి చరిత్ర సృష్టించింది. అటు ఈ మెగా ఈవెంట్‌లో 52 ఏళ్ల తర్వాత భారత హాకీ జట్టు ఆసీస్‌పై గెలవగా, లక్ష్యసేన్ బ్యాడ్మింటన్‌లో సెమీస్‌కు చేరి సంచలనం సృష్టించాడు. మిక్స్‌డ్ డబుల్స్ ఆర్చరీలో మన జోడీ మెడల్ కోల్పోయినా.. సెమీస్‌కు చేరి రికార్డు నెలకొల్పింది.


పతకాల పట్టిక

దేశం	స్వ	ర	కా	మొ
చైనా	13	8	8	29
ఆస్ట్రేలియా	10	6	5	21
అమెరికా	9	18	15	42
ఫ్రాన్స్	9	11	12	32
బ్రిటన్	9	9	8	26
జపాన్	8	3	6	17
కొరియా	7	5	4	16
ఇటలీ	5	8	4	17
నెదర్లాండ్స్	4	2	2	8
కెనడా	3	2	6	11
భారత్	0	0	3	3

గమనిక: స్వ=స్వర్ణం, ర=రజతం, కా=కాంస్యం, మొ=మొత్తం.

సేన్ సంచలనం

సెమీస్‌లో లక్ష్య



స్టార్ షట్లర్ లక్ష్యసేన్ పారిస్‌లో రికార్డుస్థాయి ప్రదర్శనతో అదరగొడుతున్నాడు. సహచరులంతా విఫలమైన చోట.. 22 ఏళ్ల సేన్ మాత్రం సెమీఫైనల్లో ప్రవేశించి బ్యాడ్మింటన్‌లో భారత పతక ఆశలను నిలబెట్టాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో అన్‌సీడెడ్ లక్ష్యసేన్ 19-21, 21-15, 21-12 తేడాతో చైనీస్ తైపీకి చెందిన ప్రపంచ 11వ ర్యాంకర్ చౌ తియెన్ చెన్‌పై సంచలన విజయం సాధించాడు. 75 నిమిషాల పాటు సాగిన పోరులో తొలి గేమ్‌లో హోరాహోరీ పోటీ ఇచ్చినా ఫలితం అనుకూలంగా రాలేదు. అయితే మిగిలిన రెండు గేమ్‌ల్లో మాత్రం చెన్‌కు చెమటలు పట్టించాడు. కీలక సమయాల్లో ఒత్తిడికి లోనుకాకుండా సేన్ ప్రత్యర్థిని కట్టడి చేయగలిగాడు. ఈ విజయంతో ఒలింపిక్స్‌లో సెమీఫైనల్ చేరిన తొలి భారత పురుష సింగిల్స్ షట్లర్‌గా సేన్ రికార్డుకెక్కాడు. ఇప్పటిదాకా భారత్ నుంచి పురుషుల సింగిల్స్‌లో పారుపల్లి కశ్యప్, కిడాంబి శ్రీకాంత్ ఒలింపిక్స్‌లో క్వార్టర్స్‌దాకా చేరగలిగారు. ఇక, మహిళల సింగిల్స్‌లో మాత్రం సైనా నెహ్వాల్, పీవీ సింధు ఒలింపిక్స్‌లో పతకాలు గెలిచిన సంగతి తెలిసిందే.

ఫైనల్లో అల్కారజ్

ఒలింపిక్స్ టెన్నిస్‌లో ఫైనల్ చేరిన అతి పిన్న వయస్కుడిగా 21 ఏళ్ల స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కారజ్ చరిత్ర సృష్టించాడు. ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్ టైటిళ్లు నెగ్గి ఊపుమీదున్న అల్కారజ్ విశ్వక్రీడల్లో పసిడి అందుకునేందుకు అడుగుదూరంలో నిలిచాడు. శుక్రవారం జరిగిన ఏకపక్ష సింగిల్స్ సెమీస్ పోరులో 6-1, 6-1తో ఫెలిక్స్ అగర్ అలియాస్సిమ్ (కెనడా)ను చిత్తుగా ఓడించి, స్వర్ణానికి అడుగు దూరంలో నిలిచాడు. ఆదివారం జరిగే ఫైనల్లో టాప్ సీడ్.. సెర్బియా దిగ్గజం జొకోవిచ్ లేదా ఇటలీ ప్లేయర్ లోరెంజో ముసెట్టితో అమీతుమీ తేల్చుకోనున్నాడు.



స్వియటెక్‌కు కాంస్యం

మహిళల సింగిల్స్ కాంస్య పతక పోరులో పోలెండ్ భామ ఇగా స్వియటెక్ విజేతగా నిలిచింది. పోలెండ్ ఒలింపిక్స్ టెన్నిస్ చరిత్రలో ఇదే తొలి పతకం కావడం విశేషం. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో స్వియటెక్ 6-2, 6-1తో అన్నా కరోలినా ష్మిడ్లోవా (స్లొవేకియా)పై నెగ్గి పతకం సొంతం చేసుకుంది. ఇక, శనివారం జరగనున్న మహిళల సింగిల్స్ ఫైనల్లో జెంగ్ క్విన్‌వెన్ (చైనా)తో డొనా వెకిక్ (క్రొయేషియా) తలపడనుంది.

క్యూ కడుతున్న ఆఫర్లు

ఒలింపిక్స్‌లో పతకం కొడితే క్రీడాకారులకు పేరు ప్రతిష్ఠలతో పాటు డబ్బు కూడా భారీస్థాయిలో వచ్చిపడుతుంది. ప్రైజ్‌మనీ రూపంలో కాదు గానీ.. పతక వీరులకు కోట్లు కుమ్మరించేందుకు వాణిజ్య సంస్థలు సిద్ధంగా ఉంటాయి. ఇప్పుడు షూటర్ మను భాకర్ పరిస్థితి కూడా ఇదే. ఏకంగా రెండు పతకాలతో చరిత్ర సృష్టించిన ఈ 22 ఏళ్ల షూటర్ కోసం పలు స్పాన్సరర్లు క్యూ కడుతున్నారు. తమ సంస్థకు ప్రచారకర్తగా ఉండాలంటూ ఇప్పటికే దాదాపు 40కిపైగా బ్రాండ్‌లు భాకర్‌ను సంప్రదించాయి. ఈ విషయాన్ని మను భాకర్ ఎండార్స్‌మెంట్లను పర్యవేక్షించే ఐఓఎస్ స్పోర్ట్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సీఈవో, ఎండీ నీరవ్ తోమర్ వెల్లడించారు. పారిస్ ఒలింపిక్స్‌కు ముందు ఒక్కో ఎండార్స్‌మెంట్‌కు రూ. 20 నుంచి 25 లక్షలు వసూలు చేసిన భాకర్‌కు ఇప్పుడు అంతకు ఆరురెట్లు అదనంగా అంటే దాదాపు ఒకటిన్నర కోటి నుంచి రూ. 2 కోట్లు ఇచ్చేందుకు సంస్థలు పోటీపడుతున్నాయని తోమర్ తెలిపారు.

అదిగదిగో.. హ్యాట్రిక్



మూడో పతక రేసులో మను భాకర్
25మీ. పిస్టల్‌లో ఫైనల్‌కు.. నేడే తుదిపోరు
ఇషా సింగ్ అవుట్
ఆసీస్‌పై భారత హాకీ జట్టు విజయం


ఇషా సింగ్

పారిస్: యువ షూటర్ మను భాకర్ హ్యాట్రిక్ మెడల్‌పై గురిపెట్టింది. శుక్రవారం తాను పాల్గొన్న మూడో ఈవెంట్ అయిన 25మీ. పిస్టల్ క్వాలిఫికేషన్‌లో 590 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఇప్పటికే ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు ఖాతాలో వేసుకున్న తొలి భారత అథ్లెట్‌గా చరిత్రకెక్కిన ఈ 22 ఏళ్ల యువ షూటర్ ఆ ఘనతను మరింత ఎత్తుకు తీసుకెళ్లాలనుకుంటోంది. శనివారం జరిగే ఫైనల్లో తను ఇదే ప్రదర్శన కనబరిస్తే స్వర్ణమో, రజతమో ఖాయం కానుంది. అదే జరిగితే హ్యాట్రిక్ మెడల్స్‌తో భారత ఒలింపిక్ చరిత్రలో సరికొత్త రికార్డు నెలకొల్పినట్టవుతుంది. 592 పాయింట్లతో హంగేరీ షూటర్ వెరోనికా మేజర్ తొలి స్థానంలో నిలిచింది. ఇది ఒలింపిక్ రికార్డు. మొదట ప్రిసిషన్ రౌండ్‌లో మను 97, 98, 99 స్కోరుతో 294 పాయింట్లు సాధించి టాప్-3లో నిలిచింది. ఆ తర్వాత ర్యాపిడ్‌లో తొలి సిరీస్‌లో ఏకంగా 100 స్కోరు చేయగా.. అనంతరం 98, 98తో 296 పాయింట్లు దక్కించుకుని ద్వితీయ స్థానంలో నిలిచింది. మరోవైపు తెలంగాణ షూటర్ ఇషా సింగ్ పేలవ ఆటతీరుతో 581 పాయింట్లతో 18వ స్థానంతో ఇంటిముఖం పట్టింది.

షాట్‌గన్‌లో నిరాశ: భారత షాట్‌గన్ షూటర్ల నిరాశాజనక ప్రదర్శన కొనసాగుతూనే ఉంది. పురుషుల స్కీట్ తొలి రోజు క్వాలిఫికేషన్‌లో అనంత్ జీత్ సింగ్ నరుక 68 పాయింట్లతో 26వ స్థానంలో నిలిచాడు. ఆరుగురు షూటర్లు ఫైనల్‌కు చేరేందుకు నేడు మరో రెండు క్వాలిఫికేషన్ రౌండ్లు ఆడాల్సి ఉంది.

23వ స్థానంలో పన్వర్

పురుషుల సింగిల్ స్కల్స్‌లో భారత రోవర్ బల్‌రాజ్ పన్వర్ తన ప్రస్థానాన్ని 23వ స్థానంతో ముగించాడు. ఇంతకుముందే పతక రౌండ్ నుంచి అవుటైన తను ఫైనల్ 'డి'కి చేరాడు. 19-24 వర్గీకరణ మ్యాచ్ అయిన ఈ పోటీలో తను 7:02.37 టైమింగ్‌తో ఐదో స్థానంలో నిలవగలిగాడు.

వెనుకంజలో శుభాంకర్

పురుషుల వ్యక్తిగత విభాగంలో గోల్ఫర్ శుభాంకర్ శర్మ రెండో రౌండ్‌లో 25వ స్థానంలో కొనసాగుతున్నాడు. శని, ఆదివారాల్లో మరో రెండు రౌండ్లు జరగాల్సి ఉన్నాయి.



తులికా మన్ తొలి రౌండ్‌లోనే..

భారత్ నుంచి గేమ్స్‌లో పాల్గొంటున్న ఏకైక జుడోక తులికా మన్ పోరాటం తొలి రౌండ్‌లోనే ముగిసింది. మహిళల +78కేజీ విభాగంలో క్యూబాకు చెందిన ఇడాలిస్ ఆర్టిజ్ చేతిలో తను 0-10 తేడాతో చిత్తుగా ఓడింది. కేవలం 28 సెకన్లలోనే ఈ మ్యాచ్ ముగియడం గమనార్హం.


హర్మన్‌ప్రీత్

ఎన్నాళ్లకెన్నాళ్లకు..

కెప్టెన్ హర్మన్‌ప్రీత్ అద్భుత ప్రదర్శనతో భారత హాకీ జట్టు తమ చివరి పూల్ 'బి' మ్యాచ్‌లో అదరగొట్టింది. 1972 ఒలింపిక్స్ తర్వాత.. అంటే 52 ఏళ్ల అనంతరం తొలిసారిగా ఆస్ట్రేలియాపై 3-2తో గెలిచింది. టోక్యో గేమ్స్‌లో రజతం సాధించిన ఆసీస్‌పై ఆరంభం నుంచే అటాకింగ్ గేమ్‌తో భారత్ ఆధిక్యం చూపించింది. అభిషేక్ (12వ నిమిషంలో), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (13వ, 33వ) భారత్‌కు గోల్స్ అందించారు. బెల్జియం టేబుల్ టాపర్‌గా ఉండగా, 9 పాయింట్లతో ఉన్న భారత్ రెండో స్థానంతో గ్రూప్ దశను ముగించే చాన్స్ ఉంది. ఈ పూల్ నుంచి ఇప్పటికే భారత్, బెల్జియం, ఆస్ట్రేలియా క్వార్టర్స్‌కు చేరుకున్నాయి. క్వార్టర్స్‌లో భారత్‌కు జర్మనీ లేదా బ్రిటన్ ఎదురయ్యే అవకాశం ఉంది.



రోయింగ్ బ్రదర్స్ స్వర్ణ చరిత్ర

క్రొయేషియా రోయింగ్ క్రీడాకారులు.. అన్నదమ్ములైన మార్టిన్ సింకోవిక్-వాలెంట్ సింకోవిక్ ఒలింపిక్ క్రీడల్లో వరుసగా మూడో స్వర్ణం సాధించారు. లండన్‌లో కాంస్య పతకం నెగ్గిన ఈ సోదరులు, ఆ తర్వాత జరిగిన రియో, టోక్యో, ప్రస్తుత పారిస్ ఒలింపిక్స్‌లో పసిడి పతకాలు సాధించి చరిత్ర లిఖించారు. రోయింగ్ పెయిర్ ఈవెంట్‌లో చివరి 200 మీటర్ల వరకు బ్రిటన్ ద్వయం ఆలివర్ వైన్ గ్రిఫిత్-థామస్ జార్జ్ నుంచి సింకోవిక్ బ్రదర్స్‌కు గట్టి పోటీ ఎదురైంది. ఆఖరి రెండు నిమిషాల్లో తమ పూర్తి శక్తి సామర్థ్యాలను కూడదీసుకొని పోరాడిన సింకోవిక్ జోడీ స్వర్ణం ఎగరేసుకుపోగా, గ్రిఫిత్-థామస్ ద్వయం రజతంతో సరిపెట్టుకుంది.




కుప్పకూలిన స్విమ్మర్

ఒలింపిక్స్‌లో శుక్రవారం జరిగిన పోటీల్లో ఓ స్విమ్మర్ పూల్ దగ్గరే కుప్పకూలడం సంచలనం కలిగించింది. స్లోవేకియా స్విమ్మర్, 21 ఏళ్ల తమార పొటొకా 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లే ఈవెంట్ హీట్స్‌లో బరిలోకి దిగింది. అయితే, లక్ష్యాన్ని చేరుకొని పూల్ నుంచి బయటకు వచ్చిన తమార ఆస్తమా కారణంగా ఉన్నట్టుండి అక్కడే కుప్పకూలిపోయింది. అప్రమత్తమైన వైద్య సిబ్బంది వెంటనే ఆమెకు ప్రాథమిక చికిత్స చేసి స్ట్రెచర్‌పై తీసుకెళ్లారు. అయితే ప్రస్తుతం ఆ స్విమ్మర్ పరిస్థితి నిలకడగానే ఉందని నిర్వాహకులు వెల్లడించారు. తొలిసారి ఒలింపిక్స్‌లో పోటీపడ్డ తమార..హీట్స్‌లో 14.20 సెకన్ల టైమింగ్‌తో ఏడోస్థానానికి పరిమితమైంది.

అదే గెలుపు.. అదే రగడ



లింగ వివాదంతో విమర్శలు ఎదుర్కొంటున్న తైవాన్ బాక్సర్ లిన్ యు టింగ్ మహిళల 57 కిలోల విభాగంలో క్వార్టర్స్ చేరింది. శుక్రవారం ముగిసిన ప్రీక్వార్టర్స్ బౌట్‌లో ఉజ్బెకిస్థాన్ బాక్సర్ సిటోరా తుర్దిబెకోవాపై లిన్ 5-0తో గెలిచింది. బౌట్ అనంతరం సిటోరా మీడియాతో మాట్లాడకుండా ఏడ్చుకుంటూ వెళ్లిపోయింది. ఆదివారం జరగనున్న క్వార్టర్స్‌లో నెగ్గితే 28 ఏళ్ల లిన్‌కు పతకం ఖాయమవుతుంది. ఇక, లింగ వివాదం ఎదుర్కొంటున్న అల్జీరియా బాక్సర్ ఇమేని ఖెలీఫ్ (66 కిలోల విభాగం) కూడా క్వార్టర్స్ చేరడం తెలిసిందే. ఇమేని, లిన్‌లో పురుష హార్మోన్లు ఎక్కువ ఉన్నట్టు గతేడాది ఢిల్లీలో జరిగిన వరల్డ్ చాంపియన్‌షిప్ లింగ నిర్ధారణ పరీక్షలో తేలింది. దీంతో వీరిపై నిషేధం విధించారు. అయితే, వీరు పెట్టుకున్న అర్జీని పరిశీలించి ఐఓసీ ఒలింపిక్స్‌లో ఆడేందుకు అనుమతి ఇచ్చింది.

అథ్లెటిక్స్‌లో తొలిరోజు అంతంతే..

5వేల మీటర్ల రేసులో ఫైనల్ చేరని పారుల్, అంకిత



ఒలింపిక్స్ అథ్లెటిక్స్‌లో మొదటిరోజు భారత్‌కు నిరాశే ఎదురైంది. మహిళల 5వేల మీటర్ల రేసులో బరిలోకి దిగిన పారుల్ చౌదరి, అంకిత ధ్యాని ఫైనల్ రౌండ్‌కు చేరడంలో విఫలమయ్యారు. శుక్రవారం జరిగిన తన హీట్-2లో పారుల్ 15 నిమిషాల 10.68 సెకన్లలో గమ్యాన్ని చేరుకొని 14వ స్థానానికి పరిమితమైంది. ఓవరాల్‌గా 24వ స్థానంలో నిలిచింది. పారుల్ గతంలో నెలకొల్పిన జాతీయ రికార్డు 15 నిమిషాల 10.35 సెకన్ల టైమింగ్‌ను కూడా అందుకోలేక పోవడం గమనార్హం. ఇక, హీట్-1లో పోటీపడ్డ అంకిత 16 నిమిషాల 19.38 సెకన్ల టైమింగ్‌తో ఆఖరిదైన 20వ స్థానంలో నిలిచింది. ఓవరాల్‌గా 40వ స్థానంతో సరిపెట్టుకుంది.

పారిస్‌లో నేటి భారతం



షూటింగ్: మహిళల స్కీట్ క్వాలిఫికేషన్ (తొలి రోజు): రైజా ఢిల్లాన్, మహేశ్వరి చౌహాన్ (మ. 12.30); మహిళల 25 మీటర్ల పిస్టల్ మెడల్ రౌండ్ : మను భాకర్ (మ. 1 గం.)

ఆర్చరీ: మహిళల వ్యక్తిగత విభాగం (1/8 ఎలిమినేషన్స్): దీపికా కుమారి X మిచెల్లె క్రొపెన్ (జర్మనీ) (మ. 1.50 గం.), భజన్ కౌర్ - దయానంద చౌరునీసా (ఇండోనేసియా) (మ. 2.05)

సెయిలింగ్: పురుషుల డింగీ రేసు 5, 6 : విష్ణు శరవణన్ (మ. 3.45); మహిళల డింగీ రేసు 5, 6 - నేత్ర కుమనన్ (సా. 5.55)

బాక్సింగ్: పురుషుల వెల్టర్ వెయిట్ క్వార్టర్‌ఫైనల్స్ : నిషాంత్ దేవ్ X మార్కో వెర్డె (మెక్సికో) (రా. 12.18).



ఊరించి.. ఉసూరుమనిపించి

ఆర్చరీ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో తొలిసారి సెమీస్‌కు చేరిన భారత జోడీగా ధీరజ్-అంకిత భకత్ రికార్డు నెలకొల్పింది. అంతేకాకుండా పతకంపైనా ఆశలు రేపినా సఫలం కాలేకపోయారు. శుక్రవారం మొదట క్వార్టర్స్‌లో భారత జోడీ 5-3 తేడాతో కనాలెస్-గొంజాలెజ్ (స్పెయిన్)ను ఓడించి సెమీస్‌లో అడుగుపెట్టింది. సెమీస్‌లో కొరియాను ఎదుర్కొన్న భారత ఆర్చర్లు ప్రభావం చూపలేక 2-6తో ఓటమిపాలై కాంస్య పతక పోరుకు సిద్ధమయ్యారు. ఇందులో యూఎస్‌ఏకు చెందిన బ్రాడీ ఎలిసన్-క్యాసీ కాఫ్‌హోల్డ్ పూర్తి ఆధిపత్యం చూపారు. తొలి రెండు సెట్లను అంకిత 7తో ఆరంభించడం దెబ్బతీసింది. తెలుగు కుర్రాడు ధీరజ్ మాత్రం 10 పాయింట్లు సాధిస్తూ ఆధిక్యంలో ఉంచేందుకు ప్రయత్నించాడు. అటు బ్రాడీ స్టన్నింగ్ షాట్లతో రెండో సెట్‌ను 4-0తో ముగించాడు. అయితే కీలక మూడో సెట్‌లో అంకిత 10తో ఆరంభించగా నాలుగు బాణాలు కూడా యెల్లో జోన్‌లోనే దిగాయి. దీంతో భారత్ 2-4తో పోటీలో నిలిచింది. కానీ నాలుగో సెట్‌ను అంకిత 8తో ఆరంభించగా, అటు యూఎస్ 10తో ముందుకెళ్లడంతో భారత్ కోలుకోలేకపోయింది. చివరకు 2-6తో ఓడి ఇంటిముఖం పట్టాల్సి వచ్చింది.

రెండు బంతుల్లో మారిన ఫలితం


రోహిత్ (58)

భారత్-శ్రీలంక తొలి వన్డే టై

కొలంబో: మూడు టీ20ల సిరీస్‌లో క్లీన్‌స్వీప్ అయిన శ్రీలంక..భారత్‌తో తొలి వన్డేలో పుంజుకుంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా శుక్రవారం ఉత్కంఠ భరితంగా జరిగిన మొదటి వన్డేను ఆతిథ్య జట్టు టై చేసింది. మొదట శ్రీలంక 50 ఓవర్లలో 230/8 స్కోరు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' వెల్లలగే (67 నాటౌట్), నిస్సాంక (56) హాఫ్ సెంచరీలు సాధించారు. అక్షర్, అర్ష్‌దీప్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఛేదనలో భారత్ 47.5 ఓవర్లలో 230 పరుగులకు ఆలౌటైంది. రోహిత్ (58) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడగా, అక్షర్ (33), కేఎల్ రాహుల్ (31), శివమ్ దూబే (25) రాణించారు. అసలంక, హసరంగ మూడేసి, వెల్లలగే రెండు వికెట్లు కైవసం చేసుకున్నారు.


వెల్లలగే (56)

ఆఖర్లో తారుమారు..: వాస్తవంగా..మ్యాచ్‌లో భారత్ విజయం అంచులదాకా వచ్చింది. 47 ఓవర్లు ముగిసే సరికి మనోళ్ల స్కోరు 226/8. నెగ్గేందుకు మరో ఐదు పరుగులు చేస్తే చాలు. అప్పటికి శివమ్ దూబే క్రీజులో ఉన్నాడు. అతడికి జతగా అర్ష్‌దీప్ వచ్చాడు. విజయంపై భారత్ ధీమాగానే ఉన్నా..స్పిన్నర్ అసలంక రెండు బంతుల్లో ఫలితాన్ని మార్చేశాడు. అసలంక వేసిన 48వ ఓవర్ మూడో బంతికి దూబే ఫోర్ కొట్టాడు. ఒక పరుగు చేస్తే భారత్‌దే విజయం. అయితే నాలుగో బంతికి దూబేను ఎల్బీడబ్ల్యూగా అసలంక బలిగొన్నాడు. ఇక ఒక పరుగే కదా..అర్ష్‌దీప్ లాగించేస్తాడనే ధీమా. అయితే అతడినీ అసలంక ఎల్బీ చేయడంతో మ్యాచ్ టై అయ్యింది. అంతకుముందు రోహిత్, గిల్ తొలి వికెట్‌కు 75 రన్స్‌తో మెరుపు ఆరంభం ఇచ్చారు. ఈదశలో లంక స్పిన్నర్లు విజృంభించడంతో భారత్ వడివడిగా వికెట్లు కోల్పోయింది. కానీ కేఎల్ రాహుల్, అక్షర్ ఓపిగ్గా ఆడి ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. వీరిద్దరు త్వరత్వరగా నిష్క్రమించగా మ్యాచ్‌పై శ్రీలంక పట్టు బిగించింది. కాగా..టీమిండియా మాజీ కోచ్ అన్షుమన్ గైక్వాడ్ మృతికి సంతాపంగా భారత ఆటగాళ్లు నల్ల ఆర్మ్ బ్యాండ్లు ధరించి బరిలో దిగారు.

సంక్షిప్తస్కోర్లు

శ్రీలంక: 50 ఓవర్లలో 230/8 (వెల్లలగే 67 నాటౌట్, నిస్సాంక 56, హసరంగ 24, అక్షర్ 2/33, అర్ష్‌దీప్ 2/47)

భారత్: 47.5 ఓవర్లలో 230 ఆలౌట్ (రోహిత్ 58, అక్షర్ 33, రాహుల్ 31, అసలంక 3/30, హసరంగ 3/58, వెల్లలగే 2/39).

కరీబియన్ లీగ్‌లో ప్రణవి చంద్ర



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హైదరాబాద్ క్రికెటర్ ప్రణవి చంద్రకు ప్రఖ్యాత మహిళల కరీబియన్ టీ20 లీగ్‌లో ఆడే అవకాశం లభించింది. భారత్ నుంచి ప్రణవితో పాటు, జెమీమా రోడ్రిగ్స్, శిఖా పాండే ఈ లీగ్‌లో ఆడనున్నారు. ఈనెల 18 నుంచి 29 వరకు ట్రినిడాడ్ అండ్ టొబాగో ఈ లీగ్ జరగనుంది. ఇక, ఈ లీగ్‌లో ఆడుతున్న తొలి తెలుగు మహిళా క్రికెటర్ ప్రణవి చంద్రనే కావడం విశేషం.



సీఎం రేవంత్‌ను కలిసిన ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తదితరులు

కాంగ్రెస్‌లోనే ఎమ్మెల్యే బండ్ల

» సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల న్యూటౌన్/హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మళ్లీ కాంగ్రెస్ చెంతకు చేరారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి.. తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని చెప్పారు. ఓవైపు శాసనసభ సమావేశాలు జరుగుతుండగా.. కృష్ణమోహన్‌రెడ్డి బుధవారం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయానికి వెళ్లడంతో ఆయన తిరిగి సొంత గూటికి చేరుకున్నారనే ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. దీంతో మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం కృష్ణమోహన్‌రెడ్డి ఇంటికెళ్లి మాట్లాడటంతోపాటు ఆయనను తన వెంటే హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. శుక్రవారం మంత్రి జూపల్లి ఆధ్వర్యంలోనే కృష్ణమోహనరెడ్డి.. సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించండి

» సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్ రావు, దేశపతి శ్రీనివాస్ లేఖ

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం విధాన నిర్ణయాలు ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి శుక్రవారం వారు బహిరంగ లేఖ రాశారు. పదోన్నతి పొందిన వేలాదిమంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించడం అభినందనీయమని అదే సమయంలో వారి సమస్యలకు పరిష్కారం చూపాలని సీఎంను కోరారు. ప్రస్తుత ప్రభుత్వం తమవి అని చెప్పుకొంటున్న కొన్ని అంశాలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై సర్కారు దృష్టి పెట్టాలని కోరారు.

ప్రైవేట్ యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు లేనట్టే

» కొత్తగా ఐదింటికి అనుమతులు

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ యూనివర్సిటీల్లో రిజర్వేషన్ అమలు ప్రస్తుతానికి లేనట్టే కనిపిస్తోంది. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో అడ్మిషన్లు, నియామకాల్లో రిజర్వేషన్లను అమలు పరచాలని ప్రభుత్వం ఇంతకు ముందు భావించింది. ఈ మేరకు కొంత కసరత్తును కూడా జరిగింది. ఈ రిజర్వేషన్ పద్ధతిని అమలు పరుస్తున్న ఇతర రాష్ట్రాల్లోని విధానంపై అధికారులు అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదికను కూడా సమర్పించారు. దీనిపై కొంత చర్చ కూడా జరిగింది. అయితే ప్రస్తుతం దీని అమలుకు సంబంధించిన ఆలోచనను పక్కన పెట్టినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో కొత్తగా ఐదు ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ యూనివర్సిటీల్లో రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయడానికి ఎలాంటి చర్యల్ని తీసుకోలేదు. శ్రీనిధి, గురునానక్, ఎంఎన్ఆర్, కావేరి, నిక్మార్ వంటి ఐదు ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటుకు న్యాయ శాఖ గెజిట్‌ను జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలోనే ఈ యూనివర్సిటీల ఏర్పాటుకు సంబంధించిన బిల్లును 2022 సెప్టెంబరు 13న ప్రవేశపెట్టింది. అయితే అప్పటి గవర్నర్ తమిళిసై ఈ బిల్లును కొంత కాలం పెండింగ్‌లో పెట్టి, కొంత వివాదం కొనసాగిన తర్వాత ప్రభుత్వానికి తిరిగి పంపించారు. అనంతరం 2023 ఆగస్టులో మరోసారి అసెంబ్లీలో బిల్లును ఆమోదించి, గవర్నర్ అనుమతికి పంపించారు. అప్పటి నుంచి ఈ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. తాజాగా ఈ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపడంతో న్యాయ శాఖ గెజిట్‌ను జారీ చేసింది. రిజర్వేషన్ల ప్రస్తావన మాత్రం ఇందులో లేదు.

పూచీకత్తు రుణాలపై గోప్యత!

(మొదటి పేజీ తరువాయి)



ఆక్షేపించింది. బడ్జెట్ నిర్వహణలోనూ లోపాలు ఉన్నాయని.. కేటాయింపుల్లేకుండానే దాదాపు 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని విమర్శించింది. ఇక బీఆర్ఎస్ సర్కారు తీసుకున్న పూచీకత్తు రుణాల్లో 90 శాతం సొమ్ములు ఐదు కార్పొరేషన్లకే అప్పగించిందని వివరించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సహాయక గ్రాంట్లను కూడా చాలా ఎక్కువగా అంచనా వేసిందని ఆరోపించింది. పన్నేతర రాబడి అంచనాలు కూడా చేరుకోలేకపోయిందని కాగ్ పేర్కొంది. 2021-23 మధ్య కాలంలో బీఆర్ఎస్ సర్కారు చేసిన అప్పుల్లో 80 నుంచి 84 శాతం మేర సొమ్ములు పాత రుణాల చెల్లింపులకే వెచ్చించిందని తెలిపింది. ఇది ఆరోగ్యకరమైన విధానం కాదని, రాష్ట్రంలో ఆర్థిక వృద్ధి బలంగా లేదన్న విషయాన్ని తెలియజేస్తోందని పేర్కొంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 'రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల నివేదిక'లో కాగ్.. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకాలను ఎండగట్టింది. ఈ నివేదికను శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టింది.

ఐదు సంస్థలకే 90 శాతం పూచీకత్తులు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లకు ఇచ్చిన పూచీకత్తుల్లో 90% ఐదు సంస్థలదే భాగస్వామ్యమని తెలిపింది. కాళేశ్వరం కార్పొరేషన్‌కు రూ.64,652 కోట్లు, పౌర సరఫరాల సంస్థకు 50 వేల కోట్లు, డిస్కంలకు 27,852 కోట్లు, మిషన్ భగీరథ కోసం పెట్టిన తాగునీటి సరఫరా కార్పొరేషన్‌కు 22,428 కోట్లు, నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థకు రూ.12,953 కోట్ల రుణాలకు పూచీకత్తులు ఇచ్చిందని వివరించింది. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థకు రూ.50 వేల కోట్లు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థకు రూ.398 కోట్ల మేర రుణాల కోసం గ్యారెంటీలు ఇచ్చినా.. ఆ విషయాన్ని బహిర్గతం చేయలేదని కాగ్ ఆరోపించింది. 2023 మార్చి 31 నాటికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పూచీకత్తుల రుణాలు మొత్తం రూ.1,18,629 కోట్లుగా ఉన్నాయని తెలిపింది. 2022-23లో బడ్జెటేతర రుణాల్లో రూ.5,602 కోట్లను ఎందుకు వినియోగించారన్న వివరాలను వెల్లడించలేదని పేర్కొంది. డిస్కంల రుణాల్లో రూ.1600 కోట్లను తక్కువగా చూపిందని తెలిపింది. రుణ స్థిరీకరణ విశ్లేషణ ప్రకారం.. చెల్లించాల్సిన ప్రభుత్వ అప్పులు గత ఐదేళ్లలో 12 నుంచి 19 శాతానికి పెరిగాయని ఆందోళన వ్యక్తం చేసింది. జీఎస్‌డీపీలో ప్రభుత్వ రుణ నిష్పత్తి 2020-21 వరకు పెరుగుతూ వచ్చిందని, గత రెండేళ్లలో మాత్రం తగ్గుముఖం పట్టిందని తెలిపింది.

బడ్జెట్ నిర్వహణలో లోపాలు..

బడ్జెట్ కేటాయింపులు లేకుండా ఖర్చు చేయడం 2022-23లో కూడా కొనసాగిందని కాగ్ తెలిపింది. దాదాపు 48 ఉప పద్దుల కింద రూ.8,985 కోట్లు బడ్జెట్ కేటాయింపులు లేకుండా ఖర్చు చేసిందని ఆక్షేపించింది. 'ఉదయ్' స్కీమ్ కింద డిస్కంల నష్టాలను స్వీకరణకు రూ.7,061 కోట్లు వెచ్చించినా శాసనసభ ఆమోదం పొందలేదని, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థలో 122 కోట్ల పెట్టుబడులు పెట్టి, ఆమోదం పొందలేదని తెలిపింది.

2022-23లో పన్నేతర రాబడుల కింద రూ.25,422 కోట్లు వస్తాయని గత ప్రభుత్వం అంచనా వేయగా.. రూ.19,554 కోట్లు మాత్రమే వచ్చాయని వివరించింది. పన్నేతరాల కింద భూములు, ఆస్తుల విక్రయం ద్వారా రూ.15,500 కోట్లు వస్తాయని అంచనా వేయగా.. రూ.791 కోట్లే వచ్చాయని వెల్లడించింది. గత మూడేళ్లలో పన్నేతర రాబడుల అంచనాలు ఎక్కువగా ఉంటున్నాయని, లక్ష్యాలను చేరుకోవడం లేదని తెలిపింది.

గ్రాంట్లను ఎక్కువగా చూపారు

కేంద్రం నుంచి వచ్చే సహాయక గ్రాంట్లను ఎక్కువ అంచనా వేసి చూపారని ఆక్షేపించింది. 2022-23లో ఈ గ్రాంట్ల కింద ఏకంగా రూ.41,002 కోట్లు వస్తాయని అంచనా వేయగా రూ.13,179 కోట్లు మాత్రమే వచ్చాయని తెలిపింది. 2023 ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన సవరణ అంచనాల ప్రకారం.. రూ.7500 కోట్లు అంతర్రాష్ట్ర సర్దుబాట్ల రూపంలో వస్తాయని అంచనా వేయగా ఈ మొత్తం నిధులు అందలేదని పేర్కొంది.

కేటాయింపులను పూర్తిగా ఖర్చు చేయలేదు

గత ప్రభుత్వం ప్రారంభించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకానికి బడ్జెట్‌లో కేటాయించిన మేర నిధులను ఖర్చు చేయలేదని కాగ్ పేర్కొంది. ఈ పథకానికి రూ.11 వేల కోట్లు, గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్యకు కేటాయించిన రూ.1000 కోట్లు, ఆయిల్‌పామ్ పెంపకానికి కేటాయించిన రూ.1000 కోట్ల నిధులను సంపూర్ణంగా ఖర్చు చేయలేదని తెలిపింది. దళితబంధు పథకానికి రూ.17,700 కోట్లు కేటాయించినప్పటికీ రూ.15,700 కోట్లు ఖర్చవలేదని, రైతు రుణమాఫీ కింద రూ.3,964 కోట్లను వ్యయం చేయలేదని వివరించింది.

పెరిగిన జీఎస్‌డీపీ

రాష్ట్ర స్థూల ఉత్పత్తి(జీఎస్‌డీపీ) వృద్ధి చెందినట్లు కాగ్ తెలిపింది. 2018-19లో రూ.8,57,427 కోట్లు ఉండగా.. 2022-23లో రూ.13,13,391 కోట్లకు పెరిగిందని.. ఇది 15.09% వృద్ధి అని వెల్లడించింది. రాష్ట్ర సొంత పన్ను రాబడి కొవిడ్ కారణంగా 2020-21లో స్వల్పంగా తగ్గినా.. 2021-22లో గణనీయంగా పెరిగింది. 2022-23లో కూడా వృద్ధి కొనసాగింది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 17శాతం పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వ మొత్తం వ్యయం 2018-19లో రూ.1,28,435 కోట్ల నుంచి 2022-23లో రూ.1,92,535 కోట్లకు పెరిగింది. అంటే ఇది 50 శాతం వృద్ధిగా నమోదైంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో బీఆర్ఎస్ సర్కారు అంచనా వేసినదాని కంటే రెవెన్యూ మిగులు చాలా తక్కువగా ఉందని కాగ్ ఆక్షేపించింది.

ఐటీసీ పేరిట ఖజానాకు కన్నం!

» 2017-18లో రూ.49.24 కోట్ల నష్టం

» కాగ్ నివేదికలో వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) రూపంలో కొందరు ఘనులు ప్రభుత్వ ఖజానాకు కన్నం వేస్తున్నారు. రూ.1,000 కోట్ల మేర ఐటీసీ కుంభకోణం జరిగినట్టు తాజాగా వాణిజ్య పన్నుల శాఖ గుర్తించగా.. గతంలో కూడా కొందరు ఐటీసీని అక్రమంగా పొంది ఖజానాకు నష్టం కలిగించినట్టు కాగ్ వెల్లడించింది. వస్తు మార్పిడి సందర్భంగా డీలర్లు క్లెయిమ్ చేసిన ఐటీసీతో సర్కారు ఖజానాకు నష్టం వాటిల్లినట్టు పేర్కొంది. 2017-18లోనే రూ.49.24 కోట్ల ఐటీసీని అక్రమంగా క్లెయిమ్ చేసుకున్నట్లు కాగ్ తన నివేదికలో వెల్లడించింది. ఆ ఏడాది 50 మంది పన్ను చెల్లింపుదారుల (వస్తువుల గ్రహీతలు) రిటర్నులను పరిశీలించగా అందులో 30 మంది పన్ను చెల్లింపుదారులు వాడుకున్న ఐటీసీలో రూ.49.24 కోట్లను ప్రభుత్వ ఖజానా నష్టపోయినట్లు తేలిందని పేర్కొంది. ఉదాహరణకు.. బేగంపేట స్టేట్ ట్యాక్స్ యూనిట్(ఎస్‌టీయూ) పరిధిలోని కనెక్ట్ బిజినెస్ సొల్యూషన్స్ సంస్థ 2017-18లో రూ.24.05 కోట్ల ఐటీసీని క్లెయిమ్ చేసిందని, ఇందులో రూ.4.91 కోట్ల ఐటీసీ వివరాలు సక్రమంగా లేవని తెలిపింది. అలాగే పంజాగుట్ట ఎస్‌టీయూ పరిధిలోని లలిత జువెలరీ మార్ట్ రూ.56.61 కోట్ల ఐటీసీని క్లెయిమ్ చేయగా.. ఇందులో వాస్తవానికంటే రూ.15.39 కోట్లు అధికంగా తీసుకున్నట్లు పేర్కొంది. ఇక వ్యాట్ వసూళ్లలోనూ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు కాగ్ ఆక్షేపించింది. 2017-18కు సంబంధించి 18 మంది డీలర్ల టర్నోవర్లు, పన్ను అసెస్‌మెంట్లు, వసూళ్లను పరిశీలించగా.. మొత్తం 54.31 కోట్ల టర్నోవర్‌పై తక్కువ పన్నును విధించినట్లు పేర్కొంది. 12 మంది డీలర్ల నుంచి 14.5% చొప్పున వ్యాట్‌ను వసూలు చేయాల్సి ఉండగా.. 5% చొప్పున వసూలు చేసినట్లు గుర్తించింది. తక్కువ పన్ను విధించడంతో ఖజానాకు రూ.5.10 కోట్ల నష్టం వాటిల్లినట్లు పేర్కొంది.

సరిపడా ఆస్పత్రులు, వైద్యులేరి?

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జనాభాకు సరిపడా ప్రభుత్వాస్పత్రులు లేవని.. ఉన్న చోట్ల వైద్యులూ లేరని.. అవసరమైన స్థాయిలో పడకలూ లేవని కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) తీవ్రంగా ఆక్షేపించింది. తెలంగాణలో ఆస్పత్రులు, వైద్యుల కొరత తీవ్రంగా ఉందని.. ఒకస్థాయి ఆస్పత్రుల్లోనూ 45%, మరో స్థాయి ఆస్పత్రుల్లో 56% ఖాళీలున్నాయని పేర్కొంది. ప్రజావసరాలకు అనుగుణంగా సామాజిక ఆరోగ్య కేంద్రాలు(సీహెచ్‌సీ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీ) ఉప కేంద్రాలు (సబ్‌సెంటర్స్) లేవని వెల్లడించింది. సీహెచ్‌సీలు 69%, పీహెచ్‌సీలు 25%, ఉప కేంద్రాలు 29% కొరతతో ఉన్నట్లు పేర్కొంది. ఈ మేరకు తెలంగాణలో ప్రజారోగ్యానికి సంబంధించిన మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సేవల నిర్వహణపై 2016-17 నుంచి 2021-22 మార్చితో ముగిసిన ఏడాదికి కాగ్ ఆడిట్ సమీక్ష నిర్వహించి, నివేదికను విడుదల చేసింది. జనగాం, సిరిసిల్ల, హన్మకొండ జిల్లాల్లో సీహెచ్‌సీలే లేవని, చాలా జిల్లాల్లో పీహెచ్‌సీలు, సబ్ సెంటర్స్ సంఖ్య నిబంధనల మేరకు తగినన్ని లేవని తేల్చి చెప్పింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 35,004 పడకలు అవసరమైతే సర్కారు దవాఖానాల్లో కేవలం 27,996 ఉన్నాయని, 7,008 పడకల కొరత ఉన్నట్లు పేర్కొంది. ఆదిలాబాద్, హైదరాబాద్, హన్మకొండ జిల్లాల మినహా మిగతా అన్నింటా పడకల కొరత ఉన్నట్లు వెల్లడించింది. ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్ నిబంధన ప్రకారం చూస్తే ప్రభుత్వ ఆస్పత్రుల్లో 45 శాతం ఖాళీలున్నాయి. మంజూరైన పోస్టులు, పనిజేస్తున్న సిబ్బంది మధ్యన భారీ తేడాలున్నాయి. వైద్యవిధాన పరిషత్తులో 10,822 పోస్టులు మంజూరు కాగా, 6196 మందే ఉన్నారు. ఎల్టీ పోస్టులు 391 మంజూరు కాగా, 181 మందే ఉన్నారు. ఆయుష్ విభాగంలో 2691 మంజూరు కాగా 1311 మందే ఉన్నారు. అంటే 51 శాతం ఖాళీలున్నాయి. ఇక జిల్లా ఆస్పత్రుల్లో 1524 పోస్టులు మంజూరు అవ్వగా 696 ఖాళీలున్నాయి. వైద్యుల కేడర్‌లో 801 పోస్టులకు గాను 419 మంది, నర్సింగ్‌లో 638 పోస్టులకు 241 మంది నర్సులే ఉన్నారు. మెడికల్ కాలేజీల్లో అధ్యాపకుల కొరత చాలా తీవ్రంగా ఉంది. తనిఖీలు చేసిన 9 మెడికల్ కాలేజీల్లో అసోసియేట్ ప్రొఫెసర్ కేడర్‌లో 48శాతం, అసిస్టెంట్‌లో 40 శాతం ఖాళీలున్నట్లు కాగ్ రిపోర్టులో వెల్లడైంది.

కాగ్ నివేదికలో ముఖ్యాంశాలు

- గడువు ముగిసిన మందులను గుర్తించకపోవడంతో ప్రభుత్వానికి రూ.390 కోట్ల నష్టం వాటిల్లింది.
- ఉస్మానియా ఆస్పత్రిలో అకడమిక్ భవనాన్ని నిర్మించి 2016 అక్టోబరులో అప్పగించినా పరికరాలు, ఫర్నీచర్ లేని కారణంగా వాడుకలోకి తీసుకురాకపోవడంతో 17.35కోట్లు వృథా అయ్యాయి.
- 14 జిల్లా ఆస్పత్రుల్లో చెవి, ముక్కు, గొంతు, అన్నవాహిక, కడుపు, పెద్దపేగు, బ్రోంకోస్కోపి, ఆర్థ్రోస్కోపీ, హిస్టెరోస్కోపీకి సంబంధించిన రోగ నిర్ధారణ పరీక్షలు అందుబాటులో లేవు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య, జనాభా, అంటువ్యాధి తార్కికమైన సర్వేలను నిర్వహించలేదు.
- నేషనల్ హెల్త్ పాలసీ ప్రకారం రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల్లో ఆరోగ్య రంగానికి 8 శాతం కంటే ఎక్కువగా ఉండాలి. కానీ 2016-22 మధ్య కాలంలో 2.53 నుంచి 3.47 శాతం మధ్య ఉంది.
- రాష్ట్రంలో సీజేరియన్ ప్రసవాల రేటు జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నాయి. 2017-2022 మధ్య కాలంలో సీ సెక్షన్ 56 నుంచి 62 శాతానికి పెరిగాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సీ సెక్షన్ రేటు 60 శాతం నుంచి 39 శాతానికి తగ్గగా... ప్రైవేటులో అది 40 నుంచి 61 శాతానికి పెరిగింది.

పీఏసీ చైర్మన్‌గా హరీశ్‌రావు?

కమిటీకి మూడు పేర్లు ఇచ్చిన బీఆర్ఎస్



హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ(పీఏసీ) చైర్మన్‌గా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎంపికయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఆయనతోపాటు ఆ పార్టీకి చెందిన మరో ఇద్దరు ఎమ్మెల్యేలూ సభ్యులుగా ఉండే అవకాశాలున్నాయి. శుక్రవారంనాటి శాసనసభలో పీఏసీ, అంచనాల కమిటీల్లో నియమించేందుకు ఆయా పార్టీలు పేర్లను సూచించాల్సిందిగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ కోరారు. స్పీకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, సీపీఐ పార్టీలు రెండు కమిటీలకు తమ ప్రతిపాదనలు అసెంబ్లీ కార్యదర్శికి ఇచ్చాయి. అయితే పీఏసీకి హరీశ్‌రావు, గంగుల కమలాకర్‌లతోపాటు మరో ఎమ్మెల్యే పేరును బీఆర్ఎస్ ఇచ్చింది. ప్రధాన ప్రతిపక్షం సూచించిన పేర్ల నుంచి ఒకరిని పీఏసీ చైర్మన్‌గా ఎంపిక చేయడం సంప్రదాయంగా వస్తోంది. ఈమేరకు పీఏసీ చైర్మన్‌గా హరీశ్‌రావును ఎంపిక చేసే అవకాశాలున్నాయి.

కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో నిధులకు ఎసరు

» రూ.650 కోట్ల వ్యయంపైన అభ్యంతరాలు

» 2019-20 ఆర్థిక సంవత్సర ఆడిట్ నివేదిక

హైదరాబాద్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో నిధుల వినియోగంపై పలు అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఆడిట్ విభాగం నివేదిక ఇచ్చింది. 2019-20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ నివేదికను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీనిలో 13 కార్పొరేషన్లలో 653 అభ్యంతరాలను లేవనెత్తారు. రూ.411 కోట్ల నిధులకు సంబంధించి అభ్యంతరాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో నియమాల ఉల్లంఘన (215)వే అత్యధికం ఉన్నాయి. హైదరాబాద్ అల్వాల్‌లో ఈఈ డ్రా చేసి చెల్లించిన అడ్వాన్సులకు సర్దుబాటు చేయలేదని రూ.11.85 లక్షలు వసూలు చేయాలని పేర్కొంది. చాంద్రాయణగుట్టలో హెచ్‌టీ లైన్ పొడిగింపునకు రూ.23.16 లక్షలు ముందస్తు చెల్లింపులు చేసినా ఆడిట్ ముగిసే నాటికి ఆ మొత్తం సర్దుబాటు కాలేదని తక్షణం జమ చేసేలా చూడాలని సూచించింది. కూకట్‌పల్లిలో ఇంజినీరింగ్ విభాగం నీటి సరఫరా నిర్వహణకు రూ.45.30 లక్షలు చెల్లింపులు చేయడం ఆమోదయోగ్యం కాదని తప్పుబట్టింది. నిజామాబాద్‌లో రూ.49.20 లక్షల ఆస్తి పన్ను వసూలు చేసినా జమ చేయలేదని ఎత్తిచూపింది. సికింద్రాబాద్‌లో కుటుంబ పింఛన్ల కింద రూ.4.56 కోట్లు అధికంగా చెల్లించినట్లు గుర్తించి, తక్షణం రికవరీ చేయాలని సూచించింది. 126 మున్సిపాలిటీల ఆడిట్‌లో 5,051 అభ్యంతరాలను లేవనెత్తారు. రూ.248 కోట్లు దుర్వినియోగమైనట్లు పేర్కొన్నారు. అందోలులో సాధారణ నిధి నుంచి ఎన్నికల ఖర్చు కోసం రూ.20.91 లక్షలు ఖర్చు చేశారని, పురపాలక సంచాలకుల నుంచి రూ.10.16లక్షలను తక్షణమే జమ చేయించాలని సిఫార్సు చేసింది. 17.38 లక్షల అద్దె వసూలు చేయలేదని తప్పుబట్టింది. నిర్మల్ జిల్లా భైంసాలో సర్వీస్ ప్రొవైడర్ల నుంచి సెల్ టవర్స్ అనుమతి రుసుం రూ.28.77లక్షల వసూలుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొంది. సిద్దిపేటలో రోడ్డు కాంట్రాక్టరుకు నిబంధనలకు విరుద్ధంగా అదనపు చెల్లింపులు చేశారని, రూ.6.54 లక్షలు ఆయన నుంచి వసూలు చేయాలని సిఫార్సు చేసింది. సంగారెడ్డిలో రూ1.63 కోట్లు ఉద్యోగుల భవిష్య నిధికి జరిమానాగా చెల్లించినట్లు గుర్తించారు. 191 వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో 19 విభాగాలను పరిశీలించగా రూ.220 కోట్ల ప్రమేయం ఉన్న 3,148 అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రూ.55కోట్ల నిధుల్లో ఖాతాల అంకెల్లో వ్యత్యాసం గుర్తించారు. జహీరాబాద్, ఇచ్చోడ, ఆదిలాబాద్, వాటేపల్లి, బోయిన్‌పల్లి, బోథ్, బాలానగర్, చిట్యాల, చండూర్, భైంసా, నెక్కొండ, జైనథ్, సదాశివపేట, హాలియాలో నిధులు దుర్వినియోగమైనట్లు గుర్తించారు.

కొత్తగా 17 మెడికల్ పీజీ సీట్లకు అనుమతి

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నాలుగు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా పలు పీజీ కోర్సుల ప్రారంభానికి జాతీయ వైద్య మండలి అనుమతులు మంజూరు చేసింది. ఈమేరకు శుక్రవారం లెటర్ ఆఫ్ పర్మిషన్‌ను ఆయా కాలేజీల ప్రిన్సిపాళ్లకు పంపింది. గాంధీ వైద్య కళాశాలలో జీరియాట్రిక్స్ పీజీ కోర్సును మంజూరు చేయగా 4 సీట్లతో ఈ కోర్సు ప్రారంభంకానుంది. బీఎస్ గంగాధర్ నేతృత్వంలోని ఎన్ఎంసీ అప్పీల్ కమిటీ గత నెలలో గాంధీ కాలేజీని పరిశీలించిన అనంతరం ఈ సీట్లను మంజూరు చేసింది. ఇక సిద్దిపేట మెడికల్ కాలేజీకి డెర్మటాలజీ విభాగంలో 3, సూర్యాపేటకు 3 ఈఎన్‌టీ, 4 గైనకాలజీ, నిజామాబాద్‌కు 4 రేడియాలజీ పీజీ సీట్లు మంజూరయ్యాయి.

తెలంగాణపై కేంద్రం పక్షపాతం!

» రూపాయి తీసుకుని పావలానూ ఇవ్వట్లేదు

» ఇద్దరు కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నారు?

» 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలకు అడిగే దమ్ము లేదా?: దుద్దిళ్ల



హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): 'తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర పక్షపాతం చూపుతోంది. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా.. ఇక్కడి బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎందుకు మౌనం వహిస్తున్నారు' అని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. హైదరాబాద్‌పై లఘు చర్చలో బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న మూసీ నదీ ప్రాజెక్టుకు కేంద్రం సైతం సహకారం అందించగలదని, దీనిపై రాష్ట్ర సీఎం, మంత్రులు కలిసి ఢిల్లీకి వెళ్లి ప్రధాని, కేంద్ర మంత్రులను కలిసేందుకు సిద్ధమైతే తమ పార్టీ ఎమ్మెల్యేలంతా వస్తామన్నారు. దీనికి శ్రీధర్ బాబు స్పందిస్తూ.. రాష్ట్రం నుంచి కేంద్రం పన్నుల రూపేణా రూపాయి తీసుకుని, తిరిగి మనకు పావలా కూడా ఇవ్వడంలేదని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. ఇక్కడి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులున్నారు. మొత్తం 8మంది ఎంపీలు, 8మంది ఎమ్మెల్యేలున్నారు. తెలంగాణకు ఎందుకు అన్యాయం చేస్తున్నారని అడిగే దమ్ములేదా?' అని ప్రశ్నించారు. దీనిపై సభలోని బీజేపీ ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014 తర్వాత తెలంగాణకు కేంద్రం అందించిన నిధుల లెక్కలు చెప్పేందుకు తాను సిద్ధమని శ్రీధర్ బాబు ప్రకటించారు. 15వ ఆర్థిక సంఘంలోనూ కేంద్రం తెలంగాణకు ఒక్క పైసా కేటాయించలేదని అంతకుముందు జరిగిన చర్చ సందర్భంగా దానం నాగేందర్ కేంద్రం తీరును తప్పుబట్టారు.

జాబ్ క్యాలెండర్ వచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

గ్రూప్-2 పరీక్షలు జరగనున్నాయి. ఇక, ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి నవంబరు, 2025 ఏప్రిల్‌లో టెట్ నోటిఫికేషన్లు వెలువడనున్నాయి. అలాగే, ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడనుంది. ఇక, ఎస్సై, కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ఏప్రిల్‌లో నోటిఫికేషన్లు జారీ చేసి ఆగస్టు నెలలో అర్హత పరీక్షలు నిర్వహించనున్నారు. వీటితోపాటు గ్రూప్-3 సర్వీసులు, వైద్య శాఖ, విద్యుత్, ఇంజనీరింగ్ విభాగాల్లో కొలువుల భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఈ జాబ్ క్యాలెండర్‌లో ఆయా విభాగాల్లో భర్తీ చేయనున్న పోస్టుల సంఖ్యను ప్రకటించలేదు. జాబ్ క్యాలెండర్‌కు చట్టబద్ధత కల్పించాలని భావించినా.. ప్రభుత్వం ప్రకటనకే పరిమితమైంది.

నిరుద్యోగులకిచ్చిన హామీ నెరవేరుస్తాం

నిరుద్యోగులకు ఇచ్చిన హామీల మేరకు ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోటుపాట్లను గుర్తించి, అలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకుని జాబ్ క్యాలెండర్ రూపొందించామని పేర్కొన్నారు. ఈ మేరకు శాసనసభలో మాట్లాడిన మంత్రి భట్టి.. గత ప్రభుత్వ హయాంలో పేపరు లీకేజీలతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురయ్యారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే టీజీపీఎస్సీకి కొత్త చైర్మన్‌ను నియమించడంతోపాటు బోర్డులో సంస్కరణలు అమలు చేశామని చెప్పారు. యూపీఎస్సీ, కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అనుసరిస్తున్న పద్ధతులు, విధానాలను అర్థం చేసుకునేందుకు సీనియర్ ఐఏఎస్‌లతో రెండు కమిటీలను వేసి వారి సూచనలు అమలు చేశామని గుర్తు చేశారు. పాత గ్రూప్-1 రద్దు చేసి 60 పోస్టులు జత చేసి 563 ఖాళీలతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసి ప్రిలిమ్స్ నిర్వహించడమే కాక ఫలితాలు కూడా ప్రకటించామన్నారు. అక్టోబరు-21-27 వరకు మెయిన్స్ కూడా నిర్వహిస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప వ్యవధిలోనే 32,410 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేశామన్నారు. అదనంగా 13,505 ఉద్యోగ ఖాళీల భర్తీకి అనుమతులు కూడా ఇచ్చామన్నారు. 11,062 ఖాళీలతో ఉపాధ్యాయ నియామకాలకు డీఎస్సీ ప్రకటించామని తెలిపారు. 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో 45 పోస్టులను నియమించబోతున్నామని భట్టి తెలిపారు.



సీఎంకు అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యేలు


నోటిఫికేషన్ పేరు	పోస్టు పేరు	నోటిఫికేషన్ జారీ	పరీక్ష	ఏజెన్సీ
గ్రూప్-1 మెయిన్స్	గ్రూప్-1	2024 ఫిబ్రవరి	2024 అక్టోబరు	టీజీపీఎస్సీ
గ్రూప్-3 సర్వీసెస్	గ్రూప్-3	2022 డిసెంబరు	2024 నవంబరు	టీజీపీఎస్సీ
ల్యాబ్ టెక్నీషియన్స్ నర్సింగ్ ఆఫీసర్ ఫార్మసిస్ట్	ల్యాబ్ టెక్నీషియన్స్ నర్సింగ్ ఆఫీసర్ ఫార్మసిస్ట్	2024 సెప్టెంబరు	2024 నవంబరు	ఎంహెచ్ఎస్ఆర్‌బీ
గ్రూపు-2 సర్వీసెస్	గ్రూప్-2	2022 డిసెంబరు	2024 డిసెంబరు	టీజీపీఎస్సీ
ట్రాన్స్‌కోలో ఇంజనీర్లు	ఏ.ఈ.ఈ.	2024 అక్టోబరు	2025 జనవరి	ట్రాన్స్‌కో
గెజిటెడ్ కేటగిరి - ఇంజనీరింగ్ సర్వీసెస్	ఏ.ఈ.ఈ.	2024 అక్టోబరు	2025 జనవరి	టీజీపీఎస్సీ
టెట్	టీచర్	2024 నవంబరు	2025 జనవరి	స్కూల్ ఎడ్యుకేషన్
గ్రూప్-1 ప్రిలిమ్స్	గ్రూప్-1	2024 అక్టోబరు	2025 ఫిబ్రవరి	టీజీపీఎస్సీ
గెజిటెడ్ స్కేల్ సర్వీసెస్	అన్ని విభాగాలు	2025 జనవరి	2025 ఏప్రిల్	టీజీపీఎస్సీ
డీఎస్సీ	టీచర్లు	2025 ఫిబ్రవరి	2025 ఏప్రిల్	స్కూల్ ఎడ్యుకేషన్
ఫారెస్ట్ విభాగం	బీట్ ఆఫీసర్లు	2025 ఫిబ్రవరి	2025 మే	టీజీపీఎస్సీ
టెట్	టీచర్లు	2025 ఏప్రిల్	2025 జూన్	స్కూల్ ఎడ్యుకేషన్
గ్రూపు-1 మెయిన్స్	గ్రూపు-1	--	2025 జులై	టిజిపిఎస్‌సి
పోలీస్	సబ్ ఇన్‌స్పెక్టర్	2025 ఏప్రిల్	2025 ఆగస్టు	టీజీపీఆర్‌బీ
పోలీస్	కానిస్టేబుల్	2025 ఏప్రిల్	2025 ఆగస్టు	టీజీపీఆర్‌బీ

సర్కారు జాబ్ క్యాలెండర్ బోగస్!

రాహుల్‌కు, రేవంత్‌కు అశోక్‌నగర్ వచ్చే దమ్ముందా? శాడిస్ట్ సీఎం.. సభలో బజారుభాష మాట్లాడిస్తున్నరు: కేటీఆర్


» గన్‌పార్క్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మభ్యపెడుతోందని.. నిరుద్యోగులకు భయపడి, నాలుగు కాగితాల మీద ఏది పడితే అది రాసుకొచ్చి జాబ్ క్యాలెండర్ అని ప్రకటించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 'ప్రభుత్వం ప్రటించిన జాబ్ క్యాలెండర్ బోగస్' అంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కేటీఆర్ ఆధ్వర్యంలో శుక్రవారం గన్‌పార్కు వద్ద నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జాబ్ క్యాలెండర్‌లో పోస్టుల సంఖ్య పెట్టలేదని.. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని అడిగితే రెండు నిమిషాలు కూడా టైమ్ ఇవ్వలేదని కేటీఆర్ మండిపడ్డారు. "ఈ సమయంలో రాహుల్, రేవంత్ అశోక్‌నగర్‌కు రాగలరా? వచ్చే దమ్ముందా?" అని సవాల్ విసిరారు. వారిద్దరూ అశోక్‌నగర్‌కు వస్తే యువత తన్ని తరిమేందుకు సిద్ధంగా ఉందన్నారు. "ఈ శాడిస్ట్ ముఖ్యమంత్రి అందరినీ ఉసిగొలుపుతూ బజారు భాష మాట్లాడిస్తూ పైశాచికానందం పొందుతున్నారు. ఇంత దిగజారుడు, దివాలాకోరు సీఎంను ఎప్పుడూ చూడలేద"అని అన్నారు. తెలంగాణ యువత తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఇంత బజారు భాషలో తిట్టిస్తారా? అని ఆవేదన వెలిబుచ్చారు. అనర్హత వేటు ఎదుర్కొంటున్న వ్యక్తికి మైక్ ఇచ్చి మరీ తిట్టించారని ధ్వజమెత్తారు. తెలంగాణ శాసనసభ దుశ్శాసన సభగా మారిందని, ఇందిరమ్మ రాజ్యం అంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల గౌరవానికి భంగం కలిగిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. సభా నాయకుడే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తిట్టించే ప్రయత్నం చేస్తున్నారని.. దానం నాగేందర్ మాట్లాడిన భాష రౌడీషీటర్ మాట్లాడే భాషలా ఉందని దుయ్యబట్టారు. "గురువారం అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలను అవమానించారు. శుక్రవారం దానం నాగేందర్ వ్యాఖ్యలు.. కన్నతల్లులను అవమానపరిచే విధంగా ఉన్నాయి. మాతృత్వం విలువ తెలియని వారే ఇలా మాట్లాడుతారు" అని మండిపడ్డారు. ఆయన సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బజారు భాష మాట్లాడిన ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన అక్బరుద్దీన్ ఓవైసీకి ఆయన ధన్యవాదాలు. తెలిపారు. "హైదరాబాద్ ఏమైనా దానం నాగేందర్ జాగీరా.. అసెంబ్లీలోనే ఇలా మాట్లాడితే.. ఇక్కడికి పెట్టుబడులు ఎలా వస్తాయ"ని ప్రశ్నించిన హరీశ్.. శాసనసభ చరిత్రలోనే ఇది చీకటిరోజని పేర్కొన్నారు.



గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

నిరసనలో.. ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సబిత, కోవ లక్ష్మితోపాటు పలువురు ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. పోలీసులు వారందరినీ అరెస్టు చేసి తెలంగాణ భవన్‌కు తరలించారు. కాగా.. తెలంగాణభవన్‌లో నిరుద్యోగులతో కలిసి మీడియాతో మాట్లాడిన హరీశ్.. 'అధికారంలోకి వచ్చిన 8 నెలల్లో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ అయినా ఇచ్చావా రేవంత్? తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన మాట ఏంచేశావ్?' అని నిలదీశారు. జాబ్‌క్యాలెండర్‌లో పేరు, సంతకం లేవని.. ఓ చిత్తు కాగితంలా దాన్ని ప్రకటించారని మండిపడ్డారు.



వీడియోలు మార్ఫింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు

» దుర్మార్గపు చర్య.. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మంత్రి సీతక్కపై శాసనసభ ప్రాంగణం, హాలులో వీడియోలు తీసి, వాటిని మార్ఫింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. వీడియోలు మార్ఫింగ్ చేయడం ఎంతో దుర్మార్గమైన, సిగ్గులేని చర్య అని అన్నారు. శుక్రవారం శాసనసభలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ అంశాన్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. సభా కార్యకలాపాలను అవమానపరిచే విధంగా వీడియోలు పెట్టినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దానిపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పందిస్తూ... వీడియోలు మార్ఫింగ్ చేసి, శాసన సభ ప్రతిష్ఠను దెబ్బతీసిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాగా, మంత్రి సీతక్కకు సంబంధించిన వీడియోను మార్ఫింగ్ చేసి, సౌండ్ మార్చి ఎక్స్ ఖాతాలో సర్క్యులేట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు వెంకట్ నాయక్ సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితులపై ఐటీఏ 2000, 200, 79, 33,(4), 353(1) సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

శాసనమండలి నిరవధిక వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): శాసనమండలి అయిదు బిల్లులను ఆమోదించిన అనంతరం శుక్రవారం నిరవధికంగా వాయిదా పడింది. జూలై 24న ప్రారంభమైన తెలంగాణ శాసన మండలి బడ్జెట్ సమావేశాలు ఆరు రోజుల పాటు కొనసాగాయి. మొత్తం 20 గంటల పాటు జరిగిన సమావేశాల్లో సభ్యులు 45 ప్రసంగాలు చేశారు. ప్రత్యేక ప్రస్తావన సందర్భంగా విపక్ష, అధికార పక్ష సభ్యుల మధ్య వాడివేడిగా చర్చలు జరిగాయి.

గల్ఫ్ బోర్డును ఏర్పాటు చేయండి

» సీఎంకు గల్ఫ్ కార్మిక సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తి

ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి: గల్ఫ్, తదితర దేశాల్లోని వలస కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ బోర్డును ఏర్పాటు చేయాలని, రూ.500 కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని గల్ఫ్ కార్మిక సంఘాల ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపునకు జీవో విడుదల చేయాలని, ఎన్నారై పాలసీని తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వారు అసెంబ్లీలోని సీఎం చాంబర్లో రేవంత్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సీఎంను కలిసిన వారిలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పీసీసీ ఎన్నారై విభాగం అధ్యక్షుడు, మాజీ రాయబారి డాక్టర్ వినోద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్‌పై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రెండు అంశాలను ప్రస్తావిస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు శుక్రవారం స్పీకర్ చాంబర్‌లో కలిసి ఫిర్యాదు చేశారు. "2017లో జరిగిన ఒక ఒప్పంద పత్రాన్ని తీసుకొచ్చి సీఎం రేవంత్‌రెడ్డి అందులోని కొన్ని పదాలను మాత్రమే చదివి మరికొన్ని పదాలను ఉద్దేశపూర్వకంగా వదిలేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేశారు. సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. అలాగే సభలో మహిళా ఎమ్మెల్యేలను కించపరిచేలా మాట్లాడారు. ఈ రెండు అంశాలపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చాం" అని హరీశ్‌రావు తెలిపారు.

ఆ ఎమ్మెల్సీలపై అనర్హత వేటేయండి: బీఆర్ఎస్

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేయాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పిటిషన్ సమర్పించారు. శుక్రవారం మండలి చైర్మన్‌ను ఆయన చాంబర్‌లో కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు.. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్సీలు టి.భాను ప్రసాద్, ఎం.ఎస్.ప్రభాకర్‌రావు, దండె విఠల్, యెగ్గె మల్లేశంను అనర్హులుగా నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు.

సభకు కేసీఆర్ వస్తేనే కిక్కు: రాజగోపాల్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శాసనసభకు వస్తేనే తమకు కిక్కు ఉంటదని, ఆయన రాకుంటే మజా ఉండదని కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యుత్తు రంగం మొదలుకుని అన్ని నిర్ణయాలూ కేసీఆరే చేశారని, శాసనసభకు వచ్చినట్లయితే.. ఆయన తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు ఆయనే సమాధానం చెప్పాల్సి వస్తుందన్నారు. శుక్రవారం అసెంబ్లీ లాబీల్లో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ.. కేసీఆర్ సభకు రాకుండా తన పార్టీ ఎమ్మెల్యేలను అనాథలుగా వదిలేశారని వ్యాఖ్యానించారు.

సమాచారం అందించేలా ఆదేశించండి

» సీఎంను కోరిన బీసీ కమిషన్ చైర్మన్

బీసీ కమిషన్ కోరిన సమాచారాన్ని వెంటనే అందించి, సహకరించేలా ఆయా ప్రభుత్వ విభాగాలకు ఆదేశాలు జారీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన అసెంబ్లీలో సీఎంను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ స్థిరీకరణపై జరుపుతున్న కసరత్తు గురించి సీఎంకు వివరించినట్లు ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.

బయటికిరా.. తోలు తీస్తా

» బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి దానం వ్యాఖ్యలు

» బయటెందుకు ఇక్కడే చూసుకుందాం.. రా: కౌశిక్ రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): చివరిరోజైన శుక్రవారం శాసనసభలో తీవ్ర దుమారం చెలరేగింది. జాబ్ క్యాలెండర్‌పై ఉప ముఖ్యమంత్రి భట్టి ప్రకటన అనంతరం.. జాబ్ క్యాలెండర్‌పై మాట్లాడే అవకాశం ఇవ్వాలంటూ సభాపతిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ కోరగా తిరస్కరించారు. దీనిపై కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అరుస్తూ సభను అడ్డుకునేందుకు యత్నించారు. ప్రకటనపై చర్చ ఉండదంటూ శాసనసభ నియమావళిని భట్టి చదివి వినిపించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభాపతి పోడియం వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. అప్పటికే భట్టి, శాసనమండలికి వెళ్లారు. డిప్యూటీ సీఎం వచ్చాక మాట్లాడే అవకాశం ఇస్తానని సభాపతి అనేకసార్లు పేర్కొన్నా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాంతించలేదు. దాదాపు 20 నిమిషాలు పాటు పోడియం వద్దే నిలిచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసన సాగుతుండగానే హైదరాబాద్ మెట్రో సిటీపై లఘు చర్చ మొదలైంది. ఇటీవలే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రసంగిస్తున్నారు. ఆయన తన ప్రసంగం కొనసాగిస్తుండగా.. కౌశిక్ రెడ్డి ప్రచురించడానికి వీల్లేని ఓ పదం ఉపయోగించారు. దీనిపై దానం నాగేందర్.. "తోలు తీస్తా.. ఏమనుకుంటున్నార్రా మీరు?" అని హెచ్చరించారు. "బయటకు రారా.. చూసుకుందాం.. బయట తిరగనియ్యకుండా చేస్తా" అంటూ దానం కూడా ప్రచురించడానికి వీల్లేని పదం వాడారు. దీనిపై కౌశిక్ రెడ్డి.. "బయటెందుకు.. ఇక్కడే చూసుకుందాం" అంటూ మరింత రెచ్చగొట్టారు. దానం నాగేందర్ మరింత ఆగ్రహంతో తన స్థానం నుంచి కౌశిక్ రెడ్డివైపు కదిలారు. స్పీకర్ పోడియం నుంచి కౌశిక్ రెడ్డి సైతం ఆయనవైపు వచ్చారు. ఫలితంగా సభలో ఒక్కసారి గందరగోళం నెలకొంది. దానం నాగేందర్‌కు మద్దతుగా 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పక్కకు చేరారు. సభ ఒక్కసారిగా అదుపు తప్పడంతో 25 మంది మార్షల్స్‌ను లోనికి పిలిపించారు. దానం నాగేందర్ భాషపై కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఇతర సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సభనుంచి వాకౌట్ చేశారు. అనంతరం సభలో దానం ప్రసంగం కొనసాగిస్తుండగా.. అప్పుడే సభలోకి హాజరైన మజ్లిస్ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడారు. సభా మర్యాదను కాపాడాల్సిన సభ్యులు ఇలాంటి పదజాలం వాడటం సరికాదంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సభకు క్షమాపణ చెప్పాలని కోరారు. దీనికి దానం స్పందిస్తూ.. ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాయని, సభా మర్యాద గురించి తనకు తెలుసని, అయినా తన మాటలు ఎవరికైనా బాధకలిగిస్తే క్షమాపణ కోరుతున్నానని అన్నారు.

రేవంత్‌ను మించి...

శాసనసభలో 5.45 గంటలు మాట్లాడిన అక్బరుద్దీన్

ప్రధాన ప్రతిపక్ష నేత స్పీచ్.. నిల్



హైదరాబాద్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): శాసనసభ సమావేశాలు వాడీవేడిగా సాగాయి. అధికార, ప్రతిపక్షాలు నువ్వా నేనా అన్నట్టు సభలో తలపడ్డాయి. జూలై 23న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం వరకు రెండ్రోజుల విరామ దినాలతో కలిపి తొమ్మిది రోజుల పాటు సాగాయి. ఈ తొమ్మిది రోజుల్లో మొత్తం 65.33 గంటల పాటు సభ కార్యకలాపాలు నడిచాయి. శాసనసభ బిజినెస్ రూల్ 13 ప్రకారం శాసనసభ సాధారణ సమయం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 2 గంటల వరకు ఉంటుంది. ఈ లెక్కన సభ జరిగిన సమయాన్ని లెక్కిస్తే 16 రోజుల పాటు సమావేశాలు జరిగాయి. ఈ మేరకు అసెంబ్లీ కార్యాలయం శుక్రవారం సాయంత్రం ఓ బులెటిన్ విడుదల చేసింది. బులెటిన్ ప్రకారం.. ఈ సమావేశాల్లో ఎంఐఎం శాసనసభ పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ అందరి కంటే అత్యధికంగా 5.41 గంటల పాటు సభలో మాట్లాడారు. సభానాయకుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 4.54 గంటలు పాటు ప్రసంగించారు. మొత్తం 9 రోజుల పాటు జరిగిన సమావేశాల్లో ఒకే రోజు సభకు వచ్చిన ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్.. అసలు మైకే ముట్టుకోలేదు. సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు 2.35 గంటలు, బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి 1.26 గంటల పాటు మాట్లాడారు. ప్రధాన ప్రతిపక్షం నుంచి అత్యధికంగా కేటీఆర్ 2.56 గంటల పాటు మాట్లాడగా, హరీశ్ రావు 2.16 గంటలు ప్రసంగించారు. మాజీ మంత్రి జగదీ‌శ్‌రెడ్డి 1.10 గంటలు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి 1.7 గంటల పాటు మాట్లాడారు.

కేసీఆర్ ఇలా వచ్చి అలా వెళ్లారు: దుద్దిళ్ల

శాసనసభకు తొలిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకూ పద్దులపై మాట్లాడే అవకాశం ఇచ్చామని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. సభ వాయిదా అనంతరం సీఎల్పీ మీడియాహాల్లో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారి పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని, మొత్తం 38 శాఖల డిమాండ్లను అసెంబ్లీ ఆమోదించిందని చెప్పారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఒకే రోజు 17 గంటలకు పైగా అసెంబ్లీలో చర్చను నిర్వహించామని, అందులో 24 మంది ఎమ్మెల్యేలు పాల్గొన్నారని అన్నారు. ఐదు ప్రభుత్వ బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపిందని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని వెల్లడించారు. ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి ఇలా వచ్చి అలా వెళ్లిపోయారన్నారు. కేంద్ర బడ్జెట్, ఎస్సీ వర్గీకరణపై ఆయన తన వాణి వినిపిస్తారని ఆశించానని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇవ్వడంలో ప్రతిపక్షం విఫలమైందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు క్రియాశీలకంగా చర్చల్లో పాల్గొన్నారన్నారు. అసెంబ్లీలో ఆమోదించడం ద్వారా జాబ్ క్యాలెండర్ కు చట్టబద్ధత కల్పించామని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

త్వరలో తెలంగాణ క్రీడా పాలసీ

బేగరి కంచలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం.. బీసీసీఐతో సంప్రదింపులు జరుపుతున్నాం

» బాక్సర్ నిఖత్ జరీన్, క్రికెటర్ సిరాజ్‌కు.. చట్టాన్ని సవరించి డీఎస్పీ ఉద్యోగాలు

» శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రత్యేక క్రీడా పాలసీని తీసుకొస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దీనిని ప్రవేశపెడతామన్నారు. ఇందుకోసం హరియాణా, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న పాలసీలను అధ్యయనం చేసి, తుదిరూపు ఇస్తామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో క్రీడా రంగాలకు ప్రాధాన్యం ఉండేదని, కామన్వెల్త్, ఏషియన్ గేమ్స్ వంటివి జరిగాయని, ప్రస్తుతం ఆ స్టేడియాల్లో పెళ్లిళ్లు, పేరంటాలు, రాజకీయ సభలు జరుగుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. క్రీడలకు ప్రాధాన్యం పెంచడానికి వీలుగా ఈ ఏడాది బడ్జెట్‌లో అత్యధికంగా రూ.361 కోట్లు కేటాయించామని వెల్లడించారు. శుక్రవారం శాసనసభలో తెలంగాణ పబ్లిక్ సర్వీసుల నియామకం, క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరు, వేతన స్వరూపమును క్రమబద్ధం చేయు సవరణ బిల్లు-2024ను ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ప్రవేశపెట్టారు. స్పోర్ట్స్ కోటాలో నేరుగా నియమించే నిబంధన నుంచి సవరణ కోసం బిల్లును ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. అంతర్జాతీయ బాక్సర్ నిఖత్ జరీన్, ఇంటర్ పాపైన క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు డీఎస్పీగా ఉద్యోగం ఇవ్వడానికి వీలుగా చట్టాన్ని సవరిస్తున్నట్లు తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే కూడా ఉన్నత ఉద్యోగం వస్తుందని, కుటుంబ గౌరవం పెరుగుతుందని అన్నారు. క్రీడల పట్ల ప్రభుత్వం అనుకూలంగా ఉందనే సంకేతాలు ఇచ్చేందుకే నిఖత్ జరీన్, సిరాజ్‌లకు గ్రూప్-1 ఉద్యోగాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇళ్లు కట్టుకోవడానికి వారిద్దరికీ 600 గజాల స్థలంతోపాటు ఉద్యోగమూ ఇస్తున్నామని తెలిపారు. క్రీడలకు హరియాణా రాష్ట్రం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, ఆ రాష్ట్రంతోపాటు పంజాబ్‌లోనూ అధ్యయనం చేసి రాష్ట్రంలో క్రీడా పాలసీకి తుదిరూపు ఇస్తామని వెల్లడించారు.

మండల కేంద్రాల్లోనూ స్టేడియాలు



రాష్ట్రంలో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బేగరి కంచలో దీనిని ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. స్టేడియం నిర్మాణానికి అవకాశాలను పరిశీలించాల్సిందిగా బీసీసీఐతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏసీ)ను కూడా అక్కడికే తరలిస్తున్నామని పేర్కొన్నారు. మండల కేంద్రాల్లోనూ స్టేడియాలు నిర్మించే ఆలోచన ఉందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడల్లో ఆసక్తిని పెంచుతామని, ప్రపంచంలో ఏ క్రీడలు జరిగినా.. అందులో రాణించే వారిలో విధిగా తెలంగాణవారు ఉండేలా చూడటమే తమ లక్ష్యమని అన్నారు. కాగా, ఈ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతిస్తున్నట్లు ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను కూడా ఫాస్ట్‌బౌలర్‌నని, రంజీలో ఆడుతున్న సమయంలో తనకంటే మెరుగైన బౌలింగ్ వేయడం ద్వారా సిరాజ్ ముందుకెళ్లాడని అన్నారు. సిరాజ్, నిఖత్ జరీన్ లాగే క్రికెటర్లు ప్రజ్ఞాన్ ఓజా, అంబటి రాయుడు, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి గుత్తా జ్వాలకు కూడా గ్రూప్-1 ఉద్యోగం, 600 గజాల స్థలం ఇవ్వాలని కోరారు. బీజేపీ తరఫున ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు మద్దతు ప్రకటిస్తూ ప్రతి మండల కేంద్రంలోనూ మినీ స్టేడియం నిర్మించాలని, క్రీడలకు సానుకూల వాతావరణం ఏర్పడేలా చూడాలని కోరారు. కాగా.. సిరాజ్, నిఖత్ జరీన్‌తో పాటు జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్‌లో రాణించిన నవీన్‌కుమార్‌ను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని మజ్లిస్ ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కోరారు. క్రీడలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడా పోటీలు

రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు గతంలో మాదిరిగా మళ్లీ క్రీడా పోటీలు నిర్వహిద్దామని సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో ప్రతిపాదించారు. క్రీడా పోటీలు, కళా ప్రదర్శనల నిర్వహణ కోసం అఖిలపక్ష కమిటీని వేయాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను కోరారు. కాగా, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడానికి ప్రభుత్వానికి అభ్యంతరాలేవీ లేవని సీఎం రేవంత్ అన్నారు. తెలుగు వర్సిటీకి ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని కోరుతూ సురవరం సుధాకర్‌రెడ్డి లేఖ రాశారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గుర్తు చేశారు. దీంతో పాటు తమిళనాడులో హోంగార్డులు, కానిస్టేబుళ్లు విధి నిర్వహణలో ఉన్న సమయంలో కూర్చోవడానికి వీలు కల్పిస్తూ చట్టం చేశారని, అదే విధానం తెలంగాణలో కూడా అమలు చేయాలని సురవరం సీఎంకు రాసిన లేఖను కూనంనేని ప్రస్తావించారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడంపై శాసనసభలో అన్ని పార్టీలు అభిప్రాయం తెలిపితే ప్రభుత్వానికి అభ్యంతరాల్లేవన్నారు. హోంగార్డులకు సంబంధించి తమిళనాడులో అధ్యయనం చేసి, తెలంగాణలోనూ ఆ విధానాన్ని అమలు చేయడంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. కాగా, తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టే విషయంలో ప్రభుత్వ ప్రతిపాదనను తాము సమర్థిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు.

గోషామహల్‌లో ఉస్మా'నయా' ఆస్పత్రి

» అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా ఆస్పత్రిపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్పత్రి కోసం కొత్త భవనాన్ని గోషామహల్ పోలీస్ క్వార్టర్స్ స్థలంలో, 30 ఎకరాల వైశాల్యంలో నిర్మిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం శాసనసభలో ప్రకటించారు. ప్రస్తుతం ఆస్పత్రిని వారసత్వ భవనం(హెరిటేజ్ బిల్డింగ్)గా మార్చుతామన్నారు. సీఎం ప్రకటనపై వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హర్షం వ్యక్తం చేశారు. సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఉస్మానియా భవన నిర్మాణంపై పూర్తిస్థాయి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఉస్మానియా కొత్త భవన నిర్మాణంపై దామోదర కొన్నిరోజులుగా ఉన్నతాధికారులతో వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత భవనాన్ని కూల్చివేసి, కొత్తదాన్ని నిర్మించాలన్న ప్రతిపాదనపై కోర్టులో కేసు ఉన్న నేపథ్యంలో.. అక్కడ కాకుండా మరోచోట ఆస్పత్రిని నిర్మించాలని నిర్ణయించారు. అదే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కాగా, ఆస్పత్రి కోసం ట్విన్ టవర్స్ నిర్మించాలని గతంలో నిర్ణయించినా అది కార్యరూపం దాల్చలేదు. 2015లో నాటి సీఎం కేసీఆర్ ఉస్మానియా ఆస్పత్రిని సందర్శించారు. సుమారు 26 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పాత ఉస్మానియా భవనాన్ని కూల్చి కొత్త ఆస్పత్రిని నిర్మిస్తామని ప్రకటించారు. అయితే వారసత్వ భవనాల కూల్చివేత ప్రకటనపై కొందరు చరిత్రకారులు కోర్టుకు వెళ్లారు. దీంతో కోర్టు స్టే ఇచ్చింది. హైదరాబాద్‌లోని అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో ఉన్న ఈ ఆస్పత్రిని 1919లో చివరి నిజాం ప్రభువైన మీర్ ఉస్మాన్ అలీఖాన్ నిర్మించారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వ నిర్ణయంపై తెలంగాణ ప్రభుత్వ బోధనా వైద్యుల సంఘం(టీటీజీడీఏ), తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం(టీజీజీడీఏ) హర్షం వ్యక్తం చేశాయి. వీలైనంత త్వరగా ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేయాలని సర్కారును కోరాయి. కాగా, ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవనాన్ని గోషామహల్‌లో నిర్మిస్తారని 'ఆంధ్రజ్యోతి' ముందే చెప్పడం విశేషం.

సోమేశ్‌కుమార్ మాట విని మునిగిన కేసీఆర్: కూనంనేని

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ధరణి పోర్టల్ ఏర్పాటుతో రాష్ట్రంలో అల్లకల్లోలం చెలరేగిందని, గత ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి సలహాలు తీసుకున్నా.. కేవలం సోమేశ్‌కుమార్ మాట వినటంతో నిండా మునిగి చివరకు అధికారం కోల్పోయారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. అసెంబ్లీలో శుక్రవారం ధరణిపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న ఐటీ కంపెనీని రద్దు చేయాలని, సాదాబైనామా దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ధరణితో లాభపడిన గులాబీ నేతలెవరు?: ఏలేటి

ధరణితో లాభపడిన గులాబీ నేతలెవరో కాంగ్రెస్ ప్రభుత్వం బయటపెట్టాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. భూములు కబ్జా చేసిన వారి జాబితా బయటపెట్టకుండా కాకిలెక్కలు చెబుతున్నారన్నారు. అసైన్డ్ భూములు 24 లక్షల ఎకరాల నుంచి 5 లక్షలకు ఎలా తగ్గాయని ప్రశ్నించారు. ధరణితో కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకున్నదని ఆరోపించారు.

కాంగ్రెస్ గెలిచిందీ ధరణి వల్లనే: అక్బర్

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోవటం, కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి 'ధరణి' పోర్టలే కారణమని ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. ధరణి అమలులోకి రాగానే బినామీ పేర్లతో భూములు కాజేశారని అన్నారు. తనకు ఒకరోజు సమయం ఇస్తే వారి వివరాలన్నీ బయటపెడతానని చెప్పారు. రాష్ట్రంలో వక్ఫ్‌బోర్డు భూములు వేలాది ఎకరాలు కబ్జాకు గురయ్యాయని ఆరోపించారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

'ధరణి' పేర ఓ పెద్దమనిషి దగాచేశారు!

అదో మాయదారి పోర్టల్.. ఇద్దరు రూపొందించారు.. 3 తలలతో మొదలై.. 33 తలలుగా అవతారమెత్తింది

» 'ధరణి' స్థానంలో రైతు నేస్తంగా ఉండేలా వ్యవస్థ: పొంగులేటి



హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో 'ధరణి' పేర ఓ పెద్దమనిషి ప్రజలను దగా చేశారని, ఆ పోర్టల్ రైతుల పాలిట శాపంగా, భూతంగా మారిందని పరోక్షంగా మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ఇద్దరు వ్యక్తులు గదిలో కూర్చుని విప్లవాత్మక మార్పు అంటూ మోసపూరితంగా ధరణి పోర్టల్ తెచ్చారని, అప్పట్లో ఆ పోర్టల్ ధృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకున్నదని పేర్కొన్నారు. ఒకప్పుడు భూమికి సంబంధించి రైతుకు ఏ కష్టం వచ్చినా రెవెన్యూ కార్యాలయాల్లో పరిష్కారం దొరికేదని.. ధరణి వచ్చాక రైతులు కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి వచ్చిందని.. కొందరు ఆత్మహత్యలూ చేసుకున్నారని, ధరణి ఓ మాయదారి పోర్టల్ అని అన్నారు. ధరణి పేరుతో మాయమైన భూములన్నింటినీ బయటకు తీస్తామని, పేదవారి దగ్గర గత ప్రభుత్వం లాక్కున్న ఆస్తులన్నింటినీ తిరిగి మళ్లీ పేదవారికి అందిస్తామని చెప్పారు. సమస్యల కారణంగా రైతులు కన్నీరు పెట్టుకోవడంతోనే మీరు అక్కడ కూర్చోవాల్సి వచ్చింది అని బీఆర్ఎస్ సభ్యులను ఉద్దేశించి అన్నారు. తెలంగాణలో 'భూ హక్కులు - భూసంస్కరణలు' అనే అంశంపై శుక్రవారం శాసనసభలో లఘు చర్చను చేపట్టగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. "రాష్ట్రాన్ని ఉద్ధరిస్తున్నట్లు, ఈ దేశానికి అదేదో ఆదర్శమైనట్లు అప్పటి ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రంలోని 10,954 రెవెన్యూ గ్రామాల్లో సమస్య లేని గ్రామం అంటూ లేదు. ప్రతి గ్రామంలోనూ భూ సమస్యలు పుట్టుకొచ్చాయి. ప్రజల మధ్య, కుటుంబాల్లో ధరణి రూపంలో చిచ్చుపెట్టిన దొరలు.. రూ.వేల కోట్లు దోచుకుని, తమ గడీలను ధన రాశులతో నింపుకొన్నారు. ఫలితంగా వారికి రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఉసురు తగిలింది. ఇప్పుడా ఆ దొర.. తన గడీలోనే బందీ అయ్యారు. ప్రజలకు తన మొహాన్ని చూపలేక దాక్కున్నారు" అని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆ పెద్ద మనిషి చేసిన పాప ఫలితమే రైతులకీ దుస్థితి అని పేర్కొన్నారు. ధరణి వల్ల ఏర్పడిన భూసమస్య పరిష్కారానికి బక్క చిక్కిన రైతులు అధికారుల చుట్టూ, కోర్టుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగారని పేర్కొన్నారు. ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా చట్టాలు తేవాలేగానీ.. కుట్ర పూరితంగా, మోసపూరితంగా ఉండకూడదన్నారు. భూ రికార్డుల ప్రక్షాళన సమయంలో సుమారు 18 లక్షల ఎకరాలను చిన్న చిన్న కారణాలతో రికార్డులకు ఎక్కించకుండా పక్కన పెట్టారని తెలిపారు. ధరణి వల్ల దాదాపు 30 లక్షల మంది రైతులు బాధితులుగా మారారన్నారు. ధరణి సమస్యల పరిష్కారానికి 20 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. అందుకే సమస్యలను పరిష్కరించి, రైతుల కళ్లలో ఆనందాన్ని చూడాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ఈ విషయమై విస్తృత కసరత్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ధరణి స్థానంలో కొత్త వ్యవస్థను తేబోతున్నామని, అది పూర్తిగా రైతు నేస్తంగా ఉండబోతున్నదని తెలిపారు. పూర్తిగా రైతు విశ్వాసాన్ని చూరగొనే క్రమంలో అందరి సలహాలనూ వింటామని, బీఆర్ఎస్ పార్టీ మంచి సలహాలిచ్చినా స్వీకరిస్తామని అన్నారు. గడీలు దాటని దొరవారు చెప్పినా వింటామని కేసీఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రజల ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున.. దేశంలోనే ఒక గొప్ప, ఆదర్శవంతమైన రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నామని తెలిపారు. విస్తృత ప్రజాభిప్రాయం, అసెంబ్లీలో చర్చ తర్వాత ఈ కొత్త చట్టాన్ని తీసుకొస్తామన్నారు.

పైలెట్ ప్రాజెక్టుగా యాచారం.. సాగర్‌లోని ఓ మండలంలో

ధరణిలో లోపాలను పరిష్కరించేందుకు పైలట్ ప్రాజెక్టును రంగారెడ్డి జిల్లాలోని యాచారం మండలంలోని 10గ్రామాలు, నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని ఒక మండలంలో అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. అక్కడి లోపాలన్నింటినీ సర్వే చేసి, అనంతరం పరిష్కరిస్తామని, 10-15రోజుల్లో ఈ రెండు మండలాల రిపోర్టులు వస్తాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వచ్చిన దరఖాస్తుల్లో ఏమైనా తిరస్కరించాల్సి వస్తే అందుకు గల కారణాలను దరఖాస్తుదారునికి వివరిస్తున్నామని స్పష్టంచేశారు. కాగా ఆనాడు రావణాసురుడు పది తలలతో అవతారం ఎత్తితే గత ప్రభుత్వం తెచ్చిన ధరణి మూడు తలలతో మొదలయి, ముప్పై మూడు తలలుగా అవతారం ఎత్తిందని ఆయన విమర్శించారు.

భూ రికార్డులపై 'కొత్త ఆర్వోఆర్'

(మొదటిపేజీ తరువాయి)



బిల్లును శుక్రవారం మంత్రి పొంగులేటి సభ ముందుంచారు. ప్రజలందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని.. వారిచ్చిన సూచనలు, సలహాల మేరకు కొత్త ఆర్వోఆర్ బిల్లుకు తుదిరూపమిచ్చి సభలో ప్రవేశపెట్టనున్నారు. ధరణిలో పరిష్కారం దొరకని సమస్యలను పరిష్కారించడంతో పాటు భవిష్యత్తులోనూ రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్పులు చేర్పులు చేసేందుకు వీలుగా ఈ కొత్త సమగ్ర ఆర్వోఆర్-2024 ముసాయిదాకు రూపకల్పన చేసింది. ఈ ముసాయిదా బిల్లుపై ప్రభుత్వం విస్తృత ప్రజాభిప్రాయాన్ని సేకరించనుంది. ఇందుకుగాను సీసీఎల్ఏ ఈ నెల 23 వరకు గడువు విధించింది. ప్రజలు తమ అభిప్రాయాలను ఈ మెయిల్, లేదా పోస్టు ద్వారా తెలియజేసేందుకు అవకాశం కల్పించింది. మెయిల్ ద్వారా అయితే ror2024rev@telangana.gov.in ద్వారా తెలియజేయాలి. లేఖ ద్వారానైతే ల్యాండ్ లీగల్ సెల్, సీసీఎల్ఏ కార్యాలయం, నాంపల్లి, స్టేషన్ రోడ్, అన్నపూర్ణ హోటల్ ఎదురుగా, ఆబిడ్స్, హైదరాబాద్ 500001 చిరునామాకు పంపాల్సి ఉంటుందని పేర్కొంది. ముసాయిదా బిల్లుపై సూచనలు, సలహాలు స్వీకరించిన తర్వాత.. బిల్లుకు తుదిరూపమిచ్చి.. సర్కారు సభలో ప్రవేశపెట్టనుంది. కాగా కొత్త ఆర్వోఆర్ ముసాయిదా బిల్లులో ధరణిలో పరిష్కారానికి వీల్లేకుండా పోయిన సమస్యలన్నీ పరిష్కారానికి ప్రతిపాదనలు పెట్టారు. ఈ మేరకు మొత్తంగా 20 సెక్షన్ల కింద వివిధ రకాల భూ సమస్యలను పరిష్కరించుకొనే వెసులు బాట కల్పించారు. వ్యవసాయ భూముల మ్యుటేషన్‌కు సంబంధించిన సమస్యలన్నీ తహసీల్దార్, ఆర్డీవో స్థాయిలోనే పూర్తవుతాయి. గత ఆర్వోఆర్‌లను సవరించుకోవచ్చు. రికార్డుల్లో లేని భూమును రికార్డుల్లోకి ఎక్కించుకోవచ్చు. నమోదులో జరిగిన పొరపాట్లపై అప్పీలుకు వెళ్లే వెసులుబాటు కల్పించారు. సర్వే అనంతరం పర్మినెంట్ భూధార్ నంబరు కేటాయించనున్నారు.

ఆర్వోఆర్-2024 ముసాయిదలో ప్రధాన అంశాలు

సెక్షన్-5 కింద మ్యుటేషన్ పరమైన సమస్యలను పరిష్కరిస్తారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ ద్వారా వచ్చిన భూమి పత్రాలను పరిశీలించి నోటీసులు ఇస్తారు. ఆపై విచారణ చేసి మ్యుటేషన్ చేసే అధికారం తహసీల్దార్లకు కల్పిస్తారు. సెక్షన్-7 కింద వారసత్వం ద్వారా వచ్చిన భూమి, భాగాల పంపకాల్లో వచ్చిన భూమి, వీలునామా కింద సక్రమించిన భూమిని కూడా తహసీల్దార్లకు మ్యుటేషన్ చేసే అధికారం ఉంటుంది. సెక్షన్-8 కింద.. ప్రభుత్వం నిర్వహించిన వేలం పాటలో కొనుగోలు చేసిన భూమి, సాదాబైనామా కింద వచ్చిన భూమి, కౌలుదారు చట్టం కింద సక్రమించిన భూమి, ఇనాం ద్వారా వచ్చిన భూమి, ఓఆర్సీ ద్వారా వచ్చిన భూమిని మ్యుటేషన్ చేసే అధికారం ఆర్డీవోలకు కట్టబెట్టారు. మ్యుటేషన్ చేసేకంటే ముందు అభ్యంతరాలొస్తే మ్యుటేషన్ నిలిపివేసే అధికారం కూడా తహసీల్దార్లు, ఆర్డీవోలకు కల్పించారు. సెక్షన్-6 కింద సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించనున్నారు. ఇప్పటికే వచ్చిన 9 లక్షల దరఖాస్తులను మాత్రమే పరిష్కరించనున్నారు. వీటి పరిష్కారానికి ముందు విచారణ చేసి, నోటీసులు ఇచ్చి మ్యుటేషన్ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. కొత్త దరఖాస్తులు వస్తే రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ ఫీజులు వసూలు చేసి, సంబంధిత రైతులకు మ్యుటేషన్ చేయనున్నారు. ఇక నమోదులో తప్పులు జరిగితే అప్పీళ్లు చేసేందుకు ప్రస్తుతం ధరణిలో అవకాశం లేదు. కానీ ఈ చట్టం ద్వారా బాధితులు అప్పీలుకు వెళ్లేందుకు వెసులుబాటు కల్పించారు. మొదటి అప్పీలు కింద కలెక్టర్ లేదా అదనపు కలెక్టర్, రెండో అప్పీలు కింద సీసీఎల్ఏకు అధికారం కల్పించారు. వీరు ఇచ్చిన తీర్పులను సమీక్షించే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. రికార్డుల మార్పు కోసం సివిల్ కోర్టుకు వెళ్లనక్కర్లేదు. రెవెన్యూశాఖకు వీటిని సవరించే అధికారం కల్పించారు. యాజమాన్యం హక్కుల కోసం మాత్రమే కోర్టుకు వెళ్లొచ్చని సూచించారు. ఈ ఆర్వోఆర్ ప్రకారం పహాణిలు మళ్లీ నమోదు చేయనున్నారు.

సాగర్‌కు భారీ వరద!

నాగార్జున క్రస్ట్‌గేట్లను తాకిన నీటి మట్టం

శ్రీశైలం నుంచి 5.56 లక్షల ప్రవాహం

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు వరద పోటెత్తుతోంది. శ్రీశైలం నుంచి ఆల్మట్టి దాకా ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చిచేరుతోంది. ప్రధానంగా శ్రీశైలాన్ని నింపి.. నాగార్జునసాగర్ దిశగా కదులుతున్న కృష్ణవేణి ఆ ప్రాజెక్టును కళకళలాడిస్తోంది. వరద క్రస్ట్ గేట్లను తాకింది. మరో మూడు రోజుల్లో ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసే అవకాశం ఉందని సమాచారం ఉంది. అయితే ఏ క్షణమైనా సాగర్ గేట్లు తెరిచే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఇంజనీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్ సూచించారు క్రస్ట్ గేట్లు ఎత్తే సమయంలో మొరాయించకుండా గేట్లకు సర్వీసింగ్, గ్రీసింగ్ పనులు చేశారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు 5.39 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. శ్రీశైలం నుంచి రెండు వైపులా జలవిద్యుదుత్పత్తి కోసం 5.56 లక్షల క్యూసెక్కులను సాగర్‌కు వదులుతున్నారు. ఫలితంగా సాగర్ కూడా వేగంగా నిండుతోంది. సాగర్ పూర్తి స్థాయి సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా... ప్రాజెక్టులోకి 211.10 టీఎంసీల నిల్వ ఉంది. తుంగభద్ర జలాశయానికి 1.90 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా 1.82 లక్షల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. సుంకేసులకు 1.70 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా అంతే ఔట్‌ఫ్లో ఉంది. గోదావరి బేసిన్‌లో ప్రధానంగా సాగునీరు అందించే ప్రధాన ప్రాజెక్టులకు వరద నిరాశజనకంగానే ఉంది. సముద్రంలోకి నీటిని వదిలేసే ప్రాజెక్టులకే భారీగా వరద వస్తోంది. కాగా ములుగు జిల్లా ఏటూరునాగారంలో భారీ వర్షం పడింది. రామన్నగూడెంలో భారీ వేప చెట్టు కూలడంతో రెండు ఇళ్లు నేలమట్టమయ్యాయి.

వర్గీకరణపై బీజేపీ, కాంగ్రెస్ మౌనం!

జాతీయ స్థాయిలో నోరెత్తని 2 పార్టీల నేతలు

రాష్ట్రాల స్థాయిలోనే స్పందించాలని నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): షెడ్యూల్డు కులాలు, షెడ్యూలు తెగల్లోని ఉప కులాలను వర్గీకరించి రిజర్వేషన్ ఫలాలు వారికి అందజేయాలని సుప్రీంకోర్టు గురువారం ఇచ్చిన తీర్పుపై బీజేపీ, కాంగ్రెస్ వర్గాలు వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నాయి. జాతీయ స్థాయిలో ఈ అంశంపై ఈ రెండు పార్టీలు అధికారికంగా స్పందించకపోవడం గమనార్హం. రాష్ట్రాలకే ఉప కులాలను వర్గీకరించి రిజర్వేషన్ ఫలాలను అందజేసే అధికారం కల్పించినందువల్ల జాతీయ స్థాయిలో స్పందించకూడదని, రాష్ట్రాల స్థాయిలోనే సుప్రీం తీర్పుపై స్పందించాలని ఆయా పార్టీలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. అంతే కాక వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును సమర్థిస్తే షెడ్యూల్డు కులాలు, షెడ్యూలు తెగల్లోని ఆధిపత్య వర్గాలు తమను వ్యతిరేకిస్తాయని ఈ పార్టీలు భయపడుతున్నాయి. ముఖ్యంగా బీజేపీ నాయకత్వం సుప్రీం తీర్పుపై అట్టహాసంగా స్పందించకూడదని నిర్ణయించింది. గురువారం తెలంగాణకు చెందిన బీజేపీ నేత ఒక వర్గీకరణపై తొలుత సానుకూలంగా స్పందిస్తూ.. ఇందుకు తమ పార్టీకే ఘనత దక్కుతుందని ప్రకటించారు. ఆయన మాట్లాడుతుండగానే కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫోన్ రావడంతో వర్గీకరణపై పెద్దగా ప్రతిస్పందించకూడదని నిర్ణయించుకున్నారు. 'తెలంగాణలో వర్గీకరణ మన వల్లే జరిగిందని ప్రజలందరికీ తెలుసు. ప్రధానికార్యాలయం నుంచే మొత్తం డాక్యుమెంట్లు సుప్రీంకోర్టుకు వెళ్లాయి. మనం పెద్దగా చెప్పకపోయినా తెలంగాణలో మనకు రాజకీయ ప్రయోజనాలు నెరవేరుతాయి. ఇతర రాష్ట్రాల్లో మనకు నష్టం జరగకుండా ఉండాలంటే ఆచితూచి స్పందించాలి' అని అమిత్‌షా సూచించినట్లు తెలిసింది.

రాజధానిలో.. వరద బావులు

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్.. మరింతగా విస్తరిస్తోందని పేర్కొన్నారు. నగరంలో చెరువులు ఆక్రమణకు గురయ్యాయని, దానిని నియంత్రించే బాధ్యత కూడా హైడ్రా తీసుకోనుందని చెప్పారు. గతంలో గంటకు 2 సెం.మీ వర్షాన్ని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్‌లో డ్రైనేజ్ వ్యవస్థను డిజైన్ చేశారని, అయితే వాతావరణ మార్పులతో కుంభవృష్టి కురుస్తూ వరదలు వస్తున్నాయని అన్నారు. ఇలాంటి సమస్యల శాశ్వత పరిష్కారానికే హైడ్రాను ఏర్పాటుచేస్తున్నామని వెల్లడించారు. ఇకపై నాలాలను ఆక్రమించాలంటే గుండెల్లో గుబులు పుట్టేలా వ్యవస్థను తీసుకొస్తున్నామని చెప్పారు. నగరానికి కాంగ్రెస్ ప్రభుత్వం 1965లో మంజీరా జలాలను తెచ్చిందని, 1982లో సింగూరు జలాలు, 2004లో కృష్ణా ఫేజ్-1, కృష్ణా ఫేజ్-2 ద్వారా తాగునీరు అందించిందని రేవంత్ వివరించారు. 2014లో ఫేజ్ 3లో 90 పనులు కాంగ్రెస్ పూర్తి చేస్తే, 2015లో తామే తెచ్చినట్లు బీఆర్ఎస్ నేతలు చెప్పుకొన్నారని ఎద్దేవా చేశారు. గతంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నగర అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు.

నిందలు వేస్తున్న బీఆర్ఎస్..

హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయంటూ బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. వారి పాలనలో సింగరేణి కాలనీలో గంజాయి మత్తులో ఆడబిడ్డను రేప్ చేస్తే కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని ధ్వజమెత్తారు. దిశ అత్యాచార ఘటనలోనూ బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని పేర్కొన్నారు. మొయినాబాద్ వద్ద టీఆర్ఎస్ నాయకుడు హత్యాచారం చేస్తే ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. వారి హయాంలో ఇంత జరిగితే.. అబద్ధాల ప్రాతిపదికన తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పాన్ డబ్బాలో గంజాయి దొరికే పరిస్థితి ఉండేదని, కానీ.. నేడు దానిని అమ్మాలంటే భయపడే పరిస్థితి తీసుకొచ్చామని అన్నారు. నగర అభివృద్ధిలో భాగంగా 55 కి.మీ మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు చేపట్టనున్నామని సీఎం వెల్లడించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.లక్షన్నర కోట్లకు పెంచారంటూ కేటీఆర్ అనవసరంగా విమర్శిస్తున్నారని, కానీ.. వారి హయాంలో కాళేశ్వరం కడితే కూలిపోయిందని గుర్తు చేశారు. తాము పని మొదలుపెట్టకముందే ఆయన డీపీఆర్ అడుగుతున్నారని, కాంట్రాక్టర్లతో మాట్లాడుకుని కమీషన్లు దండుకునేందుకా? అని ప్రశ్నించారు. "మీరు పదేళ్లు పాలించారు. పది నెలలు కూడా కాకముందే మాపై ఎందుకింత ఆక్రోశం" అని సీఎం ధ్వజమెత్తారు.మూసీ రివర్ ఫ్రంట్‌లో ఆక్రమణల్ని గుర్తించి.. వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

కాంగ్రెస్ చేపట్టిన ప్రాజెక్టు నుంచే గజ్వేల్‌కు నీళ్లు

మిషన్ భగీరథ ద్వారా గజ్వేల్‌కు నీళ్లిచ్చామని కేటీఆర్ చెబుతున్నారని, కానీ.. కాంగ్రెస్ నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్ వచ్చే నీటినే మధ్యలో పైపులైన్ ద్వారా గజ్వేల్‌కు అందించారని రేవంత్ అన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి అందరి సలహాలు తీసుకోవాలన్నదే తమ ఆలోచన అని తెలిపారు. మీరాలం చెరువుపై 2.6 కిలోమీటర్ల సస్పెన్షన్ బ్రిడ్జిని, ఆ చెరువులో లండన్ ఐ లాంటి టవర్‌ను నిర్మిస్తామన్నారు. గత ప్రభుత్వం వారి విలాసవంతమైన జీవితం కోసం ప్రగతి భవన్, ఆఫీసు కోసం సచివాలయం నిర్మించింది తప్ప.. ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. సచివాలయంలోని గుడికి వందల ఏళ్ల చరిత్ర ఉందని, కానీ.. వాళ్ల సెంటిమెంట్ కోసం ప్రజల సెంటిమెంట్‌ను పణంగా పెడితే ఏమైందో చూశామని వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధికి కలిసి పనిచేద్దామని చెప్పినా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఆయన పాత మిత్రుడికి కోపం వస్తుందని ముందుకు రావడంలేదేమోనని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎమ్మెల్యేలంతా కలిసి రావాలని, రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన అనుమతులు, నిధులను తెచ్చుకుందామని పిలుపునిచ్చారు.

తెలంగాణ భవిష్యత్తు టీచర్ల చేతుల్లోనే!

» **ప్రభుత్వానికి టీచర్లే బ్రాండ్ అంబాసిడర్లు**

» **ఆత్మీయ సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి**



ఉపాధ్యాయులకు పదోన్నతి పత్రాలు అందజేస్తున్న సీఎం రేవంత్

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. తాను ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ఈ స్థాయికి వచ్చానని, ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తే ఏదైనా సాధ్యమేనని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ భవిష్యత్తు ఎక్కడ ఉందని ఈ క్షణం తనను అడిగితే.. వేలాది మంది ఉపాధ్యాయుల రూపంలో ఎల్బీ స్టేడియంలో ఉందని చెబుతానని అన్నారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో దాదాపు 30 వేల మంది ఉపాధ్యాయులతో సీఎం రేవంత్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనం, ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26 లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రులు వారి భవిష్యత్తును ఉపాధ్యాయుల చేతుల్లో పెట్టారని తెలిపారు. "ప్రత్యేక రాష్ట్రం వస్తే విద్యా విధానం బాగుపడుతుందనుకున్నాం. ఉపాధ్యాయుల గౌరవం పెరుగుతుందనుకున్నాం. ప్రొఫెసర్ కోదండరాం, హరగోపాల్, చుక్కా రామయ్య లాంటి వారికి గొప్ప గౌరవం దక్కుతుందనుకున్నాం. కానీ, తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏం జరిగిందో చూశాం. గత పాలకులు ఉపాధ్యాయులను ఏ విధంగా అవమానించారో చూశాం. తెలంగాణ భవిష్యత్తు మా చేతుల్లో కాదు.. మీ చేతుల్లో ఉందని చెప్పేందుకే ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నాం" అని సీఎం రేవంత్ అన్నారు. ఉపాధ్యాయులంతా 90శాతం పైగా నిబద్ధతతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం ఆత్మగౌరవమని భావించే విధంగా స్కూళ్లను తీర్చిదిద్దాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు స్వయం సహాయక మహిళా సంఘాలకు బాధ్యత అప్పగించినట్లు చెప్పారు. "ప్రభుత్వ అధీనంలో ఉన్న 30 వేల పాఠశాలల్లో.. 26 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటుంటే.. 10 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో మీకంటే గొప్ప టీచర్లున్నారా? మీకంటే చదువు తక్కువ ఉన్నవారు ప్రైవేట్ టీచర్లుగా ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేకపోవడమే ఇందుకు కారణం కావచ్చు. ఆడపిల్లలు చదువుకునేందుకు పాఠశాలల్లో కనీస వసతులు లేవు. తెలంగాణలో ఉద్యోగుల పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో కంటే దారుణంగా ఉంది" అని సీఎం అన్నారు. టీచర్లు తేనెతుట్టె లాంటివారని, హాని చేయాలని చూస్తే తేనెటీగల్లా ఎదురుదాడికి దిగుతారని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం రాగానే.. ప్రతి నెలా 1వ తేదీనే జీతాలు అందించేలా చర్యలు తీసుకున్నామని, 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల ప్రమోషన్ల అంశాన్ని పరిష్కరించామని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మహిళలకు బాధ్యత అప్పగించామని, ప్రభుత్వ పాఠశాలకు ఉచిత విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించామని గుర్తు చేశారు.

టీచర్లు ప్రభుత్వానికి సహకరించాలి..

తెలంగాణ బలపడాలంటే అందరం కార్యదీక్షతో పనిచేయాలని ఉపాధ్యాయులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మరోసారి ప్రజా ప్రభుత్వం రావాలంటే.. పేదలకు చదువు చెప్పాలని, అందుకు టీచర్లు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. 'మాకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు' అని సీఎం వ్యాఖ్యానించారు. చాలా కార్పొరేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు గంజాయి వంటి వ్యసనాలకు అలవాటు పడుతున్నారని, అందుకే రాష్ట్రంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన విద్యా వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చక్కదిద్దుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల దశాబ్దకాలం నాటి కల.. ప్రమోషన్లు, బదిలీల విషయంలో ప్రత్యేక చొరవ చూపించి పూర్తి చేశారని పేర్కొన్నారు. మిగిలిన ప్రమోషన్లతోపాటు ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. కాగా, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉపాధ్యాయులు ఎంతో కృషి చేశారని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. 2014 నుంచి ప్రమోషన్ల కోసం తనను చాలామంది టీచర్లు అడిగేవారని, జీవితకాలంలో ఒక్కసారైనా పదోన్నతి పొందుతామా, లేదా అని బాధపడేవారని చెప్పారు. గత ప్రభుత్వం చేయలేని పనిని సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మిగిలిన ఎస్‌జీటీ టీచర్లకు కూడా పదోన్నతులు కల్పించాలని, సర్వీస్ రూల్స్‌ను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

10 రోజులు.. 52 సమావేశాలు!

» **నేటి నుంచి సీఎం రేవంత్ అమెరికా, దక్షిణ కొరియా పర్యటన**

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి భారీ పెట్టుబడులే లక్ష్యంగా.. సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు పయనమయ్యారు. పది రోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియాలో పర్యటించనున్నారు. ఆయనతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, పలువురు ఉన్నతాధికారులు కూడా వెళ్తున్నారు. శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి న్యూయార్క్‌కు బయలుదేరనున్న సీఎం.. అక్కడ ఆరు రోజుల పర్యటన తర్వాత దక్షిణ కొరియాకు వెళ్తారు. ఈ పది రోజుల పాటు పారిశ్రామిక దిగ్గజాలతో 52 సమావేశాల్లో పాల్గొననున్నారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు ఉంటాయని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. 6న వాషింగ్టన్‌లోని ప్రపంచ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితోనూ సీఎం భేటీ కానున్నారు. మూసీ ప్రాజెక్టుతో పాటు రాష్ట్రంలో చేపడుతున్న ఇతర ప్రాజెక్టుల గురించి ఆయనకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్నారు. ఈ ప్రాజెక్టుల్లో ప్రపంచ బ్యాంకు భాగస్వామ్యం కావాలని, ఆర్థిక సాయం చేయాలని కోరే అవకాశాలున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. అలాగే స్టాన్‌ఫోర్డ్ యునివర్సిటీని సీఎం సందర్శించనున్నారు. స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించి స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్యంపైనా అక్కడి డీన్‌తో మాట్లాడనున్నారు. అనంతరం శాన్‌ఫ్రాన్సిస్కోలోని గోల్డెన్ గేట్ బ్రిడ్జిని సందర్శించనున్నారు. మూసీ ప్రాజెక్టుకు సంబంధించి చేపట్టబోయే అంశాలను అక్కడ పరిశీలించనున్నారు. దక్షిణ కొరియా పర్యటనలో టెక్స్‌టైల్ దిగ్గజ కంపెనీలతో సీఎం సమావేశం కానున్నారు. ఇందులో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో భారీ పెట్టుబడులు పెట్టిన యంగ్‌వన్ కార్పొరేషన్ కూడా ఉంది. సీఎం నేతృత్వంలోని బృందం ఈనెల 14న హైదరాబాద్ చేరుకోనుంది.



Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Madikonda Village, Hanamkonda (Mdl), Warangal (Dist.), Editor: K. Srinivas. Ph. No. (0870) 2100480/84,
RNI No:APTEL/2003/9741, Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N.Prasad.

యూఓహెచ్‌లో ఇంటిగ్రేటెడ్ పీజీ

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్(యూఓహెచ్-సెంట్రల్ యూనివర్సిటీ)- ఇంటిగ్రేటెడ్ పీజీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి అయిదేళ్లు. ఆరేళ్ల మాస్టర్ ఆఫ్ ఆప్టోమెట్రీ, నాలుగేళ్ల బీఎస్ ఆనర్స్/రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు కూడా ఉన్నాయి. సీయూఈటీ(యూజీ) 2024 స్కోర్, కౌన్సెలింగ్ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. మొత్తం 440 సీట్లు ఉన్నాయి.



స్పెషలైజేషన్‌లు-సీట్లు

- **ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ:** మేథమెటికల్ సైన్స్ 40, ఫిజిక్స్ 40, కెమిస్ట్రీ 20, బయాలజీ 60, అప్లయిడ్ జియాలజీ 18, సైకాలజీ 20 సీట్లు ఉన్నాయి.
- **ఇంటిగ్రేటెడ్ ఎంఏ:** తెలుగు 19, హిందీ 20, లాంగ్వేజ్ సైన్సెస్ 19, ఉర్దూ 14, ఎకనామిక్స్ 17, హిస్టరీ 35, పొలిటికల్ సైన్స్ 25, సోషియాలజీ 25, ఆంత్రోపాలజీ 20 సీట్లు ఉన్నాయి.
- మాస్టర్ ఆఫ్ ఆప్టోమెట్రీలో 28 సీట్లు ఉన్నాయి.
- బీఎస్ ఆనర్స్/రీసెర్చ్: కెమిస్ట్రీ స్పెషలైజేషన్‌లో 20 సీట్లు ఉన్నాయి.

అర్హత: ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ కోర్సులో ప్రవేశానికి స్పెషలైజేషన్‌ను అనుసరించి ఇంటర్(ఎంపీసీ/బైపీసీ) ఉత్తీర్ణులై ఉండాలి. ఇంటిగ్రేటెడ్ ఎంఏలో ప్రవేశానికి ఏదేని గ్రూప్‌తో ఇంటర్ పూర్తిచేసి ఉండాలి. లాంగ్వేజ్ స్పెషలైజేషన్‌లకు మాత్రం ఆ లాంగ్వేజ్‌లు ఒక సబ్జెక్ట్‌గా చదివుండాలి. లేదంటే ఓరియంటల్ ఎగ్జామినేషన్(తెలుగు/హిందీ/ఉర్దూ) ఉత్తీర్ణులై ఉండాలి. తెలుగు స్పెషలైజేషన్‌ను ఎంచుకున్న అభ్యర్థులు పదోతరగతిలో ఫస్ట్ లాంగ్వేజ్‌గా తెలుగు చదివుండాలి. బీఎస్ ఆనర్స్/రీసెర్చ్ ప్రోగ్రామ్‌నకు కెమిస్ట్రీ ఒక సబ్జెక్ట్‌గా చదివి ఉండాలి. మాస్టర్ ఆఫ్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి ఇంటర్(సైన్స్) ఉత్తీర్ణులు అర్హులు. అభ్యర్థులందరికీ ఇంటర్ స్థాయిలో ప్రథమ శ్రేణి మార్కులు ఉండాలి. సీయూఈటీ(యూజీ) 2024 అర్హత తప్పనిసరి.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.300; ఈడబ్ల్యూఎస్, ఓబీసీ అభ్యర్థులకు రూ.200; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.125
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 15
- **కౌన్సెలింగ్‌కు ఎంపికైన అభ్యర్థుల లిస్ట్ విడుదల:** ఆగస్టు 22
- **ఫిజికల్ రిపోర్టింగ్, అడ్మిషన్ కౌన్సెలింగ్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్:** ఆగస్టు 30, 31
- **తరగతులు ప్రారంభం:** సెప్టెంబరు 2 నుంచి
- **వెబ్‌సైట్:** http://acad.uohyd.ac.in

బిట్స్ పిలానీలో
పీజీ ప్రోగ్రామ్‌లు

పిలానీలోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(బిట్స్)- వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను అందిస్తోంది. ఇవి వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌లు. సంబంధిత విభాగాల్లో కనీసం ఏడాది అనుభవం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. కెరీర్ బ్రేక్ లేకుండా కోర్సులు కొనసాగించే వీలుంటుంది. వారాంతాల్లో లైవ్ ఆన్‌లైన్ సెషన్స్, మిగిలిన రోజుల్లో ఆఫీసు వేళల తరవాత ఆన్‌లైన్ లెక్చర్స్ ఉంటాయి. డౌట్ క్లియరింగ్ సెషన్స్, ఆన్‌లైన్ ట్యుటోరియల్స్, ఇండస్ట్రీ టాక్స్, ఆన్‌లైన్ ఎగ్జామ్స్ నిర్వహిస్తారు. ఫైనల్ సెమిస్టర్‌లో డిజర్టేషన్(ప్రాజెక్ట్ వర్క్) ఉంటుంది. ప్రతి సెమిస్టర్‌లో మిడ్, కాంప్రహెన్సివ్ పరీక్షలు ఉంటాయి. వీటిని ఆన్‌లైన్ ద్వారా లేదా ఎంచుకొన్న పరీక్ష కేంద్రానికి వెళ్లి రాయవచ్చు.



ఎంటెక్ డేటా సైన్స్ అండ్ ఇంజనీరింగ్: ఈ ప్రోగ్రామ్ వ్యవధి నాలుగు సెమిస్టర్లు. డేటా సైంటిస్టులు, డేటా అనలిస్ట్‌లు, డేటా ఆర్కిటెక్ట్‌లు, డేటా ఇంజనీర్లుగా రాణించేందుకు అవసరమైన మేథమెటికల్, ఇంజనీరింగ్ స్కిల్స్ పెంపొందించేలా కోర్సుని రూపొందించారు. మేథమెటికల్ ఫౌండేషన్ ఫర్ డేటా సైన్స్, స్టాటిస్టికల్ మెథడ్స్, డేటా స్ట్రక్చర్స్ అండ్ అల్గారిథమ్స్ డిజైన్, సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్, డేటా మైనింగ్, మెషిన్ లెర్నింగ్, డేటా విజువలైజేషన్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్, ఎథిక్స్ ఫర్ డేటా సైన్స్, డీప్ లెర్నింగ్, ఆర్టిఫీషియల్ అండ్ కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్, డేటా వేర్‌హౌసింగ్, ప్రాసెసింగ్ ఆఫ్ అనలిటిక్స్ తదితర అంశాలు వివరిస్తారు.

ఎంటెక్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్: ఈ ప్రోగ్రామ్ వ్యవధి నాలుగు సెమిస్టర్లు. మెషిన్ లెర్నింగ్ ఇంజనీర్లు, ఏఐ సైంటిస్టులుగా రాణించేందుకు ఈ ప్రోగ్రామ్ ఉపకరిస్తుంది. ఇందులో మెషిన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, నెట్‌వర్క్స్, కంప్యూటర్ విజన్, రోబోటిక్స్, డీప్ లెర్నింగ్, డేటా అనాలిసిస్ తదితర అంశాలు వివరిస్తారు.

పీజీ ప్రోగ్రామ్ ఇన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్: ఈ ప్రోగ్రామ్ వ్యవధి 11 నెలలు. ఇందులో రిగ్రెషన్, ఫీచర్ ఇంజనీరింగ్, క్లాసిఫికేషన్, అన్ సూపర్‌వైజ్డ్ లెర్నింగ్ అండ్ అసోసియేషన్ రూల్ మైనింగ్, టెక్స్ట్ మైనింగ్, డీప్ లెర్నింగ్ అండ్ ఏఎన్ఎన్ తదితర అంశాలు బోధిస్తారు. ఎనిమిది వారాల క్యాప్‌స్టోన్ ప్రాజెక్ట్ కూడా ఉంటుంది.

అర్హత: ప్రథమ శ్రేణి మార్కులతో బీఈ/బీటెక్/ఎంసీఏ ఉత్తీర్ణులు; మేథమెటిక్స్/స్టాటిస్టిక్స్ ఒక సబ్జెక్ట్‌గా ఎమ్మెస్సీ/తత్సమాన కోర్సు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. మేథమెటిక్స్‌లో ప్రావీణ్యం, ప్రోగ్రామింగ్ నాలెడ్జ్ తప్పనిసరి.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** రూ.1500
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** సెప్టెంబరు 16
- **వెబ్‌సైట్:** bits-pilani-wilp.ac.in/

అంబేద్కర్ యూనివర్సిటీలో
పీజీ, పీజీ డిప్లొమా

శ్రీకాకుళంలోని డా.బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ(బీఆర్ఏయూ)- మాస్టర్ ఆఫ్ హెల్త్‌కేర్ అడ్మినిస్ట్రేషన్(ఎంహెచ్ఏ), పీజీ డిప్లొమా ఇన్ మెడికల్ రికార్డ్స్ అండ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఎంహెచ్ఏ వ్యవధి రెండేళ్లు. పీజీ డిప్లొమా వ్యవధి ఏడాది. ఒక్కో ప్రోగ్రామ్‌లో 40 సీట్లు ఉన్నాయి. ఈ ప్రోగ్రామ్‌లకు ఆదిత్య ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన బొల్లినేని మెడ్‌స్కిల్స్ సహకారం అందిస్తోంది. థియరీ తరగతులతోపాటు ప్రాక్టికల్స్ కూడా ఉంటాయి.

అర్హత: ఎంబీబీఎస్/బీడీఎస్/బీఎస్సీ/బీఫార్మసీ/బీఎస్సీ నర్సింగ్/బీఏఎంఎస్/ బీహెచ్ఎంఎస్/బీఎస్సీ/బీకాం/బీఏ/ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు.

అభ్యర్థుల వయసు 20 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.



- **క్యాంపస్ సెంటర్:** బొల్లినేని మెడ్‌స్కిల్స్, జెమ్స్ అండ్ హాస్పిటల్ క్యాంపస్, రాగోలు, శ్రీకాకుళం-532484
- **దరఖాస్తు ఫీజు:** రూ.250
- **దరఖాస్తు సబ్మిషన్‌కు చివరి తేదీ:** ఆగస్టు 30
- **దరఖాస్తు పంపాల్సిన చిరునామా:** డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆఫీస్, డా.బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, ఎచ్చెర్ల, శ్రీకాకుళం-532410
- **వెబ్‌సైట్:** www.brau.edu.in, www.bollinenimedskills.in

స్కిల్స్ డెవలప్‌మెంట్‌లో
ఉచిత శిక్షణ

సికింద్రాబాద్‌లోని శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్...30 రోజుల ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణను ప్రారంభించింది. ఇందుకోసం 50 మంది విద్యార్థులను ఇప్పటికే ఎంపిక చేసింది. ఈ శిబిరంలో ఏఐ-ఆధారిత నైపుణ్యాలైన కంటెంట్ క్రియేషన్, వెబ్ డిజైన్, డిజిటల్ మార్కెటింగ్ వ్యూహాలు, వీడియో, ఫొటో ఎడిటింగ్, ఏఐ సాధనాలను ఉపయోగించి వాయిస్ ఓవర్ జనరేషన్ వంటి వాటిపై ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ఇందులో చేరేందుకు ఆసక్తి ఉన్న వారు 9281079569 మొబైల్ నెంబరులో సంప్రదించవచ్చు.

జేఎన్‌టీయూకేలో ఎంబీఏ, ఎంసీఏ

కాకినాడలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జేఎన్‌టీయూకే)-స్పాన్సర్డ్ కేటగిరీ కింద ఎంబీఏ, ఎంసీఏ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. అకడమిక్ మెరిట్, ఐసెట్ 2024 ర్యాంక్, అనుభవం, కౌన్సెలింగ్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఒక్కో ప్రోగ్రామ్‌లో తొమ్మిది సీట్లు ఉన్నాయి. ఎంసీఏ ప్రోగ్రామ్‌ను కాకినాడలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్(యూసీఈకే)లో, ఎంబీఏ ప్రోగ్రామ్‌ను జేఎన్‌టీయూకేకు చెందిన స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్(ఎస్ఎంఎస్)లో నిర్వహిస్తారు. అడ్మిషన్ పొందిన అభ్యర్థులకు స్కాలర్‌షిప్‌లు, స్టయిపెండ్ లభించవు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంసీఏ ప్రోగ్రామ్‌నకు మాత్రం డిగ్రీ/ఇంటర్ స్థాయిలో మేథమెటిక్స్ ఒక సబ్జెక్ట్‌గా చదివి ఉండాలి. రెండు ప్రోగ్రామ్‌లకూ ఐసెట్ 2024 అర్హత తప్పనిసరి. కనీసం ఏడాది ప్రొఫెషనల్ అనుభవం ఉండాలి.

ముఖ్య సమాచారం

- **సెమిస్టర్ ఫీజు:** ఎంసీఏ ప్రోగ్రామ్‌నకు రూ.25000; ఎంబీఏ ప్రోగ్రామ్‌నకు రూ.75000
- **దరఖాస్తు ఫీజు:** రూ.1000
- **దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ:** ఆగస్టు 14
- **దరఖాస్తు పంపాల్సిన చిరునామా:** డైరెక్టర్, అడ్మిషన్స్, జేఎన్‌టీయూకే, కాకినాడ-533003
- **వెబ్‌సైట్:** www.jntuk.edu.in

ప్రభుత్వ బ్యాంకుల్లో స్పెషలిస్ట్ ఆఫీసర్లు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్(ఐబీపీఎస్)... వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో స్పెషలిస్ట్ ఆఫీసర్స్(సీఆర్‌పీ ఎస్‌పీఎల్- XIV) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. డిగ్రీ, పీజీ ఉన్న వారు దరఖాస్తుకు అర్హులు. మూడు దశల ఎంపిక విధానం ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

896 ఖాళీలు

రిక్రూట్‌మెంట్‌లో పాల్గొనే బ్యాంకులు: బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, యూకో బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఇండియన్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్.

పోస్టుల వివరాలు:

1. ఐటీ ఆఫీసర్(స్కేల్-1): **170 పోస్టులు**
2. అగ్రికల్చరల్ ఫీల్డ్ ఆఫీసర్(స్కేల్-1): **346**
3. రాజ్‌భాష అధికారి(స్కేల్-1): **25**
4. లా ఆఫీసర్ స్కేల్-1): **125**
5. హెచ్ఆర్/పర్సనల్ ఆఫీసర్(స్కేల్-1): **25**
6. మార్కెటింగ్ ఆఫీసర్(స్కేల్-1): **205**

అర్హతలు: పోస్టును అనుసరించి బీఈ, బీటెక్(కంప్యూటర్ సైన్స్/కంప్యూటర్ అప్లికేషన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్). డిగ్రీ(అగ్రికల్చర్/హార్టికల్చర్/యానిమల్ హస్బెండరీ/వెటర్నరీ సైన్స్/డెయిరీ సైన్స్/ఫిషరీ సైన్స్/పిసి కల్చర్/అగ్రి.మార్కెటింగ్ అండ్ కో ఆపరేషన్/కో- ఆపరేషన్ అండ్ బ్యాంకింగ్/ఆగ్రో ఫారెస్ట్రీ/అగ్రికల్చరల్ బయోటెక్నాలజీ/ఫుడ్ సైన్స్/అగ్రికల్చర్ టెక్నాలజీ బిజినెస్ మేనేజ్‌మెంట్/డెయిరీ టెక్నాలజీ/అగ్రికల్చరల్ ఇంజనీరింగ్/సెరికల్చర్/ఫిషరీస్ ఇంజనీరింగ్). పీజీ(ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/కంప్యూటర్ అప్లికేషన్స్). పీజీ(హిందీ/సంస్కృతం). డిగ్రీ(ఎల్ఎల్‌బీ), పీజీ డిప్లొమా(పర్సనల్ మేనేజ్‌మెంట్/ఇండస్ట్రియల్ రిలేషన్స్/హెచ్ఆర్/హెచ్ఆర్‌డీ/సోషల్ వర్క్/లేబర్ లా). ఎంఎంఎస్(మార్కెటింగ్)/ఎంబీఏ(మార్కెటింగ్)/పీజీడీబీఏ/పీజీడీబీఎం/పీజీపీఎం/పీజీడీఎం.

వయోపరిమితి: 2024 ఆగస్టు 1 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల సడలింపు ఉంటుంది.

ఎంపిక ప్రక్రియ: ప్రిలిమినరీ, మెయిన్ పరీక్షలు, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా

దరఖాస్తు రుసుము: రూ.850. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు రూ.175

తెలుగు రాష్ట్రాల్లో ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలు: అనంతపురం, ఏలూరు, గుంటూరు/విజయవాడ, కడప, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్/సికింద్రాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్.

తెలుగు రాష్ట్రాల్లో మెయిన్స్ పరీక్ష కేంద్రాలు: గుంటూరు/విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం, హైదరాబాద్/సికింద్రాబాద్, కరీంనగర్.

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 21
- **అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్(ప్రిలిమినరీ పరీక్ష):** అక్టోబరు
- **ఆన్‌లైన్ ప్రిలిమినరీ పరీక్ష తేదీ:** నవంబరు
- **ఆన్‌లైన్ ప్రిలిమినరీ పరీక్ష ఫలితాల వెల్లడి:** నవంబరు/డిసెంబరు
- **ఆన్‌లైన్ మెయిన్ పరీక్ష కాల్ లెటర్ డౌన్‌లోడ్:** డిసెంబరులో
- **ఆన్‌లైన్ మెయిన్ పరీక్ష తేదీ:** డిసెంబరు
- **తుది పరీక్ష ఫలితాల ప్రకటన:** 2025 జనవరి/ఫిబ్రవరి
- **ఇంటర్వ్యూ నిర్వహణ:** 2025 ఫిబ్రవరి/మార్చి
- **ప్రొవిజనల్ అలాట్‌మెంట్:** 2025 ఏప్రిల్
- **వెబ్‌సైట్:** https://www.ibps.in/



పరీక్ష విధానం
ప్రిలిమినరీ

లా ఆఫీసర్, రాజభాష అధికారి పోస్టులకు: ఈ పరీక్షను మొత్తం 125 మార్కులకు నిర్వహిస్తారు. ఇంగ్లీష్, హిందీ మాధ్యమాల్లో ప్రశ్నలు ఉంటాయి. మొత్తం 150 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. మూడు సెక్షన్లు ఉంటాయి. పరీక్ష వ్యవధి రెండు గంటలు. ఇంగ్లీష్ నుంచి 50 ప్రశ్నలు(25 మార్కులు), రీజనింగ్ నుంచి 50 ప్రశ్నలు(50 మార్కులు), జనరల్ అవేరెనెస్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు బ్యాంకింగ్ ఇండస్ట్రీ నుంచి 50 ప్రశ్నలు(50 మార్కులు) ఇస్తారు.

ఐటీ ఆఫీసర్, అగ్రికల్చరల్ ఫీల్డ్ ఆఫీసర్, హెచ్ఆర్/పర్సనల్ ఆఫీసర్, మార్కెటింగ్ ఆఫీసర్ పోస్టులకు: ఈ పరీక్షను మొత్తం 125 మార్కులకు నిర్వహిస్తారు. ఇంగ్లీష్, హిందీ మాధ్యమాల్లో ప్రశ్నలు ఇస్తారు. మొత్తం 150 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఉంటాయి. మూడు సెక్షన్లు ఉంటాయి. పరీక్ష వ్యవధి రెండు గంటలు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ నుంచి 50 ప్రశ్నలు(25 మార్కులు), రీజనింగ్ నుంచి 50 ప్రశ్నలు(50 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి 50 ప్రశ్నలు(50 మార్కులు) ఇస్తారు.

- ఐబీపీఎస్ నిర్దేశించిన కటాఫ్ మార్కుల మేరకు అర్హత సాధించిన వారిని మెయిన్ పరీక్షకు ఎంపిక చేస్తారు.

మెయిన్ ఎగ్జామినేషన్

రాజభాష అధికారి మినహా మిగతా అన్ని పోస్టులకు: మొత్తం 60 మార్కులకు ప్రొఫెషనల్ నాలెడ్జ్‌లో పరీక్ష ఉంటుంది. 60 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కేటాయించారు. ప్రశ్న పత్రం ఇంగ్లీష్/హిందీ మాధ్యమాల్లో ఉంటుంది. పరీక్ష వ్యవధి 45 నిమిషాలు.


రాజ భాష అధికారి పోస్టులకు: పరీక్షను 60 మార్కులకు నిర్వహిస్తారు. రెండు సెక్షన్లు ఉంటాయి. మొదటి సెక్షన్‌లో ప్రొఫెషనల్ నాలెడ్జ్(ఆబ్జెక్టివ్) నుంచి 45 ప్రశ్నలు, రెండో సెక్షన్‌లో ప్రొఫెషనల్ నాలెడ్జ్(డిస్క్రిప్టివ్) నుంచి 2 ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నలు ఇంగ్లీష్/హిందీ మాధ్యమాల్లో ఉంటాయి. పరీక్ష వ్యవధి 60 నిమిషాలు.

- మెయిన్ ఎగ్జామ్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా మాత్రమే ఇంటర్వ్యూకు అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేస్తారు.

లిటిల్స్

అనాలోచిత చర్య ఫలితం


ఒక చెరువు దగ్గర చిన్న కప్ప మరియు ఎలుక ఎంతో స్నేహంగా మసలుకుంటూ ఉండేవి. వాటి మధ్య ఎలాంటి భేదాలు లేని స్నేహం ఉండేది. రోజూ కప్ప చెరువులో నుండి బయటకు వచ్చి,ఎలుకతో సరదాగాకబుర్లు చెప్పి, కాసేపు ఆటపాటతో కాలం గడిపి వెళుతూఉండేది. అంత మంచి మిత్రుల మధ్య కూడా ఒకసారి భేదాలు వచ్చాయి.దానికి కారణం కప్ప ఎలుకను అపార్థంచేసుకోవడమే. ఎప్పుడూతాను ఎలుక కలుగు దగ్గరకు వెళ్లడమే తప్ప, ఎలుక తన దగ్గరకు రాదు కాబట్టి ఎలుకకు పొగరు అని కప్పఅనుకున్నది. ఒకరోజు ఎలుకకు మంచి గుణపాఠం చెప్పాలి అనుకున్నది. ఎలుక కలుగు దగ్గరికి వెళ్లి వస్తూ తన కాలికి ఎలుక తోకను తాడుతో గట్టిగా కట్టేసింది. ఎలుక ఇది గమనించుకోలేదు అలవాటుగా కప్ప గెంతుతూ చెరువులోకి పోగానే, దానితో పాటు, ఎలుక కూడా రావలసి వచ్చింది. నీటిలో ఎలా ఈదాలో తెలియని ఎలుక ఎగిరి కప్ప వీపుపైన కూర్చుంది. ఆ బరువు కప్ప ఎక్కువ సేపు మోయలేక ఇబ్బంది పడింది. పైనుండి ఈ రెంటినీ గమనిస్తున్న గద్ద ఒకటి వేగంగా ఎగురుతూ వచ్చి, రెండిటినీ తన చెట్టు మీదకు తన్నుకుని పోయింది. కప్ప చేసిన అనాలోచిత చర్య వలన తన ప్రాణాలే కాక తనను నమ్మి స్నేహం చేసిన ఎలుక ప్రాణాలు కూడా ప్రమాదంలో పడ్డాయి, అందుకే ముందూ వెనుకలు ఆలోచించకుండా ఎవరికీ అపకారం తలపెట్టకూడదు.



జంతువులు ఎన్ని?




సరైన నీడ ఏది?



దారి కనుక్కోండి



ఏవి ఎన్ని?



డైలీ సుడోకు - 374

					6		9	3
			2	7		1	6	
4		9	3		1	5		
			9	3				6
3		6	7		4	9		5
7				2	8			
		1	8		7	4		2
	4	8		5	2			
2	5		4					

సుడోకు - 373 సమాధానం

1	7	2	5	4	6	8	9	3
5	8	3	2	7	9	1	6	4
4	6	9	3	8	1	5	2	7
8	1	4	9	3	5	2	7	6
3	2	6	7	1	4	9	8	5
7	9	5	6	2	8	3	4	1
9	3	1	8	6	7	4	5	2
6	4	8	1	5	2	7	3	9
2	5	7	4	9	3	6	1	8

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.